

విషయానుక్రమణిక



చిత్రములు





చెన్నపట్టణము మార్చి ౧౯౨౭ 1927

సంపుటము ౪ అక్షయ సంవత్సరము ఫాల్గుణమాసము సంఖ్య 3

కంకణము

భోగరాజు నారాయణమూర్తిగారు

(వెనుకటిసంచిక తరువాయి)

గీ. తలుచు తెగి వ్రాలుచుక్కలు ధరణిఁ బడఁగ-నెడములేక మామేఘాళి నడుమఁ జిక్కి-
యొండొకనభంబు గల్పించుచుండె మాకు-నభ్ర మన్వర్థనామధేయంబు గాఁగ.

శా. దేశాంతర్గతుఁడయ్యె భర్త, జగమెంతేమెచ్చు మీ(?)
దేశంబన్నను, మాకు నున్న దొక సందేశంబు
యాశల్ దీర్పుఁడటంచుఁ దెల్పుఁడని తారాబ్జ
దేశంబుం గొనివచ్చు దూతికలరీతిన్ వ్రాలె న

మ. అమితోగ్రాకృతి నుద్భవించి సకలాశాంతంబులన్
శ మహాలింగము వ్యాప్తమా నెడ విరాజత్పారిజా
నములన్ వేల్పులు పూజసల్పెదు నుదంతంబెల్ల మామేచ
భ్రముపై వ్రాలెడు తారకావళి స్ఫురింపంజేసె మా కయ్యెడన్.



శా. తారామండలమందె యంతవట కంతర్భూతుండై వింట దు
ర్వారాస్త్రంబులఁ గూర్చి మారుతుఁడు మాపైనిం బ్రయోగింపఁ ద
న్నారాచానలకీలికావళియొనా నాఁడావియన్నిర్గళ
త్తారావారము మా కపారభయదోత్పాతంబె యయ్యెం గటా!

౬

శా. ఆయుత్పాతము లుప్పతిల్లుటయు నత్యాకస్మికంబౌ మహా
వాయుధ్వానము మాచెవింబడియెఁ దద్ధ్వానంబు విన్పింప మా
కాయంబుల్ గడు జల్లుజల్లుమనియెన్, గాయంబులున్ జల్లనన్
మాయోగంబున నొక్క జల్లువడియెన్ మానుండి క్ష్మామండలిన్.

ఉ. తొల్లిటి పుణ్యపాపములతోడనె నాకము నారకమ్ము సం
ధిల్లఁగ వానినిన్ బడసి తీరి పదంపడి భూతధాత్రికిం
ద్రెళ్లెడు జీవకోటులటు ద్రెళ్లె ననేక సహస్రసంఖ్యలై
జల్లున నేలపైఁబడిన జల్లున నంబుకణప్రకాండముల్.

క. ఆతరి నేతరి వాతా-ఘాత మధఃపాతగతిని గల్గించునో య
స్స్థితిన్ బింకము సెడి జీ-మూతవ్రాతములు వడక మొదలిడె నకటా.

క. వికలమతిన్ మిన్నుల వికా-వికలై యిలఁ బడకయుండు వెరవున మావా
రికణము లత్యాతురతన్-జకచక వెనువెనుక కొందుగ సాగెను మింటన్

క. ఈతెరగున నాభీకర - వాతధ్వానమ్ము కతన వారిదములలో
నూతనసంచలనం బు - ద్భూతంబై మిన్నుల దివులుపుట్టించుటయున్.

ఉ. ప్రాంతచరత్పయఃకణకృపాపరిలబ్ధసుఖస్థితిన్ దదీ
యాంతరమందు డాఁగి పవనాహతిఁ ద్రెళ్లకమున్న [illegible]ల
స్వాంతముతో నుమారమణుఁ జర్వితచర్వణమైన పుట్టి జ
న్మాంతరముల్ ఘటింపవల దంచును వేఁడుకొనం దొడంగితిన్.

శా. వందేశంకర మిందుశేఖర ముమాప్రాణేశ్వరం స[illegible]
నందశ్రీవిభవప్రదం విబుధసంతానార్చితాత్మ్యోల్లస
న్మందారాంచిత సుందరాంఘ్రియుగళం మన్నాథ మ[illegible]జ్వల
కందర్పాంతక మంబుజోదరసఖం కైవల్యసంధాయకమ్.



శా. వ్యాసాగస్త్యవసిష్ఠనారద భరద్వాజాదిసన్మున్యప
న్యాసాధారగుణాలయాయ భవబంధత్రాసనాశాయ కై
లాసశ్రీవిభవాయ పంకమయదుర్లంఘ్యోచ్ఛలజ్జీవనా
వాసక్లేశహరాయ భక్తహృదయావాసాయ తుభ్యన్నమః.

శా. నాకుం జెల్లెనె ఖేచరత్వజనితానందైకభాగ్యంబు? నా
నాకూపస్థదురంతపంకనిచయాంతర్మగ్నసంతాప మెం
తో కాలంబయి పొందుచుందుఁ గరుణాదూరుండవై నన్ను నిం
కేకూపంబునఁ ద్రోయ నెంచితొకదోయీ, తండ్రి, మృత్యుంజయా!

మ. భవఘోరార్ణవవీచికాతరణసంపత్కారణం బెన్నఁగా
భవదంఘ్రిస్మరణంబ! యన్యతరణోపాయంబు లేదింక, నీ
భవసంతాపభరంబు దుర్భరము, నాప్రాపీవె కాపాడు మోం
భవదూరా, యభవా, భవా, శివ, శివాప్రాణేశ, మృత్యుంజయా!

శా. నీవారిన్ నిరతంబు నీవు కరుణానిర్నిద్రభద్రాత్ములన్
గావింపం దలపోసె; దేము నభిషేకస్ఫూర్తి నేవేళ నీ
సేవార్చావిధు లాచరించు ఎదలోఁ జింతించి మావారినిన్
నీవారిం బలెఁ బ్రోవఁగాఁ దగదె తండ్రీ, నీకు మృత్యుంజయా!

శా. లోనం బుట్టవు కీటకచ్ఛటలు, కల్లోలంబులుం గల్గ, విం
తేనిన్ వక్రత నేఁగుజీవనములే, దేపంకసంపర్కముల్
గానన్ రాదు; వియచ్చరత్వమ సదా కల్పించి నా కీపయిన్
రానీకయ్య, పునర్మహీపతనసంత్రాసంబు మృత్యుంజయా!

మ. భువిఁ జచ్చిన్ దివిఁ జొచ్చు; నచ్చటను జావుం గాంచి ...చ్చిన్ భువిన్
భువిచావున్ దివిచావు నాఁగ నిటుచావుల్ రెండు ...
భువి చావున్ సుఖసుప్తిపోలెఁ బడయంబో నే... నక్కటా
దివి చావున్ ననుఁజావనీకుము కపర్దిస్వామి, మృత్యుంజయా!

మ. బహుధాభూతవిలాసకందుకకళాప్రజ్ఞన్ సదా తన్...
ర్మహులరుద్యత్ప్రపతద్గతిక్రమములన్ మోదింతె? యు...
బ్జహతిన్ మింటికిఁ దూలి నేలఁ బడఁగా సాసిద్ధమై యుంటి, నీ
కుహనాఖేలన మేల నాయెడల నీకుం దండ్రి, మృత్యుంజయా!



శా. గంగాశీతలశీకరప్రకరసాంగత్యంబు దివ్యాంగనా
సంగీతామృతపానవైభవ ముదంచత్కామరూపంబు, నా
కుం గల్పింపుము శాశ్వతమ్ముగ నధఃకూపమ్ము చేకూర్పకో
గంగాసంకలితోత్తమాంగ, భవభంగా, లింగ, మృత్యుంజయా!

౧౦

గీ. అనుచుఁ బ్రార్థించుచుండఁగ నంతలోన-నస్మదీశ్వరార్చనమున కంతరాయ
ముం ఘటించినాఁ డఖిలభూభువనభవన-భంజనవిజృంభమాణ ప్రభంజనుండు.

శా. స్తంభీభూత దిగంతపూరిత పయోదవ్రాతసంచాలనా
రంభోద్వేగసమేత దుర్భరతరా రావావదీర్ణైక స
ర్వాంభోజ ప్రభవాండభాండుఁడయి నాఁ డమ్మాతరిశ్వుండు ప్రా
రంభించెన్ బహుధాచరాచర సమగ్రధ్వంస సంచారమున్.

ఉ. స్థావరజంగమాత్మకము సర్వజగంబు క్షణంబులో గత
స్థావరమై సమాకలిత జంగమమయ్యెను, జంచలన్మహీ
జావళియున్ శిరఃకరకృతాభినయంబులఁ బాడఁజొచ్చెఁ గ
ద్గాని వెనోనా నిరంతరనిరర్థక జల్పనకల్పనాధ్వనిన్.

ఉ. త్రుళ్లియు నిక్కిసీల్గియును దూఁగియు వ్రాగియు విఱ్ఱవీగియున్
గల్లునద్రావువాఁడు ధనగర్వితుఁడున్ దుద కొక్కపెట్టునన్
త్రెళ్లెద రెట్టులట్టు చెలరేఁగియు నిట్టటు లూఁగులాడియున్
బెల్లు ధ్వనించి మించియు గుభిల్లునఁ గూలె మహీరుహావళుల్.

మ. వరలున్ నిశ్చలమూనధర్మము జగత్ప్రాణానుబంధంబులన్
బరివర్జించిన యంతకాలము; జగత్ప్రాణానుబంధంబు [illegible]
బరివర్తింపఁగదా ఘటిల్లెను నధఃపాతాతతక్లేశ వి[illegible]
సరణిన్ మాకని చాటు నాఁటిప్రహతస్సర్వావనీజావళుల్.

ఉ. భూతలమందుఁబోలె సురభూములయందును భూత[illegible]
జ్జాతము గాక తప్ప దవసానదశావసరంబునన్ మహా
వాతము; నాఁడు బిట్టడలుపాటు ఘటింపఁగఁజేసె నమ్మహా
వాతవిజృంభణంబు భువి వారికిన్ దివివారికిం గటా!



శా. ఘోరాకారమరుత్ప్రయుక్తభయసంక్షోభంబునన్ మేము ఘీం
కారారావము లాచరించునెడఁ గ్రేంకారారవం బొప్పఁ గాం
తారావాసమయూరవారము లోగిన్ నాట్యంబు గావించె; నా
రౌరా! యొక్కరిఖేద మింకొకరి కత్యామోదహానే కదా?

శా. పైకిన్ మైత్రి నటించి మాపతనముల్ వాంఛించు లోలోన, మ
మ్మాకాశమ్మునఁ జూచి మెచ్చి పురులల్లాడించుమాత్రంబునన్
గేకివ్రాతము మాకుఁ గూర్చునని సంకేతించి వాక్రుచ్చు నీ
లోకం బింతటిగ్రుడ్డిదా యనుచు నాలో నేనె చింతించెదన్.

శా. స్ఫారంబై బహుభీతభూతమయి ఝుంఝామారుతోద్ధుష్టహుం
కారం బెందు విరామ మొందకయె యోంకారానుకారంబుతో
నీరేజప్రభవాండభాండమునఁ దానిండంగ, సాక్షాన్మహోం
కారబ్రహ్మమయంబు లోకమనువాక్యం బప్పు డూహించితిన్.

౧౧

శా. నీరంధ్రాంబుధరవ్రజంబు, త్రిజగన్నిర్మూలనాఖేలనా
పారీణానిలపాదతాడనముల్ బట్టూడి, బిట్టోడి, పె
ల్లారాటంపడి, బింకమెల్లఁ జెడి, నీరై నాఁటిరేయింగటా!
ప్రారంభించె మదేభతుండనిభధారాపాతముల్ ధాత్రికిన్.

చ. ప్రభువు ప్రకంపనుండయినరాజ్యము త్యాజ్యముగాన రండురం
డభయముగల్గుదేశమున కభ్రములార, యటంచు శత్రుభూ
పుభయముపెంపునన్ వలసపోయెడు తెంపునఁ బోవఁజొ...
న్నభము దొలంగి హాఘనఘనాఘనముల్ మహికిం గ్రమంబునన్.

ఉ. ఆలయకాలకాలనిభుఁడైన ప్రభంజను తాడనంబునన్
జీలియు ప్రీలియున్ మిన్నులఁ జిందరవందరమైన ...
దాలుల నుండి నాఁడు కురియందొడఁగెన్ వడగండ్ల ...
లాలముతోడి మాంసశకలమ్ములలీల నిలాతలమ్మునన్.

ఉ. కొన్ని వనంబులందు నొకకొన్ని సముద్రములందు నింకనుం
గొన్ని కొలంకులందు మఱికొన్ని మహానదులందు నీగతిన్

గ్రన్ననఁ గూలె నీలమణికాంతులనేలు పయోదమాలికల్
మిన్నుదొలంగి దారుణసమీరణ మారణకారణంబునన్.

సీ. కలుషమ్మెఱుంగ కొక్కటన పెక్కాట లత్యానందమునఁ గూడి యాడియాడి
సురుచిరబహుదివ్యసుందరీగాన రతిప్రమోదంబులఁ దేలి తేలి
మిన్నుమన్న రయ కీయున్నతి స్థిరమంచుఁ బోరానియాశలఁ బోయిపోయి
కటకట! తుదకుఁ బ్రకంపన బాధకు లోనై మనంబున లోఁగి లోఁగి
పొంకమును బింకమును జెడి పొరలువాఱి - ముడుతలంబడి పెనువాతమున మునింగి
నీరుగ్రమ్ముచు నాడుమానిఖిలమేఘ - మాలికలు క్రమక్రమముగా నేలవ్రాలె.

ఉ. ఇచ్చటనుండి నేలఁబడనీక ననుం గృపఁ గాచుచున్న మా
నెచ్చెలి మబ్బులన్నియుఁ జనెన్, బెనువాతఁ బడంగఁ బాండవుల్
సొచ్చినయింటినిప్పునకుఁ జొప్పున నాకును నక్రమంబుగా
వచ్చెను వంతు మారుతునివాతఁబడన్ విధినిర్ణయంబునన్.

క. బలహీనులమగు మాపై - బలిసి విరోధించి కూల్పఁబాల్పడిన మహా
బలుబలమును విధిబలము ప్ర - బలమగునెడఁ బ్రోచు భీమబలుఁ డున్నాఁడే?

ఉ. నెక్కొని మింటనుండి తెగి నేలకురాలినరిక్కరీతి, వి
ల్లెక్కిడి వ్యాధుఁడేయ గుఱియేటునఁ గూలిన పక్కిభాతి, నే
దిక్కును లేక నేనకట! తీవ్రతరంబగు మారుతాహతిన్
గ్రక్కునఁ గూలినా నొకయగాధమహార్ణవమధ్యమందునన్.

౧౨

ఆ. వె. కూలి సొమ్మసిల్లి కులమువారి కృపాపోష - చారవిధుల నేద [illegible]
మా, భవార్ణవమున మఱలఁ ద్రోసితె యని - భోరుభో[illegible]మనుచుఁ బొరలి [illegible]

చ. క్రమముగఁ గన్నువిచ్చితిని గాంచితి లోకము, లో[illegible]మెల్ల [illegible]
ద్రమె యనుకొంటి బుద్బుదవితానములే ప్రజ[illegible] నెంచితి[illegible]
సమతయు శాంతి నిశ్చలత సాగనియిందలి సర్వజీవ[illegible]
క్రమముల గుర్తెఱింగితి నగాధవిషాదపయోధి మునింగి[illegible]



ఉ. సంతత మీయపారమగు సాగరమందలి జీవనంబుతో
నెంతయు నంటి యంటనటు లేఁ జరియింపఁగ నెంచి, దేనినా

శింతును నాశ్రయింతు నను చింతనునింగితిఁ గాని జీవనా
క్రాంతముగాని సాధనము గానఁగనైతిని నెన్నిభంగులన్.

ఉ. జీవనధర్మమూనియును జీవనమం దెటు లంటి యంటన
ట్లే విహరింపనేర్తు? నగరే వినిరే నెవరేని నన్ను? నా
కేవెరవుక్ స్ఫురింప కెద నింతతలంచుకొలందిఁ దోఁచు నా
నావిధసంశయమ్ములు మనమ్ముఁ గలంచెఁ దొలంచె ధైర్యమున్.

ఉ. రమ్మిటురమ్ము సాగరతరంగములందు నుయాలలూఁగఁ జి
త్రమ్మగు కేళిమై గిరగిరక్ సుడులం దిరుగంగ నంచు, లే
శమ్మును దోఁచనీక నను సారెకుఁ బిల్చెడువారిచేత స్వాం
తమ్ము మఱింత నావశము దప్పె నయో పరమార్థచింతలన్.

మ. ఇవి కల్లోలము లిందుఁ జిక్కుకొనరా, దీవంక నావర్తముల్
తవులం గూడదు వీనియం, దట నగాధం బట్లుపోఁగూడ, దు
న్నవిధంబుండెదమన్న జీవనగతుల్ నన్నొక్కచో నిల్వనీ
వవిలంఘ్యంబగు నిట్టిసాగరమునం దా చేరితిక్ దైవమా!

క. పృథువిషనిధి యిది క్షీరో-దధియఁట! రత్నాకరమఁట! తన్మధ్యమునన్
బుధవంద్యుఁడు నారాయణుఁ-డధివసియించునఁట! యివి యనౌచితులె కదా!

సీ. కామించి పెక్కుభంగము లోర్చి శృంగితో మైమఱపూనె నీమద్గురంబు
క్రోధించి కలతిమికులముల నలయించి పాలియించె నీతిమింగిలము కొదమ
లోభించి యామిషలాభ మన్యులకీక మెసవక యొసఁగె నిమ్ముసలి మొసలి
మోహించి స్వకుటుంబమును మేపు చాకొన్నపయి మీలకొసఁగ దీపాడుఝషము
మదమునక్ గ్రాహమును గడుమత్సరమున - మకరము ... దొడం
నకట! దుర్గుణంబుల కెల్ల నాలయంబు-సకలభయ హేతుభూత మీసాగరము.

ఉ. రాగముపోదు, త్యాగమనరాదు, విరాగము ... ద్రి ...
ద్యోగము మాఱు, దెయ్యెడల యోగము సాగదు సర్వ ...
భోగవిలాసలాలసము భూతవినాశనహేతుభూత ...
సాగర మెట్టిబుద్ధిబలశాలికినైనను నీదరా దహో!

ఉ. జీవనమందు భ్రాంతిపడి చిక్కుకొనందగ దిందుఁ బెక్కు-స
త్త్వావళు లుండు నెంతటిమహాబలునే న్గబళించుచుండు; దం

తావళవల్లభుండు ఘననక్రముఖంబునఁ జిక్కి స్రుక్కఁగా
రావలసెంగదా మును మురారి వికుంఠమునుండి ధాత్రికిన్.

౧౩

శా. కారాకూరము, నక్రవిక్రమ, ముదగ్రగ్రాహచక్రమ్ము, దు
ర్వారోత్తుంగతరంగవారమగు పారావారమున్ సంతత
శ్రీరామక్షితినాథపాదయుగళీసేవారతిన్, యోగి సం
సారంబుం దరియించుచందమున మున్ సామీరి లంఘింపఁడే.

ఉ. చంచలకన్నఁ జంచలము సర్వవిధమ్ముల మర్కటంబు; క
ల్పించె నయారె దాని కమలీమసయోగమహత్త్వసిద్ధి, దాఁ
టించె మహాసముద్రము! ఘటించె జగజ్జనపూజనమ్ము! నే
మంచు నుతింపవచ్చు మహిమాఢ్యము శ్రీరఘురామనామమున్.


ఉ. రామ, రమాభిరామ, రఘురామ, యశోధనరామ, జానకీ
రామ, పయోజమిత్రకులరంజనరామ, యయోధ్యరామ, సు
త్రామముఖాఖిలామరవితాననతాంఘ్రిసరోజరామ, శ్రీ
రామ, సదాశ్రితప్రకరరక్షకరామ, నమోనమోనమః.

ఉ. అప్పులుదీర వెన్నటికి; నప్పులుదీరక పుట్టుచావులున్
దప్పవు; పుట్టుచావులటు తప్పనిచోట విముక్తిగల్గ; దో
యొప్పులకుప్ప, ఓయినకులోద్వహ, ఓరఘురామచంద్ర, ఈ
యప్పులకుప్పనుండి యెట్టులైన నను దరిఁజేర్చి ప్రోవవే.

శా. ధూతప్రాక్కృతపాతకమ్ములు, జగత్పూతంబులున్ మంగళ
వ్రాతమ్ముల్ భవదీయచారుచరణాబ్జాతమ్ము లాసించి
నేతద్భూతమయాకృతిన్ విడిచి నేనెంతేని ముక్తాత్మ
జేతఃప్రీతి వహింపఁజేయఁగదవే సీతామనోవల్లభా!

ఉ. భక్తజనావనాంకమును భానుకులాభరణంబ, యట్టి
రిక్త మొనర్పఁ బోక ప్రసరింపఁగఁ జేయఁగదయ్య,
సక్తిని నున్న నాపయిని జల్లని నీకనుదోయి వెంబడిన్
ప్రాక్తనకర్మపాక పరిపాకవిపాక విలోకలోకముల్.








30 సంవత్సరములుగ ప్రసిద్ధిగాంచిన వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులువారి

రత్నత్రయము



(గర్భాశయరోగనివారణి)

స్త్రీలకుగలుగు బుతుశూల (నట్టుకట్టు)నిర్మూలము చేయును. స్త్రీలకుగలుగు తెలుపు మొదలగురోగములను నివర్తించి సంతానవృద్ధికలిగించి ప్రపంచసుఖము ననుభవించునట్లు చేయును. బుడ్డి 1 కి రూ. 3-8-0.



(గర్భిణీ స్త్రీలకు నుత్తమమైన రసాయనము)

స్త్రీలు గర్భముధరించునదిమొదలు ప్రసవించునగరకు విడువక సేవించిన వాంతులు, బలహీనము మున్నగు రోగములను పోగొట్టి సుఖప్రసవమును గలుగజేయును. బుడ్డి 1 కి రూ. 1-12-0



(స్త్రీల మదమూర్ఛలకు సిద్ధౌషధము)
బుడ్డి 1 కి రూ. 1-12-0.

క్యాటలాగుకోరువారికి వుచితముగా పంపబడును.

ఆయుర్వేదాశ్రమం

151, గోవిందప్పనాయనివీధి. బ్రాంచి 183, బ్రాడ్వే.

పోస్టుబాక్సు 287, మదరాసు.



శ్రీ లక్ష్మీ వర్క్సు

నగలవర్తకులు, డైమండు సెట్టరులు

పరిశ్రమశాల, నెం 2/19 కాశీచెట్టి వీధి, జార్జిటౌను, మదరాసు.

ప్రదర్శనగదులు, నెం 8, కాశీచెట్టివీధి, జి. టి. మదరాసు.

మావద్ద ఒక ఆర్డరు ఇచ్చిన మీ కన్ని ... విశదమగును.



మిక్కిలి అనుభవము. ప్రఖ్యాతి ... బంగారు వెండినగలను, ఇతర సామానులను తయారు... ము. ... ము, సైజు కావలసినను మావద్ద నున్నది.

నవరంబంగారమునకు వెండికి పూచీనిచ్చెదము.

ముఖ్యగమనింపు:— సీమకవలయుల ... వాటియందుకూడ మాకు మంచి అనుభవముగలదు.



తంతివిలాసం "సత్యవర్క్సు"

ప్రొప్రైటరు మ. సత్యనారాయణచారి



ఉ. భంగములం దగుల్కొను నవస్థయు, వక్రతనేగువారి దు
స్సంగతి నొందుదుస్థితియుఁ, జంచలజీవనయాత్రయుం, సతం
బుం గలబుద్ధ్యుదాంగమును బోవిడి దివ్యరుచిప్రయుక్తము
క్త్యాంగము నొందఁజేయుము దయానిధి, రామ, రఘుప్రభూత్తమా!

౧౮

శా. అయ్యయ్యో! యొడలెల్ల జల్లుమను నేలా? యిప్డు నాకేమిరా
నయ్యెన్? దిమ్మిరివోవునట్లయగు నాయంగంబు; లాత్మన్ భయం
బయ్యెన్; రాఁగలముప్పు చొప్పెఱుఁగ రాదయ్యెన్; భయంబేల? నా
కియ్యబ్ధిన్ బడుకంటె గొప్పదగు ముప్పెమున్న దూహించినన్.

చ. కువలయజీవితాంతకునిక్రూరకరాయతపాశభీతి నా
కవునను కొంట కట్టిసమయమ్మునగా దటువంటిచిహ్నలె
య్యవియునుఁదోఁప; ఘోరక భయంపడ నేమిటి? కింతకున్ శుభం
బవునొకొ నన్ను దైవము దయామయదృష్టులఁ జూచె నేమొకో.

చ. కళలు తొలంగి రాహువుముఖంబునఁ జిక్కి విముక్తమైన య
స్థలఁతి యలంతిగా ధవళమై కనవచ్చు సుధాంశుబింబ మ
ట్లలతియలంతిగా ధవళమై కనవచ్చెడు నాదుమేను; ని
మ్మల ననుఁగూడ నీశ్వరుఁడు ముక్తి మొనర్చునె యిమ్మహోదధిన్?

మ. ధవళంబైన కొలందిఁ గంటికిసమస్తంబున్ గడున్ వింతగా
ధవళంబై కనవచ్చుఁ; జిత్త మిపు డేతత్సాగరంబన్న భీ
తి వడంబోక, సమత్వముం జెడక, శాంతింబొంది యుబ్బొం...
తవిశేషంబగునూతనత్వ మెటు లొందంజాలినానో...!

శా. హేయం బంటిని సాగరంబు; నిపుడెంతేనిన్ మనఃప్రీతి ...
శ్రేయంబున్ శుభదాయకంబుననుచుం జింతింతు ... నెం దేని ...
శ్రేయోశ్రేయవిచారనిర్ణయము భాషింపంబడున్ ...
స్థాయత్తమ్మగు చిత్తవృత్తి కనుసార్యంబైన భా...న్.

శా. కల్లోలంబులు గానరా వెచట, వైకల్యంబులే కార్తిలే
కుల్లం బూరటగాంచె, సాగరగతోద్యోగంబు లీలావిలా

సోల్లాసంబుగఁ దోఁచె, నార్తజనరక్షోపాయపారీణు సా
త్త్వోల్లక్ష్మీశకృపామహత్త్వమున ముక్తంబౌదు సత్యున్నతిన్.

౧౫

గీ. ధవళమయి నన్నుఁ జుట్టి వింతయగునొక్క-దివ్యతేజంబు చక్రాకృతిని నదేమొ!
సాగరవిచారమునఁ గానఁజాలనైతి-నిమ్మహోత్కృష్టదర్శన మింతవఱకు.

మ. వలయంబై ధవళాంబుజాభమయి దివ్యంబై మహోద్యత్ప్రభా
నిలయంబైనపవిత్ర తేజ మిది దీనింగంటి, నాపుణ్యముల్
ఫలియించెన్, సమసెన్ సమస్తభవసంబంధానుబంధంబులున్
బొలిసెన్ బుద్బుదనర్తనమ్ము, లొలసెన్ ముక్త్యోన్నత శ్రీలహో.


క. ఎన్నఁగ ముక్తాస్ఫోటమ-హోన్నతపదవిని వహింప నొండొకగతి యుం
డ న్నేరదు సాగరగతి-కన్నను నెవ్వారికనుచుఁ గనుఁగొంటి నిటుల్.

క. అని మనమున ననుకొనినం-తనె తత్తేజంబునుండి "తథ్యము! తథ్య"
మ్మనుశబ్దారంభముతో-వినఁబడియెను నాకు నిట్లు విస్ఫుటఫణితిన్.

మ. పరమంబైనరహస్య మియ్యది గ్రహింపంగంటి వీభాగ్యమున్
దరు చెవ్వారికినైన వేశమును బొందన్ రాదుసూ! సాగరాం
తరకల్లోలములం దనామకగతిన్ నాశంబునుం బొందు నీ
సరివారిన్ మణిపూసవైతివి భవజ్జన్మంబు సామాన్యమే?

గీ. సాగరంబునఁ జొచ్చి లేశమ్ము నీవు-జీవనతరంగములయందు చిక్కుకొనవు,
స్వాతి శుభజన్మనక్షత్ర మీతెఱంగు-నీకు ముక్త్యాకృ...

మ. కల విందేబహురత్నరాసులు, జగత్కల్యాణసంచారముల్
గలవిందే నినుఁబోలువారికిని ముక్తాస్ఫోటభాగ్యో...ల్
గలవిందే, కలవానితో సుఖపడంగా లేక హేయంబుగా
దలఁపం గూడదు సాగరమ్ము నిది సిద్ధాంతంబు ము...టికిన్.







భాషాసంప్రదాయములు

శ్రీ పరవస్తు వెంకటరామానుజస్వామిగారు, యం. ఏ.

1. 'ఇండో-యూరపియన్' భాషాకుటుంబనామములు

భాషలను ప్రకృతిప్రత్యయసామ్యమును బట్టి భాషాశాస్త్రజ్ఞులు కుటుంబములుగా విభజించియున్నారు. వానిలో సంస్కృతముతో సంబంధించిన కుటుంబమునకు 'ఇండో-యూరపియన్' (Indo-European) కుటుంబమునియు, 'ఇండో-జర్మానిక్' (Indo-Germanic) కుటుంబమనియును వ్యవహారము కలదు. ఈ కుటుంబములోని భాషలు చాలవరకు హిందూదేశములోను 'యూరప్' (Europe) ఖండములోను వ్యవహరింపబడుచుండుటవలన దీనికి 'ఇండో-యూరపియన్' భాషాకుటుంబమను వ్యవహారము సంభవించినది. మరియు నీకుటుంబములోని భాషలలో నేదియును సంస్కృతము వ్యవహరింపబడుచుండిన హిందూదేశముకంటె దూర్పుగా లేదనియు, 'జర్మానిక్' భాష వ్యవహరింపబడుచుండిన 'జర్మనీ' (Germany) దేశముకంటె పశ్చిమముగా లేదనియు దలంపబడుటచే నీకుటుంబమునకు 'ఇండో-జర్మానిక్' భాషాకుటుంబమను పేరు వచ్చినది. కాని యిటీవల 'జర్మానిక్' భాష వ్యవహరింపబడిన దేశముకంటె బశ్చిమముగానున్న దేశములలో వ్యవహరింపబడుచున్న 'కెల్టిక్' (Keltic) భాషకూడ నీకుటుంబములో జేరినదని తెలిసికొనుటచే నీకుటుంబమునకు పై నామముకంటె 'ఇండో-కెల్టిక్' (Indo-Keltic) భాషాకుటుంబ మనునామము యుక్తతరమైయున్నను భాషాశాస్త్రజ్ఞు లెవ్వరు నీనామమును వ్యవహరించియుండలేదు. 'ఆర్యన్' (Aryan) అను నామమునుకూడ గొందరు పూర్వమువాడియుండిరి కాని యిది ప్రస్తుత మీకుటుంబములో జేరిన యొకశాఖకు పేరుగా వ్యవహరింపబడుచున్నది.



వ్యాసకర్త

2. 'ఇండో-యూరపియన్' కుటుంబశాఖలు

ఈకుటుంబములో చేరిన భాషలనన్నిటిని విమర్శించి వానికుండు సంబంధతారతమ్యమునుబట్టి వానిని క్రిందిరీతి నెనిమిదిశాఖలుగా భాషాశాస్త్రజ్ఞులు విభాగము చేసియున్నారు.

1. ఆర్యన్ (Aryan)
2. ఆర్మీనియన్ (Armenian)
3. ఆల్బేనియన్ (Albanian)
4. బాల్టో-స్లావోనిక్ (Bolto-Slavonic)
5. గ్రీక్ లేక హెలనిక్ (Greek or Hellanic)
6. ఇటాలిక్ (Italic)
7. కెల్టిక్ (keltic)
8. జర్మానిక్ (Germanic)

వీనిలో మొదటి నాలుగుశాఖలలో జేరిన భాషలకు 'సెతమ్' (Satem) భాషలనియు, చివరి నాలుగు శాఖలలో జేరినవానికి 'కెంటుమ్' (Centum) భాషలనియు సంజ్ఞకలదు. 'లాటిన్' (Latin) భాష 'ఇటాలిక్' శాఖలో జేరియున్నది. 'గాథిక్' (Gothic), 'హై జర్మన్' (High German), 'ఇంగ్లీషు' (English) అను నీమూడుభాషలును 'జర్మానిక్' శాఖలో జేరియున్నవి. 'ప్రాచీన ఇంగ్లీషు' భాషకు 'ఏంగ్లోసేక్సన్' (Anglo-Saxon) అను నామాంతరము కలదు. 'లిథుఏనియన్' (Lithuanian), 'స్లావోనిక్'



(Slavonic), 'రష్యన్' (Russian) అను భాషలు 'బాల్టో-స్లెవోనిక్' శాఖలో చేరియున్నవి. 'ఐరిష్' (Irish) భాష 'కెల్టిక్' శాఖలోనిదై యున్నది. 'అయోనిక్'(Ionic), 'యాటిక్'(Attic), 'డోరిక్'(Doric) అను మొదలగునవి 'గ్రీక్' భాషాభేదములు.

3. ఆర్యన్ శాఖ

పారసీక దేశపుభాషలును హిందూదేశములోని భాషలును (చూ. 4.) 'ఆర్యన్' శాఖలో జేరియున్నవి. పారసీక దేసపుభాషలకు 'ఐరేనియన్' (Iranian) భాషలని నామాంతరము కలదు. ప్రాచీనమగు 'ఐరేనియన్' భాష 'అవెస్తా' (Avesta) యనియు 'ప్రాచీనపర్షియన్' అనియు రెండువిధములుగా నున్నది. పారసీకులమతగ్రంథము 'అవెస్తా' (Avesta) లోనిభాషయగుటవలన దానికి 'అవెస్తా' యనునామము కలిగెను. క్రీస్తుశకమునకు పూర్వము 500 సంవత్సరప్రాంతమున పారసీకదేశము నేలుచుండిన 'డెరయస్' (Darius) మొదలగురాజులశాసనములలోనిభాషను ప్రాచీన 'పెర్షియన్' అనివ్యవహరింతురు. అటుతరువాతికాలమున పారసీకదేశములో వ్యవహరింపబడుచుండిన భాషకు 'పహ్లవి' (Pahlavi) యనిపేరు. 'ఆఫ్ఘన్' (Afghan) 'బెలూచీ' (Beluchi) ఆధునిక 'పర్షియన్' మొదలగునవి ప్రస్తుతము వ్యవహారములోనున్న 'ఐరేనియన్' భాషలు

'ఐరేనియన్' భాషలలో ప్రాచీనతమమగు 'అవెస్తా' భాషకును, హిందూదేశపుభాషలలో ప్రాచీనతమమగు వైదికసంస్కృతభాషకును పరస్పరము మిగిలినశాఖలతోనుండుసంబంధముకంటె నధికసంబంధ మగపడుటచే పారసీకదేశపుభాషలును హిందూదేశములోని భాషలును నొకశాఖలో జేర్చబడినవి. 'అవెస్తా' భాషకును, సంస్కృతభాషకును,నుండు సంబంధ మీక్రిందను జూపబడినది.

'అవెస్తా' భాషలోని యేపదమునైనను దానివర్ణములలో స్వల్పమార్పును జేసి సంస్కృతపదములోనికి మార్చవచ్చును. ఈదిగువను 'అవెస్తా' లోనియొక మంత్రము వ్రాయబడియున్నది.

təm amavantəm yazatəm
surəm damohu səvistəm
mitrəm yazai zaotrabyo

దీనిని వర్ణములలో స్వల్పములగు మార్పులను జేసి యీ క్రిందివిధమున వైదికభాషలోనికి మార్చవచ్చును.

"తం అవంతం యజతమ్
శూరం ధామసు శవిష్ఠమ్
మిత్రం యజై హోత్రాభ్యః"

ఇట్లు స్వరూపమునందే కాక మాతృభాషలోని వర్ణములమార్పునందును వ్యాకరణమునందును గూడ 'అవెస్తా' భాష విశేషముగా సంస్కృతమును బోలియున్నది. మాతృభాషలోని e, o, అను రెండు వర్ణములును పాశ్చాత్యభాషలలో సామాన్యముగా మార్పును బొందక నిజస్వరూపములతో నుండగా సంస్కృతమున మాత్రము అ (ఆ) కారములోనికి మారినవి.

'అవెస్తా' భాషలోకూడ సంస్కృతమునందువలెనే యీ రెండువర్ణములును అ (ఆ) కారములోనికి మారినవి.

సం చ, అవె—ca, లాటిన్—que

సం. పంచ, అవె—panca, గ్రీక్—pente; లాటిన్—quinque

సం. అధాత్, అవె—dat, గ్రీక్—thesi

వై. అష్టా, అవె—asta, గ్రీక్—okto

సం. భరంతి, ప్రా, పర్షియన్—aparam, గ్రీక్—epheron

సం. ఆశుః, అవె—[illegible], గ్రీక్—okus

సం. దదాతి, అవె—dadaiti, గ్రీక్—didosi

మాతృభాష[illegible] మిగిలినభాషల[illegible] అకార[illegible]న్నను 'అవెస్తా' భాషలో సంస్కృతములోవలెనె [illegible]కారములోనికి మారినది.

సం. పిత[illegible], అవె—pita, గ్రీక్—pater, లాటిన్—pater

సం. మిత, అవె—mita, గ్రీక్—metron

సుబంతములలోకూడ 'అవెస్తా' భాషకును సంస్కృతమునకును విశేషసంబంధ మగపడుచున్నది.

సంస్కృతమునందువలెనే యీభాషయందుగూడ యెనిమిదివిభక్తులును, మూడువచనములును, మూడులింగములును గలవు. 'అవెస్తా' భాషలోని సుప్పుప్రత్యయములును వానికి సంస్కృతప్రత్యయములతో సాదృశ్యమును తెలుపుటకు వాని ప్రక్కను సంస్కృతప్రత్యయములును నీక్రింద నీయబడినవి.

ఏకవచనము		బహువచనము	
అవెస్తా	సంస్కృతము	అవెస్తా	సంస్కృతము
1. s	స్	(as)-o-a	అస్
2. (a) m	(అ)మ్	(ns-as)-o-a	న్స్-అస్
3. a	ఆ	bis	భిస్
4. e	ఏ	(byas)-byo	భ్యస్
5. (a) t	అత్	(byas)-byo	భ్యస్
6. (as)-o-s	అస్,-స్,	am	ఆమ్
(s)-he-hya	స్య		
7. i	ఇ	(su,)-hu	సు
8. -	-	(as)-o,-a	అస్

అజంతశబ్దముల షష్ఠీబహువచనమున 'అవెస్తా' భాషలోగూడ నకార మగపడుచున్నది. 'అవె' yasnanam 'సంస్కృ' యజ్ఞానామ్, విభక్త్యర్థములు కూడ నీరెండుభాషలలోను జాలవరకు సమానముగానే యున్నవి.

'అవెస్తా' భాషలోగూడ విశేషణములు నామవాచకములవలె విభక్తిప్రత్యయములను గ్రహించును. తరతమప్రత్యయము 'అవెస్తా' భాషలో tara, tama అను రూపములతోను, ఈ యసీష్ఠన్ప్రత్యయములు yas, ista అను రూపములతోను ఉన్నవి.

సంఖ్యావాచకశబ్దములలో నీ రెండుభాషలకును నుండు సంబంధ మీక్రిందియుదాహరణములవలన స్పష్టపడగలదు.

అవెస్తా	సంస్కృతము	అవెస్తా	సంస్కృతము
aeva	ఏక	fratəma	ప్రథమ
		paorya	పూర్వ్య
dva	ద్వ	bitya	ద్వితీయ
thri	త్రి	thritya	తృతీయ
cathwar	చత్వార	turya	తుర్య
panca	పంచ	thuhda	పంచథ (వై)
hsvas	షష్	hstva	షష్ఠ
hapta	సప్త	haptatha	సప్తథ (వై)
asta	అష్ట	astəma	అష్టమ
nava	నవ	nauma	నవమ
dasa	దశ	dasema	దశమ
visati	వింశతి	etc	
sata	శత		

సర్వనామములలోగూడ 'అవెస్తా' సంస్కృతభాషలు రెంటికిని విశేషసంబంధ మగపడుచున్నది.

ఏకవచనము		బహువచనము	
అవెస్తా	సంస్కృతము	అవెస్తా	సంస్కృతము
1. azəm	అహమ్	vaem	వయమ్
2. mam ma	మామ్ మా	ahma no	అస్మాన్ నః [నః
4. mavya me	మహ్యం మె	ahmabya no	అస్మభ్యం
5. mat	మత్	ahmat	అస్మత్ [నః
6. mama me	మమ మే	ahmakam no	అస్మాకం
1. tum tu	త్వం	yuzəm	యూయమ్
2. twam, twa	త్వామ్ త్వా	vo	వః
3. twa	త్వా (వై)		[భ్యం వః
4. tabya te	తుభ్యమ్ తె	yusmaoyo, vo	యుష్మ
5. twat	త్వత్	yusmat	యుష్మత్
6. tava te	తవ తె	yusmakam, vo	యుష్మా [కం వః



ఇట్టిసన్నిహితసంబంధమే [illegible] సర్వనామశబ్దములలోగూడ [illegible]చున్నది. ఇక [illegible]శబ్దములలో సంబంధము [illegible]రూపించబడును. రెండు[illegible]లోని కొన్ని [illegible] క్రింద నీయబడినవి.

ఏకవచనము		బహువచనము	
అవెస్తా	సంస్కృతము	అవెస్తా	సంస్కృతము
1. mi-m	మి-మ్	mahi-ma	మస్-మ
2. hi-s	సి-స్	tha-ta	థ-త
3 ti-t	తి-త్	nti	న్తి-న్
di		ta	త
3. -tu	-తు	ntu	న్తు

ఇట్లే మిగిలినప్రత్యయములలో గూడ నీరెండుభాషలకును విశేషసంబంధ మగపడుచున్నది. సంస్కృతములోని లకారములన్నియును 'అవెస్తా' భాషలో గూడ నగపడుచున్నది. వేదములో మాత్ర మగపడుచున్న లేట్టు కూడ గలదు. లకారార్థములుకూడ రెండుభాషలలోను సమానముగానే యుండును. సాదృశ్యమునుజూపుటకు, గొన్ని తిజంతరూపము లీక్రింద నుదాహరింపబడినవి.

అవెస్తా	సంస్కృతము	అవెస్తా	సంస్కృతము
dadami	దదామి	dadarsa	దదర్శ
kərnaomi	కృణోమి(వై)	dadara	దధార
frinami	ప్రీణామి	dat,dama	అధాత్,అధామ
barois	భరేః	zizanat	అజీజనత్
barant	భరంత్	masta	అమంస్త
fravahsya	ప్రవక్ష్యామి	raocayeti	రోచయతి
busyant	భవిష్యంత్	nəmahyati	నమస్యతే
maryate	మ్రియతే	zaozaoti	జోహవీతి

పైయుదాహరణములనుబట్టి 'అవెస్తా' భాషలో గూడ, కర్మణిప్రయోగము ణిజంతములు, యజంతములు నామధాతువులు మొదలగునవి యున్నవని స్పష్టపడుచున్నది. కృత్ప్రత్యయములలో గూడ 'అవెస్తా' భాష సంస్కృతమును విశేషముగా బోలియున్నది

'అవె'- ta త.ఉ. uhta--ఉక్త, raodita--రుదిత
'అవె'-ya య ఉ. patiricya--ప్రతిరిచ్య

తుమున్నర్థమున వేదమునందువలె 'అవెస్తా' భాషలో గూడ ననేకప్రత్యయములు గలవు.

'అవె' dərədyai	'వై'-ధ్యై	ఉ.	పిబధ్యై
'అవె' kərətəe	'వై'-త్యై	,,	ఇత్యై
'అవె' avamhe	'వై'-అసె	,,	చక్షసె
'అవె' vidvanoi	'వె'-మనె వనె	,,	విద్మనె

ఇంత యత్యంతసంబంధము 'ఇండో-యూరపియన్' శాఖలలో దేనికిని గనబడుటలేదు. ఆకారణమువలన భిన్నదేశములలో వ్యవహరింపబడుచున్నను 'అవెస్తా' మొదలగు 'ఇరేనియన్' భాషలును, సంస్కృతము మొదలగు హిందూదేశములోని భాషలు నొకశాఖలో జేర్పబడినవి. నాలుగువేలసంవత్సరములకుబూర్వ మీరెండుభాషలును నేకభాషగా నుండినవని భాషాశాస్త్రజ్ఞుల యభిప్రాయము.

4. హిందూదేశపుభాషలు - వైదికసంస్కృత ప్రాకృతభాషలకుండు పరస్పరసంబంధము.


హిందూదేశములోని భాషలలో వైదికభాష ప్రాచీనతమమైయున్నది. ఋగ్వేదాదివైదికగ్రంథములలో మాత్రమే యగపడుటచే దీనికీనామము కలిగినది. ఇది 3500 సంవత్సరములకుపూర్వము 'పంజాబ్' (The Punjab) దేశములో వ్యవహరింపబడుచుండెడిది. తరువాత ననగా 2500 సంవత్సరములకుబూర్వము సంస్కృతభాష వ్యవహారములోనికి వచ్చినది. ఋగ్వేదరచనాకాలమున 'పంజాబ్'దేశమునకు దూర్పుగానుండు దేశములో వ్యవహరింపబడుచుండిన వైదికభిన్నమగు మరియొకభాష నుండి యీ సంస్కృతభాష జన్మించినదని ముందు తెలుపబడును. బౌద్ధమతగ్రంథములలోని పాళీభాషయును, సంస్కృతనాటకములలోని ప్రాకృతభాషలును, సుమారు 2000 సంవత్సరములకుక్రిందను సంస్కృతభాషకు ప్రకృతియగుభాషనుండి పుట్టినట్లు తెలియుచున్నది. ప్రాకృతభాషలలో కొన్ని వైదికభాషనుండికూడ బుట్టియున్నవి. మహారాష్ట్రి, శౌరసేని,మాగధి, పైశాచి, అపభ్రంశము మున్నగునవి ప్రాకృతభాషాభేదములు. తత్తద్దేశవ్యవహారమువలన నాయాభాషల కాయాపేర్లు వచ్చియుండవచ్చును. ఈప్రాకృతభాషలలోనుండియే యిప్పుడుత్తరహిందూస్థానములో వ్యవహరింపబడుచున్న హిందీ, [illegible] గుజరాతీ, సింధీ, ఓఢ్రము మొదలగుభాషలు జన్మించినవి. ఇవి పుట్టి సుమారు 1000 [illegible]

సంస్కృతభాష వైదిక[illegible]యమని భాషాశాస్త్రజ్ఞులు పూర్వము [illegible] ఇటీవల [illegible] యభిప్రాయము [illegible] సంస్కృతభాష వైదికయుగమున వ్యవహరింపబడుచుండిన [illegible]దిక భాషాభిన్నమగు భాషా[illegible]నుండి జన్మించినదనియు నీక్రిందికారణములచే [illegible] తలంపనారంభించిరి. ఋగ్వేదభాషయందు లకార మతిస్వల్పపదములలో నగపడు



చున్నది. అదియైనను నవీనభాగములలోనే యగపడు చున్నది. సంస్కృతభాషయందలి లకారయుక్తపదములు ఋగ్వేదమున నున్నయెడల నవి రేఫయుక్తముగా నుండును. సంస్కృతభాషయందు రేఫలకారములు రెండును సమానముగా వ్యవహరింపబడుచున్నవి. బ్రాహ్మణముల భాషలోకూడ సంస్కృతభాషయందువలెనే రెండువర్ణములును నగపడుచున్నవి. ప్రాకృతభాషలలోనెల్ల దూర్పుదగు మాగధీభాషలో రేఫము లేనే లేదు. 'పంజాబ్' దేశమునకు పశ్చిమముగానుండు పారసీకదేశములో వ్యవహరింపబడుచున్న 'ఐరేనియన్' భాషలలో రేఫమేగాని లకార మగపడుట లేదు. కాబట్టి మనదేశములో ప్రాచీనకాలమున బశ్చిమమున లకారములేని భాషలును, దూర్పున రేఫములేనిభాషలును వ్యవహారములోనుండినట్లు తోచుచున్నది. బ్రాహ్మణములు రచియింపబడిన మధ్యదేశపుభాషలోమాత్రము రెండువర్ణములును వ్యవహరింపబడు చుండినవి. అనగా పూర్వకాలమున నుత్తరహిందూస్థానములో మూడుభాషలు వ్యవహరింపబడుచుండిన ట్లూహింపవలసియున్నది. వానికి విశేషభేదము లేకపోయినను రేఫలకారముల ప్రయోగమునమాత్రము భేదముండినట్లు స్పష్టముగా చెప్పవచ్చును. పశ్చిమభాగమున రేఫయుక్తభాషయు; దూర్పుభాగమున లకారయుక్తభాషయు, నీరెండింటికిని మధ్యదేశమున రేఫలకారయుక్తభాషయు, వ్యవహరింపబడుచుండినవి. ఇవి యన్నియును వ్యావహారికభాషలు; వీనిలో పశ్చిమభాషనుండి వైదికభాషయు, మధ్యదేశపుభాషనుండి సంస్కృతభాషయు, దూర్పుభాషనుండి మాగధీప్రాకృతమును నేర్పడినవి. కాగా సంస్కృతభాష వైదికభాషనుండి యుత్పన్నమైనదికాదనియు, నాకాలమున వైదికభాష వ్యవహరింపబడుదేశమునకు దూర్పుగానుండుమధ్యదేశమున వ్యవహరింపబడుచుండిన మరియొకభాషనుండి పుట్టినదనియు తెలియవచ్చుచున్నది. వైదికభాషలో నగపడులకారయుక్తమగుపదములు మధ్యదేశభాషనుండి గ్రహింపబడినవనియు నూహించునది.

వైదిక సంస్కృతభాషల పరస్పర సంబంధ మీక్రింది విధమున సూచింపవచ్చును:



ఇకను సంస్కృతప్రాకృతభాషల సంబంధమును గూరించి కొంచెము చర్చింపవలసియున్నది. ప్రాకృతవ్యాకరణకర్తలందరును ప్రాకృతభాషలకు సంస్కృతము సాక్షాత్తుగాగాని, పరంపరగాగాని ప్రకృతియని చెప్పియున్నారు.

'ప్రకృతిః సంస్కృతం తత్ర భవం ప్రాకృతముచ్యతే,
శేషం తు సంస్కృతాత్ స్యాత్.........'

వీరు సంస్కృతపదములను దీసికొని వానినుండి తత్సమానార్థకములగు ప్రాకృతపదములను, వర్ణాదేశవర్ణలోపవర్ణాగమములను బోధించి సిద్ధింపజేయుదురు. అట్లు చేయుటకు సరిపడనపుడు ప్రాకృతపదములను సంస్కృతపదముల కాదేశములుగా బోధించెదరు.

'ఉదిక్షు వృశ్చికయోః, లుగరణ్యే,
యష్ట్యాంలః, వస్తస్యహిత్థతద్వా.'

తత్సమములనియు దద్భవములనియు దేశ్యములనియు ప్రాకృతపదములను మూడువిధములుగా విభజించియున్నారు.

'తద్భవం తత్సమం చేతి ద్వేధా దేశ్య[illegible] కేచన.'

వీనిలో [illegible] వ్యాకరణములలో లక్షణము వ్రాయబడి[illegible] ఆ దేశములన్నియు సామాన్యముగా దేశ్యములు[illegible] [illegible] ప్రాకృతపదములన్నిటిని సంస్కృతము నుండి సాధించుటకు వ్యాకరణకర్తలు ప్ర[illegible]చినను గొన్ని ప్రాకృత[illegible] సంస్కృతజన్యములు కావని మనము నిశ్చయముగా జెప్పగలము. వీనిలో కొన్ని వైదికభాషతో సంబంధించియున్నవి.

ప్రాకృ. ఖంభ, వైది. స్కంభ, సంస్కృ. స్తంభ.
ప్రాకృ. పుత్తాహో, వైది. పుత్రాసః, సంస్కృ. పుత్రా.
ప్రాకృ. పుత్తేహి, వైది. పుత్రేభిః, సంస్కృ. పుత్రైః.
ప్రాకృ. ఏత్థ, వైది. ఇత్థా, సంస్కృ. అత్ర.

మీది యుదాహరణములలో ప్రాకృతపదములు సంస్కృతపదములనుండి పుట్టినవనుటకంటె వైదికపదములనుండి పుట్టినవనుట హెచ్చుసందర్భముగా నుండును. మరియు గొన్ని వైదికభాషాసంప్రదాయములు ప్రాకృతభాషలలో గనబడుచున్నవి. సంస్కృతమున పదములకు సంధి నిత్యమైయుండగా ప్రాకృతభాషలలో వైదికభాషయందువలె సంధి వైకల్పికముగా నున్నది. అజ్మధ్యస్థడకారము ప్రాకృతభాషలో వేదమునందువలె లకారముగా మారుచుండును.

'డస్యలఃస్యాత్.'

మరియు పైశాచీ మొదలగు కొన్నిప్రాకృతభాషలలో లకార మగపడుటలేదు. కృధాతువునకు ప్రాకృతములలో 'కుణఇ' అను మొదలగు రూపములు గలవు. ఇవి సంస్కృతములోని 'కరోతి' అను మొదలగు రూపములకంటె వేదములోని 'కృణోతి' అను మొదలగు రూపములను సంబంధించియున్నదనుట సమంజసము. ప్రాకృతభాషలలోని తుమున్నర్థకములగు "తవే తయే తవీ" అనుప్రత్యయములు వైదికభాషలోని 'తవే తవై తయే' అను తుమున్నర్థకప్రత్యయములతో సంబంధించియున్నట్లు స్పష్టముగా తెలియుచున్నది. మరియు ప్రాకృతభాషలలోని క్త్వాప్రత్యయార్థకములగు 'త్వాన, తూన, తూణం, (దూణం, ఊణం)' అనుప్రత్యయములు సంస్కృతములోని 'త్వా' అనుప్రత్యయముకంటె వేదములోని 'త్వానమ్' (త్వనమ్?) అనుప్రత్యయముతో సంబంధించియున్నవనుట యుక్తము. కాబట్టి ప్రాకృతభాషలలో వైదికభాషాజన్యమగు కొంతభాగ మున్నదని యంగీకరింపవలసియున్నది.

ఇంతియేకాక ప్రాకృతభాషలలో సంస్కృతవైదికభాషావిలక్షణమగు మరికొన్నిరూపములు గలవు. అనేకప్రాకృతభాషలలో షకారశవర్ణములు లేవు. మాగధీభాషయందు రేఫ మగపడుట లేదని యీవరకే వ్రాయబడినది. మహారాష్ట్రీ మొదలగు కొన్నిప్రాకృతభాషలలో ప్రథమైకవచనము ఓదంతముగా నుండగా మాగధ్యాది మరికొన్నిభాషలలో మాత్రము ఏదంతముగా నుండును. మాగధీభాషలో క్త్వాప్రత్యయార్థమున 'దాణి' అనుప్రత్యయ మగపడుచున్నది. శౌరసేనీభాషలో 'ఇఅ' అనుప్రత్యయ మీయర్థముననే వ్యవహరింపబడియున్నది.

ఇట్లు ప్రాకృతభాషలలో వైదికభాషారూపములును, సంస్కృతభాషారూపములును, తదుభయవిలక్షణమగురూపములును కనబడుచుండుటచే నవి కేవలసంస్కృతజన్యములనికాని వైదికభాషాజన్యములనికాని చెప్పుట సరికాదు. వైదికసంస్కృతభాషలు గ్రాంథికభాషలగుటచే వానిలో కొంతసంస్కార ముండకతీరదు. ఆయాకాలముల వ్యావహారికభాషలలో వీనిలో నగపడనిరూపాంతరములు వ్యవహారమున నుండును. మనుష్యవ్యవహారములో నున్నభాషను నియమబద్ధముగాచేయుట యసాధ్యము. ఆహేతువుచే వైదికసంస్కృతభాషాజనకములగు భాషలలోని రూపభేదములు ప్రాకృతభాషలలో గనబడుచుండవచ్చును. మరియు వైదికసంస్కృతయుగములలో నాభాషలేకాక మరికొన్నిస్వల్పభేదములుగల భాషాంతరములు వ్యవహారములో నుండవలయునని పైన సంస్కృతవైదికభాషాసంబంధనిరూపణావసరమున జెప్పబడినది. ఆభాషలలోని రూపములుగూడ ప్రాకృతభాషలలో గనబడవచ్చును. మరియు నీభాషలను మాటలాడువారికి విశేషసంబంధముండుటచే భాషాసాంకర్యముగూడ గలిగియుండవచ్చును. సాంకర్యము ప్రాకృతభాషలలోగూడ గనబడుచున్నది. శౌరసేనీభాషలో తుమున్నంతము[illegible]భాషలలోవలె సంస్కృతవైదిక[illegible]పజన్యములై యుం[illegible] క్త్వాప్రత్యయము[illegible] అను రూపము[illegible]న్నది. అ[illegible]లు ప్రాకృతభాషలలో సామాన్యముగా లోపించుచుండగా శౌరసేనీభాష[illegible]కారముమాత్రము లోపింపక [illegible]కారముగా నుచ్చరింప[illegible]ను. మరియు శౌరసేనీ[illegible]లో 'దభా దబవదుచ్చా[illegible]' సాధాతువు [illegible]ష్ట్రీయందువలె ఠాదేశమును పొందక మాగధీభాషాసంప్రదాయానుసారముగా 'చిట్ఠ' యను ఆదేశమును బొందును.



ఏల మీరు కామినియా తైలమును మాత్రమే వాడవలెను?

(రిజిస్టరు చేయబడినది)



ఎందుకనగా:

కామినియా తైలము వెంట్రుకలకు చాలలాభకరమైనది.

కామినియా తైలము వెంట్రుకలు ఊడిపోవుటను ఆపును.

కామినియా తైలము వెంట్రుకలు పొడవుగాను, దళముగాను కాంతిగాను పెరుగుటకు తోడ్పడును.

కామినియా తైలము సువాసనతైలము మాత్రమే కాదు. అయితే వెంట్రుకలు పెరుగుటకు కావలసిన ఓషధులు ఇందులో గలవు.

కామినియా తైలము పుర్రెకు చల్లదనమును గలిగించి మెదడకు విశ్రాంతి నిచ్చును.

చదువుడు, ఆలోచింపుడు, ఆర్డరును పంపుడు.

కలకత్తాలోనున్న ఫార్వర్డుపత్రిక తెలిపినది:—"ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీవారిచే పంపబడిన అత్తరులు, వాసనతైలములు విభజింపబడి, పరీక్షచేయబడుటవలన అందులో హానికరమైన వస్తువులు లేదని రుజువుపరచబడినది. కామినీయా వాసనతైలమునందు మనోహరమైన అత్తరు చేర్చబడినది. మెదడుకు చలువను గలిగించును."

సి. యు. ఆర్. కార్వెల్లో, ఎస్. ఏ. సర్జను, పెరా ద్వీపమునుండి వ్రాసినది:— "కామినియా తైలము మిక్కిలి మంచిదనియు, తృప్తికరమైనదని నిస్సందేహముగా కనుగొంటిని. ప్రత్యేకముగా చుండుకు, పుర్రెకు త్వరలో గుణమును గలిగించును. ప్రస్తుతము వాడుచున్న నా రోగులకందరికిని దీనిని శిఫార్సుచేసితిని."

బుడ్డి 1 కి ధర రు. 1_0_0	వి. పి. ఖర్చులు రు. 0_6_0
బుడ్లు 3 కి ధర రు. 2_10_0	,, ,, 0_12_0

హెచ్చరిక:—ప్రతిపట్టణమునందును, గ్రామమునందును యున్న సు[illegible]లందు కామినియా తైలము విక్రయించబడుచున్నది. మీరు అడుగునట్టి దుకాణమునందు [illegible] పేరును మాకు తెలుపుచూ, ఆర్డరును మాకు నేరుగా పంపుడు. కొందరు వర్తకులు ఎక్కు[illegible] ఆశపడి [illegible] వర్తకుగుణములు గలవి, తక్కువరకములు "శ్రేష్ఠమైనదని" తెలుపుదు[illegible] అట్టి తంత్రములను నమ్మి మోసపోకుడు. ఎల్లప్పుడును కామినియా తైలమునే పట్టుపట్టి తెప్పించి వాడు[illegible] ఇతరమైనవాటిని తెప్పి[illegible].

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమి[illegible],

285, జుమ్మామసీదు, బొంబాయి.

మీకు మేలైన సువాసనగల అత్తరు కావలెనా?

అటులైన అత్తరులకు రాజని పిలువబడు **ఆటోదిల్‌బహార్‌ను** వుపయోగించుడు



కొన్ని బిందువులను మీ చేరుమాలుపై చిలికినతోడనే యింపగు, పుష్పసంబంధమగు సువాసన నీచుట్టుపట్లవ్యాపించును.

ఇంతటిరమ్యమైన, మనోహరమైనవాసనను నీవు బజారులో కొను యితర అత్తరులలో పొందజాలవు.

'ఆటోదిల్ బహార్' అను పేరును యిపుడు జ్ఞాపకమునకు తెచ్చికొనుడు. దానిని ఒకమారుపయోగించుడు. దాని మనోహరమైన, శాశ్వతమైన సువాసనకుతన్మయత్వమునుచెందుదువు.

½	ఔన్సు	బుడ్డి	వెల	రు.	2-0-0
¼	,,	,,	,,	రు.	1-4-0
1	డ్రాము	,,	,,	రు.	0-12-0
మాదిరిసీసా			,,	రు.	0-2-0
సువాసనగలకార్డులు				రు.	0-1-0

వి. పి. చార్జీలు ప్రత్యేకము

కొనునపుడు దయచేసి 'ఆటోదిల్ బహారు' అను పేరును జాగ్రత్తగా పరిశీలించి కొనుడు. అన్ని చోట్లను అమ్మబడును.

సోల్ ఏజంట్లు:—

ఆంగ్లో యిండియన్ డ్రగ్ అండు కెమికల్ కంపెని,

285, జుమ్మామసీదు బజారు, బొంబాయి.

నొప్పులుగాని, తీపులుగాని, ఏవైనసుసరియే తొలగింపవచ్చును



మీరు ఏల నొప్పులవలన బాధపడవలెను. ఆ నొప్పులు తలయందైననుసరే, దేహమున యితరచోట్లనైననుసరియే, నడుమునొప్పి, వాయువునొప్పులు, పడిశెము, గొంతురాపిడి, కాళ్లనొప్పులు, కీళ్లనొప్పులు, నాడినొప్పులు, బెణుకునొప్పులు, మొదలగు నొప్పులైనను సరియే, తప్పక త్వరలో

'ఆడమేన్స్ సైప్రెస్ సాల్వ'

అనుదానిచే మాన్పవచ్చును. ఇది వుపశాంతికర మగు అంజనము కాదు. ఇది ... మేలైన తైలము. ఇది చాలా విలువగల ఓషధులచే తయారుచేయబడి... దీనిచే నొప్పులుమొదలంటపోయి తత్క్షణమే నిన్ను ఆనొప్పియొక్క బాధనుండి ... వేలకువేలు దీనివల్ల లాభపడిరి.

వెల బుడ్డి 1 కి రు. 1-0-0. వి. పి. చార్జీలు ప్రత్యేకము

ఈ అత్యద్భుతమగు బాధనివారిణి ఫలమును కనుగొనుటకు యీ క్రింద ... అణాలకు శ్యాంపిలుడబ్బీ తెప్పించుకొనవచ్చును.

మెస్సర్సు:—ఎ. బి. పారెక్, 259, చెనాబజారు, మద్రాసు.

సోల్ ఏజంట్లు:—ఆంగ్లో యిండియన్ డ్రగు అండు కెమికల్ కంపెని,

285, జుమ్మామసీదుబజారు, బొంబాయి.

కాబట్టి ప్రాకృతభాషలయుత్పత్తిని నిర్ధరించి యీ క్రిందివిధమున నూహచేయవలసియున్నది. ప్రాకృతభాషలు వైదికభాషాజన్యములుగాని, సంస్కృతభాషాజన్యములుగాని కానేరవు. ఈరెండును గ్రాంథికభాషలు. సంస్కృతభాష వైయాకరణుల సంస్కారమును గూడ బొందినది. ఇవి వీనికిమూలమగువ్యావహారికభాషలనుండియు వానికాలమున వ్యవహారములోనుండిన భాషాంతరములనుండియు జన్మించినవి. అవి వ్యావహారికభాషలగుటచే వానిలో రూపబాహుళ్యమును, రూపసాంకర్యమును నుండును. అవి ప్రాకృతభాషలలోగూడ గనబడుచున్నవి. సంస్కృతవైయాకరణులవలె ప్రాకృతవైయాకరణులు భాషలను సంస్కరింపకుండుటచే నీరూపబాహుళ్యము కనబడుచున్నది. ప్రాకృతవాఙ్మయరచన ప్రాకృతభాషలు వ్యవహరింపబడుచున్న కాలముననే ప్రారంభమగుటచే నీరూపభేదములన్నియు వాఙ్మయములోగూడ ప్రవేశించినవి. ఆకారణమువలన వైయాకరణులకు సంస్కారము సాధ్యమైనది కాదు. సంస్కృతవాఙ్మయప్రారంభమునకు బూర్వమే సంస్కృతవ్యాకరణము వ్రాయబడుటచే నాభాషకు సంస్కారము సాధ్యమైనది. ప్రాకృతవ్యాకరణములలో ననేకములు ప్రాకృతభాషలు వ్యవహారమునుండి నశించినతరువాతనుగూడ వ్రాయబడినవి.

5. వ్యాకరణసామ్యకృతభాషావిభాగము


పైని చెప్పిన వంశవిభాగము కాక భాషలకు మరియొకవిభాగము కలదు. వంశవిభాగము పదముల సామ్యము ననుసరించి చేయబడినది. వ్యాకరణసామ్యమునుబట్టిగూడ భాషలను విభాగముచేయవచ్చును. భాష వాక్యరూపమున నుండునుగదా! ఒకవాక్యమును అనేకపదములలోనికి విభాగము చేయవచ్చును. పదమునకు బదాంతరములతో నుండుసంబంధమును బ్రత్యేకపదములచేతనుగాని ప్రత్యయములచేతనుగాని తెలియజేయవచ్చును. ప్రత్యయములతో దెలియజేయుభాషలలో ప్రకృతిప్రత్యయములు చేరుసందర్భమున వానిలో వర్ణవిపరిణామములు కలుగకుండుటగాని, కలుగుటగాని సంభవింపవచ్చును. ఇట్లు విశేషార్థములను తెలియజేయు రీతులనుబట్టి భాషలు మూడువిభాగము లగుచున్నవి. వీనినే వ్యాకరణసామ్యమునుబట్టి యేర్పడినవిభాగములని చెప్పెదరు.

1. ప్రత్యయరహితభాషలు.—వీనిలో ప్రత్యయము లుండవు కావున బదములన్నియు ధాతురూపముగానే యుండును. పదములకుండు పరస్పరసంబంధము ప్రత్యేకపదములవలనగాని వాక్యములో పదముల స్థానమునుబట్టిగాని తెలిసికొనవలసియుండును. చీనాభాష యీరీతిగానే యున్నది.

2. స్పష్టప్రత్యయ భాషలు.—వీని యందు బ్రత్యయము లుండును. ఏపదమునందైనను బ్రకృతి ప్రత్యయములురెండును వర్ణవిపరిణామములను బొంది తమస్వరూపములను గోలుపోక స్థిరముగా నుండును. ప్రకృతిప్రత్యయములు మార్పునొందకుండుటచే నీభాషలలో బ్రకృతిప్రత్యయవిభాగము సుకరముగా నుండును. తెలుగుమొదలగు 'ద్రావిడ'(Dravadian) భాషలును, 'టర్కిషు (Turkish) భాషయును నీవిభాగములో జేరినవి.

3. అస్పష్టప్రత్యయభాషలు.—వీనిలో బ్రకృతి ప్రత్యయమేళనావసరమున కలుగు వర్ణపరిణామములవలన వాని స్వరూపములనుబోల్చుట కష్టముగానుండును. ఆకారణమున బ్రకృతిప్రత్యయవిభాగము దుష్కరముగా నుండును. సంస్కృతము మొదలగు 'ఇండోయూరపియన్' భాషలును, 'హీబ్రు' (Hebrew), 'ఫినీషియన్' (Phoenician), 'అరబిక్' (Arabic) మొదలగు 'సెమిటిక్' (Semitic) భాషలును, నీకక్ష్యలో జేరియున్నవి. ఈవిభాగములోను పైరెండవదానిలోను జేరిన భాషలలో ధాతువులు స్వతంత్రముగా వాక్యములో బ్రయోగార్హములుగా నుండవు. ప్రత్యయవిశిష్టములైనప్రయోగములే యుండును.

ఈమూడవస్థలకును బరస్పరసంబంధము కలదనియు, ప్రథమమున నేభాషయైనను ప్రత్యయరహితముగా నుండి దానిలోనిపదములు వర్ణలోపములనుబొంది ప్రత్యేకప్రయోగానర్హములై ప్రత్యయములలోనికి మారుటచే స్పష్టప్రత్యయభాషలోనికి మారుననియు, తిరుగ గాలక్రమమున వర్ణవిపరిణామములనుబొంది యీభాషయే అస్పష్టప్రత్యయభాషయగు



ననియు గొందరు భాషాశాస్త్రజ్ఞుల యభిప్రాయము. వారియూహ ననుసరించి పైవిభాగములు భాషావిపరిణామావస్థలుకూడ నగును. కాని యిట్లు తలంచుటకు గొన్ని యాక్షేపములు మాత్రము గలవు. భాషలలో పైని వర్ణించినమార్పు ఊహకు సరిపడియున్నదికాని యనుభవమునకు మాత్రము విరుద్ధముగా నున్నది. ప్రత్యయవిశిష్టమైన భాషలలో నాప్రత్యయములకు నవీనముగా నేవిధమైనమార్పును గలుగుట మన మెరిగియుండ లేదు. ప్రత్యయవిశిష్టభాషలను బరీక్షించినచో వాని ప్రాచీనావస్థలలో గూడ నవి ప్రత్యయవిశిష్టములుగానే యున్నట్లు తెలియుచున్నది. కాని ప్రత్యయరహితముగా నున్నట్లు కనబడుటలేదు. మరియు ప్రపంచమునందలి ప్రాచీనభాషలలో నొకటగు చీనాభాష యిప్పటివరకును బ్రత్యయరహితముగానే యున్నదికాని దానిలో నొకపదమైనను బ్రత్యయముగా మారినట్లు కనబడదు. అంతకన్నను చాల నవీనములగు 'ఇంగ్లీషు' మొదలగు మరికొన్ని భాష లస్పష్టప్రత్యయావస్థలో నున్నవి.

6. వంశవిభాగము.

వ్యాకరణసామ్యమునుబట్టి యేర్పడినవిభాగములలో జేరినభాషలకు నొక్కవ్యాకరణసామ్యము తప్ప మరియేవిధమైన పరస్పరసంబంధమును నున్నదని చెప్పుటకు వీలులేదు. వంశవిభాగమున నొకభాగములో చేరిన భాషలకు బరస్పరము జన్యజనక భావసంబంధముకాని, సమానభాషాజన్యత్వ సంబంధముకాని యుండును. ఆ కారణముచేతనే దీనికి వంశవిభాగమనునామ మీయబడినది. వంశవిభాగము భాషలలో ధాతువులయందును బ్రత్యయములయందును నగపడుపరస్పరసంబంధమును బురస్కరించుకొని యేర్పడునని యిదివరకే చెప్పబడినది. (1)ఇట్లు పదములనుబట్టి భాషలకు సంబంధమును నిర్ణయించుటలో నాయాభాషలకు స్వతఃసిద్ధములగు పదములను మనము పరిశీలింపవలయునుగాని భాషాంతరములనుండి స్వీకరింపబడిన పదములనుబట్టి నిర్ణయించుటకు వీలులేదు. కాని యొకభాషలో దానికి స్వతఃసిద్ధములైన పదము లేవో, భాషాంతరములనుండి స్వీకరింపబడినపదములేవో నిర్ణయించుట చాల కష్టము. వ్యాకరణసామ్యమును బట్టి భాషలను విభాగముచేయుటలో నిట్టికష్టములేదు. ఒకభాష మరియొకభాషనుండి పదముల నెన్నిటినైనను గ్రహించును గాని వ్యాకరణమున ననగా విశేషార్థబోధకరీతిని మాత్రము గ్రహింపదను విషయ మనుభవసిద్ధము. మనము తెలుగుభాషలో 'ఇంగ్లీషు' మొదలగు భాషాంతరములలోని పదముల నెన్నిటినో యుపయోగించుచున్నాముగాని వానిలోని యొక ప్రత్యయమును గాని యుపసర్గనుగాని, వాడుట లేదు గదా! కాబట్టి పదములను విమర్శించుటలో నాయాభాషలకు స్వతఃసిద్ధములని మనకు నిశ్చయముగా దెలిసిన పదములనే పరిశీలింపవలయును. ఏపదములు ప్రతిభాషకును స్వతఃసిద్ధములుగానుండునో యనగా నేపదములు భాషాంతరములనుండి స్వీకరించుట కవసరముకలుగదో యట్టిపదములలో సామ్యమునుబట్టి భాషలకు సంబంధమును మనము నిర్ణయింపవలయును. సామాన్యముగా నీ క్రిందిజాతులపదములు భాషలకు స్వతఃసిద్ధములుగా నుండును.

1. సర్వనామములు.

2. మొదటిమూడునాలుగు సంఖ్యావాచకపదములు.

3. తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, మొదలగు సంబంధవాచకపదములు.

4. తరచుగా బ్రతిదేశమునను నగపడువస్తువుల యొక్కయు, జంతువులయొక్కయు, పక్షుల యొక్కయు బేర్లు.

పైజాతిపదములలో సామ్య మగపడినచో నట్టి భాషలకు బరస్పరసంబంధము కలదనియు, నవి యొక వంశములో జేరినవనియు, మనము సామాన్యముగా నిశ్చయింపవచ్చును. కాని పైజాతులలో జేరినపదములు మాత్రము భాషాంతరములనుండి స్వీకరింపబడవనియమము లేదు. కాబట్టి కేవల మిట్లుపదముల సామ్యమును బట్టి భాషలకు సంబంధమును నిర్ణయించుట సరికాదు. పదములలో సామ్యముండుటయేకాక వ్యాకరణసామ్యముకూడ నున్నచో నట్టిభాషలకు సంబంధముకలదని నిశ్చయముగా జెప్పవచ్చును. కేవలపదసామ్యము భాషలకు సంబంధమును నిర్ణయింపజాలదు. వ్యాకరణసామ్యముకూడ నుండవలయును. పదసామ్యము భాషలకు సంబంధసూచకమనియు, వ్యాకరణసామ్యము నిర్ణాయకమనియు చెప్పవచ్చును. రెండునుకలిసినప్పుడే భాషలకు సంబంధమేర్పడును. అప్పుడే ఆభాషలొకకుటుంబములో జేరినవని నిశ్చయముగా జెప్పగలుగుదుము. [సశేషము.]



కర్ణ ప్రశంస

తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారు



వ్యాసకర్త

దీర్ఘ పాండవ ధార్తరాష్ట్రులకు సంధిప్రక్రియోద్యోగ సం
రక్షం జేయఁదలంచి కౌరవసభారంగంబున న్నీతివా
గ్దక్షత్వంబును జూపి కృష్ణుఁడు స్వకృత్యంబెల్ల వమ్మైన స
ర్వక్షీణంబు నిజంబు మీకనుచు దుర్వారోద్ధతిం బల్కుచున్.

చ. అరదము నెక్కి పోవుసమయంబున నంబుజనాభు వెంట సు
స్థిరతరభక్తిఁ గుంభజనదీసుతముఖ్యులురా, ముకుందుఁడా
దరమున వారల న్నిలిపి ధన్యునిఁ గర్ణునిఁ జీరి తేరిపై
సరసను నిల్పి యిట్లనెఁ బ్రసన్నవచోవిభవాభిరాముఁడై.

"శా. కర్ణా! నీ వఖిలార్థవేదివని పల్కం జెల్లదే? యైన నా
కర్ణింపందగు నావచించునుడు లర్కప్రాపితోద్యద్వరో
దీర్ణత్వంబున నీవు పుట్టితివి కుంతీకన్యకుం దొల్లి సం
పూర్ణప్రేమను సూతదంపతులు నిన్ బోషించి రూహించఁగన్.

క. ఆకారణమున ని న్నీ-లోకులు సూతుండటంచు లోఁదలఁతురు సు
శ్లోకుఁడగు పాండవేయున-కీకరణిన్ నీచనామ మేటికిఁ జెప్పుమా!

శా. దుష్టాగ్రేసరు ధార్తరాష్ట్రు నిటులెంతో భక్తిసేవించి
శిష్టత్వంబునకుం గళంక మిడి వాసిం బాసి త...
దృష్టిం గోరుచుఁ గాచియుండిన జగద్విఖ్యాత ...
నష్టం బబ్బెఁగదయ్య! యిట్లయినఁ గర్ణా! ...

శా. రాజద్భారతసార్వభౌమపదవీ రమ్యుండవై స...
రాజన్యోత్తమకిరీట సంఘటిత సద్రత్నప్రభాపుంజ ...
భ్రాజత్పాదసరోజవైభవ పరిప్రాప్తుండవై యుండు న
ట్లేఁ జేయించెద నీదుసోదరులచే నేతెమ్ము నిశ్శంకతోన్.



ఉ. తమ్ములఁ గూడి యెంతయు ముదమ్మున భారతసార్వభౌమపీ
ఠమ్ము నలంకరించి వికటమ్మున ధర్మసుతుండు చామరం
బిమ్ముగవీవ వాయుసుతుఁ డెల్లని బట్టఁ గిరీటిసారథి
త్వ మ్మొనరింపఁ గుఱ్ఱ లిరువంకలఁ గొల్వ వెలుంగు టొప్పదే ?

సీ. అఖిలలక్షణలక్షి తాంగి పాంచాలి నిన్నాఱవభర్తగా నభిమతించు
నినుఁగన్న తల్లి కుంతీదేవి దీన్నికై యెంతేని మదిలోన సంతసించు
నిఖిల బాంధవమిత్ర నివహంబు నీరాకకనిత రానందంబు ననుభవించు
లోకైక శౌర్యు లస్తోకసద్గుణధుర్యు లగుపాండవేయు లాహా! యఁటందు
రిందులకు డెందమందున సందియంబుఁ-జెందఁ బనిలేదు రాజ్యలక్ష్మికరాబ్జ
సంగ్రహం బొనరించి శశ్వద్విభూతి-నతులవిఖ్యాతి గాంచుమయ్యా, సునీతి."

మ. అనినం గర్ణుఁడు కృష్ణుఁ గాంచి వినయవ్యాపార మేపార ని
ట్లను, హంసేంద్రగురూపదిష్టమను సంప్రాప్తాంబుజాప్త ప్రసా
దనిదానంబునఁ గుంతి నన్గనినవృత్తాంతంబు నొక్కింత నే
మును విన్నాఁడ నసంశయంబిది జగన్మోహప్రదా! మాధవా.

శా. కన్యాత్వంబున కంత రాయ మకటా కల్గెంగదాయంచు సా
జన్యశ్రీనిధి కుంతి చింతిలి నిరాశావృత్తి న న్నేటిలో
నన్యాయంబనుచుం దలంపక ప్రవాహంబందు వైవం జగ
న్మాన్యుం డత్తఱిఁ దెచ్చి సూతుఁ డనుకంపాయత్త చిత్తంబునన్.

క. అల్లారుముద్దుగాఁ దన-యిల్లాలును దానుఁ బుత్త్రప్రీతం డనినన్
జల్లఁగఁ బెంచిరి మేనులఁ-బెల్లుగ మలమూత్ర రాశి పెనఁగొనుచుండన్.

శా. కుంతీపుత్త్రుఁడ క్షత్త్రియాన్వయుఁడ నాకు న్మీకు సంబంధము
వంతైనంగలదా? యటంచు నను బాల్యంబాదిగాఁ [illegible] య
త్యంత ప్రేమముఁ జూపువారినిపు డన్యాయంబుగా వీడి ని
శ్చింతన్ బాండవులందుఁ జేరిన జనుల్ "ఛీ"యంచు నిందింపరే?

శా. బద్ధప్రేమ నితండు సూతుఁ డనుచుం బాటింప [illegible]
శుద్ధస్వాంతతఁ జేరఁదీసి ధరణీశుం జేసి దుర్యోధనుం
డిద్ధత్వం బొనఁగూర్చి నన్ను సతతం బేలంగ, యుద్ధంబు సం
సిద్ధంబైన, విరుద్ధబుద్ధి నిపు డిస్సీ! వీడినం బాడియే ?



ఉ. ఏను గిరీటి నోర్తునని యెంతయు నమ్మికఁ గౌరవేంద్రుఁ డా
పూనిక నాపయి న్నిలిపి పొంగుచు నుండు నిరంతరంబు న
ద్దానిని వమ్ముచేసి దురితంబున కిష్టొడిగట్టి పాండుభూ
జానికుమారులం గలయుసాహస మెట్లొనరింతు మాధవా!

శా. దుర్వారోద్యమశౌర్యవీర్యవిలసద్దోర్గర్వ మేపార గం
ధర్వాదుల్ దివిఁ బాడ సంగరకళాతత్త్వంబు దీపింపఁగా
సర్వోర్వీశులు మెచ్చఁ బార్థుని మహోత్సాహంబునం దాఁకియు
ద్ధోర్వీక్రీడ యొనర్పకున్న నగరొక్కో లోకు లీకర్ణునిన్.

శా. నే నున్నాఁడ నిఁ కేమిలో టనుచుఁ దానిర్భీతి యుద్ధక్రియం
బూనెం గౌరవభర్త పాండవులతోఁ బోరెత్తి యిప్పట్టునన్
నే నేరీతి సుయోధను న్విడతు మన్నిశ్శ్రేయసుం బాసి యా
హా! నట్టేటను బుట్టిముంచు టిది యార్యశ్రేణి మన్నింతురే?

మ. ప్రజకుం దల్లియు దండ్రియుం గురుఁడు భూపాలుండె కా? వానిపై
నిజభక్తిం బ్రకటించు నాతఁ డొకఁడే నిక్కంబుగాఁ బుణ్యుఁ డా
సుజనుండే తగు నిందునందును సుఖస్తోమంబు నందంగ దా
సజనాధీన! యెఱింగి యేపగిది రాజద్రోహముం బూనుదున్.

మ. చతురంభోనిధిమేఖలాఖిలమహీసామ్రాజ్యసింహాసన
స్థితుఁ గావించెద రమ్మటందు విపు డిస్సీ తుచ్ఛభోగేచ్ఛదు
ర్మతినై స్వార్థమునం దగుల్కొని యధర్మప్రక్రియల్ పూని శా
శ్వతమపకీర్తి గడించుటే సముచితవ్యాపారమా, మాధవా!

మ. శరదంభోధరచంచలాచపలముల్ సామ్రాజ్యభోగంబు
క్కరికర్ణాంతవిలోల మిత్తను వహో! కల్పాంతకాలంబు
స్థిరసూరిస్తవనీయ గేయవిమలశ్రీయుక్త మక్కీర్తియుం
దరయన్ దేనిఁ బరిగ్రహింపఁదగుఁ గృష్ణా! యానతీయంగదే

శా. ఇన్నాళ్లీతనియుప్పు పప్పులు నెంతే మెక్కితి
న్నెన్నో చేసితిఁ "బ్రాణమానములు నీవే నమ్ము" మంచుం నో
యన్నా! యిత్తఱి నక్కురుప్రవరు నన్యాయంబుగా దుఃఖసం
పన్నుం జేసిన ఘోరదుర్గతులు సంప్రాప్తించవే మాధవా!



శా. అక్షీణంబగు దీక్ష న న్మనిచి విద్యాబుద్ధులం గూర్చి స
ర్వక్షేమంబు లొసంగినట్టి నృపతిన్ వర్జించి దుర్వృత్తి నీ
ర్వక్షఃకృత్య మొనర్చినందువలనన్ రానున్న మేలెద్ది? నీ
భిక్షావృత్తిఁ జరించుటొప్పదె గుణాఢ్యా, లోకము ల్మెచ్చఁగన్!

శా. స్వామిద్రోహ మొనర్చి సర్వధరణీచక్రంబుఁ బాలించి దు
ర్వ్యామోహంబును బెంచి నింద్యమగు పే రార్జించి జీవింప, నే
నేమాత్రంబును సమ్మతించను గుణాఢ్యా! "రాజభక్తోత్తముం
డీమాన్యుం"డనఁ బేరుగాంచెదఁ బవిత్రేచ్ఛన్ బ్రవర్తించెదన్.

ఉ. పాండవధార్తరాష్ట్రులకు భండన మయ్యెది తప్పఁ బోదు, త
ద్భండనసీమ ధర్మజుఁ డపారజయంబును గాంచి సారవే
దండ సరోజషండశరదంబుదకుందమరాళచంద్రికా
పాండురకీర్తిసంపదల భాసిలు నందియమేల మాధవా!

శా. తమ్ముల్ ఋత్విజులై వెలుంగఁగ నుపద్రష్టత్వము దాల్చి హ
ర్షమ్ముం జూపుచు మీరలుండ నతిదీక్షాకంకణంబూని తే
జమ్మేపారఁగ ధార్తరాష్ట్రపశుహింసన్ భీమసంగ్రామయా
గమ్ముం జేయును ధర్మపుత్త్రుడు జగత్కల్యాణ సంధాతయై.

ఉ. భాసురధర్మమూర్తులగు పాండుకుమారులు గాక ధర్మస
న్న్యాసులు కౌరవుల్ రణమునందు జయింతురె? ధర్మమెందుఁ దా
వాసిగ నుండునచ్చట ధ్రువంబు జయంబన లేదె, పండితా
గ్రేసరులైనవారలు హరీ! పెఱమాటలు వేయు నేటికిన్?

క. ఎన్నఁడో కన్నెఱికంబున-నన్నుం గని కుంతి విడచెనట పాండవు లీ
యన్న మొగం బెఱుఁగరు "మీ-యన్నయ్యా" యటంచు నిప్పు డనిన న్నగరే?

చ. సదమలధర్మమూర్తియు నజాతవిరోధియు నైన ధర్మజుఁ
డిదివిను నేని రాజ్య మతఁ డేల గ్రహించును నాకొసంగ, న
య్యదితగునే? మహామహుఁ డనంతగుణాఢ్యుఁ డతండు సత్యసం
పద లలరార రాజ్యపరిపాలన సేయకయుండు టొప్పునే?

మ. కరుణాపూరితమైనచిత్తమున మత్కల్యాణముం గోరి యి
త్తఱి మీరాడిన మాటల న్వినక యీదాసుండు మాఱాడె నే
నెరవుం దోషమి, దీని కల్గక నన్నుఁ విశ్వాసహీనక్రియా
చరణాసక్తునిగా నొనర్పకు నమస్కారం బిదే మాధవా!

గీ. ఇంక నొకమేలు సేయు మోపంకజాక్ష! యుష్మదస్మత్ప్రసంగంబు నొక్కమాట
నైన నొరులకుఁ జాటక మానసంబునందు నిలుపుము పరమరహస్యమగుట.

చ. సెలవు నొసంగుమయ్య, యదుశేఖర, నే నిఁకఁ బోయివచ్చెదన్;
దలఁపున నుంచుమయ్య, భయదంబగు సంగరసాగరంబు ను
జ్జ్వలభుజశౌర్యనౌక నిరపాయగతిన్ దరియించి మించి య
వ్వల నినుఁ గందుఁ గానియెడ స్వర్గమునం గనుఁగొందు మాధవా!"

క. అకలంకరాజభక్తిం బ్రకటింపుచుఁ గర్ణుఁ డిట్లుపలికిన విని నం
దకుమారుఁ డద్భుతానందకందహృదయంబుతోడఁ దా నిట్లనియెన్.


చ. బళిబళి మెచ్చినాఁడను సెబాసు సెబాసు కుమార! నీసము
జ్జ్వలహృదయంబెఱుంగ నిటుపల్కితి నక్కను జెందకయ్య, నీ
విలసితవృత్తమున్ గని వివేకులహో యనకుందురయ్య, ని
ర్మలనిరవద్యకీర్తి, నసమానతఁ గాంచఁగదయ్య, ధీమణీ!

శా. నీసత్యంబును రాజభక్తియును నీనిస్తుల్యశూరత్వమున్
నీసౌశీల్యము నిశ్చలాశయము నీనీతిప్రియత్వంబు నీ
వ్యాసంగంబుఁ బవిత్రజీవనము లోకాదర్శము ల్గాఁగ బల్
వాసిం గాంచుము ముజ్జగంబులను దుర్వారప్ర[illegible]!

క. అని కర్ణుఁ బొగడి కృష్ణుం డనఘు నతని వీడుకొల్పి [illegible]
బును దలఁచి మెచ్చుకొనుచున్ జనెఁ బాండవు [illegible]







నూతన కవిత్వపద్ధతులు—గీతములు

తాడిమేటి—

వెంకటసత్యసూర్యప్రకాశరావుగారు, బి. ఏ.

నేనీ వ్యాసమందు నూతన కవిత్వపద్ధతుల గూర్చియు, ప్రత్యేకముగ కవికొండల వెంకట్రావుగారి గీతములను గూర్చియు, వ్రాయ దలచితిని. భారతి, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికల పాఠకులకు వెంకట్రావుగారికవిత్వము క్రొత్తది కాదు. వెంకట్రావుగారి గీతికలు క్రమక్రమముగా పాఠకలోకములో మెప్పువడయుచున్నవి. వెంకట్రావుగారు తమ కవిత్వమున కభినవాంధ్రకవిత్వమని నామకరణముచేసిరి. తమ నూతనవిధానము వాఙ్మయములో నంగీకృతమగునట్లును, దానిలో నుత్కృష్టస్థానము వడయునట్లును జేయునుద్దేశముతో "కొండకోలకు_వికసితోత్పలశీర్షిక" యనుపేర నొకగ్రంథమాలిక స్థాపించి దానిలో మొదటిసంపుటముగా 'భావమురళి, జనపదములు, కుమారకంఠము, మాతృదేశసంకీర్తనములు, కలరుతము' అనుపుస్తకముల బ్రకటించిరి.



వ్యాసకర్త

వెంకట్రావుగారీపుస్తకములలోని గీతికలకు 'స్ఫురణ' యని యేసందర్భమున నవి రచించినదియు దెలియబరచిరి. ఒకప్రత్యేక సమయమున నప్పటిపరిస్థితులనుబట్టి కొన్ని భావములు మనమునుండిబయల్వెడలుననియు, నాభావములే ఒకగీతికగా బరిణామ మొందుననియు ఈకవి యభిప్రాయము. కర్తగాని, యాభావములు గలమరియొకరుగాని యాగీతికల నెలుగెత్తి పాడిన వాటిసహజభావములు బ్రత్యక్షమగునని వీరియభిప్రాయము. గీతికల విషయమై యిది [illegible] దోచుచున్నది. కర్తపాడినపుడు [illegible]కలు రుచించు[illegible] యితరులు పా[illegible] గని పెట్టి యీకవిగారు [illegible] కవిత్వమును బ్రజా[illegible]ముగా [illegible] కభిన[illegible] సమావేశమ[illegible] యున్నారు. [illegible]కవిత్వము నా[illegible]చువారిని శాశ్వతపాఠకులుగా జేర్చుకొని, ఇరువదిమంది శాశ్వతపాఠకు లున్నతావున నభినవాంధ్ర

సమావేశము నేర్పాటుచేసి, యీకవిత్వవిధానమునుగూర్చి యుపన్యాసములు చేయించియు, ఈగీతములను, ఇట్టి యితరకవుల గీతములను తత్తత్కవులచేత నేగానముచేయించియు ఈ నూతనకవిత్వమాధుర్యమును జవిచూపించు నుద్దేశము కలదు. ఇట్టి సమావేశములు నర్సాపురములో రెండు జరిగినవి. వానియుపయోగ మపారమని సభ్యులు గ్రహించిరి. ఆంగ్లనవలాకారులగు థేకరే, డికెన్సు మొదలగువారిని నమెరికాఖండవాసులు పిలిపించుకొని వారిముఖతః వారినవలల వినిరి. దీనికై యమెరికావా రపారమైనసొమ్ము వ్యయపరతురు. కర్తయే తనకావ్యము జదివిన దానిలోని భావములు సుగమములు కాగలవు. ఆంధ్ర దేశమునకూడ నీపద్ధతి నవలంబించిన, మననూతనకవిత్వపుపోకడ లనతికాలములోనే బ్రజామోదమునడసి వాఙ్మయముగా నంగీకరింపబడి యాంధ్ర వాఙ్మయము విజృంభింపగలదు. ప్రస్తుతకాలమున సాహితీసమితులు, యువకవిమండలులు మొదలగు ననేకకవిసంఘము లేర్పడుచున్నవి. ఒక్కొక్కసంస్థకు ప్రత్యేకకవిత్వవిధానములు గలవు. ఒకరు వ్యావహారికభాషలో వ్రాసినను, మరియొకరు గ్రాంథికభాషలో వ్రాసినను, మరియొకరు 'మెంకి' పాటలు వ్రాసినను వీటన్నిటిలోను కవిత్వమందు స్వతంత్రేచ్ఛ గన్పట్టుచున్నది. అప్పకవీయమునుబట్టియు, భాగవతాదిగ్రంథములలోని ప్రయోగములనుబట్టియు కవిత్వముండవలెనను నిర్బంధము నేటియువకవు లంగీకరించుట లేదు. పూర్తిగ ఛందోనియమముల విసర్జింపవలె ననువారును అరుదుగా నున్నారు. కాని వెనుకటివలె వృత్తములు, రగడలు నెట్టిఛందోనియమము మీరకుండమాత్ర మువ్రాయుట వీరియభిమతము కాదు. సామాన్యజనబోధకములుగానుండునట్లు గీతికలుగను, రగడలుగను ఛందోవిషయమున అవసరమునుబట్టి కొలదిమార్పులతో వ్రాయువారు నేటి నూతనకవులలో పెక్కండ్రుగలరు. కొందరు మాత్రము ఛందోనియమము పాటింపక భాష కూడ గణింపక వారిభావములు వారినెట్లో ద్భిన నట్లు వ్రాయుదురు.

ఆంధ్రకవిత్వములో నీక్రొత్తమార్పునకు గారణములు గలవు. మొదటిది దేశమందు స్వరాజ్యసంపాదనేచ్ఛ విరివిగ వ్యాపించియుండుట. ఆంగ్లవిద్యయందారితేరి యాంగ్లకవిశేఖరులగు వర్డ్సువర్తు, కాలరిడ్జి, బ్రౌనింగు, షెల్లీ, కీట్సు మొదలగు కవుల కవిత్వమును బాగుగ జదువుటచే ఆభావములు, ఆయాదర్శములు, ఆపోకడలు యలవడుట రెండవకారణము. ఇప్పుడున్న యువకవిమండలిలోను, సాహితీసమితి, సాహిత్యసమితులలోను సభ్యులుగానున్న పెక్కండ్రు ఆంగ్లవిద్యయందు బ్రవేశమున్నవారును, స్వతంత్రేచ్ఛ గలవారును. కపకొండల వెంకటప్పగారుకూడ ఈ తెగకి జెందినవారే.

పూర్వకవిత్వము ... కావ్యములు, పురాణములు, నాటకములు మొదలగు నంశములకే వినియోగపడెను. ప్రకృతివర్ణనలు వీనిలో మధ్యమధ్య గన్పట్టు చుండెను.

ఆధునికకవిత్వములో ననుదినము ప్రకృతిలోను, సంఘములోను గలుగుసంఘటనలకెక్కువ ప్రాముఖ్యము గలుగుచున్నది. భాషావిషయమునగూడ నెక్కువ భేదము గలదు. పూర్వపుకవిత్వములో గ్రాంథికభాషయే వాడుక చేయబడెను. ఆధునిక కవిత్వమందు జాలవరకు వాడుకభాషయే యుపయోగింపబడుచున్నది. దీనిలో కూడ గ్రాంథికభాష విరివిగా నుపయోగింపబడుచున్నది. కాని యొకేరకపుభాష వాడవలె నను నిర్బంధము లేదు. అప్పటిభావమునుబట్టి యేపదము పైకి వచ్చిన దానినే వాడుదురు. అదిగాక విషయమునుబట్టికూడ భాషయుండును. కూలివారి విషయమునుగూర్చి వ్రాయునపుడు వారు వాడుపదములును, పండితులనుగూర్చివ్రాయునపుడు వా రుపయోగించుభాషయు కవిత్వములో గన్పడుచుండును. ఇది సరియైనపద్ధతియని వా యభిప్రాయము. పూర్వపుకవిత్వమందు ఛందోనియమములు, భాషాప్రయోగనియమములు అతికఠినముగా నుండుటచే బ్రతివారికిని వీని ననుసరించుట సులభసాధ్యము కాదు. ఆధునికవిధానమునం దీనియమములు జాలవరకు సడలినవి.

ఆధునికకవిత్వమందలి ముఖ్యవిషయము భావోదయము. అనగా మనమందు బయల్వెడలు భావములు కవిత్వమందు బ్రస్ఫుటముచేయుట. ఈభావప్రకటనమే యీనాటి కవిత్వమందు ముఖ్యముగా దలంపబడుచున్నది. రెండవ విషయము దినవిషయములగూర్చి వ్రాయుట. మూడవది కవిత్వమం దుపయోగించెడిభాష. వెంకట్రావుగారికవిత్వములో నీనూతనవిషయములన్నియు బ్రాముఖ్యము వహించుచున్నవి. కాని వీరికవిత్వమం దొకవిచిత్రము గలదు. వీరినైపుణ్యముచేత పదములకూడికసొబగు చక్కగ నమరుచున్నది. ఒకగీతిక జూచిన అది హిందీ భాషయా యనుపించును; మరియొకటి-చూచిన యది సంస్కృతమా యనిపించును; మూడవదిచూచిన బజారులో కూలివాండ్రు మాట్లాడుచున్నట్లగపడును. కవిత్వపద్ధతిలో వీరు పూర్తిగా ఆధునికులని చెప్పనొప్పును గాని భాషను పట్టి నిర్ణయింపజాలము. పైమూడు రకములగీతములకు కొన్నిచిన్న యుదాహరణముల వీరిగీతములనుండి పొందుపరచెదను.

౧

“నవోనవోజయ! భరతమహాశయ
సఫలోదయ మంజులహాసీ!
సుముఖీభవ! సుస్వప్నీభవ!
సుఖదాయీభవ! హేదరహాసీ!
భవదాగమన వినిర్మలమారుత
లోలతరంగమ్ [illegible]రంగమ్
భవదా[illegible]జయప్రసవా[illegible]
[illegible]మధురోత్[illegible]రమ్ [illegible].”

౨

“[illegible]
[illegible]ధరశంకరశిఖరీ
పావనజలధితరంగనినాద
ప్రకటితరామేశ్వరముఖరీ!

శీతలనీరద దివ్యసమీరణ
చంచలచామర వనఖచరీ !
జయ ! ముక్తిప్రియ ! జయశాంతివిజయ
జయధర్మవినయ ! జయమాతా!"

3

"ముప్పావులాకూలొస్తది
నాయప్పరాయె
కోతలోకి కూలికెడదాము
కూకుడుంటె కూడొస్తదా
నాయప్పరాయె
కోతలోకి కూలికెడదాము."

కవిత్వమందు భాషావిషయమున వీ రనుకరించినపద్ధతి చాలసమంజసముగా నున్నది. విషయమును బట్టి భాష మారుచున్నది. పైనిచ్చిన యుదాహరణముల బట్టి యీవిషయము సుగమముగాగలదు. భారతదేశసంకీర్తనమును, భారతదేశౌన్నత్యమును గూర్చి గానముచేయుచున్నపుడు వినియోగించిన భాషకును, కూలికివెళ్లుదమని కూలివారల సంభాషణవర్ణించునపు డుపయోగించిన భాషకును గలతారతమ్యమును బట్టి వీరు కవిత్వమం దుపయోగించు భాషావిషయమున వీరి యభిప్రాయము వెల్లడియగుచున్నది. భారతదేశౌన్నత్యమును గీర్తించునపుడు సామాన్యులు వాడుభాషయు, కూలివారిసంభాషణకు బండితు లుపయోగించు గ్రాంథికభాషయు వాడిన నెంతహేయముగ నుండును! వీరీ సంగతిగ్రహించియే విషయమున కుచితమైన భాషయే వాడిరి.

ఛందోనియమముల విషయములోగూడ వీరు తమ కిచ్చవచ్చిన తెరంగున మెలగలేదు. వీరు గీతములు, హాయగతిరగడలు మొదలగు ఛందోరూపములనే వాడిరి గాని కొన్నితావులలో యొకభావమును వెల్లడించు నొకపదము ఛందస్సుప్రకారమచ్చట పనికిరానప్పుడు భావమున కే ప్రాధాన్యమొసగి యాపదమునే వాడి ఛందోనియమమున కే వ్యతిరేకముగా బ్రవర్తించిరి. అట్టి చిన్నమార్పులతో వీరు ఛందోనియమముల ననుసరించిరి. ఇంతవరకు బ్రకటితమైన వీరిగీతములలో ముఖ్యమైనవానిని బరీక్షించి వానిలో గలగుణముల నీక్రింద బొందుపరచెదను. వీ రన్నిరకములగీతములను గుచ్చెత్తక ప్రకటించునపుడు విషయభేదమునుబట్టి విడివిడిగ బ్రకటించుటచే వీరిగీతములకు విషయ విభాగముచేయుశ్రమ తప్పినది. వీరి మొదటి పుస్తకము భావమురళి. ఈ పేరే గ్రంథములోని విషయమును జెప్పక చెప్పుచున్నది.

భావమురళిలోని రెండవగీతికయగు 'కోకిలము'ను బరీక్షింతము. ఈపద మెన్ని సారులు వినినను, చదివినను తనివితీరకయుండును. కోకిల ప్రతివత్సరము వసంతమున వచ్చి యీపాట నే పాడుననియు, కోకిలవలె బుట్టింటికి వచ్చి తిరిగి పోవుచుండుననియు, దానిరాక ప్రజల కానందకరముగ నుండునని యు జెప్పబడినది. కోకిలయున్న దేశములలోను, అన్ని భాషలలోను వసంతఋతువుతోడను, ప్రకృతి సౌందర్యముతోడను సంబంధము కలిగి యున్నది. ఆంగ్లదేశమందలి కవులలో కోకిలనుగూర్చి పాడనికవి లేడనియే చెప్పవచ్చును.

ఆపద్ధతినే యాంగ్లభాషాపరిచయముగలమన యాధునిక కవులుకూడ అవలంబించుచున్నారు. సామాన్యముగ ఆంధ్రులందరు వసంతాగమ మైనపుడు కోకిల పుట్టినింటికి వచ్చినట్లుగ భావింతురు. ఈభావమే గీతమందు ప్రకటిత మైనది. అందుచేతనే పాఠకులకు గీతములోని భావ మెంతయో రమణీయముగ నున్నది.

'ఎఱ్ఱకలువపువ్వు' అను గీతికలో నది యొట్లు తటాకమధ్యమందుండి యాతటాకము దనకొఱకే నిర్మింపబడినట్లు తలచుచున్నదో అట్లు దానిభావము వెల్లడింపబడినది. దానినీడ నీటిలో నెట్లు ప్రతిబింబించుచున్నదో కూడ కవి చక్కగ జెప్పెను-

"నీనీడ చెఱువులోన
నిలువున గనిపించున్."

"జీవనగీతము"లో జీవితరహస్యము చక్కగ ప్రకృతిలోని వస్తుచయముతో బోల్చి వర్ణింపబడినది-

"జీవన మొకసన్నజాజి చిన్నమొగ్గకదర!
దినదినమును జ్ఞానమనెడు తెలిరేకులువిడుచు;
జీవనమొకటిట్ట తోచు చిట్టిమేఘము కదర!
చిరునగవను "ఇంద్రధనుసు" సింగారం బొసఁగు
జీవన మొకతెరచాపను బోవునావ కదర
మోక్షమనెడుపారంబును బొందనేయుదుదకు."

'వెలుగు'అను గీతికలో సంక్రాంతిపండుగ తరువాత స్త్రీలు నోచుబొమ్మలనోము నాఖరు దినమున బొమ్మలను దీపములతోసహా అరటి బొందల తెప్పలపైనుంచి నదిలో విడుచుట వర్ణింపబడినది. గీతిక యాయుత్సవము సరిగ వర్ణించుచు మనమున కాహ్లాద మొసగు చున్నది-

"బెండుతెప్పను లీలవిలసిల్లు వెలుగ!
ముత్తైదు చేజాతి ముదమందు వెలుగ!"

* * * *

బొమ్మలనోముగా బాలతులు నిన్న
విడిచివారలదాచి వెడలిరి వారు
"పాలలో బుట్టినపడతి 'గవిరమ్మ'
నీళ్లలోఁ గలిసెనే నే"డంచు నేదొ,
అటువంటి పాటతో నానందముగను
నీనిన్ను వెనువెన్క నీటుగాఁ జూచి."

ఒక 'అపరాహ్ణమున' యనుగీతికలో ప్రకృతి చక్కగ వర్ణింపబడినది-

"కాని యాకోనలోఁ గనిపించునవిగ
ఇరుగడ శరదంపు టీనేటిచేలు
చేలపయినడచేటి దూది మేఘాలు
మేఘాలు విడ నడు నీలంపుజాలు."

రెండవపొత్తము 'జనపదములు.' ఇంద నుదినమును సామాన్యజనులలో జరుగు విషయములగూర్చిన గీతములు గలవు. దీనిలో 'కోతపాట' 'బ[illegible]లియన్నలకుతుకము' '[illegible]నుంచివచ్చిన [illegible]చర్యలు' 'సంత[illegible] వచ్చు[illegible]' 'తీర్థపుసర[illegible]' 'ఎక్క[illegible]లా' '[illegible]మ్మతో' మొదలగు [illegible]ములపై[illegible]ద గీతములు [illegible]. ఈగీతము[illegible] వినుట కాహ్లాదక[illegible] నున్నవి. ప్ర[illegible]ము జరుగుసంగతులు [illegible]యమునకు దగినభాషలో వ్రాయబడినవి. అందుచే బ్రతివారిని నివి యా

కర్షించుచున్నవి. 'కోతపాట'లోగల యొకటి రెండు ప్రకృతివర్ణనల నిట బొందుపరతును-

నిదురగనిక, నీటగ నెరు
ఆమడాకు, తూటికాడ
తేమనెమలి తీగసాగెను

* * * *

చిన్నిచిన్ని మంచుబొట్లు
సన్న వరిముల్లుమీద
మాపు నిల్చి తేపురాలెను.

మొన్నబట్టిన గాలివాన
మునిగినట్టి ముసురుచేలు
నిన్నమొన్న వేసినట్టి
కొండగాలి కారిపోయెను.

తెరవుమఱిగి వెలుపులెఱిగి
పఱగ పిట్టబారులేగె
జెగి లెగి పోయప్ప రామె
కోతలోకి కూలికెడదాము.

మూడవపొత్తము 'కుమారకంఠము'. దీనిలో బాలురమాటలు, వారుచెప్పుకొనుకథలు గలవు. పురాణగాథలు చారిత్రకవిషయములు గూడ కథల రూపమున గీతికలలో వ్రాయబడినవి. దీనిలో 'నాపడవ', 'శివాజి', 'బంతియాట', 'ఉడుత-బుడత' 'వినాయక', 'రాజు-రయితు', 'భూమి-ఆకాశము', 'శబరి' 'పిట్టపోరు - పిట్టపోరు' 'నీటిబొట్టు' ముఖ్యమైనవి. 'శివాజి' యను దానిలో మహారాష్ట్రవీరుడు శివాజి యౌరంగజేబువద్దనుంచి మిఠాయిబుంగలలో దాగి పాఱిపోయిన చారిత్రక విషయము బాలురకు సులభముగ బోధపడునట్లు రచింపబడినది. ఇది బొబ్బిలి, కామమ్మకథలపోలిక నున్నది. మచ్చునకు గొన్ని పాదము లుదాహరించెదను.-

శివాజియనునొక - మరాటివీరుడు
అరంగజీబుకు - చేజిక్కెన్.
మొగల్నవాబగు - అరంగజీబు
శివాజివీరుని - ఖైదుంచెన్.

'బంతియాట'యను గీతములో పురాణగాథ వర్ణింపబడినది. పాండవులు, కౌరవులు బంతియాడుచున్నపు డాబంతి నూతిలోబడుటయు, ద్రోణుడు దానిని బాణములసహాయమున బైకిదీయుటయు వర్ణింపబడినది.

నాల్గవగ్రంథము 'మాతృదేశసంకీర్తనములు.' దీనిలో 'నమోనమోజయ', 'వడివడి వడకు', 'ఉయ్యాలదంబాలా', 'ఆంధ్రరాష్ట్రము - మాతృదేశమున కది యేనాడో' మున్నగు గీతములు గలవు. ఈగీతములలో కవియొక్క దేశాభిమానము ప్రకటితమగుచున్నది. కవిభావనుగూర్చి వ్రాసినపుడు 'నమోనమోజయ' యనుగీతమునుండి యుదాహరణము [illegible]యుంటిమి. ఈగీతములు దేశాభి[illegible]

'కలదుత' [illegible] దీనిలో '[illegible] మల్లె[illegible]', '[illegible]దొమ్మ[illegible]', 'దాసి[illegible]' [illegible] లోన' మొదలగుగీతములు గలవు. గీతికలలోని విషయములు నిజముగ జరిగినవేయగుటచే జాలనాహ్లాదము గలుగజేయుచున్నవి.

ఈమైదుపాత్రములతో మొదటిసంపుటము పూర్తియైనది. క్లుప్తముగా వీనిలోని గీతికలస్వభావము చెప్పుంటిని. ఈగీతికలను బట్టి కవి ముందు ప్రకటింపబోవుగ్రంథము లింతకంటె నెక్కువ యింపు గూర్చునవిగా నుండు ననుట సాహసము కాదని నా నమ్మకము.


ఇట్టికవిత్వ మాంధ్రవాఙ్మయాభివృద్ధి కెంతవరకు దోడ్పడగలదనువిషయము మిగిలి యున్నది. భాషాకన్య కివియన్నియు భూషణ ములు. భూషణము లెన్నియుంచినను నవి యెక్కువకాజాలవు. కాని భూషణములలో బెక్కురకము లుండును. ఇవి యేరకమునకు జెందినవనియే మనప్రశ్న. కవికొండల వెంకట్రావుగారికవిత్వము వాఙ్మయాభివృద్ధికి దోడ్పడగలదనుట నిర్వివాదము. భావవ్యక్తీకరణము వీరికవిత్వముయొక్క ప్రధానధనము. ప్రకృతి కెక్కువ ప్రాముఖ్యము వీరికవిత్వమందు గలదు. ఇట్టి సందర్భముల కుదాహరణము లిచ్చియుంటిని. అనుదినము మనచుట్టును, పట్టణము పల్లె యనుభేదములేకుండ జరుగు విషయములే గీతికాస్వరూపమును దాల్చుచున్నవి.

ఆంగ్లభాషయందు వీరి కవిత్వమువంటి కవిత్వమును రోమేంటిక్ (Romantic) అందురు. వీరుబొబ్బిలిపాట, కామమ్మకథ వంటి బేలడ్ (Ballad) కవిత్వముగూడ 'శివాజీ' యనుగీతములో గనుపరచిరి. ప్రకృతివర్ణనలు ప్రతిగీతమందును గన్పట్టును. బిచ్చగాండ్రు, కూలిజనము, దాసివాండ్రుమొదలగు కష్టజీవుల విషయములుగూడ ఈ కవిత్వమందు గన్పట్టుచున్నవి. ఇదికూడ నూతనకవిత్వమందొక ముఖ్యవిషయము. భాష విషయమును బట్టి మారినది. ఈ విషయములనుబట్టి కవి తనకు దోచినట్లు వ్రాయక బాగుగా నాలోచించిన యొక మంచినూతనపక్కి యవలంబించుచున్నట్లగపడుచున్నది. ఇదియాంధ్ర వాఙ్మయమును సర్వవిధముల వృద్ధి చేయగలదని నానమ్మకము.

ఈవ్యాసమునకు మొదటనే వాఙ్మయముపై దేశకాలపరిస్థితుల కెట్టిశక్తిగలదో వివరించియుంటిని. నూతనకవిత్వ మవలంబించుచున్నవా రందరు నాంగ్లభాష నభ్యసించినవా రగుటచే నాంగ్ల కవిత్వపద్ధతులు, పోకడలు వీరవలంబించు[illegible] కవిత్వము మూలమున [illegible]ఙ్మయము తప్పక [illegible]భివృద్ధి కాగలదు.







స్వర్గములో ఒక విలాపము*

జయంతి గంగన్న గారు

ఘనుడంచు పొగడుదురు జనులెల్ల [నన్నెంతో
ఘనుడంచు సభలెన్నొ కావించి నాకీర్తి
దినదినము చాటుదురు దేశదేశములందు.

*　　*　　*　　*

ఎన్నినియోగసభల, ఎన్నిభాషలనో,
సన్ననగుస్వరములః, మిన్నంటునాదముల,
తిన్ననగువాక్యముల, తెన్నుదప్పినగతుల;

*　　*　　*　　*

సరళోక్తిరచనలః, సందిగ్ధవచనముల,
శరతుల్యవాగ్ధాటి, చంచలస్వరములన్,
మఱివివిధరీతులను, మహనీయులెందఱో:

*　　*　　*　　*

కర్మవాదులు, భక్తిజ్ఞానవాదులు, సకల
ధర్మవేత్తలు, కవులు, తార్కికుల్, వేదాంత
మర్మకోవిదు, లింక మఱియొంద ఱెందఱో;

*　　*　　*　　*

రాచనీతులుకరచి రాజ్యాంగతంత్రముల్
యోచించునాయకులు, ప్రాచీనవమతసాంఘి
కాచారముల్ మార్ప జూచు సంస్కర్తలును;

*　　*　　*　　*

మఱియింక నిటువంటి మహనీయులెందఱో,
'తరియించినాముగద, ధన్యులముగద!'యంచు
'పరమవాక్యము' లంచు, భవ్యసూత్రములంచు

*　　*　　*　　*

పలికినవికొన్ని, నే పల్కనివికొన్నియును
కలిపి, అన్నియుహాపు తొలగి, నాకేవింత
కొలుపునట్లుగ, పల్కు పలుకునకుబంద్రెండు,

*　　*　　*　　*

మారుపల్కినవారి నోరుమూయగ నింక
ఆఱర్థముల్, దీసి అపురంబున కైదు
కారికల నవలీల కల్పించి, తలలూచి;

*　　*　　*　　*

అదితెలియు నిదితెలియ దను శంక యొక్కింత
మదిలేక, సర్వజ్ఞ [illegible] టీకలై
సదుపాయ[illegible]యించి, చర్చించి,[illegible]చి;

*　　*　　*　　*

ఎవరెవరి యుద్దేశ, [illegible]యభిమాన
మెవరెవ[illegible]పకుల యిచ్చ యెటుండు[illegible],
చివర [illegible]నె సవరణల సాధించి

*　　*　　*　　*



* ఒక మహాత్ముడు జనులకు కొన్ని ఉపదేశములు చేసి మరణించెను. ఆయుపదేశములను జనులు తారుమారు చేయుచుండుట చూచి, ఆతని యాత్మభగవంతుని యెదుట పెట్టుకొన్న మొఱ.

'సిద్ధించె, జనులార, చింత యుడుగుడు, ముక్తి
పద్ధతిదిగో!' అనుచు పల్కి స్మితవదనులై,
సిద్ధాంతముల్ చిత్రచిత్రమైనవి పన్ని;

* * * *

ఆచిత్రచిత్రముల వ్యాపనముచేయుటకు
నై, చిత్రచిత్రంబు లగుసమాజము లుంచి,
ఆచార్యు, లధ్యక్షు, లధికారులని పెద్ద

* * * *

నామముల్ పెట్టుకొని, పామరుల బల్వురను,
క్షేమమీ స్వాతంత్ర్య మామూలముగ విడిన
సోమరులగొందఱను చుట్టుచేరగ దువ్వి;

* * * *

నియమంబు, లర్చనల్, నిష్ఠ, లుపవాసములు,
నయసూత్రముల్, శాసనంబులు, విధానములు
జయగీతముల్, నగరసంకీర్తనల్ కథలు

* * * *

విధియించి, ప్రకటించి, వినిపించి, ఇటువంటి
అధికప్రసంగ పర్యాసక్తిమై, మూల
విధిసాధనక్రియావిముఖులై, ప్రముఖులై

* * * *

శక్తిఅంతయుచూపి 'జాతీయ ప్రత్యేక'
ముక్తిపథమందఱకు బోధించి, తా మొక్క
భుక్తిమాత్రాన సంపూర్ణసంతృప్తులై,

* * * *

'పాపబీజముధనము, పాపవృక్షముధనము,
పాపపుష్పముధనము, పాపగంధముధనము,
పాపఫలమే ధనము, పాపమే ధన' మంచు,

* * * *

'మఱి కీర్తియందువా, మాయగాదా?' అంచు,
దొరతనముకంటె నిక దుఃఖంబు లేదనుచు,
'బిరుదములకంటె నిక బరువేమిగల' దనుచు,

* * * *

నాయకుండనగ నందఱికష్టముల ప్రీతి
మోయువాడను సత్యమును గన్నవారౌట
మాయలఁ, బరువులం, బాపముల, దుఃఖముల

* * * *

అనుచరుల బీడించు నవ్వాని, తమసొంత
పనులన్నియును వెనుకపడినప్పటికి, సుంత
వెనుదీయకను, మీదవేసుకొని, అత్యంత

* * * *

వినయ మఖిలోత్కృష్ట మనుచు, అద్దాని దా
ల్చినవారి కెదురులేదని, సహజమగునట్టి
వినయమంతయు హృదయముననుండి పైకెత్తి,

* * * *

లేనివినయము కొంతపైనుండి రప్పించి,
దీనిదానినికలిపి దిట్టమగుకవచంబు,
మేనంతయును కప్పదాని, చేసి ధరియించి;

* * * *

గొప్పగా తము దామె చెప్పకొనరోసి, ఒ
క్కప్పుడును ఎద్దానికైన కాదనని తల
ద్రిప్పరాయలచేత చెప్పించి, ఒప్పించి,

* * * *



ఎందెందు[illegible]వరి కెటువంటి ఆస[illegible],
అందంద[illegible]
పొందుపడునట్లు, త[illegible] ముడివెట్టి,

* * * *

అందఱును [illegible]చంద్రియముల నుప[illegible]గించు
ముందుగా బు[illegible]కమూల[illegible]
సందియము చెంతకును జనని వారందఱును—


* * * *



డాక్టరు ముత్తులక్ష్మమ్మగారు

యమ్. బి. సి. యమ్., యమ్. యల్. సి.

మదరాసుశాసనసభకుపాధ్యక్షురాలుగా నెన్నుకొనబడినది



సి. కే. కౌసల్యాకన్య, బి. ఏ., యల్. టి.

ఈమె మేరీకళాశాలలో నుపాధ్యాయినిగా నన్నది.
అకెడమిక్ కౌన్సిలు నుండి యీమె శాసనసభకు
సభ్యురాలుగ నెన్నుకొనబడినది. ఇట్టి గౌరవమును
బడసిన మళయాళయువతి యీమెయే. ఈమె
న్యాయమూర్తి కృష్ణనుగారి సోదరుని పుత్రిక.



శ్రీమతి పటవర్ధనమ్మగారు
మదరాసు యునైటెడ్‌క్లబ్బు టెన్నిసు పందెమునందు పాల్గొనుచున్నది

'అవునౌను, బాగుబా!' గనుచు తాళమువేయ
అవసరములేదింక నని, తొడిగికొన్నయా
కవచమూడగ బెటికి గర్జసల్ చేయుచును.

* * * *

తమభుజములనె ఆకసము నిల్చియున్నదని,
తమవ్రేళ్లమీదనే ధారుణీచక్రంబు
క్రమముతప్పక తిరుగ గల్గుచున్నదియనియు,

* * * *

తమకటాక్షమె రక్ష, తమఉపేక్షయె శిక్ష,
తమకోపమే లోకదహనాగ్నికీలమని
భ్రమపెట్టుచున్ పరుల, భ్రమచెందుచున్ తాము

* * * *

—ఎంతకనివర్ణింతు ఈమనుష్యులపోక,
లెంతవర్ణించినను ఏమితరుగును ప్రభూ?
ఇంతతోచాలింతు—ఈశ్వరా, ఓవరద!

* * * *

నామీదదయయుంచి— నవ్వులకుకాదయ్యో;
నామనస్సెంతో సంతప్త మగుచున్నయది—
నానునవి యాలింపు మోమహితకరుణాంక!

* * * *

పోయివచ్చెద ఒక్కపూట భూలోకమునకు,
చేయనాలస్యంబు, సెలవిమ్ము, సతతంబు
నీయాజ్ఞ వర్తింతు, ఇపుడుకాదనవద్దు;

* * * *

పోయి ఆయాచార్యపుంగవుల, ప్రముఖులన్,
నాయకుల, అధికృతుల, అధ్యక్షులంజేరి,
న్యాయమా, మీరిట్లుచేయు టిదిన్యాయమా?

* * * *

ఎటువంటిఅపచార మెపుడుమీయెడ నేను
ఘటియించితినో యెఱుగ, ఇటువంటిదన్న, ఎం
తటిదండనంబైన తగవుపెట్టకపడుదు.

* * * *

అంతియేకాని—మీఅడుగులకు దండాలు—
పంతంబుపట్టి నా పల్కులీరీతిగా
వింతవింతలుచేయ వెఱ్ఱెత్తుచున్నయది.

* * * *

అన్నలారా, పుడమియందు నేజీవించి
యున్న పుడుపుత్రులం గన్నవాడను గాను,
అన్నిసంతానంబు లాపల్కులే నాకు;

* * * *

వానిమీరలు చిత్రవధ చేయపూనిన
నైన వంశవినాశ మగునాకు, భరియింప
లేను, సుతభిక్షార్థి, లేదు, పొమ్మనవద్దు

* * * *

భూలోకమున్విడిచి పోలేక, దేహంబు
చాలించినపు, డాత్మ సగమిచ్చటను వాక్య
జాలస్వరూపమున సంధించిపోయితిని;

* * * *


దానిరూపము [illegible] నమకట్టిన
నైన, ఆత్మ[illegible] మగునాకు, [illegible]
పూనలే[illegible]

* * * *

చదువులన్నియు నేను చదివియుండగ లేదు,
పెదపెద్ద[illegible]యుల పెల్లయిన [illegible],
హృదయానుభవములె పదము[illegible] గూర్చితిని;

* * * *

[సశేషము]



విరాటపర్వము - కావ్యము

నిడమర్తి సత్యనారాయణమూర్తి గారు, బి. ఏ. [సారస్వత సమాజము]

పురాణ శకలమగు విరాటపర్వమును సోమయాజి కావ్యముగా మార్చినవిషయ మొకవిధముగా పొరపాటని నాకు గురుసమానులును, నాయందు వాత్సల్యము గలవారును, సుప్రసిద్ధ పండితకవులును నగు నొకరు ప్రసంగవశమున సెలవిచ్చియుండిరి. సంస్కృత భారతమునందలి విరాటపర్వమును జదివినపుడు గలుగని యానందము తెలుగున జదువునపుడు గలుగుటకు గారణమేమాయని యాలోచించుచున్న నాకీవాక్యములు కొంతయాధారమును జూపించినవి. పరిశీలన చేసినకొలదిని విరాటపర్వమును సోమయాజి కావ్యముగా రచించెననియు నట్లు చేయుటలో కొంద అనునట్లు తిక్కన పొరపా టొనర్పకపోవుటయే కాక మిాదుమిక్కిలి తన యపూర్వరచనాసామర్థ్యమును బ్రకటించెననియు నభిప్రాయము నాయందు దృఢమై నెలకొనినది. ఆవిషయమును విపులముగ జర్చించి తిక్కనయందున్న జనాదరణము నినుమడింపజేయుటే యీవ్యాసముయొక్క యుద్దేశము. కావున కావ్యలక్షణముల నొక్కొ-టొక్కటిగ జూచి యిది యెంతవరకు కావ్యమో, దీని యాత్కౌత్కృష్ట్య మేమియో చూతము.

"కం. పురసింధు నగర్తు్వన శశి
సరసీ వన మధు రతిప్రసంగ విరహముల్
పరిణయ తనయోదయ నయ
విరచన యాత్రాజిద్యూత విభు వర్ణనముల్
(నరసభూపాలీయము.)

అనునవి కావ్యమునం దుండవలసిన యష్టాదశవిశిష్టవర్ణనములు. (అనగా పురము, సింధువు, నగరము, ఋతువు, సూర్యుడు, చంద్రుడు, సరస్సు, వనము, మధుపానము, రతిప్రసంగము, విరహము, పరిణయము, తనయోదయము, నయవిరచన, యాత్ర, ఆజి, ద్యూతము, విభువర్ణనము). మఱియు,

ఇందు నొకకొన్ని కడమైన నెంచిచూడ
నదియు నవని మహాకావ్య మనగ బరగు.
(నరసభూపాలీయము.)



నని లాక్షణికులొప్పుకొనుటచే మహాప్రబంధమున కివి యన్నియు నవసరములు కాదని తేలుచున్నది. సోమయాజి కొంతవరకు నష్టాదశవర్ణనలను చాలవరకు ప్రదర్శించి యీకావ్యమునకు మహాకావ్య లక్షణము నిచ్చియున్నాడు.

అభిమన్యుని వివాహసమయమున బురవర్ణనమును జేసెను.

"కం. వివిధాలంకరణంబుల
నవకాంతి వహించి పట్టణంబు వివాహో
త్సవమాధవలక్ష్మికి లలి
తవనంబై యెలమికలిమి తావలమయ్యెన్."

ద్వితీయాశ్వాసమున సూర్యోదయ సూర్యాస్తమయ చంద్రోదయములను విపులముగ వర్ణించి విడిచెను. కీచకుఁడు ద్రౌపదిపై మోహముతో వికలచిత్తుఁడై వనవిహారము సలిపిన సమయమున సరోవరమును, వనమును వర్ణించెను. ఆసమయముననే యాతఁడు నుడివిన,

"సీ. కెంగేలు గేలితోఁ గీలించి నెయ్యంపు
మాటలఁ దగుమఱుమాటలార్తు
గుచము లురంబునఁ గుదియించి క్రమమున
నిఱిసిన కౌఁగిట నింపొనర్తు
నంగుళంబుల నల్ల నలకలఁ గబళించి
కెమ్మోవియాని యెక్కింతుఁగాయ్వ
మనము మనంబునఁ బెనఁచి కేళికిఁ జొచ్చి
నతిఁదేల్తు సౌఖ్యరసంపు నిట్టఁ
దనివు మొదలైనఁజిగురొత్తుతమకమునకుఁ
బ్రాఁకువెట్టుచు మగుడఁ బైఁబడుచు నింతి
వింతభంగుల కెలయించి వెకలిఁ జేసి
యభిమతక్రీడనములకు నలవరింతు."

పలుకులలో రతిప్రసంగ విషయము నరచాటుగనుంచి చేసెను. కీచకుని ప్రసంగమెల్లను విరహపరిపూర్ణమై యున్నది. పర్వారంభమున బాండవులు విరాటపురికి బయలు దేరుసమయమున ధౌమ్యుఁడు వారికి సేవాధర్మముల నెఱింగించి నయవిరచన మాచరించెను. ధర్మజాదుల వైభవమును, మహనీయమూర్తులను వర్ణించి విభువర్ణనమును, గోగ్రహణసమయమున యుద్ధమును, దక్షిణగోగ్రహణానంతరము విరాటధర్మజులచే పాచికలాడించి ద్యూతమును వర్ణించెను. ద్రౌపదిచే గల్లు దేరబంపి మధుపానమును వర్ణించెను. పాండవులు అజ్ఞాతవాసవత్సరమున బడినకష్టములను మరపించుటకో యన నంత్యమున అభిమన్యుని వివాహము వైభవోపేతముగ వర్ణింపబడెను. ఏ మూఁడునాలుగువర్ణనములలో తప్ప నితరము లెల్ల నిండుపుష్టిగను సరసముగను వర్ణింపబడినవి.

ఈకావ్యమునకు నాయకత్వమున కర్హులు ముగ్గురు కలరు. వారు ధర్మజభీమార్జునులు.

"కం. కీర్తిప్రతాపసుభగుం
డార్తావనుఁ డఖిలగుణగణాఢ్యుఁడు బాహా
వర్తిత భూభరుఁడై పరి
కీర్తితుఁడగుభర్త కావ్యగీత ప్రియుఁడై."
(నరసభూపాలీయము)

అనియుండుటంబట్టి కీర్తి ప్రతాపము, ఆర్తావనత్వము, గుణాఢ్యత, భూభరత్వము కలిగినవాఁడు నాయకత్వమున కర్హుఁడని తెలియుచున్నది. ధర్మజుఁడు [illegible] తారుఁడని పేరుగాంచెను.

"......సూరిప్రతి[illegible]దీప
దూర[illegible]
పిరకో[illegible]
తలుఁడు కేవలమర్త్యుఁడే ధర్మసుతుఁడు."

ఇట్టులే భీమార్జునులుఁగూడ,

"కులము మహాభాగ్యము ను
జ్జ్వలత యుదారత మహావిశాలత ధర్మా
కలనయు వైదగ్ధియు"
(నరసభూపాలీయము.)

నను నాయకగుణంబుల జెన్నొంది కథారంగమున ముఖ్యస్థానము వహించి నాయకత్వమునకు నర్హులగుచున్నారు. కాని తఱచిచూచితిమేని వీరిలో ధర్మజుడే నాయకుడని తేలుచున్నది.

మొదట అర్జునుని గైకొందము. ఇతడు కులీనుడు; మహాభాగ్యశాలి; ఉజ్జ్వలపురుషోత్తముడు. ఇంద్రుని అర్ధాసనము నందినమేటి. నివాతకవచకాలకేయాది మహాదానవవీరుల నెదిరించి నెగ్గినప్రతాపశాలి. గంధర్వహస్తగతుడగు దుర్యోధనుని గాచినయుదారుడు. విరాటపర్వకథాభాగమున ప్రాధాన్యమునొందిన యుత్తరగోగ్రహణసమయమున భీరుడగు యుత్తరుని సారథిగాగొని శస్త్రాస్త్రజ్వాలోష్మస్ఫార చతుర్విధోజ్జ్వల బలాత్యుగ్రులగు

"ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు
ద్రోణసుతుండును గర్ణుఁడుం బలు
త్రాణపరాయణత్వమున
దర్పసముజ్జ్వలభంగి నుల్లస
ద్బాణపరంపరల్ గురియ..."

వారిని తలపడి తనమార్గణాగ్నికి వారినాహుతిచేసి వీరవిహారముచేసిన రణకుశలుడు. ఇతని పాత్రము ముఖ్యమైన దయ్యును విరాటపర్వపూర్వార్ధమున నామమాత్రముగానుండి భీముని ముందు నిస్తేజమై యున్నది. ఉత్తరార్ధముననే ప్రాధాన్యము వహించు అర్జునుడు నాయకత్వమునకు జాలడు.

రెండవది భీమునిపాత్రము—ఇతడు

"దుర్వారోద్యమ బాహువిక్రమ రసా
స్తోక ప్రతాపస్ఫుర
ద్గర్వాంధ ప్రతివీర నిర్మథన వి
ద్యా పారగుఁడు."

ఇతని

"...వలమూపులావు మును
నేలవహించిన నాగకూర్మ గో
త్రావనిభృద్దిశాకరుల
కారయనూరటపట్టు......సం
భావన భూజనంబులకుఁ
బందువు......మహోగ్రకోపరే
ఖావిభవంబు వైరులకుఁ
గాలము చేరువ."

లోకకంటకులగు బకహిడింబ కిమ్మీర జరాసంధాది ప్రబలబలోదగ్రులగు రాక్షసులనెందరినో యడంచి ప్రజాసౌఖ్యమునొడగూర్చెను. అట్టివాడు తనకు గాలము చాలనపుడు వంటలవాడయ్యును నిజ[illegible] మహానసగృహా[illegible] చెట్లులను గట్టె[illegible]లవలె విరచుచు, [illegible] వధించెను [illegible] గోగ్రహణమందువ[illegible]యుచు తన వీరవిహా[illegible] నెడప[illegible] [illegible] ధర్మజాదుల [illegible] శాలి. ఇత[illegible] [illegible]పట్యము, [illegible]త్వము నెడల గల విముఖత, ధైర్యము, నిరుపమాన బలసత్త్వము, సాహసము, మొదలగు గుణ

పుంజములు ఇతనికి ప్రధాననాయకత్వమునకు అర్హత నిచ్చును. కాని ఇతడుధర్మజునిముందు వ్యక్తిత్వము లేనివాడగుటచే ప్రధాన నాయకత్వమున కర్హుడు కాడు.

ఇక ధర్మజునిపాత్రవిషయము:

ఇతడు పాండవాగ్రజుడు. నాయక గుణ లక్షణ లక్షితుడు. కాని కథాగమనమున నితని భాగ మత్యల్పము. విరాటపురిలో బ్రవేశించిన తరువాత నాలుగైదుసారుల కన్న నెక్కుడు మన కీతడు కనుపించడు. అదియైనను అక్కడక్కడ. కాని ఆసమయములు కథావిస్తృతికి ముఖ్యములైనవి. కీచకుడు ద్రౌపదిని తన్నినపుడు భీముడు ప్రళయకాల సమవర్తియట్లు యుగ్రుడై, యతని ననునయింప దివురునపుడు హాలాహలము మ్రింగిన శివునియట్లు లాతని నడ్డి కోపానలము నార్పకున్న సమయభంగమై విరాటపర్వవృత్తాంత మన్యథా వర్తిల్లి యుండెడిది. అట్లే ధర్మసూతి దక్షిణ గోగ్రహణమున భీముని బలికొల్పక యూరకున్నచో సుశర్మ విరాటుని బందెగా గొనిపోయి యుండును.

భీమార్జునులను మహాయంత్రములను నడిపించు చతురుడు ధర్మజుడు. వారిబలము, వేగము సర్వమును ధర్మజునియాజ్ఞా దృఢబంధ సంయమితములు. ఇంతటి మహావీరులను ఇచ్ఛవచ్చినటులు నడుపుచు తన చేతిలోని కీలుబొమ్మలవలె నాడించిన ధర్మజుని చాతుర్యమును, నడవడియును, సంయమమును సామాన్యములు కాజాలవు. అందుకుదో డతని సత్యనిష్ఠయును, శాంతమును చంద్రికకు చలువవలె నతని గొప్పదన మినుమడింప జేయుచున్నవి. ఇట్టి ధర్మసూతి నాయకు డనుటకు సందియము లేదు. భీమార్జును లుపనాయకులు. ఒకరుపూర్వార్థమున, నింకొకరు ఉత్తరార్థమున ఉపనాయకులు; ధర్మజుడు నాయకుడు.

రసవిచారణ

రసపోషణమున తిక్కనచూపిన యౌచిత్యము విపులవిమర్శనార్హమగుటచే నావిషయమును ప్రత్యేకించి యొకవ్యాసమున వివరింపనుంటిని. నవరసములను ఔచిత్యము చెడకుండ వానివానిప్రాముఖ్యమునకు విరోధము లేకుండ వర్ణించుటలో తిక్కనచూపిన నేర్పు ప్రశంసింపదగినది.

ప్రధానరసము నాయకుని యవలంబనమున వర్ధిల్లుట ప్రసిద్ధము. వసుచరిత్రమునందలి శృంగారము వసురాజు నూతగా గొని వర్ధిల్లినది. ప్రభావతీప్రద్యుమ్నమునందు ప్రద్యుమ్నుడు నాయకుడు. శృంగార మాతని నాశ్రయించెను. ఈవిధముగ జూచినచో విరాటపర్వమున ధర్మరాజు నాశ్రయించినశాంతమే ప్రధానరసము. [illegible] కీకావ్యమునం [illegible] ప్రధాన మున్న దనుటకు గాడ కారణములు [illegible] టకు [illegible] వంతు [illegible] లగ్గిచ్చబడినటులు [illegible] తమూ [illegible] ప్పదు. [illegible] ధౌమ్యు [illegible] ధర్మజు డవలంబించి [illegible] కుపదేశించినది.



ధర్మజునిశాంతము భీమార్జునుల వీరము ను గొంతవరకును లోబరుచుకొని ప్రకాశించి

నది. ధర్మజునిశాంతమునకును, భీమునివీరమున నకును సంఘర్షణము ప్రాప్తించిన చోటులం దెల్ల శాంతమునకే పైచేయి యయ్యెను. అందుచే శాంతమే ప్రధానరసమని చదువరులను మానింపవలసిన యవసరముగూడ గలుగుచున్నది.

కాని విరాటపర్వమును జదివి పుస్తకమును మూసినయనంతరము భీముని బాహుబలప్రకటనోపయోగములగు సాహసకృత్యములును, అర్జునుని నిరంకుశవీరవిహారమును చదువరి మనఃక్షేత్రమున రాజ్యముచేసినట్లు ధర్మజుని శాంతము చేయలేదు. ఆతనిశాంతము ప్రశంసార్హమయ్యును భీమార్జునుల వీరము ముందర నిస్తేజస్కమగుచున్నది. వారి వీరమునకున్న నిశితత్వమును ప్రతిభయు ధర్మజుని శాంతమునందు గోచరించుటలేదు.

అదియును గాక వీరము పర్వమునందంతటను అనుస్యూతమై యున్నది. నిశ్చింతగ పాండవులు ఊడిగము నంగీకరించుట యందే వీరమున్నది. భీముని వినోద కృత్యములందు గూడ నున్నరస మిదియే. కీచక, ఉపకీచకాదుల సంహారమునందును, దక్షిణోత్తరగోగ్రహణములందును గూడ వీరము వ్యాపించి యున్నది. ఇంత వ్యాప్తిగాంచిన వీరము ముందు శాంత మొదిగియుండుట యం దాశ్చర్యము లేదు. అందుచే శాంతమునకు బ్రధానస్థాన మబ్బకున్నది. వీరమే కావ్యము నందలి రసము. విరాటపర్వము వీర రసాత్మక మగు మహాకావ్యము.

నాయకుని యవలంబనమున ప్రధాన రసము పోషణము నొందినచో నాయకగుణ వర్ణనము విరివిగను, ప్రశస్తముగను జరుగుటయే కాక కావ్యమునందలి వివిధరసములకు సామరస్య మలవడి రసవైషమ్యము లేకుండ నుండును. కాని సోమయాజి యీవిషయమున మామూలుమార్గమును విడచి తన యద్భుత రచనాకౌశలమును జూపినాడు. ప్రధానరసము భీమార్జునుల యవలంబనమున వృద్ధిపొందినను ధర్మజుని పాత్రపోషణ యనువుగను, సంపూర్ణముగను, ప్రశంసా పాత్రముగను జరిగినది. నిరాక్షేపముగ నాయకుడు ధర్మజుడగుచున్నాడు. అంతమాత్రమున భీమార్జునుల పాత్రములకు న్యూనతగల్గుటలేదు. భీమార్జునులవలన ధర్మజునకుగూడ న్యూనతగలుగుటలేదు. వారి పాత్రపోషణము పరస్పర గుణప్రకటనమునకు సహాయకారియై కావ్యమునకు అందమునిచ్చుచున్నది.

రసప్రకటనముకూడ నటులే యున్నది. ఇందునవరసములును బ్రకటితములైయున్నవి. ఆయాస్థానములం దవి యుచితముగను, రసవంతముగను [illegible] రసముల నేర్పరించుట [illegible]లంతులగు కవుల[illegible]సాధ్యము మును [illegible] విరుద్ధ స్వభావముగల శా[illegible] ఇందుగ[illegible] మైత్రి య[illegible]ర్వము.

వీరమ[illegible]ప్రధాన[illegible] స్థాయీ భావమును [illegible]చుచున్నది.

ద్రౌపదీకీచకుల [illegible]లంబనమున బెరిగినశృంగారము మూలమున ద్రౌపదీశోకమున స్ఫురించి

నకరుణము, కీచకవధయందు దుదయించినఅద్భుత రౌద్రములు పోషింపబడినవి. ఈశృంగారము గూడ స్వతంత్రమైన నిలుకడలేక భీమునివీరము నకు లొంగి యంగిరసముగా మారినది. ఇటులే ఉత్తరుని యవలంబనమున బెరిగిన హాస్యమును తత్సమయమున బోషింపడిన భయానక బీభత్సములును అర్జునునివీరమున కంగభావమున మెలగుచున్నవి. అందుచే శృంగార కరుణాద్భుత హాస్యభయానక బీభత్సరౌద్రములు వీరమున కంగరసములై దానికి ప్రాధాన్యము నిచ్చుచున్నవి. మిగిలినది శాంతము. దీనికి ప్రత్యేకమగు నిక్కడ గన్పించుచున్నది. నాయకు నాశ్రయించియున్న యీరసమున కామాత్రము స్వతంత్రస్థాయియుండుట సమంజసమే.

ఇట్లు రెండురసములకును స్వతంత్రమగు అవలంబనమున్నను వానికి పరస్పర వైరుధ్యము సిద్ధింపకుండ సోమయాజిచూపిన నేర్పు చూడదగినది. ప్రధానరసమగు వీరము అవలంబనముగాగొనిన భీమార్జునులు నాయకుడగు ధర్మజుని కనుసన్నల మెలగుటంజేసియు, అతని సమక్షమున వీర మొదిగియుండుటంజేసియు, నాయకు నాశ్రయించిన వీరమునకు గౌరవమగు స్థానము కుదిరినది.

పురాణశకలమగు విరాటపర్వమును గావ్యముగా మార్చి తిక్కనసోమయాజి గుణరూపములందు మాతృకకును, తనగ్రంథమునకు ననేకవిషయములందు భేదమును గన్పరచెను. ఈభేదము లందముగను, రుచికరములుగను నుండి పాఠకలోకమున కానందము నొసంగుచు తిక్కనయొక్క రచనాసామర్థ్యమును వేనోళ్ల జాటుచున్నవి. విరాటపర్వమును గావ్యముగా మార్చుటచే సోమయాజి తెలుగుగ్రంథమునకు మూలమునందులేని చవి తెచ్చిపెట్టి పండితపామరజనానందానుసంధాయియై వారి కృతజ్ఞతకు బాల్పడినాడు.

ఆత్మజ్ఞానము


(బరన్సుకవిపద్యమున కనువాదము)

కొప్పర్తి నారాయణమూర్తి గారు, బి.ఏ., యల్.టి. [సాహితీసమితి]


వ్యాసకర్త



మనల నొరులెరుంగుగతిని మనము మనల
నెరుగ నొద్దేని యొకవ్యక్తి వర లెనేని
ఎంత బాగుండునో యెంచ నెవరికగును?
తప్పులన్నిటిని మనము దాటగలము
తెలివిమాలిన యూహలు తొలగిపోవు,
మనల భేదించు వైరము ల్మాయమగును!



ప్రసంగోచిత వేదవాక్యములు

పారనంది సర్వేశ్వరశాస్త్రి గారు

పఠన పాఠన శ్రవణములచే ద్విజులకు గొప్పఫలము నిచ్చు శ్రీమత్కృష్ణయజుర్వేదమున నచ్చటచ్చట ప్రసంగోపయుక్తములును రత్నసమానములు నగువాక్యము లనేకములు కలవు. అందు కొన్నిటిని మాత్ర మీదిగువ సుజనమనోరంజనార్థము తెలియపరచుచు భాష్యానుసారముగ వానియర్థముంగూడ సంగ్రహించి వ్రాయుచున్నాను.

సంహితాభాగము

కాండ ప్రపాఠ
ము కము

1. 1—5 "శతాయుః పురుషః"

పురుషుడు నూరుసంవత్సరము లాయుర్దాయము కలవాడు. ఇది సర్వసాధారణము. ఈ యాయుర్దాయము వారువారుచేయు ధర్మాధర్మములచే వృద్ధిక్షయముల నొందుచుండను.

2. 1—5 "త్వాష్ట్రాః పశవ ఉచ్యన్తే"

పశువులు త్వష్టృదేవసంబంధము లయినవి. జ్ఞానము లేనివానిని పశుసమానునిగ నెంచి ఆయర్థమున 'పీడాక త్వాష్ట్రి' మని పరిభాషతో నందురు.

3. 1—5 "రజతగ్ం హిరణ్య మదక్షిణ్యం"

వెండి దక్షిణగా నిచ్చుటకు యోగ్యముకాదు.

4. 1—7 "ప్రజాపతిః ప్రజా అసృజత"

బ్రహ్మదేవుడు ప్రజలను పుట్టించెను.

5. 2—1 "మనుష్యాస్సర్వాంవాచంవదన్తి"

దంతపటుత్వముకలవారు అక్షరలోపము లేక సంపూర్ణ మగువాక్కులను పలుకుచున్నారు. మనుష్యులాంధ్రగీర్వాణాది సకలభాషారూప మగు వాక్కులను పలుకుచున్నారనియు జెప్పవచ్చును.

6. 2—2 "పవిత్రంవై హిరణ్యం"

బంగారము పవిత్రమైనది=శుద్ధికరము

7. 2—2 "అగ్ని స్సర్వా దేవతాః"

అగ్ని సమస్తదేవతా స్వరూపుడు.

8. 2—2 "యద్వై కించ మను రవద త్తద్భేషజం"

మనువు ధర్మవృద్ధుడుగనుక నతడేమి మంత్రమును గాని ధర్మమునుగాని చెప్పిన నదియౌషధప్రాయము. మనుధర్మశాస్త్రమునకు ప్రాముఖ్యము నిట్లు వేదముకూడ చెప్పుచున్నది.

9. 2—3 "ప్రజాపతే స్త్రయస్త్రిగ్ంశ ద్దుహితర ఆసన్"

బ్రహ్మకు ముప్పదిమూడురు (అశ్విన్యాదులు) కుమారిక లుండిరి.


10. 2—3 "[illegible]పమే వాస్య తన్[illegible]నం వ్యాచష్టే"

వీని స్వరూపమే వీని సామర్థ్య[illegible] జెప్పుచున్నది.

11. 2—[illegible] "[illegible]"

అనృతము[illegible]లుకకూడదు.

12. 2—6 "అగ్నే స్త్రయో జ్యాయాగ్ంసో భ్రాతర ఆసన్"



అగ్నికి ముగ్గురన్నలుండిరి. భూపతి, భువనపతి, భూతపతి అనువారలు.

13. 2—6 "మత్స్యంధియాధియాఘ్నన్తి"

అగ్నిశాపముచే జాలరులు బుద్ధిపుట్టినప్పుడెల్ల మత్స్యములను కొట్టుచున్నారు.

14. 5—2 "న హ్యపక్షః పతితుమర్హతి"

రెక్కలు లేనివాడెగురజాలడు.

15. 5—4 "సుకృతాం వా ఏతాని జ్యోతీగ్ంషి యన్నక్షత్రాణి"

నక్షత్రములనునవి (అశ్విన్యాదులుగాక తక్కినవి) శాస్త్రోక్తపుణ్యకర్మములను చెప్పినట్లు చేసిన మహానుభావుల ప్రకాశములు.

16. 5—6 "ఆపోవా అగ్నే ర్భ్రాతృవ్యాః"

నీరు అగ్నికి వైరి.

17. 6—1 "ఏకహాయనా మనుష్యా వాచం వదన్తి"

ఒకసంవత్సరము వయసుగల మనుష్యులు మాటలాడుట కుపక్రమింతురు.

18. 6—1 "అర్ధోవా ఏష ఆత్మనోయత్పత్నీ"

భార్యతనకు అర్ధభాగము=అర్ధాంగి.

19. 6—3 "ఏషవా అనృణో యః పుత్రీ యజ్వా బ్రహ్మచారివాసీ"

ప్రతిబ్రాహ్మణుడును పుట్టినతోడనే దేవ పితృ ఋణములతో నుండునుగాన నెవడు సంతానవంతుడును యజ్ఞములు చేసినవాడును, బ్రహ్మచారియై వేదాభ్యాసము జేయుచు గురుకులవాసము నొనర్చినవాడు నగునో యాతడే మీదజెప్పిన ఋణత్రయము లేనివాడ (అనృణుడు) గును.

20. 6—4 "త్రయః పశూనాగ్ం హస్తాదానాః పురుషో హస్తీ మర్కటః"

పశువులలో మనుష్యుడు, ఏనుగు, కోతి అను నీమూడుజాతులును వాని యాహారమును హస్తముచే గ్రహించి తినును. మిగిలిన గోమహిషాదులు చేతితో దీసికొనక ముఖముచేతనే గ్రహించితినును.

21. 7—4 "అగ్నిర్హిమస్య భేషజం"

అగ్నిహోత్రుడు మంచునకు (చలికి) ఔషధము. అనగా చలిని పోగొట్టువాడు.

బ్రాహ్మణభాగము

22. 1—4 "బ్రాహ్మణోవై సర్వాదేవతాః"

బ్రాహ్మణుడు సమస్త దేవతాస్వరూపుడని భావము.

23. 2—1 "వత్సం జాతం దశరాత్రిర్న దుహన్తి"

గోవు ప్రసవించిన (ఈనిన) పిదప పదిరాత్రులా గోవుయొక్క పాలుపితుకరు; అనగా నాగోక్షీరములు అపుడు త్రాగకూడదు. ఈసంగతి ధర్మశాస్త్రమునందును చెప్పబడియున్నది.

ఆరణ్యకభాగము

24. 5—1 "ఉపదీకా యత్ర క్వచఖనన్తి తదపోభిత్రృదన్తి"

చెదలు వానిముఖముచే నెచట త్రవ్వునో యచట నీరుకల్గి ఆప్రదేశము [illegible]



ఉపనిషద్భాగము

25. 1—11 "సత్యంవద; ధర్మంచర; మాతృదేవోభవ; పితృదేవోభవ; ఆచార్యదేవోభవ; అతిథిదేవోభవ"

సత్యమును పలుకుము; ధర్మము జేయుము; తల్లి, తండ్రి, గురువు, అతిథి, వీరలు దేవునివలె సేవింపదగినవారు.

26. 4_11 "వృక్షస్య సంపుష్పితస్య దూరా
[ద్గంధో వాతి"

పుష్పించిన వృక్షముయొక్క పరిమళము దూర మునుండి వాయువుచే వీచబడును అనగా పరిమిళము చాలదూరము వ్యాపించునని భావము.

27. 4_11 "అణోరణీయా న్మహతో మహీ
[యాణ్"

ఆత్మపదార్థము చిన్నవస్తువుకంటె చిన్నది. గొప్ప (పెద్ద) వస్తువుకంటె పెద్దదియు.

28. 4_10 "చత్వారిశృంగా త్రయో అస్య
[పాదాః"

ఓంకారస్వరూపుడగు పరమాత్మకు నాలుగు కొమ్ములు మూడుపాదములును కలవు. అనగా అకారోకార మకారనాదములను నాలుగుశృంగము లనియు విశ్వతైజసప్రాజ్ఞులను ముఫ్వురు పాదములనియు భావము. మరియు, నాలుగువేదములు శృంగములు నిత్యబద్ధ ముక్త రూపములను మూడును పాదము లనియును.

29. 4_63 "దానేన ద్విషంతో మిత్రాభవంతి"

ధనము నిచ్చుట దానము. దానిచే శత్రువులు కూడ మిత్రులగుచున్నారు.

30. 4_63 "లోకే ధర్మిష్ఠం ప్రజా ఉపసర్పన్తి"

లోకమున ధర్మమునందున్న వానిని (గరాత్మధర్మ నిర్ణయార్థము) ప్రజ లనుసరింతురు.

ప్రణయకథ


విద్వాన్ కోపల్లె శివకామేశ్వరరావు గారు

తనకై కాదె తపించుచుంటిఁ; దరుణీత్వం బోచెలీ యింత చు
ల్కనయైనానో; కడలేదొ యీవిరహానై ల్యచ్ఛన్నదుర్లోకలో
కనివాసంబున; కింత వంత కలదో కాంత ప్రతీక్షాతప
స్సున; నారుక్మిణి యేమి నోచినదె? కృష్ణుం డామె రూపందు రే?

నిలుమని యింతప్రేమ నవనీతము చూపి, మనస్వినీమన
స్సుల కది పూతగా నొసఁగి చొక్కఁగఁజేయుటయే యెఱుంగుఁగా
కల లలనారహస్యములయందలిభావము లేర్పరించు నే
ర్పులుగలవాఁడె వాఁడు, చెలి, పొమ్మిఁకఁ జెప్పకు నీవు వార్తలన్.

నిలువం డొక్కట, నెల్లయందునను దా నే యుండు [illegible]
చలుఁ డయ్యో! తనచేయివట్టికొని యా [illegible]
లల నూఁగం దలపెట్టినాముగద, లీలామూ [illegible]
లలకు న్నాబయుటకంటె నోచెలియ, మేల్గా [illegible]

విసమగు వానిముచ్చటల విందొనరింపుము [illegible] దాన వె
క్కసమగు నీశరీరమును గాష్ఠసమానమునుజ్ [illegible]
ముసిముసినవ్వుతో నెదురుముద్దులకై మొగమిచ్చు మన్మనః
కుసుమరస ప్రమత్తు యదుకుంజరు నాత్మకు నాత్మఁ జేర్చెదన్.



భారతి

శ్రీనాథకవిరాజీయము

కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారు

(వెనుకటిసంచిక తరువాయి)

ప్రౌఢదేవరాయలు

(ప్రతీహారిం జూచి) వారి నిట శీఘ్రముగం బ్రవేశపెట్టుము; పొమ్ము. (కొలువుఁ గలయఁ బరికించి) విద్వాంసులారా! కవులార! మీ రీశ్రీనాథు నెఱుంగుదురా? ఈతఁ డేదేశము వాఁడు?

డిండిమభట్టు

వీని నేను గని యెఱుంగను గాని విని యెఱుం గుదును. ఈతఁడు మనకు శత్రువైన కొండవీటిరాజుకడ నుండిన తెలుఁగుకవి. శ్రీహర్షుని శృంగారనైషధముఁ దెలుఁగునకుం బరివర్తనముచేయుదు నని డుముఫులు తగిలించి మామిడిసింగయ్య కిచ్చినాఁడు. కులమువాఁడు గావున నితని నతఁడు గౌరవించి రాజుకడ సన్మానము గలిగించినాఁడు. విద్యాసనాథుఁ డనుసీశ్లోకాదిపదము నేతిబీరకాయవంటిది.

శ్రీనాథుఁడు

(శిష్యులతోఁ బ్రవేశించి) 'రాజ న్నభ్యుదయోస్తు తే' (చే యెత్తి దీవించును).

ప్రౌఢదేవరాయలు

కవిరాజా! ఇందు విశ్రమింపుము. (పీఠముం జూపును.)

(శ్రీనాథుఁడు విశ్రమించును.)

ప్రౌఢదేవరాయలు

(శ్రీనాథునిం జూచి) కవీంద్రా! మీనివాసంబునఁ బవిత్రమైనక్షేత్ర మెయ్యది?

శ్రీనాథుఁడు

"సీ. పరరాజగిరిదుర్గవరవైభవశ్రీలఁ
గొనకొనిచెడనాడు కొండవీడు
పరిపంథిరాజన్యబలముల బంధించి
కొమరుమించినచోడు కొండవీడు
ముగురురాజులకును మోహంబు పుట్టించు
గుఱుతైనయరిత్రాడు కొండవీడు
చటులవిక్రమకళాసాహసం బొనరించు
కుటిలాత్ములకుఁగాడు కొండవీడు
జనన ఘోటకసామంతసరసవీర
భటనటానేకహాటక ప్రకటగంధ
సింధురారావమోహనశీలఁ దనరు
కూర్మి [illegible] జోడు కొండవీడు."

డిండిమభట్టు

శ్రీనాథా! విద్యా[illegible] పేరు పెట్టు కొంటివి. [illegible] వేశ్యా[illegible]యనమ్ము చేసితివి? నీక[illegible]

శ్రీనాథుఁడు

నావిద్యాభ్యాసము పెద్దలయనుగ్రహమే; బిరుదము నట్టిది యే.

డిండిమభట్టు

నీవు తెలుఁగుకవిత్వము చెప్పెదువా?

శ్రీనాథుఁడు

సంస్కృతప్రాకృతాదికవిత్వమును.

డిండిమభట్టు

అబ్బా! సంస్కృత ప్రాకృతాదికవిత్వమును జెప్పఁ గలవా! నీకు శాస్త్రవాసన యున్నదా?

శ్రీనాథుఁడు

అది యిప్పుడు చప్పనిమాటలతోఁ జెప్ప నేమిటికి?

ప్రౌఢదేవరాయలు

కవిరాజా! నీవు పెక్కుదేశములు తిరిగి పెక్కుర నోడించిన గండరగండ వని వినుచున్నాము; సత్యమా?

శ్రీనాథుఁడు

దర్శనార్థినై వ్రాసిపంచినపత్రమందే తద్విషయ మున్నది; చిత్తగింపుఁడు.

ప్రౌఢదేవరాయలు

(పత్రముం ద్రిప్పి చూచి) ఇం దేమి వ్రాసితివో నీవే చదువుము. (శ్రీనాథుని చేతి కిచ్చును.)

శ్రీనాథుఁడు

(పత్రముం బుచ్చుకొని)

"సీ. డంబు సూపి ధరాతలంబుపైఁ దిరుగాడు
కవిమీఁదఁ గాని నాకవచ మేయ
దుష్ప్రయోగంబుల దొరకొని చెప్పెడు
కవిశిరస్సునఁ గాని కాలు సాఁప
సంగీతసాహిత్యసరసవిద్యల నేర్చు
కవులజొమ్ములు గాని కాల్చి విడువ
చదివి చెప్పఁగ నేర్చి సభయందు విలసిల్లు
కవినోరు గాని వ్రక్కలుగఁ దన్న
దంటకవులకు బలుపైనయింటిమగఁడఁ
గవులవాదంబు విన వేడ్క గలిగె నేని
నన్నుఁ బిలిపింపు మాస్థానసన్నిధికిని
లక్షణోపేంద్ర! ప్రౌఢరాయక్షితీంద్ర!"

ప్రౌఢదేవరాయలు

సంతోషము; సంతోషము. (డిండిమునిం దిలకించి) కవీంద్రా! కొన్నినాళ్లనుండి వాదభోజనము లేక యుపవసించితి నని యింతకు మున్న చెప్పి యుంటివి కదా! ఇదె శ్రీనాథకవిసార్వభౌముఁడు. ఈపండితునితో శాస్త్రవాద మొనర్పుము. చూతము. (భటునిం దిలకించి) నీవు పోయి చంద్రభూషక్రియాశక్తి గురువర్యులం దోడుకొని రమ్ము.

భటుఁడు

మహాప్రభూ! వారు వచ్చి హజారుకడ వేచి యున్నారు. తోడుకొనివచ్చెద. (నిష్క్రమించును.)



చంద్రభూషక్రియాశక్తి

(ప్రవేశించి) [illegible]విజయోస్తు."

ప్రౌఢదేవరాయలు

గురువర్యా! ఇందు [illegible].

(చంద్రభూషక్రియాశక్తి [illegible].)

ప్రౌఢదేవరాయలు

పండితాగ్రణీ! ఈపండితు లిరువురును శాస్త్రవాదంబు గావించెద రఁట! వీరివాదోపవాద

ములు విని జయాపజయములు నిర్ణయింపఁ గోరుచున్నవాఁడ.

శ్రీనాథుఁడు

వాదమునకు మున్ను పణంబు నిర్ణయింప వలసియున్నది.

డిండిమభట్టు

నేను నావాదంబున నోడితి నేని నాసార్వభౌమ బిరుదమును వదలుకొని నాయీకంచుఢక్కం బగులఁ గొట్టించుకొందును.

శ్రీనాథుఁడు

నే నోడితి నేని నాసార్వభౌమబిరుదమును విసర్జించుకొని యధోముఖుండ నై పోయెదను.

ప్రౌఢ దేవరాయలు

ఈసంస్థానంబున విజయ మందినవారికి స్వర్ణాభిషేకంబు చేయునాచారము కలదు గావున నే నట్లు కావించెదను.

చంద్రభూపక్రియాశక్తి

పండితులారా! మీ రిపుడు పెక్కుశాస్త్రంబులు చర్చింప నక్కఱ లేదు గాని యొక్క శబ్దవిచారముమాత్రము చేయుఁడు వినెదము.

డిండిమభట్టు

(శ్రీనాథునిదిక్కు మొగం బై) అయే! కిం బహునా; ఉచ్యతాం నిత్య శ్శబ్ద ఆహో స్విత్కార్యః?

శ్రీనాథుఁడు

నిత్య మేవ హి శబ్దః న హి కార్యః.

డిండిమభట్టు

తత్ర కిం ప్రమాణమ్.

శ్రీనాథుఁడు

"సిద్ధే శబ్దార్థసంబంధే" ఇతి వార్తిక మేవ తత్ర ప్రమాణమ్.

డిండిమభట్టు

అహో కూలంకషం తే పాండిత్యం. కిం సిద్ధ శబ్దస్య నిత్యార్థకత్వం వర్ణ్యతే?

శ్రీనాథుఁడు

క స్తత్ర దోషః? సిద్ధా ద్యౌః, సిద్ధా భూః, సిద్ధ మాకాశ మితి లోకవ్యవహార మప్యజానతా కి మాక్షిప్యతే.

డిండిమభట్టు

అస్తు నామ లోకవ్యవహారో నిత్యార్థవిషయకః కిం నాస్తి కార్యార్థవిషయకో లోకవ్యవహారః; సిద్ధ మన్నం, సిద్ధ స్సూపః, సిద్ధా యవాగూ రితి.

శ్రీనాథుఁడు

వర్తతాం నామ లోకవ్యవహారః నహి కార్యస్య సిద్ధత్వం వక్తుం శక్య మస్మిన్ తంత్రే "కిం కార్య శ్శబ్దోథ సిద్ధః" ఇతి వాదినా సంగ్రహే పక్షద్వయవిచారః [illegible] తత్ర [illegible] ద్వంద్వి భా[illegible] సిద్ధ శబ్దస్య [illegible] తస్య ని[illegible]కత్వం సిద్ధం. తత్సమాస[illegible] త్రత్వా[illegible]తాపి సిద్ధశబ్దస్య నిత్యార్థకత్వ మేవేతి నిర్ణయ[illegible]



డిండిమభట్టు

నను భోః కి మే[illegible] [illegible]ఖ్యాతవ్యతాశ్రమేణ య[illegible]ద్యేవ మేవ స్వస్వాప్యాశయ స్తదా ఆచార్యః కాత్యాయనః

కిమర్థం నాపాదయేత్ "నిత్యే శబ్దార్థసంబంధే" ఇతి. తస్మా న్న నిత్య ఏవ శబ్ద ఇతి చతుర్ముఖే నాపి వక్తుం శక్యం; కిముత భవతా ఏకముఖేన.

శ్రీనాథుఁడు

అలమలం భో సర్వజ్ఞంమన్య! శ్రుణు. అయం ఖలు నిత్యశ్శబ్దః నావశ్యం కూటస్థే ష్వవిచాలిషు భావేషు దృశ్యతే. కింతు "నిత్య ప్రహసితః, నిత్యప్రజ్వలితః" ఇత్యాభీక్ష్ణ్యేఽపి వర్తతే. తదత్రాపి నాపాకృతః ప్రయత్న వ్యాఖ్యాతవ్యతాశ్రమః. తత ఏ వాచార్యః కాత్యాయనః "మంగళా దీనీహ శాస్త్రాణి ప్రథంతే వీరపురుషాణి చ భవంతి. ఆయుష్మత్పురుషాణి అధ్యేతారశ్చ సిద్ధార్థా యథా స్యు"రితి న్యాయానురోధేన మంగళ ముద్దిశ్య 'వ్యాఖ్యానతో విశేషప్రతిపత్తి ర్నహి సందేహా దలక్షణ' మితి వ్యాఖ్యానేన నిత్యార్థకతాం చ నిశ్చిత్య ఏకనాళే ఫలద్వయవత్ ఏకశబ్దే నైవఅర్థద్వయలాభం సంపాదితవాన్ అతః శబ్దః నిత్య ఏవ నతు కార్య ఇతి సిద్ధాంతః. అత్రముఖపిధాన మేవ భవత శ్శరణమ్.

చంద్రభూషక్రియాశక్తి

పండితులారా! మీరిఁక వాదింపనక్కఱలేదు. మీ వాదోపవాదములు నిలుపుఁడు. మహారాజా! మన డిండిమభట్టారకునివాద మోడినది. శ్రీనాథకవిసార్వభౌముని వాదము గెలిచినది.

ప్రౌఢదేవరాయలు

డిండిమభట్టారకా! నీ సార్వభౌమ బిరుదము పోయినది. నీడిండిమముం దీసి యిటు పెట్టుము. శ్రీనాథా, నీవు సార్వభౌముఁడ వైతివి.

శ్రీనాథుఁడు

మఱి యితర శాస్త్రములందుఁ గాని కవిత్వమందుఁగాని నన్నుఁ బరీక్షింప నెంతురా?

ప్రౌఢదేవరాయలు

నీవు సర్వసమర్థుఁడవు నిన్నుఁ బరీక్షించుటకు మముబోంట్లు చాలరు. నీవు శారదాదేవి యపరావతార మని నామదికిం దార్కాణమైనది. నీగ్రంథరాజములే నీకవితా మహత్త్వమును వేయినోళ్లం జాటుచున్నవి. వేఱపరీక్ష యేమిటికి?

(డిండిమభట్టుకంచుఢక్కం దెచ్చి రాజునెదుటఁ బెట్టును.)

(ప్రౌఢదేవరాయలు దానింబగులఁగొట్టించును.)

డిండిమభట్టు

(తనలో) అయ్యో! నాపేరంతయు నొక్కశబ్దములోనే పోయినది. ఇఁక నిట నుంటినేని మఱియుఁ బరాభవం బగును. (దీనవదనుండై ముఖవస్త్రము [illegible]ంచును.)

(భటులు స్వర్ణ[illegible]కాద్యభిషేక [illegible]ంబులు దెచ్చి పెట్టుదురు.)

ప్రౌఢదేవరాయలు

సార్వభౌమా! స్వర్ణా[illegible]గావించెదము; సన్నద్ధుఁడ[illegible]

శ్రీనాథుఁడు

"చ. జననాథోత్తమ, దేవరాయనృపతీ,
చక్రేశ, శ్రీవత్సలాం

ఘన సంకాశ మహా ప్రభావ, హారిర
తా దళ! నాబోటికి
గు నృపస్తోత్ర సముద్భవం బయిన వా
గ్దోషంబు శాంతంబు గాఁ
గనకస్నానము చేసి కాక పొగడం
గా శక్యమే దేవరన్."

ప్రౌఢదేవరాయలు

(శ్రీనాథుని మెడలోఁ బుష్పహారము వైచి స్వర్ణాభిషేకము చేయును.)

శ్రీనాథుఁడు

(రాజు దిక్కు మొగంబై)

"శా. జోటీ! భారతి! యార్భటిన్ మెఱయు మీ
చోద్యంబుగా నేను గ
ర్ణాటాధీశ్వరు దేవరాయనృపతి
న్నాసీరధాటీ చమూ
కోటీఘోటక ఘట్టికాఖురపుటీ
కుట్టాక సంఘట్టన
స్ఫోటీభూత ధరారజశ్ఛలు కితాం
భోటిం బ్రశంసించెదన్."

[తెరపడును.]

స్థలము—మొదటిదుర్గపరిసరమార్గము

[శ్రీనాథుఁడు శిష్యులతో నడుమనుఁ బ్రవేశించును]

శ్రీనాథుఁడు

శిష్యులారా! మనకుఁ బ్రౌఢదేవరాయల యాస్థానమున విజయంబు సిద్ధించినది. మఱియుం గొన్ని సంస్థానముల విజయంబు నొంది శ్రీశైలయాత్ర సేవించుకొని యిల్లు చేరం దలంచి యుప్పరంబున కరుదెంచితిమి కదా! ఇట నెట్లు ప్రవర్తింపఁ గలమో తెలియదు.

శిష్యులు

కవిసార్వభౌమా! డిండిమభట్టారకుని డిండిమము పిండిపిండి గావించినప్పుడే మీకు సర్వదేశవిజయ మనుట సిద్ధాంతము. ఈసంస్థానమన నెంత?

శ్రీనాథుఁడు

అట్లనరాదు. ఈసంస్థానాధీశ్వరుండు విద్వదగ్రేసరుఁడు; సర్వజ్ఞబిరుదాంకితుఁడు. బహుగ్రంథకర్తయై ప్రఖ్యాతిం గన్నవాఁడు.

"సీ. క్షితిలోన సర్వజ్ఞసింగనృపాలుండు
బలవైరిసన్నుతపౌరుషుండు
లలిఁ గావ్యనాటకాలంకారచతురుండు
సకలశాస్త్రార్థవిశారదుండు
వలనొప్ప సింగభూపాలీయనామక
గ్రంథంబు రచియించెఁ గౌతుకమున
మును భాగవతమును దెనుఁగుచేసినయట్టి
బమ్మెరపోతన బాగుమీఱఁ
దనకుఁ జెప్పినభోగినీదండకమును
వెలయ నితరకవీంద్రులు విప్రవరులు
కోరి చెప్పినపద్యముల్ కొని ముదాప్తిఁ
బెంపుతో … పడసె."

శిష్యుఁడు

బ్రాహ్మదత్త … ప్రసాదము … కసాధ్యం … నుండదు.

శ్రీనాథుఁడు

అంతేవా … సమయమున … ణకుం దెచ్చితిని … విశ్వమిత్ర … సరస్వతిం బ్రస్తుతించి ప్రత్యక్షంబు చేసికొనియెదం గాక. (సుఖాసనాసీనుఁడై కనులు మూసికొని ధ్యానించు)

"సీ. దీనారటంకాల దీర్ఘమాడించితి
దక్షిణాధీశుముత్యాలశాల
పలుకుతోడై తాంధ్రభాషామహాకావ్య
నైషధగ్రంథసందర్భమునకుఁ
బగులఁ గొట్టించి తుద్భటవివాదప్రౌఢి
గౌడడిండిమభట్టుకంచుఢక్క
చంద్రభూషక్రియాశక్తి రాయలయొద్దఁ
బాదుకొల్పితి సార్వభౌమబిరుద
మెటులు మెప్పించెదో నన్ను నింక మీఁద
రావుసింగమహీపాలు ధీవిశాలు
నిండుకొలువున నెలకొనియుండి నీవు
సరససద్గుణనికురుంబ, శారదాంబ!"

(శారదాదేవి ప్రత్యక్షమై శ్రీనాథునిశిరముపైఁ గరము వెట్టి దీవించి యంతర్ధానమగును.)

(శ్రీనాథుఁడుశిష్యులతో లేచినిష్క్రమించును.)

స్థలము—సభాభవనము

[అపటిక్షేపంబున సింహాసనాసీనుఁ డైనసింగభూపాలుఁడు మంత్రిసామంతాదులతోఁ గొలువుదీరి కానుపించును.]

సింగభూపాలుఁడు

శ్రీనాథకవిసార్వభౌముఁడు పెదకోమటి వేమభూపాలుని యనంతరము తనవిద్యావైశద్యమున దిగ్విజయంబు సేయ నెంచి వివిధదేశంబులం బరిభ్రమించుచుఁ బ్రౌఢదేవరాయల యాస్థానంబునకు వచ్చి నానావిద్యల వాదోపవాదములు ప్రస్తరించి గౌడడిండిమభట్టు నోడించి వానికంచుఢక్కం బగులఁ గొట్టించుటయే కాక రాయలముత్యాలశాలలోఁ గనకాభిషేకంబు నొంది యున్నవాఁడఁట! అట్టి మహాకవిసందర్శనభాగ్యంబు ననుబోఁటి తామెటికి లభించునే? లభించినఁ గదా నాజన్మము సాఫల్య మగుట.

మంత్రి

అవు నది యట్టిదియే. కాని దిగ్విజయంబు సేయ నెంచినకవి మనయాస్థాని విజయంబు నొందకున్న నితరవిజయంబు విజయంబా? శ్రీనాథుఁ డిట్లెఱుంగఁడా? అతం డేల సర్వజ్ఞశిఖామణిం జూడ రాకుండును? రాకున్న నాఁటికిఁ జూచుకొందము. ఇప్పు డీకొందలం బేమిటికి?

దౌవారికుఁడు

(ప్రవేశించి) శ్రీనాథుఁ డనుకవిసార్వభౌముఁడు దర్శనార్థియై శిష్యులతో వచ్చి హజారము కడ వేచియున్నవాఁడు.

సింగభూపాలుఁడు

హా హా! ఆడఁ బోయినతీర్థ మెదు రైనట్లు మాటలోనే మహాకవి దర్శనమిచ్చుచున్నవాఁడు. దౌవారికా! ఆపండితోత్తముని శీఘ్రమునం బ్రవేశపెట్టుము.

దౌవారికుఁడు

చిత్తము. (నిష్క్రమించును.)

సింగభూపాలుఁడు

మంత్రివర్యా! మన మందఱ మమ్మహాకవి కెదు రేగి తోడ్తెత్తము. [illegible] పూజించి [illegible]

(అందఱు లేచి యెదు రేగుచున్నారు.)

(సింగభూపాలుఁడు శ్రీనాథుని చేయి పట్టుకొని తోడ్కొని వచ్చి సింహాసనంబుకడ [illegible] నున్నతాసనంబున గూర్చుండఁ బెట్టుచున్నాఁడు.)



(అందఱు ఆసీను లగుచున్నారు.)

సింగభూపాలుఁడు

గౌడడిండిమభట్టుకంచుఢక్కాంబగులఁగొట్టించి కనకాభిషేక మందఁ గలిగినమహావిద్వాంసుని సందర్శనంబు లభించుట మహాభాగ్యము.

శ్రీనాథుఁడు

రాజా! నీవు సర్వజ్ఞుఁడవు. నీదర్శనము మము బోంట్లకు మహాభాగ్యము.

సింగభూపాలుఁడు

సార్వభౌమా! నీవు రచించిన ధనంజయవిజయాదిగ్రంథములు విని నిన్ను దర్శింప నెన్నియోనాళ్లనుండి కోరుచున్నవాఁడ. నీశృంగారనైషధము దివ్యామృత ధారాపూరమఁట! నీ వాకావ్య మేమార్గమున నాంధ్రీకరించితివి?

శ్రీనాథుఁడు

అశేష మనీషిహృదయంగమంబుగా శబ్దంబు ననుసరించియు, నభిప్రాయంబు గురించియు, భావం బుపలక్షించియు, రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యం బాపాదించియు, ననౌచిత్యంబు పరిహరించియు మాతృకానుసారంబు రచించితిని.

సింగభూపాలుఁడు

"శ్లో. విజ్ఞాపనీయా న గిరో మదర్థాః
వృథా కదుష్ణే హృది నైషధస్య;
పిత్తేన దూనే రసనే సితాపి
తిక్తాయతే హంసకులావతంస!"
ఈశ్లోకంబునకు నీయాంధ్రీకరణం బెట్లు?

శ్రీనాథుఁడు

"తే. అధికరోషకషాయితస్వాంతుఁ డైన
నరపతికి విన్నవింపకు నాయవస్థ
పైత్యరోగోదయంబునఁ బఱుస నైన
జిహ్వకకుఁ బంచదారయుఁ జేదు కాదె."

సింగభూపాలుఁడు

"కుక్కవో నక్కవో ఫణివో
క్రోఁతివో పిల్లివో భూతపిల్లివో."
ఈ సమస్యను మనోహరంబుగం బూరింపుము. ఇది యీభట్టొసంగినాఁడు.

శ్రీనాథుఁడు

"ఉ. తక్కక రావుసింగవసు
ధాధిపుఁ డర్థుల కిచ్చుచున్నచో
దిక్కుల లేనికర్ణుని, ద
ధీచిని, ఖేచరు, వేల్పుమ్రానుఁ, బెం
పెక్కినకామధేనువు, శి
బీంద్రుని నెన్నెదు భట్ట, దిట్టవై
కుక్కవో నక్కవో ఫణివో
కోఁతివో పిల్లివో భూతపిల్లివో."

సింగభూపాలుఁడు

గోలకొండ, [illegible]ముండ, [illegible]లదండ, కొత్తకుండ [illegible] వచ్చునటు భారత[illegible]గా నొకపద్యము చెప్పుము.

శ్రీనాథుఁడు

"తే. ఓయి [illegible]
కొండ[illegible] ముండఁ [illegible] కాంచి
పాండుసూనుల [illegible] యగుచు
నుదరమునఁ బూలదండ రే కొత్తకుండ."

సింగభూపాలుఁడు

ఆహా! సార్వభౌమా! నీసమస్యాపూరణం బెంత మనోహరము! కర్ణాదులం జెప్పి కుక్కనక్కాదులం జెప్పుట యెంత గంభీరము! ఇట్లు చెప్పుట నీక కాని మఱి యెవ్వరికిఁ జెల్లును? నీయాంధ్రీకరణమును మూలమునకు మెఱుఁగు పెట్టుచున్నది. నీవు పుంభావ సరస్వతివి. నిన్నుఁ బొగడ నస్మదాదు లలంతులు. (అని కర్పూరతాంబూలాంబరాభరణాదుల నర్పించుచున్నాఁడు.)

శ్రీనాథుఁడు

(స్వీకరించి)

"క. సర్వజ్ఞనామధేయము
శర్వున కే రావుసింగజనపాలున కే
యుర్విం జెల్లును నితరుని
సర్వజ్ఞుండనుట కుక్క సామజ మనుటే."

సింగభూపాలుఁడు

కవిరాజా! నీవు మానగరంబునఁ గొన్నినాళ్లుండి విద్యావినోదమ్ముల మమ్మలరించిపోఁ బ్రార్థించుచున్నవాఁడ.

శ్రీనాథుఁడు

అది నాకుఁ బరమానందమ కాని శ్రీశైలంబునకుఁ బోఁదలంచితిని. ఆజ్ఞ యొసంగుము.

సింగభూపాలుఁడు

నీయనుగ్రహము; కవిరాజుల శాసించుటకు రాజులు సమర్థులు కారు. పోయి రమ్ము, పునర్దర్శనం బొసంగుము.

(శ్రీనాథుఁడు లేచి రాజు నాశీర్వదించి శిష్యులతో నిష్క్రమించును.)

(అందఱు లేచి కవిరాజు ననుసరింతురు.)

స్థలము — శ్రీశైలమల్లికార్జునాలయము.

[శిష్యులతో శ్రీనాథుని ప్రవేశము]

శ్రీనాథుఁడు

(చేతులు జోడించుకొని మల్లికార్జును నెదుట నిలిచి)

"జయ సోమ నమో జయ రుద్ర నమో
జయ జయ పశుపతి దేవ నమో
జయ తామ్ర నమో జయ శృంగ నమో
జయ జయ ఖలసమిదుగ్ర నమో
జయ భీమ నమో జయ శర్వ నమో
జయ జయ శివతర శీల నమో
జయ దేవ నమో జయ వర్గ నమో
జయ జయ మునివరపాల నమః."

"అపరాధసహస్రసహస్రకరా
నపిభక్తజనాన్ భవదంఘ్రినతిః;
ప్రవణా నవ నీదృశ మీశ్వర, మాం
కృపయా పరిపాలయ కృష్ణనుత!"

(అంతఁ బువ్వుల శాంతయ్య యనుజంగమదేవర కవిరాజు ననుసరించును.)



శాంతయ్య

(చేతులు జోడించుకొని)

"తే. నీవొనర్చిన కృతులెల్ల నేనువింటి
సాంద్రపౌరాణికములైన కథలలోన
ఘనత శివరాత్రి చరితంబు తెనుఁగు గాఁగ
గరుణఁ జేయుము శ్రీనాథకవివరేణ్య!"

శ్రీనాథుఁడు

అట్లయగుంగాక! నీకభ్యుదయ పరంపరాభివృద్ధి యగునట్లు అష్టాదశవర్ణనాగర్భంబుగా శివ

రాత్రిమాహాత్మ్యంబు రచించి నీ యభీష్టంబు తీరిచిపోయెదం గాక!

శాంతయ్య

కవిచంద్రా! సంతోషం బయ్యె. నీ వియ్యెడం గలుగున శేషవిశేషంబు లరసి పోఁ బ్రార్థించుచున్నవాఁడ.

శ్రీనాథుఁడు

ఇం దణిమాదిసిద్ధులును, సిద్ధౌషధంబులును, మఱియు ననేక మహత్త్వంబులును గల వని విందు. అవి యన్నియు నీ వెఱుంగుదేని మా కెఱింగింపుము. పోవుదము రమ్ము.

[నిష్క్రమింతురు.]

స్థలము.—మార్గము

[శ్రీనాథుఁడు శిష్యులతో నడచుచుఁ బ్రవేశించును.]

శిష్యుఁడు

గురూత్తమా! మనముచూడఁగలుగు నుత్తమ క్షేత్రంబులు, సంస్థానంబులుఁ జూచితిమి. ఇఁక స్వదేశంబునకుఁబోయి యొకమహారాజు నాశ్రయించి స్థిరనివాసం బేర్పఱచుకొనుట యొప్పు నని నాయభిప్రాయము.

శ్రీనాథుఁడు

నీవు చెప్పినమాట నిశ్చయమే కాని యిపుడు మన కట్టియాశ్రయు లెవ్వరో తోఁపకున్నయది.

శిష్యుఁడు

కలఁడు గదా రాజమహేంద్రవర పురాధీశ్వరుఁడు. అతఁడు మన కాటయవేమారెడ్డికూఁతు రనితల్లికి వల్లభుండు. కాటయవేమారెడ్డి తన కూఁతు నల్లాడరెడ్డి రెండవకొడుకైన వీరభద్రారెడ్డి కిచ్చి వివాహముచేసినాఁడు. అతనియన్న వేమారెడ్డి. ఇప్పు డారాజ్యము రాణివంక నైనది గావున వేమారెడ్డి తమ్ముని వీరభద్రారెడ్డిని రాజుఁజేసి పరిపాలించుచుండెను. మీరు బాల్యమునుండియు రెడ్డిప్రభువులకవులు గావున నిపుడును రెడ్డిప్రభువునే యాశ్రయించుట పోలు నని తలంచెదను.

శ్రీనాథుఁడు


నేను పెదకోమటి వేమభూపాలు నాశ్రయించి యుండినవాఁడ నగుటచే వారు వానిపైఁ గల వైరంబు నాపైఁ బూనియుందురేమో యని సందేహించుచున్నవాఁడ.

శిష్యుఁడు

ఇట్టి సందేహమున కవకాశము లేదు. అక్కడ మీకు ముఖ్యబాంధవుఁడు మంత్రియై యున్నవాఁడు. వాని మూలమున రాజాశ్రయము సులభసాధ్యము.

శ్రీనాథుఁడు

ఆమంత్రి యెవ్వరు?



శిష్యుఁడు

"సీ. ఏమం[illegible] దైవ మిందుశే[illegible] ద
[illegible]
యేమంత్రి యేలిక [illegible]మాంధాత
[illegible]మనస్సు[illegible]
యేమం[illegible] సత్కీర్తి [illegible]
[illegible]
యేమంత్రి సౌభాగ్య మగణ్యమై దఁవ జోడు
లాలిత్యలీలకు మేలుబంతి

యతఁడు కర్ణాటలాటభోటాంగ వంగ
కురుకుకురు కుంతలావంతి ఘూర్జరాది
నృపసభాస్థాన బుధవర్ణనీయసుగుణ (డు."
మండన్నుడు బెండపూఁడన్న మంత్రివరుఁ

శ్రీనాథుఁడు

ఓహో! మంచియాలోచనమే చెప్పితివి. మన మిపు డన్నమంత్రిదర్శనమునకుం బోవుదము రండు. [నిష్క్రమింతురు.]

స్థలము—అన్నామాత్యునిహజారము – రాజమహేంద్రవరము

[శ్రీనాథుఁడు శిష్యులతోఁ బ్రవేశము]

శ్రీనాథుఁడు

(హజారముకడ దావారికుం జూచి) దౌవారిక! మీామంత్రీశ్వరుం డిపు డేమిచేయుచున్నవాఁడు? మాకు దర్శనము లభించునా?

దావారికుఁడు

"సీ. భాట్ట ప్రభాకర ప్రస్థాన సంవేద్యు
లుద్దండపాండిత్యు లొక్కవంక
ఫణిపభాషితభాష్య ఫక్కికాభావజ్ఞు
లుత్తమప్రాగల్భ్యు లొక్కవంకఁ
గణభుజ్మతగ్రంథ గాథార్థవిథులబా
హుశ్రీక సంపన్ను లొక్కవంక
వేదాంతవాసనా విశ్రాంతహృదయజ్ఞు
లుపనిషత్తత్త్వజ్ఞు లొక్కవంక
ఉభయభాషాకవీశ్వరు లొక్క వంక
వేశ్యలొకవంక నొకవంక వీరభటులు
బలసి కొలువంగ నిప్పుడు కొలువుదీరె
బెండపూఁడన్న మంత్రీశ్వరుండు వింటె."

శ్రీనాథుఁడు

ఓహో! సకలవిద్యాసనాథుండు శ్రీనాథుండు దర్శనార్థియై వచ్చి యుండె నని మీామంత్రి వర్యునితోఁ జెప్పిరమ్ము; పొమ్ము.

దావారికుఁడు

(లోనికిం జని చెప్పి నట్లు సభ దీరిన అన్నామాత్యునిఁ గని) మహామాత్యశిఖామణీ! శ్రీనాథకవిసార్వభౌముఁడు దర్శనార్థము వచ్చి యున్నాఁడు.

అన్నామాత్యుఁడు

ఓహో! నేఁ డెట్టిపుణ్యదినము! వెదుకఁబోయిన తీవ పాదంబులకుం దగిలినది. ఓరీ! నీవు పోయి శీఘ్రమున వానిం దోడ్కొనిరమ్ము.

దావారికుఁడు

చిత్తము. మహామాత్యులయాజ్ఞ. (నిష్క్రమించును.)

అన్నామాత్యుఁడు

(కొలువు గలయం బరికించి విద్వాంసులారా! ఈ శ్రీనాథుండు సకలవిద్యాపారంగతుఁడు; హూ కమలనాభుని పౌత్రుండు [illegible] డు; [illegible] నాళ్ళనుండియుఁ గన్నులారఁ జూచి యానందింప [illegible] నాసంకల్పము. అది నేటికి [illegible] సఫలమైనది. [illegible] నొక కృతి నంది కృతార్థుండ నయ్యెదం గాక!

[సశేషము]

ఏక్షణము కేమొ, యెవ్వ రూహించగలరు?

బొమ్మకంటి సత్యనారాయణరావు గారు

లలితనిర్మల సుస్నిగ్ధ విలసి తాంబ
రస్థలిని గ్రమ్ముకొనుచుండె బ్రావృడంబు
దములు గాఢవినీలసుందరసుకాంతి
శోభితాభిరామములయి! చూడ్కి గముల
కెడనెడ దటిల్లతలు ముద మిడుచునుండె!
నతితరోత్సాహపారవశ్యమున నలరు
కేకిలోకంబు దక్క భయాకులంబు
లగుచునుండ బ్రాణివితతు లన్ని నడుమ
నడుమ మిన్నుముట్టుచునుండె గడుగఠోర
గర్జనారావములు! ప్రభా కరుడుసైత
మెచ్చటనొ కాని దాగుండె యీప్రకృతివి
చిత్రవిలసన మొకటి వీక్షించుచుండె!!

* * * *

నిట్టి యతితరానిర్వాచ్యదృశ్యమున నొ
కానొకమహీరుహాగ్రశాఖాంచలమున
గల దధివసించి చాతకాంగన యొకర్తు!!

* * * *

కడపినది యెట్టెటులొ పెద్దకాల మనుది
నంబు కల్పంబుగా నీరదాంబుబిందు
వితతిగ్రోలెడు వాస! దద్విమలభాగ్య
గరిమ నేతెంచె నాషాఢ మరయ నేటి
కభిమతార్థంబు చేకూరు నట్టికాల
పరిమితి కడుంగడుం సమీపస్థమగుచు
నుండె! "నిక గొన్ని నిముసము ల్నిండె నంత
నే మదాకాంక్షితము గల్గు, నేమనందు
నౌర మద్భాగ్య!" మంచు నపార సంత
సాంబుధి నిమగ్నచిత్తయై చండగతి వి
సరెడి మారుతమును గూడ సరకుగొనక,
తోడి పక్షిసమూహము జాడ సేని
గాంచ నెంచక, వివృతాస్యగహ్వరయయి
నిక్కి జలదవినిర్గత నీరకణన
మాభిలాష నుద్గ్రీవయై సానుమోద
బాష్పలోచనము ల్నింగిపై నిగుడ్చి
మించువేడుకతో నిరీక్షించుచుండె!!

* * * *

కాని వివరింపగలమె యఖండ నిరుప
మాన దుర్జ్ఞేయప్రకృతి విధానమేమొ?

* * * *



తన్మయత [illegible] చాతక తన్వి [illegible]
నొందు [illegible]
లేక [illegible]నో;
ఈశ్వ[illegible]దేశ [illegible] కెరుక[illegible]
ఈవి[illegible]
యేదియగునో చెప్ప నెవ్వ[illegible]
నేగడియ కేమొ యెవ్వ[illegible] లెంచగలరు?
ఏక్షణము కేమొ యెవ్వ రూహించ గలరు?!



శ్రీ త్రిపల్లి సూర్యారావు గారు

(వెనుకటి సంచిక తరువాయి)

నాలుగవ యంకురము

మా పుట్టినిల్లు గ్రామములో నాళ్లనడుమ నున్నది. పెద్దవీథిలో వచ్చిపోవువారి కంటికిఁ జటాలున నెదురుగాఁ గనఁబడును. మా నూతినీళ్లు మంచివే కాని కోటికి వెళ్లియే నీళ్లు త్రాగుటకుఁ దెచ్చుకొందుము. తక్కిన యన్నింటికి నూతినీళ్లే- బారెఁడుత్రాఁడు. ఎంతచేతగానివారు వండినను బప్పుకూడ నుడుకును. ప్రయాణికులు దాహమునకని మా యింటికిఁ దఱుచుగ వత్తురు. చైత్ర వైశాఖములలో గాడుపు లేచెవిగాలి యాచెలికిఁ గొట్టునపుడు, కాలువలు గట్టివేసినపుడు- గోతులలో నీళ్లుండవు. కోనసీమకుఁ గొబ్బరిచెట్టువలెఁ దుమ్మచెట్టు మా దేశమునకుఁ గల్పవృక్షము. ఎవ్వరో మహానుభావుఁడు చెప్పిన "దాళవావరిముళ్లు తఱచు దుబ్బులకోళ్లు" అను ఝిల్లి సీమపద్యములోఁ జోటుచాలక కాఁబోలును దుమ్మముళ్లని పెట్టలేదు. తుమ్మముండ్లు గ్రుచ్చుకొని కేవటిబెడ్డలలోఁ గాలెత్తియెత్తివేయుచు నడిచి నోరెండి మాయూరు నడ్డుపడి పొరుగూరు పోవువారు కొంచెము సేపు మా వీథియరఁగుమీఁదనో చావడిలోనో కూర్చుండి, యూరవైచిన యుసిరిగకాయనమలియో రెండుపచ్చడి బ్రద్దలు చప్పరించియో యిన్ని మంచినీళ్లు త్రాగి ముండ్లుతీసికొని- కొంత విశ్రమించి వెళ్లుచుందురు. మా పొలములోని యొక్క యుసిరిగచెట్టుకాయలను మా యమ్మ యిందుకే వినియోగించును. మాకుఁ బాఁడితక్కువ. ఒక్క గేదెయు నొక్క యావును గలవు. రెంటిలో నేదో యొకటి పాలిచ్చిన దానిలోనే కొంచెము మజ్జిగ తేటతీసి బ్రాహ్మణుల యింటంగూడఁ దీర్ఘోపయోగము చేయమను శీలముగలవారు వచ్చి సూర్యతాపమునకు జంకి ప్రాణధానము చేయుటకై- యాపద్ధర్మముగాఁ గొంచెము మజ్జిగ వ్రేలు ముంచియైన నిన్నినీళ్లు శుద్ధదాహమును వేర నిమ్మనియడుగుదురని జాగ్రత్తచేసియుంచును. దినమున కొక్కరైనను దాని నుపయోగించువారు వత్తురు. అర్ధరాత్రమున బండ్లలోఁ బోవుచుఁ బిల్లలు దాహమని చెప్ప లేక యేడ్చునపుడు [illegible] యపుడపుడు లేపుచుండువారు. మా యమ్మ [illegible] జాలినంత మంది బిడ్డలు [illegible] పోవుటనో సహజముగానో పిల్లలపై దయయెక్కువ. చంటిపిల్లలకుఁ బాలు కావలయునని యడుగును. ఇప్పటికాలము [illegible] సప్పుడు చాలినంత స్తన్యము లేక తల్లులు తక్కువ [illegible] పిల్లలపై దయగలది యాసుటయే [illegible] రాత్రి, అన్న కూఁతురును [illegible] చెప్పవలసివచ్చె నాయక్క కూఁతురనఁగాఁ బ్రేమయుండునని [illegible] నను మండదు. అర్థ మొక్కటియేయైనను మాటలపలుకుఁబడిలో భేద మున్నది. సర్వసాధారణముగా స్త్రీలక్షణమిది — నాయం

దుకంటె నెక్కుడు ప్రేమగాఁ బెంచినది. మానాయనకీ గొడవయంతయు నక్కఱలేదు. "ఈనాఁడేమైన నుసిరిగ కాయలు పెట్టితివా" యని యడుగును. వారమున కొక్కరైన మానాయనపంక్తికి బాటసారులు వచ్చువారు. వైశ్వదేవముచేసి కొని వీథిలోనికివచ్చి చూచిగాని నిత్యము భోజనముచేయఁడు. దేవతార్చనపెట్టెకట్టె వద్దనయైన పిమ్మట నభిఘారమైన వెనుక నతిథికి సాలగ్రామతీర్థముఁ దులసిదళమునిచ్చి తానుగొని, స్వయమాపోశనము కూడదుగనుక మాయమ్మవచ్చి యాపోశనము వడ్డింపఁగా నిరువురును భుజించువారు. మాయూరికిఁ జుట్టుప్రక్కలనున్న యూళ్లలోని పెద్దతలల నందఱను మానాయన యెఱుఁగును గావున యతిథులతో "వారెట్లున్నారు; వీరిస్థితి యెట్లున్న"దని కుశలప్రశ్నలు చేయుచు భుజించును. ఎవ్వరో చెప్పినారు. వీథిలోనిలిచి యెవ్వరైన మంచినీరో ముష్టియో యడిగిన "నిది బ్రాహ్మణ గృహము; నీకు ముష్టిదొరకునా! మంచినీళ్లెట్లిచ్చిర"ని కోపపడువారఁట; మాయింటనట్లుకాదు. 'మాయిల్లుమాయి'ల్లని యింకను బుట్టినింటిని గుఱించి వాఁడుచున్నాను. నాకీరెండిండ్లును స్వాతంత్ర్యము గలవియే. అప్పుడదిమాయిల్లు, నిప్పుడిదిమాయిల్లు. ఎవ్వరికైన నీరో, హారమో బ్రాహ్మణ గృహముననే దొరకవలయును. దంచినబియ్యమొకప్పుడు లేకపోవును; ధాన్యము పెట్టుదురు. గాదెలోనుండి తీసినధాన్యము లేవనుము; మాయమ్మ "బియ్యమునిండుకొన్నవే; రేపురమ్ము. నేఁటిబియ్యము రేపటిబియ్యము కూడ నిచ్చెద"ననును. తర్వాతవారు రానిమ్ము, మాననిమ్ము; అనిన ప్రకారము రెండునాళ్ల బియ్యమును బుట్టలోఁబోసి వీథిచావడిగూటిలోఁ బెట్టవలసినదే.

ఎవ్వరుగాని చూచినవారు, సంతోషముతో నచ్యుతరామయ్యగారి బిడ్డలు—'ముగ్గురుమూఁడుదీపములు. మూఁడురత్నములు'అనువారు. "ఏమిదీపములో యేమిరత్నములో— యేగాలిలోఁబడుదురో— యేధూళిలోఁబడియెదరో, ప్రపంచములో నిప్పుడేకదా యడుగువెట్టినారు! వీరిగుణము లిప్పుడేమితెలియును." అని మెల్లగసరిది మానాయనచెప్పిపుచ్చువాఁడు. నాకంటె నైదేండ్లుచిన్నది లచ్చి; దానికంటెఁ గొంచెముచిన్నది గౌరు. వారిద్దఱు నన్నక్కయ్యయనియే పెండ్లియగుదాఁకఁబిలుచువారు. జ్ఞానమువచ్చిన కొలఁది, వృత్తాంతము తెలిసిన కొలఁది వారు వావులు మార్చుకొని లచ్చి'వదినె'యని, గౌరు 'అత్త'యనియు నన్నుఁబిలువసాగిరి. పాపము మూఁడునాలుగేండ్ల యీడుననడచిన సంగతి వారికిఁ జెప్పినను జ్ఞాపకము లుండవు. మాతల్లిదండ్రుల యదృష్టము. ఇద్దఱును దల్లి దండ్రులు లేనివారే దొరకనా! కొన్నినాళ్లు వచ్చినవారెల్ల వారి పూర్వవృత్తాంతము విని విచారించి "వారికిట్టి గతిపట్టినది. గతియేమిలే వారికంటె నెక్కుడుప్రేమగాఁ బెంచుచున్నారు" అనుచున్న మావారు సంజ్ఞచేసి "యీకుఱ్ఱవాండ్రకు జ్ఞానము తెలిసియుఁదెలియని యీఁడు; బెంగపెట్టుకొందురు. వాండ్రకుఁదెలియకుండున ట్లర్థాంతరముగాఁ బ్రసంగింపుఁ"డని వేఁడుచుండువారు. నేనెప్పుడును వారిద్దఱితో మానాన్నమాయమ్మ యనలేదు. 'మన, మన'యనియే పాడుచుండుదానను. ఒక్కనాఁడు పిఠాపురమునుండి తెచ్చిన సామానులలోనుండి యేదో యెత్తఁబోవుచు నాన్న బూజుపట్టిన యద్దములుఁ బటములుం దులుపుచున్నాఁడు. "ఈయద్దములుఁబటములును జావడిలో వ్రేలఁగట్టరాదా" యంటిని. తగిలింపవచ్చును మీవదినెపట మొక్కటి గలదు దానిని మాత్రము దాఁచి తక్కినవానిని నీయిష్టమువచ్చినచోటఁ గొట్టుమని మాతండ్రిచెప్పినఁ నన్నింటిని దీసిదులిపి త్రాళ్లు గట్టివికట్టి మేకులుగొట్టిగోడలకుఁ దగిలించితిని. ఒక్కనాడు, గౌరువచ్చి "అక్కయ్యా; వెదురుపేళ్ల బుట్టలోనిది యొక్కటి దిగఁబడి పోయినది. దీనినిగూడ నొకచోటఁ దగిలింపవే"యని దాని తల్లిపట ముందెచ్చియిచ్చినది. అది [illegible] సంగతి మే మెవ్వరము [illegible] "ఇది యెవ్వరె [illegible] సరస్వతియా, [illegible]దేవియా"యని యడిగిన [illegible]! యంతట [illegible]గంటనప్పు మాయిల్లు [illegible] గుండెగల, మధురస్వభావవర్ణనలు [illegible] నకవియైన [illegible] నొక్క [illegible] వ్యాసము [illegible] కుఁ దగినంత [illegible] మానాయన యింట లేఁడు. [illegible] కడుగుచున్న బియ్యము కడుగు బుట్టను నూతియొద్దనే [illegible] బియ్యము వెదచల్లుచున్నవి. కట్టుకొనినచీర [illegible] నీళ్లోడుచున్నది. కన్నీరుమున్నీరైనది. మాటలాడకుండ — మాటలాడిన

దానికిఁ దెలియునని సంజ్ఞలో గ్రక్కు-గ్రక్కు-మనుచు నేడ్చినదిగదా!—ఎఱిఁగియున్న నేను నట్లే యేడ్చితిని. "అమ్మయు, అక్కయ్యయు నెందుకో యేడ్చుచున్నారే" యని గౌరి లచ్చితోఁ జెప్పినది. మమ్మిద్దఱంగాంచి వారు నేడ్చిరి. ఎంతయజ్ఞానమే యని మేము మఱింత దుఃఖించి వాండ్రనిమిత్తమే మెల్ల మెల్లగ వగపుడుపుకొంటిమి. వాండ్రిద్దఱును—

"అమ్మా! యెందుకే మీరేడ్చినారు."

"మొన్న గాదఁటే వాండ్రకుఱ్ఱవాఁడు వడుగులో నెద్దుపొడిచిన చచ్చిపోయినాఁడు."

"అమ్మా, లచ్చమ్మత్తకు వాఁడేమగునే."

"చచ్చిపోయినవాఁడు లచ్చమ్మత్త కేమియుఁ గాఁడు."

"మనమెందు కేడువవలయును మఱి."

"ఎద్దుపొడిచి బలవంతముగాఁ జచ్చినాఁడని."

"ఎద్దునేమిచేసినారు, దానిని గట్టిగాఁ గొట్టినారా?"

"నోరులేనిదానినిగొట్టిన నేమి లాభము! దానిని గొట్టినఁ జచ్చినవాఁడు బ్రదుకునా?"

"చచ్చిపోయినవారు మరలఁ గనఁబడరని యెవ్వరో చెప్పినారు."

"చచ్చినవారిగోడవ మీ కేఁదుకే. వెఱ్ఱిమొగములార! పోయియాడుకొండు. కొట్టవే బియ్యము పోసికొనిపోవుచున్నవి- లచ్చీ!"

ఇట్టి మాసంభాషణలో వారు రసాంతరమునకు మఱిరి. ఆపటమునుదీసి తాళపుఁబెట్టెలోఁ బెట్టితిని. నామూలమున నేకదా యింతటియలజడి వచ్చెనని, పటములను మొదటగోడలకుఁ గొట్టుట— దాఁపవలసినదానిని జాగ్రత్తచేయకపోవుట—తలఁచికొని కొంచెము చిన్నఁబోయితిని. మానాయన వచ్చినాఁడు. గుమ్మములో నడుగుపెట్టియుఁ బెట్టకమునుపే—"నాన్నా! లచ్చమ్మత్తగారి కుఱ్ఱవాఁడు చనిపోయినాఁడని, మనయమ్మ, అక్కయ్యయేడ్చినా"రని లచ్చి గౌరి నెదురువెళ్లి చెప్పిరి. ఆయన మమ్ము "వాఁడెప్పుడో చచ్చినాఁడుగదా! నేఁడు మీరేల యేడిచినారు. కారణ మే"మని యడిగిరి. పోనిత్తురు; వానికొఱకు మేమేడ్చుట—అని రహస్యముగా మాయమ్మ చెప్పినది. "నేనెఱుఁగనా, పోనీ, సరదాపడుచున్నదని గోడకుఁ దగిలింపుమంటిని. తీసి మరలఁ బెట్టెలోఁ బెట్టరాదా! ఎందుకవి యిక్కడ? దులిపి మరల దాఁచివేయుట మంచిది" యని నిస్పృహ కనఁబఱచినారు మానాయన. "ఉండనిండు శుక్రవారము ప్రొద్దు పెట్టినపటములు తీసివేయనేల? కృష్ణమూర్తి పటము, గౌరిదేవి విఘ్నేశ్వరు నొడిలోఁ బెట్టుకొనినది; ప్రొద్దున లేవఁగనే చూచిన పుణ్యము. మఱియెప్పుడో పెండ్లియన్నారుగదా! ఉండనిం"డని మాతల్లి పలికినది; "ఇంకఁ బెండ్లియెంత. త్రిజ్యేష్ఠల వ్యవహారము చూచుకొనుటయే తరవాయి"యని మాతండ్రి యనియెను.

"జ్యేష్ఠలేమిటి? పిల్లవాఁడు జ్యేష్ఠుఁడు గాఁడు, పిల్ల జ్యేష్ఠురాలైనను."

"జ్యేష్ఠబహుళములో మాఘమువచ్చును."

"వైశాఖబహుళములోని ముహూర్తమునకు వారు తూఁగిరా లేరా?"

"మనమెప్పుడు రమ్మనిన నప్పుడే వారు రాఁగలరు. మనమే."

"మనకుమాత్రము—గుడిలోమాత్రము ఐలదు; ఒక్కగా నొక్కపిల్ల."

"మంచి ముహూర్తములుండఁగా గుడియెందుకు? కమ్మూర్తికి దైవసన్నిధి."

"కొట్టైనరాయేమి, మాకు శక్తిలేదనిన నూరందఱు వచ్చి మీఁద [illegible]"

"ఊరిలో నెంతమంది యున్నారు లే, ఊరివాళ్ల పని."

"మఱి యింకేల [illegible]"

"దస్త్రాలు, అలుకులు, [illegible] కావలదా[illegible]"

"శుభ[illegible] బనులతోఁ బని [illegible] ఎప్పటికిఁ గావలయునన నప్పటికి నేను సిద్ధము [illegible]"

"అడిగినట్లే; శుభమస్తనినట్లే; వారు నీతో నేమన్నారు? నీతో శాస్త్రులు పెండ్ల మేమా చెప్పుమన్నది."



"మీరు పిలిచి యిచ్చినపుడు మేము రెండవమాట యనఁగలమా యన్నది."

"ఇంకేమి? వైశాఖబహుళములో నొక్కమంచి ముహూర్తమున్నది."

ఇట్లు వారు సంభాషించుకొని "'శుభస్యశీఘ్రము' మ్మని ఆలస్యమైన మన మెవ్వరో కాలమెవ్వరో! రేపు పంచమినాఁడు కొంచెము వర్జములేకుండఁ జూచి పనులు ప్రారంభింపుము. పందిళ్లు పాకలు వేసు జూచుకొం దును. ధాన్యములు, దంపులు, పప్పులు, మడిపనులు, పచ్చడులు, అప్పడములు, వడియములు, ఏమేమి కావల యునో నీవు చూచికొ"మ్మని మానాయన మాయమ్మతోఁ జెప్పెను.

పల్లెటూళ్లలోఁ గట్టెక్కవ. మంచికిఁ జెడ్డకు నందఱు నొక్కత్రాటిమీఁద నడిచెదరు. "అక్కయ్యా! కూఁతురు పెండ్లివచ్చుచున్నది. అత్తా! మనుమరాలి వివా హము. వదినె! మేనకోడలి కళ్యాణము" అని యిరుగు పొరుగు సాటి బ్రాహ్మణవనితలలో మాయమ్మ మెచ్చ టించినది. మధ్యాహ్నములయందు మాయింటికి నలువురు నాలుగిండ్లనుండి వచ్చువారు. రెండునాళ్లప్పడములు, రెం డునాళ్లు వడియములు, ఇట్లే పనులన్నియుఁ జేసిముగించి నారు. నరసప్పయను నొక యిల్లాలున్నది. సోమయ్య బావ కాశి వెళ్లివచ్చుచు దారిలోఁ జనిపోయినాఁడఁట. అపుడీమెచూడనున్నది యొక్కతెయే యాతనికన్నిక్రియ లుచేసి నిర్విచారముగ, నిర్భయముగ నింటికివచ్చినదఁట, మహాపతివ్రత! తీర్థసార్థములు, పుణ్యములు పురుషార్థము లను బెనిమిటియే నేర్పించినాఁడు. మగనాలికేమియైనను మగనిపలననే యభ్యాసము కావలయును. గాడిప్రొయ్యి దానే త్రవ్వినది. పెండ్లివారికి, నూరిలోనివారికి నంద ఱకు రెండుపూఁటలు గంటలోఁ బప్పునప్పళములతో వంటయంతయు నైదునాళ్లు నడుమనడుమఁ బిండివంట లతో నరసప్పరూపమున నేభీముఁడో నలుఁడో యను నట్లుగా నొక్కలోపము లేకుండ రసవత్తరముగాఁ బా కముచేసి పెట్టినది. కావలసిన వస్తువు లందిచ్చువారిదే తడవు. ఏర్పాటులో ఆనరసప్ప సింహమువంటిది. మా నాయన యేకూరగాని పచ్చడిగాని పుచ్చుకొని వడ్డింపఁ బోవువాఁడు, "చిన్నాయనా! నీవు ఉండవయ్యా; నీకుఁ జేతఁగాదు; నీవల్లనుగాదు. ఓరి వేంకటేశ్వరా! ఓరి రామా, మామయ్య వడ్డింపఁబోవుచుండ మీరూరక చూచుచు నిలువఁబడియెదరురా" యని యొక్కకేకవే యనీ, నలుగురైదుగురు కుఱ్ఱవాండ్రు జలోదనసేవ యభ్యాసము లేనివాండ్రు, స్నానము చేసి మడిగట్టుకొన్నవారు, ధారాళముగా సాహితొగ్నుల పంక్తినిగూడ వడ్డింప నర్హులైనవారు లేచువారు. అన్ని యు నామెయే చెప్పుట: "ఏడిడెలోనికిఁ బిలువఁబంపి నారా? వారికవిపంపినారా, యివియిచ్చినారా?"యని, "మనయింటికి వచ్చినపుడు చెప్పినామని బద్ధకింపవలదు; బసలోనికివెళ్లి పిలువవలయును" అని, యిట్లాచారము లన్నియు నామెయే తెల్పుచుండునది. ఏడతులు, నేయ నుభసముగల యేమనవారు నామెకుఁ జాలరనుట సత్యాం శమేకాని పురుషులను దిరస్కరించుటకే చెప్పిన యతి శయోక్తి యించుకంతయు నిందులేదు.

అలుకలా, కోపములా, నిష్ఠురములా, మృదువు తప్పిన పరియాచకములా—మందునకైనఁ గనఁబడలేదు. అయిదునాళ్లు, శాస్త్రచర్చలు, వేదార్థములు, గృహస్థ ధర్మములు, నుపన్యాసములు. ఓహో! బ్రాహ్మణుల యింట, మఱియు మానాయనవంటి వైదికుని యింట నెట్లు చెల్లవలయునో యట్లుచెల్లినవి. ఎందఱుపండితులు! ఎందఱువిద్వాంసులు! ఎందఱధికారులు! ఆ సభకు 'సభా మైనమః' యని యొక్కనమస్కారము చేయుమన్నపు డెల్ల నాయొడలు జల్లుమని పులకలు వొడము చుండెడి వి. 'ఎట్లుజరుగునురా, యెట్లొడ్డెక్కుదుమురా, యేవిన మగు తగవులు లేకుండ' ... పాపము! నాఁడట్లేమియు ... వలసిన కారణము లేకుండ నం దఱును మంచివారగావున శుభముగా జరగినది. "డబ్బు లేకున్న ... నా, నాళ్లకొలఁది నొక్క... మిచ్చినాఁడు. వధూవరుల ... దయచేయుఁ డనిన ... నేమియు ... పిలుచుచున్నను ... లోనికివచ్చి ... యంతటియల్లరి ... రిమూఁక మనయింటికివచ్చినా. ఏదోవిధముగా ... రెండుపూఁటలుఁ బెండ్లివారికే భోజనములైన యేర్పాటులు చేసి స్థాలీపాకమునుండి యూరిలోనివారిం బిలువవలయు"నని

మానాయనతలంపు. పిలువవలసిన వారిని, బిలువఁదలఁచినవారిని మానాయన స్వయముగాఁ బిలిచినాఁడు. రావలసినవారు, రాఁదలఁచినవారు వచ్చినారు. "దంపించిన బియ్యమున్నన్నినాళ్లు వచ్చినవారికి సగము కడుపైన నిండునట్లు పెట్టెదను. తర్వాత—నందోరాజాభవిష్యతి యన్నాఁ"డని మానాయన ముందే బెదరుమాటలాడఁజొచ్చెను. దివాణము బాబుగారికి గృహస్థధర్మముగా నొక శుభలేఖ వ్రాసిశిష్యునిచేతఁ బంపియున్నాఁడు. సుముహూర్తము జరుగుచుండగాఁ బల్లెటూరికి మాయింటికిఁ బెండ్లికివచ్చిన యంతమంది పెద్దమనుష్యులే పెద్ద పట్టనములలోను రారని చెప్పవచ్చును. రాత్రి యెనిమిది గడియలకు స్థాలీపాకలగ్నమే. ఆసమయములో నొక్క గుఱ్ఱమునెక్కిన యుద్యోగివచ్చి వీథిపందిరిలో దిగినాఁడు. అయ్యా! జనులతొందర యేమనిచెప్పను! మానాయనతో నెవ్వరో గుఱ్ఱము మీఁద వచ్చినాఁడని చెప్పినారు. నన్నింకను గంపలోనే కూర్చుండఁబెట్టియున్నారు. కన్యధారకై మహాసంకల్పము జరగుచున్నది. అసలేయంత-యందులో మఱియంత. పీటఁపైఁగూర్చుండి ముచ్చెమటలు పట్టి మాతండ్రి, "యెవ్వరైనఁ బెద్దవారు వెళ్లి యేలవచ్చినారో కనుఁగొనిరండురా" యని దిగులుపడుచుఁ బలికెను. మాపెద్దనాయనగారి సత్యమన్నయ్య వెళ్లి"సుముహూర్తమువేళ, మాచిన్ననాయన పీఁటలమీఁద గూర్చున్నారు. తాములోపలికి దయదయచేయుఁ"డని చేతులునలుపుకొనుచుఁ బలికెను. గుఱ్ఱమును సేవకుఁడు పట్టుకొనగాఁ జెప్పులు విడిచి, తలకుఁ జుట్టుకొన్న పాగతీసి చేతఁబట్టుకొని యొక్క దివ్యసుందర విగ్రహుఁడు-బ్రాహ్మణుఁడే-సభలోనికి వచ్చినాఁడు "ఇక్కడకిక్కడకు, ఈలాగీలాగు దయచేయు"డని యెల్లవారుఁ దావుచేయుచుండఁగా మెల్లఁగాఁ దప్పించుకొనుచు నాప్రక్కకువచ్చి యందఱకు నమస్కరించి కూర్చుండెను. ఆయనమొగము వంకఁజూచిన వారికెల్ల నర్థము కాని భయముపుట్టెనుగాన యెవ్వరును బ్రశ్నింపఁదలఁచుకొనలేదు. వారి పురోహితుఁడు, మాదీక్షితులు మామతోఁ "బుష్కరమెన్ని గడియలకు? సుముహూర్తకాలము సరిగానున్నదా" యని యడిగినాఁడు; కన్యధారవేళ నేఁ బీఁటలమీఁదఁ గూర్చున్నపుడు మేనమామలు వచ్చి యేదోచీర, జేమారు తెచ్చుటవాడుక. మామేనమామను గంగమ్మతల్లి సకుటుంబముగా మ్రింగివైచినది. 'ఇపుడు 'తమ్ముఁడున్న యెడల ఎంతయో లక్షణముగా నుండదా' యని మాయమ్మ కన్నీరుపెట్టుకొనుచున్నది. మానాయనయే తెచ్చియుంచినాఁడు. 'తమ మేనకోడలి వివాహకాలమున—గారు, తమ తోఁబుట్టువునకు బావమఱఁదికిఁ గట్టువర్గములు' అని చదివించెదరుగదా! ఇపుడెవ్వరి పేరుపెట్టి చదివించెదరు! ఆకాలమున బల్లిపాడు, పట్టిసమును సభవారికన్నుల బాష్పములు రాల్పించినవి. ఏమోయనుమన్నారు గాని ఒక్కప్రక్కనుండి మా చిన్నమ్మమ్మగారి కుమారుఁడఁట; సుబ్బన్నమామ- అతఁడునులేఁడు- అతనికుమారుడు శేఖరము బావ, తానును భార్యయు వచ్చి కన్నులుతుడిచికొనుచుఁ దాను దెచ్చిన నూతన వస్త్రములను దెచ్చి చదివించెను. ఆవెంటనే వచ్చినయుద్యోగి దీక్షితులు మామను బల్లెరము తెమ్మని తన చంకలోనున్న సంచితీసి నూటపదారులు పోసి 'యివి దివాణపు వారు, మన యచ్యుతరామయ్యగారి కొమార్తె వివాహకాలమునఁ జదివించినట్లు చదువుఁ'డని లేచిపల్కెను. గజగజలాడుచున్న యాసభ యపుడు పొందిన యానందము నేను జెప్పలేను గాని నామట్టుకు నేను గూర్చున్న తావు నాకిఱుకనిపించినది. నమ్మఁడు; నమ్మకపోండు; ఇంక మానాయనగారికేమి దిగులున్నది దైవసహాయమునకుఁ బదిమంది సంతసపడిరి.

అయిదవ యంకురము



ఒక్కరిసంగతి ... జెప్పవచ్చును గాని ... నేనెచెప్పుకొను ... యంత సరసముగా నుండదు. మొదలు పెటిన దానను మానగూడదు. రసభంగము ... తెచ్చుచున్న దానను. ... యింటి ... యానాఁడు మధ్యాహ్న ... మాయింటి ... కూర్చుండి మామిడి పండ్లుకోసి ... పెట్టి ... భుజియించుచు, ... బావగారు! సింహాచలములోను విశాఖపట్టణములోను మామిడిపండ్లు—ఏమి ... ! ఏమిరుచి! ఏమిరంగు!" అని వర్ణించుచు నేను మాయమ్మ నన్నము దినుచు వేసిన ప్రశ్నములకు విశాలమైన యుత్తరములు

మామగారు చెప్పినారు. ఆమాట యీమాట యాడినారు. అత్త మాయమ్మతో లోనికివెళ్లి పాదప్రక్షాళనము చేసికొని పడమటింటిలోఁ బీటవైచుకొని కూర్చుండి యేమో చెప్పుచున్నది. నేను తెల్లపోయినదాననో, సంతోషములో నున్నదాననో యేదో వైపునకుమాత్ర మర్థములేనిచూపు చూచుచున్నదానను. వారి కుమారుఁడు మేనత్తగారియింటికి వచ్చినపుడెల్ల మాయింటికివచ్చి కూర్చుండువాఁడు. తమయూరిలోని పడవలు, లాకులు, లాకులమీఁది యధికారులు- తెల్లదొరలపుడపుడు తుపాకులు పట్టుకొని కొంగలనుగొట్టుటకు వచ్చుట మొదలయినవి చెప్పుచుండు వాఁడుక. ఈసారి, సింహాచలము, కొండ, దానిమీఁదిధారలు, అనాసపండ్లు, గులాబి పువ్వులుఁ జెప్పవలయునని యూహయఁట. మాతండ్రి, "రావోయి,మామిడిపండు తిను"మని తనవైపునకాకర్షించుటచేత వలనుగాకపోయినదఁట. నేనుమాత్రము మా వారిట్లు తలంచుచున్నారని యెఱుంగనుగాని, తొల్లింటివలె మాటలాడుట బాగుండదని యేలనో కొంచెము తటపటాయించితిని. కాని యొకరిమొగ మొకరుచూచుకొనుట,యేదో యడుగఁబోవునట్లు చెప్పఁబోవునట్లు నుబలాట మిద్దఱను విడువలేదు.

సంసారగోష్ఠిలో వియ్యంకు లిద్దఱును స్వవిషయములగు కష్టసుఖములు చెప్పుకొనుటలోఁ "గుఱ్ఱవానికిఁ జదువంట లేదు. ఎంతసేపు, లెక్కలు, భూమికొలతలు, గజములు, కుంటలు, తుల, యర్జు యీవెట్టిలోఁ బడినాఁడు. ఓరుసీలుగారు మనయూరికి రాకపోకలు చేయుచుండుటచే వచ్చినయనర్థమిది. మాయింటిలో బస; ఆయనకొడుకు కలకత్తాలో నున్నాఁడఁట. రైలులో పని." అని మామగారు మానాయనతోఁ బ్రసంగించిరి. "ఏదోనేర్చికొననిండు. మనముక్కలవలన దమ్మిడిరాదు. మనవా రెంతమంది బురంపురము, కటకము మొదలగు తావులకు వెళ్లలేదు! నేను బిల్లకుఁ బెండ్లిచేయవలసియున్నది. కనుబొమ్మలమీఁది వెండ్రుకలవలె నిపుడుగాదుగదా యింకనిరువదియేండ్లకయిన నింతకంటె నెక్కువ యైశ్వర్యము నాకురాదు. ఎక్కడనో నాకుఁ దగినవానిని, నాలుగువ్రేళ్లులోనికిఁ బోవుచున్నవానిని జూచి ముడివేయవలయునని యున్నది. వైశాఖము వచ్చినది. కుఱ్ఱది తెలివిగలది. ఒక్కయాట యనదు. ఒక్కరితోఁ గయ్యమాడదు. ఎనిమిదవయేఁడు. మీవానివంటి యీఁడు గలవాఁడు దొరకినఁ జాలును. తర్వాత వాండ్ర యదృష్టము. నాకేమియు నిచ్చుటకు శక్తిలేదు. పుచ్చుకొనుటకుఁ దలంపులేదు. వారిపిల్లవాఁడు మాయల్లుఁడు, మాపిల్ల వారికోడలు ఇవియే యిచ్చిపుచ్చుకొనుటలు. ఈ వినిమయమున కొడంబడువా రున్నయెడలఁ జాలును; నేను వెదకి తేలేను." అని మెల్లగా సాగవేసినారు మా నాయనగారు. "నాకు నదియే యుద్దేశము. నేను గట్నము లీయలేను. వగతుల్కమడుగుటకు మావానికి విద్య లేదు నీభూమికంటె నెక్కుడుభూమి నాకులేదు. నాది పిత్రార్జితము, నీదికష్టార్జితము. కొంచెము నీకంటె నేను పెద్దవాఁడను. నీదేసంవత్సరము జననము? నాది శ్రీముఖ. నీది యువ కాఁబోలునని చెప్పినట్లు జ్ఞప్తియందున్నది. నీకు విద్యావంతుఁ డల్లుఁడు కావలయుననినఁ జెప్పలేను గాని, మావాఁడు నీకు నచ్చినాఁడా? నాయంతట నేనై యడుగుచున్నవాఁడను. నీయభిప్రాయము తెలిసికొనకుండ నీకూఁతుఱు నడుగనా, మావాఁడు నచ్చునేమో దానికి? యేమమ్మా, యిటురా, మానారాయఁడు నీకెట్లు కనఁబడుచున్నాఁడు! బాగుగా లేఁడూ!" అని శాస్త్రులు మామగారు నన్నుఁజూచి నవ్విరి. నేను జెలువగవుతోఁ జాటునకుఁ బోయితిని. "ఇంతకంటె మంచిసంబంధము నేను దేఁగలనా? మీకెన్ని మెట్లమీఁద నున్నారో యని భయపడుచున్నవాఁడనుగాని నేనిందాఁక భోజనము చేయుదు మీతోఁబుట్టువుతో నేమంటినో యడుగరాదా! ఏమి! ఓయ్! ఇటురా," యని మాయమ్మను నాయనగారు పిలిచిరి.

లోన [illegible] స్త్రీలిద్దఱు నీ ప్రసంగ[illegible] చేయుచున్నారు [illegible] కాఁబోలును! శాస్త్రులు మామ [illegible]ము చటాలున [illegible]వ్వుచువచ్చి [illegible] మాచెల్లెలిమాటలు నేనఁట 'కత్తెన నతుక[illegible]ని యమ్మ[illegible]త్రమన్నయ్య పిల[illegible] [illegible]ంటికిఁ దీసికొని వెళ్లినాఁడఁట నేను భోజనమునకు రాలేదని యెంత కల్పించినదో! వారి [illegible]లోని [illegible]లు నాకేమి తెలియు"నన్నది. "ఇదిగో బావనాకిక్కడ ఫలప్రదానము చేసినాఁడు. కొంచెము బెట్టు చేయుచున్నాఁడను.

మీరు వియ్యపురాండ్రిద్దఱు నాలోచించుకొనఁడు. పిల్ల పిల్లవాఁడు నిదివఱకు గుజ్జనగూండ్లాడుకొన్నవారే" అని శాస్త్రిలు మావు; "మీరు నేను సై యనుకొన్న యెడల నాఁడువాండ్ర నెంతసేపు నచ్చఁజెప్పవచ్చు"నని మా నాయన; "అలాగునఁగాదోయి, యింకను నీవు వియ్యం కుఁడవుకాలేదు. అపుడుగాని నిన్ను మన్నింపను "అని శాస్త్రిలుగారు; "సరిసరి! నన్ను నాకోర్కి దీర్చి యీ విధముగా మన్నింపుఁడు మీరు పెద్దవారు; చుట్ట టికము వచ్చినంతనే నేను మీకంటె, బుద్ధిలోఁ గాని, విద్యలోఁగాని యేండ్లలోఁగాని పెద్దవాఁడ నగు దునా! యెగఁ బెరుఁగుదునా! నన్ను మీపూర్వాభ్యాస మువలెనే పిలువ వలయును గాని మార్చవల"దని మా నాయన.

"నేను నిన్నెపుడైన బావాయని పిల్చుచున్నవాఁడనా చెప్పుము."

"లేదు, అచ్యుతరామయ్యా యనియే పిల్చుచున్నారు."

"చూచితివా? యపుడే మాటినది. ఇంకమాటకతప్పదు. రారా; నాయనా, నారాయణమూర్తి:—" అని—

" రావే; అమ్మా, రామసుబ్బి! ఇటురా మామయ్య పిల్చుచున్నారు. దూరముగాఁ బోవుదువేమి?" అని మా నాయన నన్నుఁబిలిచెను.

తండ్రుల పిలుపులవలన మాయూహలు చేమారినవి. ఇరువురము నొక్కచోటఁ గూర్చున్నారము. అనఁగా, వారినాన్న తొడమీఁద,—మానాన్న తొడ మీఁద నేను గూరుచుంటిమి.

"ఇదియే మంచిపని, నీవు సజ్జనుఁడవు; చదువుకొన్నాఁడవు. ఒక్క కూఁతుఱు. నేను దుఃఖము లనుభవించియున్నాఁడను. వీఁడిప్పటి కొక్కకొసరు కాయ మిగిలియున్నాఁడు. నేనెవ్వరితో నాలోచింపవలసిన పని లేదు. నీకు నచ్చినదా!" యని శాస్త్రిలుగారు.

"మీకు నచ్చిన దనిన నాకును నచ్చినదనినమాటయే; అందఱము నిక్కడనే యున్నారము." అని మానాయన.

ఇట్టి సమయములో అత్తవచ్చి, "సరి యికనేమి? వియ్యంకులిద్దఱు సిద్ధముచేసినారు, కానిండు; పెండ్లిచేసి మన పిల్లను మనము దీసికొనివెళ్లవచ్చును." అని యేదో చెప్పవచ్చినట్లును దానికి సరిగా మేముండుటయును గనుఁగొని పలికినది. మాతల్లి దండ్రులున్నపుడే వారు తీసికొని వెళ్లుచున్నట్లు తటకాపడి క్షణకాలముండి "యెవ్వరియదృష్టమెట్లున్నదో తెలిసికొనలేము. ఆవరాహమూర్తి యిక్కడకుఁ దీసికొనివచ్చినాఁడు గదా! పెండ్లి మాత్రము చేయలేఁడా! ఆస్వామిదే యీపిల్లలభార"మని యంతలో నవ్వుకొనిరి.

మానాయన "సుబ్బలక్ష్మిని సాయంకాలము పిలిచి యడుగుఁడు."

శాస్త్రిలు "దానికేమి కావలయును నేను జెప్పినఁ గవ్వునఁ గేకవేయును."

మానాయన—"అవధానులున్నాఁడా, యెక్కడకైన వెళ్లినాఁడా?"

శాస్త్రిలు—"మీ యన్నదమ్ముల రహస్యములు మీకేయెఱుక. ఆయనయూహలు, ఆయనయత్నములు మనకుఁ దెలియనీయఁడు. ఉన్నాఁడు, డబ్బో డబ్బో యని కొట్టుమిట్టాడుచున్నాఁడు."

మానాయన—"అతనికేమి? రెండుపుట్లనేల, యిల్లు వాకిలి, యిద్దఱు కొడుకులు; మనకంటె మేలు."

శాస్త్రిలు—"ఏమి మేలో; మనకంటె నెక్కుడు కష్టపడుచున్నట్లు బీదయఱపులు."

ఇట్లు ప్రసం[illegible] పొరుగింటియట్లబంతికివెళ్లిన [illegible] రు, గబగబ పరుగెత్తు[illegible]ని వచ్చి, "నా నా[illegible] దాం బూలము [illegible]న"దని మాతండ్రిదగ్గఱకుఁ జేరిరి. [illegible] అం గాంచి రామాయణము రెండుకాండలు తిరుగవేసినారు. "[illegible] మెట్లున్నదో బావగారు! మా[illegible] రించినారు. [illegible] నాకున్నది," [illegible] మాతండ్రిగారు తత్[illegible]ముచేయుటలోఁ గొంతకాలమైనది. [illegible] జింతింపవలసినదేకాని యన్నవస్త్రములకు లోపమేమి'యని వారు నలువురును వారికిఁ గల యాస్తి, భూములు నుగ్గడించిరి.

మఱచితిని! మానాయనకు రూపాయ మార్చి యెంతవ్యయముచేసిన నెంత మిగులునో మాయమ్మనే యడుగవలసినదేకాని తనకుఁదెలియదు. అట్టివాఁడిపుడు పీరివ్యవహారమువచ్చి పైఁబడినమీఁదట ధాన్యము, ధనము, కవులు, కదపా, దస్తు సిస్తులు, బళ్లిపాడు పిఠాపురము వెళ్లుట వచ్చుట, యిచ్చుట తెచ్చుట, యెవ్వరి లెక్కలు వారికి సరిగానుంచుట-పెద్దముసద్దీపని నేర్చికొన్నాఁడు. సంధ్యావందనముగూడ సావకాశముగాఁ జేసికొనుటకుఁ గాలము చాలకున్నది పాప మాయనకు. మాయమ్మ, "వారి సొమ్ము వారికిఁబెట్టునప్పుడైన—లచ్చి, గౌరు—ముక్కులోముల్లనరు. వస్తువులుచేయించుటయనిన మీకంతభయమైన నెవ్వరిమూలముననైనఁ జేయింపరాదా! గోఁగుఁబుల్లలవలెఁ బుట్టినవారు పుట్టినట్లున్నారు." అని చెప్పినపుడెల్ల "దానిమగఁడు దానికి, దాని మగఁడు దానికిఁ గావలసిన వస్తువులు చేయించికొందురు, పోనిమ్ము. నన్ను మాపనిలోఁ దింపకుము. తూనికలు తెలియవు. అవన్నె లెఱుఁగను. నిజము చెప్పుచుంటివా, యిత్తడియేదో బంగారేదో నాకుఁ దెలియదు. నన్నేల యిబ్బంది పెట్టెదవు? అవధానులచేతికి డబ్బిచ్చెదను; చేయించిపెట్టుమనుము. నాకుమాత్ర మా పని యభక్ష్యభోజనమువలె నుండును. నాకుఁదెలియదు. 'నాడింధమస్యమాయాం జాతు మజానాసి జాతుషీమహీషీ' యనినమాట నాకుఁ జక్కఁగాఁ దలఁపునకు వచ్చుచున్నది. ఇఁక లోఁతులోనికిదింపి ప్రశ్నలువేయవలదు." అని మా నాయన చల్లఁగాఁ దప్పుకొనువాఁడు; ఎవ్వరో చేయించిపెట్టువారు, వారికా సొమ్మిచ్చివేయువాఁడు.

ఒకొక్కప్పుడు "పనివాండ్రు మోసముచేయుదురని నగలు చేయించిపెట్టుకొనుట యెవ్వరయిన మానుచున్నారా" యని మాయమ్మ-"నగలుపెట్టుకొనవలయునని సొమ్ముదండుగ పెట్టుకొనువారుందురా" యని మానాయన: ఇట్లు వాదమునకు దిగుచుండువారు.

మమ్మిద్దఱను 'లేచి యాడుకొనఁ బొం'డని మా తండ్రులు పంపివైచినారు. అప్పటికిఁ బెండ్లియనిన, దాని విశేషములు మాయిద్దఱకుఁ దెలియవు; కాని, చుట్టములు వత్తురు, పల్లకి యెక్కుదుము-ఇట్టి యూహ లుండునవి. ఎనిమిదియేండ్ల దానికి నాకంతకంటెఁ దెలియునా? పదాఱేండ్లున్నంతనే—మాత్రము తెలిసినదేమి? అనురాగమున్నది వయసుతోఁపాటు క్రమక్రమముగా నభివృద్ధియగుచుండును. అది రెండువిధములు—వివరము చెప్పఁజాలను గాని—స్త్రీలయనురాగము వేఱు, పురుషుల యనురాగము వేఱు.

"అమ్మ మీకొఱకు మామిడిపండ్లు దాఁచినది తినుండు, పొం"డనిలచ్చిను గౌరును మానాయన యావలకుఁబంపి, "బావా! మీరు రెండవతలంపు పెట్టుకొనవలదు. మనమిపుడే నిశ్చయపఱచికొన్నారము. నాకు సర్వవిధముల నిష్టముగానున్నది. మీవంటివారి ప్రాపులేకున్న మీఁదమీఁద-ఈ దిక్కుమాలినవాండ్రకుఁ గార్యములు కావలయును; నన్ను ముట్టుకొనకుమని దూరముగాఁ దొలఁగి తప్పించుకొనఁ జూచువారి సంబంధములు నాకిష్టము లేదు. ఏమమ్మా, నాయకం! ఏమినీపూరకున్నదానవు? కోడలు నీచంకకెక్కుదు ననుచున్నది; బావగారి మెడలు వంచినాఁడను" అనియెను.

"అన్నయ్యా! మీయాశీర్వాదము. నారాయణః మీయల్లుఁడగునంతటి భాగ్యమునకు నోఁచినాఁడా."

"మేము మీతోసంబంధము చేయుటకై నోఁచినామనియే నమ్ముచున్నారము."

"అన్నయ్యా! మీరు మీరు మాటలాడుకొనుఁడు, మేమాఁడువారము; మీవెనుకనే నడచివచ్చెదము."

"మీవదినెకు నచ్చినది, నాకు సమ్మతమైనది; మా పిల్ల మామాట కడుగుదాఁటదు."



"మీరంద[illegible]శుభమస్తనిన నే[illegible]మాటలకు జనదాఁటు[illegible]

అప్పుడు శాస్త్రులు మామగారు మాయమ్మతో "సోమిదేవీ! మీయల్లుఁడు పండితుఁడుగాఁడు, రెండు ముక్కలు రా[illegible]" అనిన, మాయమ్మ "అన్న[illegible]! మీరు పండితు[illegible] బ్రతుక లేఁడా?" యని[illegible]. శాస్త్రులుగారు "నా[illegible]డువానికి భర్జింపతే" దనిరి. [illegible]యున్నదియే చాలును; వారియదృష్ట మెట్లున్నదో చూతము. మాకింక నింక నెవ్వరున్నారు? వదుగలా పెండ్లిండ్లా! యీచిన్న

కుట్టి నాగమ్మలు నాకుదొరకినారు. వీరితోఁగొన్నికష్టములున్నవి. అన్నయ్యగారు! నాదుఃఖము లడుగవలదు. పుట్టినిల్లు పురువు నాకి పోయినదిగదా! గడియగడియకు హృదయములోశల్యములవలె గ్రుచ్చుకొనుటకు వీరిద్దఱు జతపడినారు. మీవంటి వారియూఁత మాకు లేకున్న మేమగుదుము!"

శాస్త్రి—"మీకేమిభయము మేమెపుడైన మీకు సాయపడినారమా? యిక్కడి పూరి పుడక యక్కడఁ బెట్టితిమా? మీరిద్దఱును బుద్ధిమంతులు, శాంతులు. మీ మొగముచూచినవారికెల్ల మీయందు భక్తివినయము లుప్పతిల్లును. మాకుమాత్ర మావల మీకంటె నేమిగొప్ప సంబంధములు వచ్చిపడును? ఏమిచూచుకొనియిచ్చెదరు? ఆయుర్దాయమున్న వారే బాగుపడియెదరు.

"అన్నయ్యగారు! సమానసంబంధమునకే మేము కొట్టుమిట్టాడుచున్నది. పెద్దపెద్ద వారితోఁగూడదు"

శాస్త్రి—మేమునదియేచూచుచున్నది. 'వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే'యన్నారు పెద్దలు.

వేయిమాటలింకెందుకు?శుభమస్తనుకొన్నారు. అనుకొన్న వేళమంచిది. సత్యకాలపువారితలంపులకు సత్యమైన దేవుఁడు తోడుపడును. ఎవ్వరయాశీర్వాదమో యిల్లని వాకిలియని యత్తమామలని సంసారమని-యింతటిదాన నైతిని. ఆఁడుదానికి మగవానికి నదృష్టమొక్కటి ముఖ్యము. అది యనేకుల కనేకవిధములుగా నుండును. మాయత్తవారు పుట్టినింటివారు కొంత మేలు. ఆమేలెందులోను? మగసంతానముం గలిగియుండుటలో. ఇఁకముం దచ్యుతరామయ్యగారికుటుంబమున కెవ్వరున్నారనిన నేననినిల్చువారేరి? ఏమో, నేనెవ్వరో నాయదృష్టమెవ్వరో; నాకడుపునఁబుట్టి యాతనిపేరు మోయువాఁడొక్కఁడుండవలయునుగద! ఎందఱుపుట్టిననింటి పేరు నిల్పలేరు. వారియదృష్టమట్టిదై పోయినది."

నాకొక్కబెంగపట్టుకొన్నది. నేనేదోయెఱిఁగినతావునఁ బడితిని. క్రొత్తలేదు. ఇపుడందఱను విడిచి యింతదూరములో నున్నప్పటికిఁ జిన్నతనపుముచ్చటలు మేమిరువురము మొదలుపెట్టుకొంటిమా యేమియోఁదోఁ పనిగడియలు గడచిపోవుచున్నవి.లచ్చుకెట్టివాఁడువచ్చునో,గారికెట్టి సంబంధముదొరకునోయని.'నామాటకేమి, వారిమాటయే బాగుగానాలోచింపవలయును.' అని నేననుకొనుచుండుదానను. అనుకొన్నట్లుగానే మానాన్న శుభలేఖ వ్రాసిపంపెను. విప్పిచదువుదాఁకఁ జేతులు వణఁకినవి. మాతండ్రిగారి యక్షరములని గుర్తించి నేనే పుచ్చుకొని విప్పిచదివితిని—గాని యింటికి వచ్చిన పిమ్మట నేకైన నుత్తరములు వచ్చినవా యని యనుదాఁక బల్లమీఁదనేయుంచి, వారు చదువుకొన్న పిమ్మటఁగాని, విశేషము లేమనియడుగుదానను గాను. ఎన్నఁడును స్వతంత్రించుటలేదు. మానాయన వ్రాసినను లకోటాయుత్తరము విప్పుదాననుగాను; కాని; పసుపురాచియుండుట శుభలేఖయేకాని రాజకార్యములందుండఁను ధైర్యము. అది మాటకు శుభలేఖయేకాని లోపల నింతవిశేషవ్యవహార మున్నది. అందలి ముఖ్యవిషయ మేమనఁగా:

"మీరు దూరదేశములో నున్నవారను బెంగమాకు లేదు. దైవమున్నది. మనమెక్కడ నున్నను మనతో మన యిలువేలుపులు కాచియుందురు. మీరు వ్రాయు నుత్తరములు చదివిన మీతో మాటలాడుచున్నట్లే యుండును. మీరు తలంపునకు వచ్చినపుడెల్ల మీయుత్తర మొకటితీసి చదువుకొనుచుందుము. అది కొంతయూఱటఁ గలిగించుచుండును. మీనాయనకు నీవు నీజీతములోనుండి కొంతసొమ్ము పంపుచు వ్రాసినదానిలోని సంగతులు వింటిమి. నోరుమంచిదైన నూరుమంచిది యనను. మీవంటివారెంత యరణ్యవాసులతోఁ గలసియున్నను వారికి మీయందుఁ బ్రేముజనించును. మీస్వభావము లట్టివి. మిమ్ము స్తోత్రము[illegible]. లచ్చువివాహమునకై మన[illegible] వ్యయమక్క[illegible] గారిడబ్బు గారికే [illegible] దానిని సరియైనమార[illegible] గించుటయే [illegible] యేపాటి మీన ప్రతి[illegible]కము వచ్చునోయని వారినివీరిని [illegible] యడిగి యభిప్రాయము పుచ్చుకొన్నా[illegible] ముక్క[illegible] వాండ్రు[illegible] గాని లేకుండ [illegible]దిట్టములు చేసినాఁడు[illegible] తిరిగి తిరిగి వెదుకలేను. తిరుగ[illegible] తప్పదు; కొండద్రవ్వి యెలుకను బట్టుదుము. మనకా తెలివి తేటలు లేవు. మసిపూసి మారేడుకాయ చేయఁజాలము.

దానికని యొక్కటి యూహించితిని. నాదగ్గఱఁ జదువుకొనుచున్న లక్ష్మీనారాయణునకు లచ్చును, శంకరదీక్షితునకు గౌరిని బెండ్లిచేయఁ దలఁచుకొన్నాగము. ఎఱిఁగినవాండ్రు, చనవైనవాండ్రు ఎప్పటికైన మనపైఁ గల గురుభావమునఁ గొంతజంకుచే లోఁకువగా నుందురు. శిష్యులకు బిడ్డల నిచ్చుటలో నాక్షేపము లున్నను లచ్చి నాబిడ్డకాదు. గౌరి నాకూఁతురుగాదు. ఆక్షేపించుటకవకాశ ముండరాదు. వారి తలిదండ్రులు మనయందలి గౌరవముచేత మనయొద్దికిఁ బంపినారుగాని వారికిఁ జుట్టుప్రక్కలయూళ్లలో నెవ్వరును జదువుచెప్పువారు లేక కాదు. అట్టి విషయములో మన మిట్లు చేయుచున్నారమనిన శిరసావహింతురుగాని యడ్డుచెప్పరు. వారికున్నది వారికుండనిండు. ఏదో కొంతయాస్తితోఁ బుట్టెఁడో రెండుపుట్లో భూమితోఁ గన్యలు వచ్చుచున్నవారి కేమి కష్టము! మహారాజులలాగున నంగీకరింతురు, అంగీకరించినారు. లచ్చినడిగినారము: "అక్కయ్యకువలెనే మాకును నెఱిఁగినవారే దొరకినా" రన్నది. గౌరినడిగితిమి, "ఎవ్వరైననేమి నగలు చీరలు కొనిన సరి"యన్నది. ఇదియును గొంత మేలే యనికొని సంతసించితిమి. మొదట గౌరికొఱకు లక్ష్మీనారాయణుని యోజించినారము. గోత్రము, ఋషులు, విచారణలోఁ గొంతచిక్కు వచ్చినది. అటునుండి యిటు మార్చినారము. లక్ష్మీనారాయణునకు లక్ష్మి, శంకరదీక్షితునికి గౌరును సంఘటించితిమి. మీరెట్లు వత్తురో, మాటిమాటికి సెలవులెట్లు దొరకునో, ఒకపనిలో నుండి వేఱొక క్రొత్తపనిలోనికి మాఱి కొన్నిదినములే యైనదఁట; రానుపోను రెండునెలలజీతము వ్యయ మగును. మీరు రాకపోయినను వచ్చినట్లే సంతోషించెదము. ఎవ్వరుతిన్నది! పుట్టమీఁదఁ బెట్టినట్లు నూఱురూపాయలు--ఎవ్వరు నూరకున్నను లచ్చిగౌరి యూరకుండరు; వారికిఁ గోపదు. మానిమిత్తముగాదు, మీనిమిత్తముగాదు. ఆ కుఱ్ఱవాండ్రిద్దఱికొఱకు మీరు రావలయును. పెండ్లి గృహప్రవేశము నీ రెండును గాఁగానే మిమ్మొక నిమేష మిచ్చట నట్టేపెట్టను. నేనే తొందరపెట్టి పంపివైచెదను. జీతము నష్టమైనను సరియే-పదునైదుదినములు సెలవుగొని రావలయును. ఎట్లువచ్చెదరో; యెట్లు పెండ్లిచేయించెదరో; ఎట్లు మీయజమానులకుఁ గోపము రాకుండ నాజ్ఞలభించు నుపాయము చూచికొందురో!" ఇట్లున్న యుత్తరముంగాంచి మేమెట్లుపోకుండఁగలము!

కవితాప్రపంచము

కె. అన్నమరాజశర్మ గారు

రసపరిప్లుత భావసామ్రాజ్యవీథి
నవనవాశయ ఘర్షణానందమతిని
విశ్వకావ్యరహస్యముల్ విశదపఱచి
క్రొత్తలోకంబు నొకదాని గూర్చికొంటి.

పొడుపుమలఁ బూచు రాగప్రబోధ మందు
సంధ్య చిత్రించు బంగారు చాయలందు
ప్రణయసుకుమార సూత్రికాబాంధవమున
సరసకావ్యంబు లెన్నేని జదువుచుందు.

కలితసౌరభ్యకుసుమ[illegible]రంబు
సలుపు కింజల్క[illegible]ముంబోలె స్వాదు[illegible]
గంధబంధుర[illegible]
ననిత[illegible]నందవృ[illegible]యందు.
సకలసౌందర్య[illegible]
పరిణమించు[illegible]
కనుల బ్ర[illegible]పూరంబు కడ[illegible]
మురళివాయింతు[illegible]దివ్య[illegible]ముగ.

—"మల్లెపువ్వులు"

అతిథిదేవుఁడు

శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు

కాకినాడలో ఒకయిల్లుమాత్రమే ఆనందరావు అస్తి. అతనికి సంబంధించిన తతిమ్మా ఆస్తియావత్తూ భార్యాద్వారా సంక్రమించినదే.

స్త్రీధనమువలన జీవింపవలసిన దైన్యము అతనిని అతిగా బాధించినది. కావున తన భార్య జ్యోతికి వచ్చు ఆస్తిలో రెండులక్షలు నిలువచేసి తనపేరున పోతమూరు అనుగ్రామము కొన్నాఁడు.

ఆనందరా విపుడు తనపేరున కాకితములలో నెక్కిన ఆస్తి చూచికొని పూర్వపు దైన్యము వదలివేయఁగలిగెను. లోకులు మాత్రము పోతమూరుకూడ జ్యోతిదేయని వ్యవహరించుకొనుచుండువారు. జ్యోతికిని ఆనందరావునకును అటువంటి వ్యవహార మెన్నఁడును కలుగలేదు. ఆఁడుదానికి మగవాఁడే దైవము. మగవానికి మఱిలేఁడుకదా!

ఆనందరావునకు నియోగులకుండు ఆత్మగౌరవ మెక్కువ. వైదికులందు భక్తియు అధికమే. యాచింపవచ్చు అవధానులకు నాలుగైదునాళ్లు స్వేష్టకృత్తుగా భోజనము పెట్టి రొండిని పెట్టుకొనుటకు నాలుగైదురూకలకు తక్కువ లేకుండ ఇచ్చువాఁడు. ఆబస్తీలో యాచకుల కందఱకుఆయిల్లే యింత హావిస్సు ఇచ్చును.

ఆనందరావు మంచి పేకాటగాఁడు. అందు అందఱకు బాకీలేకాని ఎవరికిని ఏనాఁడును తీర్చినటులు తోఁపదు. ఎవ్వరైనను ఇంటికి వచ్చి అడిగినపుడు ఆనందరావు తాళపుఁజెవులకు తడవులాడుకొనుచుండఁగా అతని గుమాస్తా వెంకటరావు అది కనిపట్టి 'ఇపుడు డబ్బులేదు పో!' అని బోకరించుచుండువాఁడు. అటులు బోకరించుట ఆనందరావునకు ఇష్టము కాకపోయినను ఊరకుండువాఁడు. జ్యోతి మాత్రము మనస్సునందు పరితపించుచుండెడిది.



చిననాఁటనే [illegible] పోవుటవలన వెంకటరావు [illegible] పెరిఁగెను. [illegible] కొంచెము [illegible] వచ్చెను. [illegible] చేసెనని సహపాఠు లందరు [illegible] అయి [illegible] వాదించును. [illegible] రికారు [illegible] టవలన ప్రతివాదు [illegible] పోరాడరు. అంతటితో ఆచదు వంతమయినది.


భా ర తీ య మ హి ళా మం డ

మేరీ రాణీకళాశాలా విద్యార్థినులు

లీలావతీ సులోచన నాటకప్రదర్శన చిత్రము



నాటకప్రదర్శనమున విరామసమయములందు మనోహరముగ గానముచేసిన విద్యార్థినుల చిత్రము.



ఈ ప్రదర్శనము గోషనుప్రభ్విసమక్షమున జరిగినది. ప్రదర్శనమున [illegible] వెస్లియను బాలికాపాఠశాలవా రిందు గలరు. స్పెన్సర్, వుడు సతుల కప్పులను ఈ పాఠశాల బాలికలు పడసిరి. నిరుడు విల్లింగ్డను డాలును వీరే పడసిరి.



కొన్నాళ్లు నాటకములలో తిరిగెను. కంఠమున కాకి అధిదైవతముగా ఉండుటవలనను, ఆంధ్రమున ఆదరము లేకపోవుటవలనను అందులకును తిన్నగాపనికిరాలేదు కాని ఆనాటకరంగము ప్రసాదించిన ఆడంగిరేకుల గుణములు లోనగునవి కొన్ని అతనియందు నిలిచిపోయినవి. పిమ్మట వెంకమ్మ అను ఒక దిక్కుమాలిన విధవను తీసికొనివచ్చి ఆమెచే పూటకూళ్లు సాగించెను. అఱవవారితో పోటీచేయలేకపోవుటవలన అందులను కడుపునిండ తిండి దొరకలేదు. అయినను ఆవ్యాపారము ఇంకను మానలేదు. ఆవలి యాధారము చూచుకొనికాని యీవలి యవలంబనము పురుగేని వదలదు కదా!

సరిగా ఆసమయమునకే ఆనందరావు పోతమూరు కొనుట సందర్భించినది. ఆనందరావు సొంతయాస్తికి ఒక సొంతగుమాస్తా కావలసివచ్చెను. వెంకటరావు అతికెను.

ఆనందరావు తనగుమాస్తాను తనయింటనే భుజింపుమని యనునుగాని పండుగునాఁడైనను వెంకటరా వందులకు సమ్మతింపలేదు. సాటివానియింట తినుట గౌరవమునకు హానియని యతని విశ్వాసము.

శూద్రుఁడు బ్రాహ్మణునియింటి కతిథిగా వెళ్లునుగాని సాటిశూద్రునింటికి చనఁడు. సాటివానియింట కులగౌరవమున కేమి లోపము వచ్చునో యని వానికి జంకు. తనకన్న ఎక్కువకులమువాఁడగు బాపనియింట తనకు మర్యాదలేకపోవుటయే మర్యాదయని యతని విశ్వాసము. [illegible] బ్రాహ్మణునకు మాత్రము ఏకోశమునను శంకలేదు.

వెంకటరావు పరగృహమున విస్తరివేసి యెఱుఁగఁడు. అతనికి పూఁటకూలి యింటనే అన్నప్రాశమయినది. అతని కదే స్వగృహము. పూఁటకూలియింట ఎంత స్వాతంత్ర్య ముండునో నిర్ణయింప వెంకటరావు ప్రమాణము. ఏలయనఁగా ఆహా ఈపీటలెంత కేలికగా ఉన్నవో చూడుఁడు! అని పొగడుచు ఆకాశమున కెగురవేయువాఁడు. అవి క్రిందఁబడి యిబ్బడి యగునవి. మంచినీరు అడుగుటకు క్రిందపడచియున్న నాపరాతిమీఁద జర్మనీగ్లాసుకొట్టి 'నాకెంత ముడ్డి



కుదురున్నదో నీకును అంతయే' అని నిందించుచు నీరు పోయించుకొని చేపట్టు వదలు

వాఁడు. కొన్ని విస్తళ్లమీఁదుగా ఆవఱద పోవుచుండఁగా విస్తరిలోని అన్నముతీసి అడ్డు కట్టలు ఆనకట్టలు పోయుచుండువాఁడు. ఇట్టి పనులవలన వెంకటరావు ప్రమాణముకాఁడని యెవఁ డనఁగలఁడు ?

3

దైనందినమును పలువురు వచ్చుచుండుట వలనను వచ్చినవారి కందఱకు జ్యోతియే పలురకముల వంటలు చేసిపెట్టుటవలనను వెంకటరావు తన యజమానుని యింటినిగూడ పెద్దపూఁటకూళ్లయింటినిగా పరిగణించుటయే కాక జ్యోతినిగుఱించి ప్రక్కగుమాస్తాతో పెద్దవంట లక్కయని వ్యవహరించుచుండును. 'ఆనందరావు పిల్లజమీందారు. పిల్లజమీందారేమి ? పెద్దజమీందారే. జ్యోతి కిఱువది వేలువచ్చును. తనకు పదివేలు వచ్చును. ఇంత ఆదాయముకల యిల్లాలు సొంతచేతులతో వంట చేసిపెట్టుట వైదికకుటుంబములలోనే లేదే! ఇఁక నియోగిబిడ్డ[illegible]' అని తనకే నామర్దాగా నున్నటులు వెంకటరావు లజ్జించుచుండువాఁడు.

వంటవాఁ డనఁగానే ఆచారవ్యవహారములు తిన్నగా జరుగవని జ్యోతియే వంట చేసికొనును. కాని ఆనందరావు కొన్నాళ్లు వంటవాని ముచ్చటలు చూడక మానలేదు. వంటవానితో తానుగూడ ప్రతినిమిషము ఉండవలసి వచ్చుటచేతను, వైదికబ్రాహ్మణులు తిండి కుండకపోవుటచేతను, అవధానులకు తన యింటనే విందులిడి వారిచే ఆశీర్వాదము పొంది తత్ఫలముగా పుత్రప్రాప్తికుతూహలము పొందియుండుటచేతను ఆనందరావు నింట వంటవానికి మఱి ప్రవేశము లేకపోయినది. ఆపత్కాలమున ఏయవధానులుగారో వంటచేసి పెట్టువాఁడు కావున వారికి ఆవిషయమున అట్టె కష్టము కలుగలేదు.

పంక్తిలో బ్రాహ్మణుఁడు లేనియెడల ఆనందరావున కానాఁడు పస్తే. ఒకనాఁడు బ్రాహ్మణుఁడు లేని దుర్దినము తటస్థించినది. వెంకటరావును ఆహ్వానించెనుగాని యాతడవ పండుగునాఁడు వచ్చెదనన్నాఁడు. బలవంతము చేసినకొలఁది బిగిసినాఁడు. తుదకు జ్యోతి యింటిలోనుండి వెలుపలికి వచ్చి 'నాయనా! నీవు వచ్చిననాఁడే మాకు పండుగు. నామాట నయినను మన్నింపు'మని యడుగఁగా వెంకటరావు తల యూఁపినాఁడు.

ఆఁడుదానిమాటలో తల్లిప్రేమయు, మిత్రుని యనురాగమును, గురువునాజ్ఞయు నున్నవి. వెంకటరావు హృదయశిల జ్యోతిప్రార్థనచేఁ గరఁగినది. వెంకప్పకు కబురంపి అక్కడనే ఆఁగిపోయినాఁడు.



ఆనంద[illegible] స్నానమయినది. వెంకటరావు [illegible] స్నాన[illegible] [illegible] వెంకటరావున కచట [illegible] సందేహముగానే [illegible]యున్నది. [illegible] వెంక[illegible] వెపుడును [illegible]దేవత [illegible] తన బట్టను తాను పిడుచుకొని య[illegible]కొనుట యెఱుఁగఁడు. అందును పరగ్రామమున తన బట్ట తాను పిడుచుకొని ఆఱఁగట్టుకొనుట

యెంతకష్టము! కాని ఆగ్రీష్మాంతమున అడవి జంతువులు కూడ జలకమాడక తప్పవు. అందు వలన అతఁడును ఎట్టులో స్నానము చేసెను. ఉదకము యొక్క శబ్దము ఎవరికిని వినిపింపని లాగున బట్ట పిడుచుచుండెను. బట్టయొక్క ఒక చెంగు పృథివీగంధమును మూచూచుచు న్నది. రెండవ చెంగు చేతులలో నున్నది.

వెంకటరా వెంత సేపటికిని లోనికి రాలే దేమి యని జ్యోతి యచటికి రాఁగనే ఆప రాభవము సహింపలేక వెంకటరావు తన పనిని తొందరగా ముగింప తొక్కిసలాడుచుం డఁగా జ్యోతి 'ఆపని నీకెందులకు? దాని పిడిచి ఆఱవైచునుగదా! లోనికి వచ్చి మడి గట్టు కొనుము' అనుచుండఁగా చేతులలో నున్న రెండవ చెంగుకూడ కుసుమాంజలివలె నేలపైఁ బడెను.

'అబ్బే! నే నేమియుచేయుట లేదు. క్రిం దపడవైచుచునే రాఁబోవుచుండగా మీరే వచ్చితిరి' అని లోపలికి వెళ్లి పీటమీఁద నున్న మడిబట్ట కట్టుకొనుటకుఁగూడ మొదట కొంచెము సందేహించెను. ఏలనఁగా వెంకట రావునకు మడిబట్ట కట్టుకొనుట అనునది అదియే మొదలు. కట్టువిడిచినబట్టగాని, చాకి మడతగాని తన దేమియు నచట లేమి దానిని కట్టుకొనక తప్పినదికాదు. ఆమడిమడుపు కట్టు కొనుచుండఁగా వెంకటరావునకు గగురు పొడి చినది. ఆవలిపెమున నతఁడు మృదుస్పర్శ ననుభవించుటకు బదులు గఱుకుముండ్ల స్పర్శ ననుభవించెను. కాని కట్టుకొనిన కొంత సేప టికి దాని పరిశుభ్రత ప్రత్యక్షము. కావుట మొదలు పెట్టినది. ఏలయనిన అది సామా న్యముగా పరులకు మడిబట్టగా ఇచ్చు తలంటు కొల్లాయ గుడ్డకాదు. పాపమది మృదుల వస్త్రము.

అందాఁక పద్మాసనము వేసికొని కూరు చున్న ఆనందరావు అపుడే కనులు తెఱచెను. నగ్నమయిన తన నైచ్యము ఆనందరావు కనులార చూచిపోయినటులు వెంకటరావు మనస్సులో రాయిపడ్డది.

వెంకటరావునకు తూష్ణీం సంధ్యావంద నము చేయుటయైనను చేతకాలేదు. చిన్న పుడు జ్యామెట్రీలో నేర్చికొనిన సర్కిల్ ఒకటి వేసినాఁడుకాని ప్రాణాహుతు లభినయిం చుట చేతకాలేదు. వాని యన్నిటిమాట యటుండఁగా అన్నము తినుటగూడ చేతకా లేదు.

పెద్దమనుష్యులలో అన్నము తినుట చాలఁగష్టమే. తమకు భిన్నమయిన ఏయా చారములు సంభవించినను పెద్దలు వానిని మ్లేచ్ఛాచారములు క్రింద కట్టుదురు. తుదకు రుచిలోను అంతియే. [illegible]లోఁగూడ ఒక వింత లేక[illegible] కావలసిన [illegible]ము గాని [illegible] తమకు [illegible] చుట[illegible], [illegible]ంచుచుం[illegible] జాలునని మొగము [illegible]ట్లించుకొని [illegible]ము [illegible] యూపల [illegible]



వెంకటరావునకు పూఁటకూళ్ళింటి రాచఱికము, ఆనందము ఒక్కసారిగా మాయ మయిపోయి దాస్యదుఃఖము లారెంటి స్వాధీ

ములను ఆక్రమించుకొనెను. ఆనందరావునకు భోజనవేళలో మూఁడేండ్లనుండి మూకవ్రత ముండుటచే సరిపోయినది కాని కానిచో అతని ప్రతిమాటయు శూలమువలె వెంకట రావును బాధించియుండును. నడుమనడుమ



తల్లి ప్రేమతో ఇదికావలయునా అదికావల యునా అని యడుగుచు ఆరంగ మధ్యమునకు జ్యోతియే రానియెడల వెంకటరావున కంధ కారమునందు భుజించునటులు ఉండెడిది.

వెంకటరావు కడుపు నిండలేదని జ్యోతికి తెలియును. ఏలయనఁగా ఆమె సిగ్గునకును ఆఁకలికిని జరిగిన పోరాటమును కనులార చూచినది. మఱిమఱి యడుగుచో ముడుచు కొనిపోవు నాతని నాగరకతాదేవత కెఱుఁగ నటులు బలియిడినను అది ప్రసన్నముకా లేదు.

'వెంకటరావూ! నీవు పదినాళ్లపాటు మాయింట భోజనము చేయవలయును. వెంకమ్మను పదినాళ్లపాటు మావదినెగారియింట నుంపవలయు' నని జ్యోతి యన్నది.

ఆపది దినములలోను ప్రాణములు పోవు ననుకొన్నాఁడు వెంకటరావు. జ్యోతి మొగము చూచినాఁడు ఆనందరావు. వెంకటరావేమియు సమాధానము చెప్పలేదు. ఇరువురు లేచి చేతులు కడుగుకొనిరి.

ఆనందరావుకూడ వెంకమ్మను తన అక్కగారి యింటికిఁ బంపవలయును గాఁబోలు నని యనుకొన్నాఁడు. తమల పాకులు వేసికొనుచు 'వెంకటరావూ! ఈ రెండు మెతుకులు మా యింటనే నంజుదువుగాని వెంకమ్మను మా యక్కగారియింటికి పంపుచు న్నా!' అని అన్నాఁడు. అపుడు వెంకటరావునకు తన తక్కువతనమును, ఆనందరావు ఆధిక్యమును గోచరించినవి. అతఁడు 'చిత్తము' అని అన్నాఁడు. ఆనంద[illegible] కనుఁగొనలేదు. [illegible] దూర మునందు [illegible] కార ములో [illegible] దో తెలిసి కొనక [illegible].



౪

వెంకటరావు మెల్లమెల్లగా ఇంటికి నడిచి వెళ్లెను. విస్తళ్లు ఎత్తుకొని అపుడే వెంకమ్మ

ఇల్లు శుభ్రపఱుచుచున్నది. పదునోకండు గంటలు వినఁబడినవి.

వెంకటరావు పరుండెను. వెంకమ్మపై తన యాధిపత్యము వినియోగింప కుతూహలమతనికి కలదుగాని ఆనందరావు నియోగమునఁ గలుగు నైచ్యము బయటఁబడక మానదని వెంకటరావు తన యాధిపత్యము నుపయోగింపఁ బూనుకొనలేదు. తప్పించుకొన నుపాయము లాలోచించుచుండెనుగాని యేయుపాయమైనను వెంకమ్మతో సంప్రతింపని దెటులు?

అతఁడు సహజసిద్ధమైన నిద్రను ఆలోచనలు పెట్టుకొని ఆఁపుకొనుచుండెఁగాని తుదకొక స్వప్న మారెంటిని ఆవలికి నెట్టి యాక్రమించుకొనియెను!' 'పాతమూరునుండి తొందరపనిమీఁద వచ్చి తనను లేపుచు 'నిఖామాను' వాకిట నిలువఁబడియున్నాఁడు. తాను లేచి వస్త్రములు సరుదుకొన్నాఁడు. వెంకమ్మను పంపకుండుటకు దైవముసాయము చేసెనని సంతోషించుచున్నాఁడు.' ఉలికిపడి లేచి 'శ్రీరాములూ శ్రీరాములూ!' అని పిలిచెను.

'పలవరించుచుంటివా యేమి, పండుకొనుము. శ్రీరాము లెక్కడినుండి యిపుడు వచ్చును?' అని వెంకమ్మ పనివెను. తన దురదృష్టమునకు వగచుచు వెంకటరావు శయనించెను.

తెలవారఁ బోవుచుండఁగా ఆనందరావు కడనుండి వెంకటరావుకొఱకు జమాను వచ్చెను. వెంకటరావు వానిని గాంచి తటపటాయించెను. 'వచ్చెదను లెమ్ము, వెళ్లు' మని చెప్పెను.

'దగ్గఱ నుండి తీసికొని రమ్మన్నా' రని జమాను కదలలేదు.

వెంకమ్మను వారియింటికిఁ బంపుటకే వార్త! అందులకే జమాను దగ్గఱ నుండి తీసికొని వెళ్లుట! 'చీచీ, ఈయుద్యోగము మానుకొననిచో మానహాని. వెంకమ్మను వెళ్లవలదందునా? రాత్రి పంపుదు నంటిని. వెళ్లుమందునా? చీచీ; తల చితుకకొట్టుకొందును.' అని యిటులు మల్లాగుల్లాములు పడుచుండఁగా మఱియొక జవాను వచ్చెను. ఏమియుఁ దోఁపక 'ఈవిషయము వెంకమ్మకే వదలెద' ననుకొనుచు వెంకటరా వానందరావు నింటికి వెడలిపోయెను.

వాకిట పాతమూరి 'నిఖామాను' శ్రీరాములు కూర్చుండి యుండెను. కాకితములుసరి చేసికొనుచు కుర్చీలో కూరుచుండిన యానందరావు కిటికీనుండి కానిపించుచుండెను. శ్రీరాములు కానిపించుటతోడనే వెంకటరావు ముఖము మాఱెను. వడిగా నడచి 'శ్రీరాములూ! రాత్రి నన్ను పిలిచితివికాదు?' అని యడిగెను. శ్రీరాములు తెల్లబోయి 'నేనిపుడే కదా వచ్చితిని' అనెను. వెంకటరావు ఆనందరావుకడ కేగెను.



'గురవారాయనకు శ్రీరాములుమీఁదికి వచ్చెనఁట. అందుని నోటునకు కాలదోషము పట్టుటచే ప్రాణము పోయినది. మరల దానికి ప్రాణప్రతిష్ఠ చేయించుకొని రమ్ము. పలువేళ అయినది.' అని చెప్పుచు ఆనందరావు నోటు వెంకటరావున కిచ్చెను.

వెంకటరావు మనస్సు రెండువిషయములచే ఉక్కిరిబిక్కిరి యయినది: ఒకటి వెంకమ్మమాట యెత్తకుండుట; రెండవది తన స్వప్నప్రకారము ఇంచుమించుగా శ్రీరాములు వచ్చుట.

మఱిమాటలాడక వెంకటరావానోటు జేబులో వైచుకొని వంటయింటివెస దొంగచూపులు చూచుచు బయటికి నడచెను. శ్రీరాములతని ననుగమించెను. వెంటనే యింటికి వెళ్లి తాను పాతమూరు పోవుచున్నటులు తెలిపి రైలుసంచి తీసికొని రైలుకడకు నడచెను. రైలెక్కిన తరువాత అతని మనస్సున కాస్వప్నమును గుఱించి తలపోయుటకు అవకాశము చిక్కెను.

'నేటినుండియు నాలో ఏదియో ఒకశక్తి పనిచేయుచుండు ననుకొందును. నాకు కలలో ఏయుపాయము స్ఫురించెనో అదియే యేల సిద్ధింపవలెను?' అని నడుమనడుమ ననుకొనుచు కలలోని ప్రతియంశమును గుఱుతునకుఁ దెచ్చికొని సంతసించుచుండెను. కాని జ్యోతి వెంకమ్మకు కబురంపి పిలిపించునేమో! వెంకమ్మ వెళ్లునేమో! తాను వెళ్లువఱకు రంగము మఱల మొదటికి వచ్చునేమో! అను సంశయముకూడ ఆసంతసము వెనుకనే తాపటము చేయఁబడియుండెను.

కొవ్వూరున దిగి పూటకూటియింటికి పుట్టింటికి వెళ్లినటులు వెళ్లెను. అచట అన్నము తినుచు రొట్టలు వేయుచుండెను. పదార్థములు రుచ్యములుగా నున్నందులకు కాదు. మఱల సొంతగృహము వచ్చినందులకు శాత్రి సగము మాడిన యతని కడుపిపుడు బెత్తెఁడుబికెను. లేచి వాకిటఁ బండుకొని యిటులాలోచింపఁ దొడఁగెను: 'పొరుగింటి భోజనమునకు పూటకూటింటి భోజనమునకు పోలికా? అచట కావలసినదికూడ వలదు వలదని అఱతుము: ఇచట అక్కఱలేనిదికూడ కావలయునని దబాయింతుము. అచట చెంబులు మెల్లగా పెట్టుదుము: ఇచట సత్తువకొలఁది విసరి పాఱవైతుము. అచట మాటలాడము: ఇచట ఇల్లెగిరిపోవునటు లుపన్యాసము లిత్తుము. కావుననే పూటకూటి యిండ్లకు ఆనందభవనమని, ప్రమోదారామమని పేరులు.

మనదేశమున అతిథిపూజ అనునది కడు దురభ్యాసమయిన విషయము. తన పనిమీఁద నెచటనుండియో బయలుదేరి యెచటికో వెళ్లు విధవ హారియఁట! వాని కింటిల్లిపాది పూజ. కాని సామాన్యముగా అతిథులు తమకు కావలసినదానిని అడిగి పెట్టించుకొనను లేరు, ఇంటివారును చేయి విడిచి పెట్టను లేరు. అతిథులు సోమరులు; గృహస్థులు తమసర్వస్వము వారికి ధార[illegible] వంచకులు.'

వెంక[illegible] విటులు తనలో [illegible]పన్యసించుకొ[illegible]చుండఁగా శ్రీ[illegible] బండి తెచ్చెను. వారు పాతమూరునకు పయనమయిరి.



గోదావరిపై [illegible] గాడ్పులు బయలుదేఱెను. ఇసుకతెరలు లేచి తెర

చాఁపలవలె కొట్టుకొనిపోవుచున్నవి. అవి ఆఁగిన పిదప చల్లనిగాలి వీతెంచినది. క్షయచే చిక్కి శల్యమైన గోదావరి యారోగ్యమునకు ఆగాలి వచ్చి నటు లుండెను. ఆగాలి వెనుక వానదేవుఁడుకూడ చిటపట చినుకులతో బయలుదేరెను.


ప్రొద్దుగ్రుంకువఱకు వెంకటరావు పాతమూరు చేరెను. గురవారాయని వాకిట కాలు పెట్టెను. ఇఁక వాన కుండలతో పోసెను.

గుటగుటలాడుచున్న గురవారాయని ప్రాణము లుద్రేకించిన యామహాప్రాణములో లయము చెందునటులున్నవి కాని ఆనందరావున కితఁడు నోటు తిరిగి వ్రాసియిచ్చునా? యీయఁడా? చూత మనుకొని ఆఁగినటులున్నవి.

కొంతసేపటికి వెంకటరా వందులకు వచ్చెనని గురవారాయనికి తెలిసెను. అతఁడు వెంటనే క్రొత్తనోటు వ్రాయించెను. అందు వ్రాలు పెట్టుటకు కలము చేతఁ బట్టుకొని ఒక యక్షరము వ్రాయువఱకు తల తిరిగి పఱుపుపై నొఱిగెను.

ఇటులు రెండు ప్రయత్నములు జరిగెను. రెండుమాఱులును మూర్ఛ వచ్చెను. గురవారాయని భార్య కృష్ణవేణి 'అయ్యా! మీపైకము పోదు; నేను నోటు వ్రాసియిచ్చెదను. మఱి మీరు బాధింపవల'దని ప్రార్థించెనుగాని వెంకటరావునకు ప్రాణమునందలి తీపి యేమి తెలియును; డబ్బునందుఁ గాని? అతఁడా రేయి నచటనే జాగరించెను.

సూర్యోదయమునకుఁగాని గురవారాయనికి స్మృతి కలుగలేదు. స్మృతి కలిగిన వెం



టనే వెంకటరావును బిలిచి నోటిమ్మని అడిగి పుచ్చికొని అతి ప్రయత్నముతో ఇటు వ్రాలు పెట్టి అటు ప్రాణములు వదిలెను.


వెంకటరా వొక నిమిషమేని అచట నిలువలేకపోయెను. రేయెల్లయు వానకురియుటచే బండి కుదురలేదు. సమీపగ్రామమగు భట్టుపల్లిలో భోజనసదుపాయము శ్రీరాములు చెప్పఁగా నడచిపోయెను. రాత్రి ఉపవసించుట చేతను, [illegible] నడచిపోవుట చేతను వెంకటరావు [illegible]లకపోయెను. నోటు తిరిగి వ్రాయించు[illegible] సంతసమే అతని నెటులో నడిపించెను. [illegible] గంటలకతఁడు భట్టుపల్లి సమీపించెను. ఆగ్రామమున ఏ ఆనందభవనమునకో వెళ్లవచ్చునని యతని తలంపు.



గ్రామకంఠమునఁ జింత చెట్లక్రింద పశువులఁ గాచికొనుచు పదములు పాడుకొనుచున్న పైలానిఁ జూచి 'యీయూర పూఁటకూటియిల్లు ఉన్నదా?' అని యడిగెను.

'ఛీ ఛీ, పల్లెటూరిలోఁ గూడ పూఁటకూటి యిల్లు ఉండవలసిన గతి యింకను పట్టలేదు. వెళ్లవయ్యా, ఘుంఘీశ్వరులవారి యింటికి; నీబోటివారెందఱు వచ్చినను ఎన్నాళ్లున్నను పప్పులతో అన్నము పెట్టుదురు' అని వాఁడనెను.

వెంకటరావు గుండెలు కొట్టుకొనెను. 'రాత్రి భోజనము లేదు; కాని కొవ్వూరే చేరువాఁడను. నేను వెళ్లి వైదికబ్రాహ్మణునివలె ఊరక భోజనమిడుఁడని యెటులు ప్రార్థింపఁగలను?' అని అనుకొనుచు నడచుచుండెను.



చెఱువు మెట్లమీఁద కూరుచుండి మాధ్యాహ్నిక మొనర్చికొనుచు ఘుంఘీశ్వరుఁడామాటలు వినెను. వెంకటరావు సమీపింపఁగా లేచి దాపునకు వచ్చి 'అతిథిర్నారాయణో హరిః' అని నమస్కరించి 'తాము మాయింటికి భోజనమునకు దయచేయవలయును' అని ప్రార్థించెను.

'ఈయూర బంధువు కుదురునా? నేను కొవ్వూరునకుఁ బోవలయును. భోజనమున కేమి లెండు!' అని వెంకటరావనియెను.

'తమకు భోజనమునకు కొఱంతయని కాదు. మట్టమధ్యాహ్నమున నడతెంచిన మీరు నారాయణులరు. మాయింట విందు కుడిచి గాని మఱిపో వీలు లేదు.' అని ఘుంఘీశ్వరుఁడనెను.

వెంకటరావు వెట్టకేలకు సమ్మతించెను. నేను వెంట వచ్చి దిగవిడుతునని ఘుంఘీశ్వరుఁడు మెట్లెక్కఁ బోవుచుండఁగా వెంకటరావు 'ఇచటనుండి చూపుఁడు; మీరు రానక్కఱలే' దనఁగా ఘుంఘీశ్వరుఁడు 'అదిగో రావిచెట్టు! దాని యెదుటియిల్లే!' అని తెల్పెను. వెంకటరావు కాళ్లీడ్చుకొనుచు వారివాకిలి చేరెను.

చాలమంది అతిథులు దొడ్డిలో బ్రహ్మయజ్ఞము చేసికొనుచుండిరి. ఒకతె యిల్లు పరిశుభ్రపఱచుచుండెను. తాలింపు తావులు అతని బెల్లించుచుండెను. పడుమునకుఁ గట్టిన కంచితుండు [illegible] పఱచుకొని పడు[illegible]. ఆఁకటినుండి [illegible]పఱచి నిద్ర [illegible]

'అవిదినా కృత మకృతమే' అనుకొనుచు ఘుంఘీశ్వరుఁడు మఱలఁ జెఱువులో [illegible] వందనము [illegible]యినవాని [illegible] ముగించి యింటికి [illegible]ను. అతని[illegible] రంగవల్లి తీర్చి దీపారాధనము చేసెను. [illegible]డి గట్టుకొని దేవతార్చన యారంభించెను.



'ఆహా! ఫస్టుబెల్ అయిన' దనుకొనుచు కనులు తుడుచుకొని వెంకటరావు లేచి కూరు చుండెను. భోజనమునకు పిలుచులోపల స్నాన మొనరించి వత్తు ననుకొని కొలఁకున కేఁగెను.

ఒకొక్కరే దేవతార్చనలు చేయుచుం డిరి. ఒకరికన్న మఱియొకరాలస్యము చేయు చుండిరి. వారికి వచ్చిన ధ్యానశ్లోకములన్నియు నాలుగైదుమాఱు లావృత్తము లగుచున్నవి. వెంకటరావు చెఱువునుండి వచ్చి పట్టుబట్ట కట్టుకొని వాకిటఁ గూరుచుండెను. అతఁడు నిదురచే తూఁగుచుండెను. గోడ కానుకొనియే అతఁడు కునికెను.

కొంతసేపటికి చెంబులు పైకెత్తి మంచి నీరు త్రాగు గళబిలధ్వనులు 'నేయితెమ్ము కూరతెమ్ము' అను పురమాయింపులు 'అన్న పూర్ణవంటు' అను పొగడ్తలు వెంకటరావును లేపినవి. తనను కనుఁగొనలేదను మంట ఆఁకటి మంటకు తోడయినది. అతఁడు లోలోపల ధుంఢీశ్వరునిపై కారాలు మిరియాలు నూరెను.

అతిథికి అన్నముపెట్టి తీఱవలసిన నియమ మేమేని కలదా? లేకపోయినను అతిథియే ఆనియమమును స్థాపించినాఁడు. తనను అగౌ రవపఱచినాఁడను నేరము మోపుట కతిథికి సంపూర్ణమయిన అధికారము కలదని వెంకట రావున కెఱుకపడెను. ఆనేర మెన్నటికిని పరి మృష్టము కాకుండ నుండవలయునని వెంకట రావు తలఁచెను. 'ప్రతియూరను పూఁటకూటి యిండ్లుండుఁగాక! అందును ధుంఢీశ్వరుని యిల్లు ఆనందభవన మగుఁగాక!' అని యాశీ ర్వదించెను.

అతిథులు నారాయణస్మరణ మొనర్చు చుండిరి. ఆ భగవన్నామకీర్తనారస నిమగ్నుఁ డైన ధుంఢీశ్వరున కింతవట్టు వెంకటరావు గోచరింపలేదు. కొంతసేపటికి అందఱ మొగ ములు చూచినాఁడు. ఆమొగములలో నీలా లకపరివేష్టితమగు మొగ మేది? అతని మొగ మున క్షమించినను క్షాళితము కాదేమో యనునంత అపరాధము కానిపించెను. అతిథు లందఱు తెల్లఁబోయి చూచుచుండిరి. భార్య పట్టుకొనిన పళ్లెము పట్టుకొనినపాళముగా నిలు వఁబడి పోయినది.

ధుంఢీశ్వరుఁడు డంట్లచేతితో లేచి వాకిటి కరిగెను. వాకిలి శూన్యముగా నుండెను. నారా యణస్మరణ చేయుచు నతఁడు వీథిలోని కరి గెను. అంతయు శూన్యము, అంతయు శూన్య ముగా నుండెను. 'నా నారాయణుని నేను పోఁగొట్టుకొంటిని, నా నారాయణుని నేను పోఁగొట్టుకొంటి'ననుచు నతఁడు శూన్యమును పరికించెను. అతని మన స్సాశూన్యమున లయము చెందెను.



కొంతవడి కతఁడు పంటపథము వెంటఁ బరుగిడెను. కొలఁది దూరముననే బండిలో వచ్చుచున్న వెంకటరావు ఆతనికి కాన్పించెను. ధుంఢీశ్వరుఁడు డొంక దరువున బండిని సమీపించి దోయిలి యొగ్గి 'నారాయణా! నన్ను క్షమింపుము! నేను నిన్ను మరల కనుఁగొన మఱచితిని' అని బండివానితో తన ప్రమాదమును చెప్పికొని బండి నాఁపు మనెను.

వెంకటరా విషమంతయు నంగీకరింప



మానివైచెదను' అని ఒట్టిడుకొనెను. వెంకటరావు 'రాత్రిభోజనము కూడ మాను' మనెను.

ముందు వెంకటరావును వెనుక ఘుంఘీశ్వరుఁడును పరువిడుచుండిరి. ఘుంఘీశ్వరునకు చాలివచ్చెను. అతఁడు బిగ్గఱగా

'ఆశా ప్రతీక్షే సంగతం సూనృతామ్
చేష్టాపూర్తే పుత్రపశూంశ్చ సర్వాన్;
ఏతత్ వృంక్తే పురుష స్యాల్పమేధసో
యస్యానశ్నన్ వసతిబ్రాహ్మణో గృహే.'*

అని పఠించుచు నేలఁబడిపోయెను. అతనినోట మఱి మాటరాలేదు. ఆతనిశరీరమునుండి స్వేద



లేదు. ఘుంఘీశ్వరుఁడు పలుమాఱులు బతిమాలుకొనెను గాని వెంకటరావు 'నే నిఁక వెనుదిరుగను' అని చెప్పివైచెను. 'నేను బండి కట్ట'నని బండివాఁడు ఎద్దును విప్పివైచెను. వెంకటరావొక్కఁడూఁకు దూఁకి పరువిడ నారంభించెను. ఘుంఘీశ్వరుఁడు 'నాయనా! నీవు రా ము [illegible] ఆతని బండిపై కున్న నే నిఁక మధ్యాహ్న భోజనము వేసికొని బండివాఁ[illegible] పోయెను.

[చిత్రకారుడు: శ్రీయుత అడవి బాపిరా[illegible]]

---

* ఎవనియింట బ్రాహ్మణుఁ డుపవసించునో వానికి రాఁగ[illegible] నమ్మికకల ఫలమును, సత్యవాక్ఫలమును, ఇష్టాపూర్తముల ఫలమును, పుత్రులును, పశువులును—ఈసర్వమును నశించును.

[కఠోప-౧-వ.]


వ్యాసకర్త

వ్యాసుఁడు జనమేజయు సంశయముతీర్చుట

మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

(మదీయాంధ్రభవిష్యపర్వములోనిది)

వ. జనమేజయభూనాయకుం డట్లు సర్పయాగంబు సమాప్తినొందించి పదంపడి యశ్వమేధం బొనరింపఁ గృతాభిలాషుండై యొక్కనాఁ డాసర్పసత్త్రప్రదేశమందలి శిబిరంబున నిండోలగంబుండి ఋత్విక్పురోహితాచార్యాదులకుఁ దనసంకల్పంబు విన్నవించి తదాహవయోగ్యమైన హయరత్నమును విడిచిపెట్టఁదగిన సన్నాహము సలుపుచున్నపుడు, యోగదృష్టి నతని మనోరథం బెఱింగిన త్రికాలజ్ఞుఁడగు కృష్ణద్వైపాయనుఁడు కామగమనంబున వచ్చి, యాసభాంతరాళమున సాక్షాత్కరింప నప్పుడమిఱేఁడు సంభ్రమాశ్చర్యసంతోషపరీతచేతస్కుఁడై ప్రత్యుత్థానాభివందనపూర్వకంబుగా నర్ఘ్యపాద్యాది విధులాచరించి యమ్మహాత్ము నుచితాసనాసీనుం గావించి సకలవేదపురాణార్థసంగతంబులగు వివిధచిత్రకథాప్రసంగంబులఁ గొంత ప్రొద్దుగడపి, యనంతరంబు తన తాతముత్తాతయుఁ గౌరవాన్వయస్థితికరుండు నగు నప్పరాశరసూనుతో మహాభారతప్రశంసాపూర్వకంబుగా నిట్లనియె.

ఉ. వీనులవిందు, మానసము వేడుక, నాలుకతీపియైన యా
ఖ్యానము, సాంగవేదపరమార్థనిధానము, సర్వధర్మసం
స్థానముఁ, గౌరవాన్వయవిధానము, లోకయశోవిభూతిసం
ధానము, భారతంబును సదా వినుచుందును వీను లారఁగన్.

గీ. కాని శంఖపయోధారకరణిఁ బరమ-పావనంబును మధురమై ...
దివ్యకవితాసుధాధార తీపిమరగు-నాదుమది కిప్పటికి దృప్తి ...

గీ. కాక, సుధనారగించుట నాకసుఖముఁ-గాంచుటం ...
భారతకథాసుధారసాస్వాదనమున-నొక్కనిముసంబు ... నోపనేను.

క. అనవరతమట్లు భారత-మును విన ననుమాన మొకటి పొడమెను, దానిన్
వినితీర్పుము మమ్మనుమని-గని కూర్మిఁ దపోనిధాన, కరుణాభరణా!



సీ. ఆదిని రాజసూయము సోముఁ డొనరింపఁ దారకామయసంప్రహారమయ్యె
నటుపైని వరుణుఁ డయ్యాగంబు సాగింప నుగ్ర దేవాసురయుద్ధ మయ్యె
నంత హరిశ్చంద్రుఁ డాజన్న మెలయింప ఘనతరాడీబకకలహ మయ్యె
నట ధర్మజుఁడు దాని నాచరింపఁగ మహాభారతరణ మతిఘోరమయ్యె
నట్టు లరయంగ రాజసూయం బజేయ-రాజపీఠుల కగునుపద్రవము చండ
భండనారంభకల్పితవ్రతము గాదె? యదియ కురువంశ మేర్చినయగ్ని గాదె?

క. అలవికి మీఱిన యంగం-బులు పెక్కులు రాజసూయమున కవి యెల్లం
దలమే జరపఁగ, నొక్కటి-తలఁగినజనసంక్షయంబు తప్పదుగాదే?

గీ. ఇంత యెఱిఁగియు ధర్మజుం డేల గడఁగె-నన్వయక్షయమూల మయ్యజ్ఞమునకు?
నాగతానాగతజ్ఞుఁడవైన నీవు-మాన్ప లే దేలొకో దాని మౌనినాథ!

గీ. కానివారల నమ్మినహీనమతులు-ననదలును దారితప్పుట చనును గాని
ఘనమనీషులు నీశిక్ష గన్నవారు-పాండవులు త్రోవ దొలఁగుట పాడియగునె?

వ. అనియడిగిన నభిమన్యుపౌత్రునకుఁ బాండవపితామహుం డిట్లనియె:

ఉ. కాలముదాఁట నెవ్వరికిఁ గాదు, తదద్భుతవేగ మాఁగఁగాఁ
జాలునె మానవుండు తనశక్తిని? గానఁ బ్రజావినాశ మా
చాలునఁ జేయఁజూచువిధిచాపలభావ మెదుర్కొనంగఁ దాఁ
బోలక ధర్మజుం డపుడు పుట్టినబుద్ధిన పోయె బాలకా!

ఉ. కాలవశంవదుండగుటఁ గాఁగలకార్యము నట్టులుంట న
న్నేల యుధిష్ఠిరుండడుగు? నియ్యదియౌ నిది గాదటంచు నే
నేల వచింతు నాతని కస్పృష్టుఁడనై యదిగాక త్రోవఁగన్
బోలునె నాకుఁ గాలకరముద్రితమానవఫాలలేఖలన్.

ఉ. నీ విపు డశ్వమేధమున నిక్కపుఁగూరిమి గల్గి యిట్టు లీ
త్రోవకు వచ్చినాఁడవని తోఁచిన దెంతయుఁ దెల్పమయ్యె
భావము, దైవయోగమునఁ బౌరుష మడ్డము గాదుగాని మే
ధావివి గానఁ జెప్పెదను దాల్మి భవిష్యము నాలకింపుమీ!

ఉ. రాజుల కశ్వమేధము గరం బుచితంబగు దానికీవు నే
రోజఁ గడంగు దవ్విధికి నోర్వక వాసవుఁ డడ్డుసేయు న
త్తేజముతోడ నట్టులని తీర్పఁగఁబూనిన దాని మానఁగా
నీజతనంబు చెల్లునె? గణించునె దైవము పౌరుషంబులన్?

క. కావునఁ గాఁగలకార్యం-బీవిధిఁ జనుటెఱుఁగుదేని యీఋత్విజులున్
నీవును నప్పురుహూతుఁడుఁ-గావించిన తప్పు లేమిగాంచెదు వత్సా!

ఉ. ఇప్పటి కశ్వమేధవిధి నీవ యొనర్చెద వింకదీని పే
రొప్పదు నావిధాత సెలవొప్పు, నిదేమి? సమస్తయజ్ఞముల్
ముప్పునఁ బోవు వానిఫలముల్ తెగనమ్మెడి విప్రజాతిచేఁ
దప్పక సర్వభూతములు తత్ప్రలయంబునఁ గూలుకైవడిన్.

వ. కావున సచరాచరంబైన యీసకలప్రపంచంబు దైవాధీనంబ యగుటంజేసి పురుషుండు పౌరుషంబున నించుకేని తత్ప్రతీకారంబు చేయనోపండని భావింపు మన్నంత నన్నరనాయకుం డిట్లనియె.

గీ. అనఘ! యియ్యాగ మింతట నాఁగిపోవఁ-గారణం బెఱిఁగింతువేఁ గరుణతోడ
నీదు దీవనకతమున నేర్పుకొలఁది-దానిఁ దొలఁగింపఁ జూతు నేమైనఁగాని.

మ. అనినన్ సాత్యవతేయుఁ డిట్లనుఁ గుమారా, నీకు భద్రంబు; చా
లును దానిం దొలఁగింతునంట, యట నాలోచింపు లోకేశుశా
పనిమిత్తం, బిఁక భూమియుండఁగ మహీపాలావళిన్ నీకుఁద
క్క నొరుం డొక్కని కశ్వమేధమున వంకం జూడఁగా దేనియున్.

చ. అనవుడు భూవరుండు చతురాననుశాపము సోఁకి యింక భూ
మిని హయమేధమాఁగఁగ నిమిత్తము నేనయి దుర్యశంపుబం
ధనమును జొత్తునేని, యురిత్రాళులఁ జిక్కిన రాజహంసచ
ర్యను గనఁజాల విష్ణుపదమంచు భయంపడి యమ్మునీంద్రుతోన్.

గీ. యోగిజనవందనీయ! నీయోగదృష్టిఁ-దురగమేధనివృత్తి [illegible]తువును గాం
నట్ల తత్పునరావృత్తి నరసితేని-తెలిపి కూరిమి నావంత [illegible]మనఁగ.

గీ. వ్యాసుఁ డిట్లువచించె దినాంతవేళ-నఖిలతేజంబు భాస్కరున [illegible]
నట్టులీ హయమేధంబు నణఁగియుండు-బ్రాహ్మణోత్తములందు [illegible]దు.

వ. ఇట్లీ యాగంబు చాలకాలంబు వారియందు జ్ఞాన[illegible] యుండునంతఁ గలియుగంబునఁ గొంతకాలంబునకుఁ గాశ్యపగోత్రుం[illegible] సేనానియను [illegible]యుఁడు తపోనిష్ఠ కునికి పట్టయిన భూవివరంబు వెలువడి యీవలకు వచ్చి విధ్యుక్తంబుగ మరల దీని నాచరించి తరువాతవారికి మార్గదర్శి కాఁగలండు.



విశ్వవిద్యాలయములు-ఆంధ్ర విశ్వవిద్యాలయము

మామిడిపూడి - వెంకటరంగయ్యగారు, యం. ఏ.

ఆంధ్రోద్యమముయొక్క యుద్దేశముల ననుసరించి ప్రత్యేకముగ ఆంధ్రదేశలాభము నపేక్షించి స్థాపింపబడిన సంస్థలలో ఆంధ్ర విశ్వవిద్యాలయ మొక్కటియైయున్నది. దీనిమూలమున దేశమున కధికమగు ప్రయోజనము సమకూరునని ప్రజలనేకులు తలంచుచున్నారు. ఆప్రయోజనమెట్టిదో, అది కలుగుటకై విద్యాభిమానులు చేయవలసిన కృషియెట్టిదో మనము తెలిసికొనవలసియున్నది. ఈసందర్భమున ఇప్పటికే ఒకగొప్ప విషయమై ప్రముఖులలో అభిప్రాయభేదమగపడుచున్నది. ఆనర్సు, యం. ఏ. లోనగు ఉత్తమపరీక్షలకు కావలసిన విద్యను నేర్పుకలాశాలను విశ్వవిద్యాలయమువారే స్థాపించి నడిపింపవలయునని కొందరనుకొనుచున్నారు; మరికొందరిట్టిమార్పున కంగీకరించక, రాజమహేంద్రవరము, అనంతపురము మొదలగు ప్రదేశములందిప్పుడుండు కలాశాలలే ఇట్టి ఉన్నతవిద్యను నేర్పవలసినదని తలచుచున్నారు. ఈవిషయమును గురించిన వాదప్రతివాదములను పరిశీలించగా విద్యావిషయములలో యథార్థమును కనుగొనవలయునను ఆసక్తిగల ఆంధ్రులనేకులున్నారని తెలియుచున్నది. అట్టివారును, తుదకు కార్యక్రమమును నిర్ణయించు అధికారులును ఈసందర్భమున ఏయే విషయముల ఆలోచించవలయునో తెలుపుటకై ఈవ్యాసము వ్రాయబడినది.

(1) విశ్వవిద్యాలయముల ఉద్దేశములు.

విశ్వవిద్యాలయముల ఉద్దేశములు ఎట్టివో, అవి యెట్లుండవలెనో మనము తెలిసికొనినగాని ఆంధ్రవిశ్వవిద్యాలయముయొక్క కార్యక్రమమును నిర్ణయించజాలము. (1) సుమారు డెబ్బదిసంవత్సరములుగ పనిచేయుచుండు మద్రాసు, బొంబాయి, కలకత్తా విశ్వవిద్యాలయములయొక్క ముఖ్యోద్దేశము పాశ్చాత్యవిజ్ఞానమును మన దేశమందు వ్యాపింపజేయుటయని చెప్పవచ్చును. ఇటీవలవరకు ఈవిద్యాలయాధికారులు చేయుచుండిన పని ఇదియొక్కటే. వీరు నిర్ణయించిన బి.ఎ., యం.ఏ. మొదలగు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు నేర్చుకొనుచుండు విద్య ఇట్టిదే. (2) కాని, మన దేశమందు కలకొల్పబడు విశ్వవిద్యాలయములు ఇంతటితో తృప్తిపొందియుండకూడదు. పాశ్చాత్యవిజ్ఞానముతోపాటు ప్రాచ్యవిజ్ఞానమునకుకూడ గౌరవము నియ్యవలెను. ఇంగ్లీషుభాషయొక్కటే మనకు ముక్తిసాధనముకాదు. మనమాతృభాషయు, మనము పవిత్రములుగ నెంచు సంస్కృతప్రాకృతములును, అరబ్బీపారశీకభాషలును మనకు పఠనయోగ్యములైనవే. ఇట్లే పాశ్చాత్యదేశచరిత్రలు మాత్రమేకాక మన దేశచరిత్రమును, ప్రాచ్యదేశములగు జపాన్ చైనా మొదలగు దేశములచరిత్రములును, మనవేదాంతము, జ్యోతిషము, గణితము, రాజనీతి, అర్థశాస్త్రము లోనగు విద్యలనన్నిటిని మనము చదువవలసియున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయ మెంతవరకు ప్రాచ్యవిద్యల వ్యాప్తికి తోడ్పడునో చూడవలసియున్నది. (3) సాధారణముగ విశ్వవిద్యాలయములు విద్యావిషయమై చేయవలసినపనులు రెండు కలవని చెప్పవచ్చును. ఇప్పటివరకు సంగ్రహింపబడినజ్ఞానమును విద్యార్థులకుపదేశించుట మొదటిపని. పరిశోధనమూలమున క్రొత్తజ్ఞానమును సంపాదించుట రెండవపని. ఇదివరకు మన దేశములో స్థాపింపబడిన విశ్వవిద్యాలయములు మొదటిపనిని మాత్రమే చేయుచున్నవి. రెండవపని జరుగుటకు తగిన అవకాశములను అవి కల్పించియుండలేదు. [illegible] పండితులు ఇతరులు సత్యములని చెప్పినవిషయములను నమ్మి వాటిని తమశిష్యులకు బోధించుటకు [illegible] తమ తెలివితేటల నుపయోగించి స్వతంత్రముగ క్రొత్త సిద్ధాంతముల నేర్పరుపకున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయమం త్రివిష



యమున మార్పు కలుగవలెను. ఈవిశ్వవిద్యాలయ పండితులు తమ స్వయంకృషివలన జ్ఞానాభివృద్ధి కెంతవరకు తోడ్పడగలరో చూడవలసియున్నది. ఇందుకు కావలసిన ఏర్పాటులను విద్యాలయమువారు చేయనియెడల ఆంధ్ర విశ్వవిద్యాలయము సార్థకము కాజాలదని చెప్పవలసియుండును. (4)జ్ఞానవ్యాప్తి, నూతనజ్ఞాన సంపాదనము-ఈరెంటికంటెను నుత్తమమైన మహాకార్యమొకటి విశ్వవిద్యాలయముల మూలమున జరుగవలసియున్నది. విద్య నేర్చుకొనుటకై వచ్చిన యువకులను యోగ్యులుగను, సత్సాంప్రదాయముల ననుసరించి తమతమ ధర్మములను నెరవేర్చువారుగను చేయుటయే ఈ మహాకార్యము. యోగ్యతలేనినాడుపాండిత్యమెంతయుండినలాభమేమి? పూర్వకాలమున మనదేశమందు బ్రహ్మచర్యమును, గురుకులవాసమును విద్యార్థులకు విధియైయుండెను. అట్టివిధికి లోబడినవారలకు మాత్రమే గురువులు విద్యల నేర్పుచుండిరి. విద్యపూర్తిచేసి స్వగృహమునకు మరలివచ్చిన విద్యార్థి అభిమానశాస్త్రమందు పరిపూర్ణపాండిత్యము సంపాదించినవాడగుటయేకాక దానికితోడు తన కులధర్మములను చక్కగ నెరిగి దాని ప్రకారము నడుచుకొనుటకు సంసిద్ధుడై యుండెను. బ్రహ్మచర్యము నిర్ణీతమై యుండినందునశరీరమనోదార్ఢ్యములగలవాడైగృహస్థ ధర్మముల చక్కగ నిర్వహింపగలవాడై యుండెను. స్నానము, జపము,తపము, దైవభక్తి, పెద్దలయెడ గౌరవము లోనగు సుగుణములను, సదాచారములను సంపాదించినవాడై యుండెను. కావున విద్యావంతుడనినపండితుడనిమాత్రమే కాక పాండిత్యమున కనుగుణమగుశీలము గూడ కలవాడని చెప్పదగియుండెను. ప్రస్తుతకాలమున విశ్వవిద్యాలయములందు దారితేరిన యువకుల విషయమై ఇట్టియర్థము చెప్పుటకు వీలున్నదా? విశ్వవిద్యాలయ పరీక్షలకు చదువగోరువారు పదిహేను పదహారుసంవత్సరముల వయస్సుననే తల్లిదండ్రులనువదలికలాశాలలుండు పట్టణమునకు వెళ్లుచున్నారు. అప్పటినుండి అయిదారు సంవత్సరములు, విద్యపూర్తియగువరకును, వారట్టిపట్టణమునందే కాలము గడుపుచుందురు. ఏదియోఒకవీథియందొకగదిని అద్దెకుపుచ్చుకొని పూటకూళ్లయిండ్లలో భోజనముచేయుచు,కాఫీక్లబ్బులలో ఫలహారముల గావించుచు, అప్పిచ్చుటకు సిద్ధపడియుండు దుకాణములలో కిళ్లీలు, సిగరెట్లు,చుట్టలుకొనుచు, ఇష్టానుసారముగ నాటకములు, సినీమాలు, పాటకచ్చేరీలు మొదలగు వినోదములందు కాలము గడుపుచు నిర్ణీతపద్ధతికి దేనికి లోబడవలసిన జరూరు లేక విద్యార్థులు కాలముగడుపుచుండుట అందరికి తెలిసినవిషయమే. ఏవయస్సునందు కట్టుదిట్టములును,పెద్దలజాగరూకతయు, అనుభవజ్ఞులసాంగత్యమును అత్యావశ్యకములో ఆవయస్సున మనము మన యువకులను స్వచ్ఛందవిహారమునకై వదలిపెట్టుచున్నాము. తల్లిదండ్రులుగాని, ఉపాధ్యాయులుగాని, కళాశాలాధికారులుగాని, విశ్వవిద్యాలయాధికారులుగాని ఈవిషయమం దేలాటిశ్రద్ధను వహించుటలేదు. కావున విద్య మూలమున ఏయేలాభములు కలుగునని మన మెంచుచుందుమో, ఏయేలాభములు ప్రాచీనకాలపు విద్యాపద్ధతుల మూలమున కలుగుచుండెనో వానిలో సహస్రాంశమైన ఇప్పటి విశ్వవిద్యాలయము లేర్పరచు విద్యావిధానమువలన కలుగుటలేదు. ఇట్టి స్థితియందు సహితము మన విద్యార్థులు భ్రష్టులుగాక కొంతవరకైన తమజాతిధర్మములను నిలబెట్టుకొనగలిగియుండుటకు వారిపూర్వజన్మ సంస్కారమే కారణముగాని మరియొకటి కాదు. గనుక విద్యార్థుల కష్టసుఖముల గ్రహించి, గురుకులవాసపద్ధతుల నేర్పరచి, తగురీతిని వారిని శిక్షించి, వారిని క్రమమార్గమున బెట్టుట విశ్వవిద్యాలయమునకు విధియై యున్నది. నిజమైన విద్యకిదియే లక్షణము. ఆంధ్ర విశ్వవిద్యాలయమీపనికి పూనని పక్షమున దేశమునకు దాని మూలమున విస్తారలాభము కలుగజాలదు.



ఈపై యుద్దేశముల నన్నిటిని మనసున విశ్వవిద్యాలయము నెరవేర్చు [illegible] చేతనే గదా ఆంధ్రదేశమునకు ప్రత్యేకముగ నొక విశ్వవిద్యాలయము కావలయునని మనము చెప్పుచుంటిమి. మనము కోరినట్లుగ మనకొక విశ్వవిద్యాలయము లభించినది. ఇదియెంతవరకు పై యుద్దేశముల నెరవేర్పగలదో మనము విచారించవలెను.

2. దేశభాషలు — విజ్ఞానము

ఏయే భాషలను, ఏయే విద్యలను మన విద్యాలయమందు నేర్పవలసినదియు నిర్ణయించుటకు విద్యా

లయము వారికి స్వాతంత్ర్యము కలదు. పండితసభ (Academic Council) వారీవిషయములకు సంబంధించిన తీర్మానముల నెట్టివైనను చేయవచ్చును. ఇప్పటికి ఈసభవారు రెండుమూడు ముఖ్యములగు తీర్మానముల చేసిరి. బి. ఏ. పరీక్షయందు ఆంధ్రభాషను అభిమాన శాఖగ నెన్నుకొనిన విద్యార్థు లిదివరకు దక్షిణఇండియా చరిత్రలో అరవదేశమునకు సంబంధించిన చరిత్రను విశేషముగ చదువవలసియుండెను. ఇప్పుడట్లుగాక ఆంధ్రదేశచరిత్రను ఎక్కువగ చదువవలయునను తీర్మానము కావింపబడెను. ఇట్లే హిందూదేశచరిత్రకును, హిందువుల రాజనీతికిని, భరతఖండ రాజ్యాంగచరిత్రకును ఎక్కువప్రాముఖ్యమునుకలిగించు నుద్దేశముతో వీరు మరికొన్ని మార్పులను చేయ నుద్యుక్తులై యున్నారు. ఇంతకంటె ముఖ్యమైన విషయము మాతృభాషమూలమున నే విద్యలనన్నిటిని నేర్పుట. ఈపద్ధతి నవలంబించుటవలన కలుగుసాధక బాధకముల నన్నిటిని ఆలోచించి ఆచరణయోగ్యమగు కార్యక్రమమును సూచించవలసినదని వీరొక ఉపసంఘమును స్థాపించిరి. ఈ ఉపసంఘమువారు ఎట్టి తీర్మానమును చేసెదరో తెలియదు. కాని, సమస్తవిద్యలను మాతృభాషమూలమున నే నేర్పవచ్చునను తీర్మానము కావించుటయే యుక్తమనితోచుచున్నది. అట్లు చేసిన యెడల మనకు రెండుమూడు విధములగు లాభములు చేకూరును. (1) విద్యార్థులకు శాస్త్రజ్ఞానము ఇప్పటికంటె నెక్కువ సులభముగ అలవడును. ఇంగ్లీషు భాషమూలమున వారిప్పుడు శాస్త్రములను చదువుటవలన ఇంగ్లీషు భాషవారికి పూర్తిగ స్వాధీనము కాకుండుటచే వారికృషియంతయు భాషను స్వాధీనము చేసుకొనుటయందే వినియోగమగుచున్నది. శాస్త్రార్థమును గ్రహించుటకు కావలసినంత అవకాశము వారికి లేకున్నది. చదివిన శాస్త్రములు వారికిపూర్తిగ స్వాధీనము కాకుండుటకు కూడ నిదియే కారణము. మరి యేదేశమందు కూడ విదేశభాషమూలమున విద్యల నేర్చుకొనుపద్ధతి లేదు. కావున మనవారీ సందర్భమున కోరుచుండు మార్పు సహేతుక మైనదనియు లాభకారి యనియు చెప్పవచ్చును. (2) ఆంధ్రభాషలోని వాఙ్మయము వృద్ధియగుటకును దానిమూలమున జనసామాన్యమునకు ఉన్నతవిద్యలభించుటకును ఇదిచాలఆవశ్యకము. మూడుతరములనుండి మనవారు విశ్వవిద్యాలయములందు విద్యల నేర్చుకొనుచున్నను మన వాఙ్మయము మాత్రము వృద్ధికాలేదు. ఏవియోకొన్ని నవలలు, నాటకములు బయలుదేరినవి కాని చరిత్రము, రాజకీయము, ఆర్థికము వేదాంతము, ప్రకృతిశాస్త్రము లోనగు గ్రంథములసంఖ్య చాల స్వల్పముగ నున్నది. విశ్వవిద్యాలయములలో చదివినవారికి ఆంధ్రభాషాపరిచయము మిక్కిలి తక్కువగుటయే దీనికి కారణము. తాము నేర్చుకొనిన విషయములను ఇంగ్లీషుభాషలో వ్యక్తపరచుటకు కలుగు సామర్థ్యము కొంచెముగనో, గొప్పగనో వీరికి కలదుకాని ఆంధ్రభాషలో వ్రాయుసామర్థ్యము తక్కువ. భాష అభివృద్ధియగుట అనగా నేమి? ఎంతటి క్లిష్టమైన అభిప్రాయములనుకూడ మనభాషమూలమున మనము తెలియపరచగలిగిన నాడేకదా మనభాష అభివృద్ధియగుట! ఇట్లభివృద్ధి అయినగాని విద్యావంతులమూలమున జనసామాన్యమునకు విస్తారలాభము కలుగజాలదు. (3) ఇప్పుడు మనమందరము స్వరాజ్యమునకై పాటుపడుచున్నాము. స్వరాజ్యమనగా ప్రజాపరిపాలనమని చెప్పుచున్నాము. ఈ స్వరాజ్యసంపాదనములో జనసామాన్యముయొక్క సాహాయ్యముండుట అత్యావశ్యకము. స్వరాజ్యములభించినతర్వాతకూడ దానిని నిలబెట్టుటకు జనసామాన్యముయొక్క సాహాయ్య మవసరమైయున్నది. ఇట్టిసాహాయ్యమెప్పుడు చేకూరును? దేశములోని ప్రతిమనుష్యుడును దేశమునకు సంబంధించిన ఆర్థిక రాజకీయ సాంఘికవిషయముల గురించి శాస్త్రీయమైన జ్ఞానము కలవాడైనప్పుడుకదా! అట్టిజ్ఞానము ప్రజలయందు [illegible]గుటకు దేశభాషలో ఉద్గ్రంథములు బయలుదేరుటయే ప్రధానసాధనము. మన విద్యావంతులు ఇంగ్లీషుభాషమూలమున శాస్త్రముల నెంత [illegible]చుండురో అంతవరకు వారట్టిగ్రంథముల వ్రాయగలిగియుండరు; ఈ విషయములగురించి వారికిగల అభిప్రాయములను జనసామాన్యమునకు తెలుపజాలియుండిరి. కావున మాతృభాషద్వారా ఉన్నతవిద్యనేర్చుకొనుట అత్యావశ్యకము. ప్రస్తుతకాలమున విద్యావంతులకును, జనసామాన్యమునకును నిజమైన ఐకమత్యము లేదు. వారి అభిప్రాయములు

ఆదర్శములు వేరు; జనసామాన్యముయొక్క అభిప్రాయములు, ఆదర్శములు అంతకంటె విలక్షణములై యున్నవి. వీటినన్నిటిని సమన్వయించినగాని దేశక్షేమముకొరకు కావలసిన మార్పు లేవియు జరుగవు. ఈ సమన్వయమునకు విద్యావంతుల భావమును, జనసామాన్యముయొక్క భావమును నొకటే యగుట ముఖ్యసాధనము. దీనిని బట్టికూడ మాతృభాషద్వారా విద్యలను నేర్చుకొనుట అత్యావశ్యకమని స్పష్టమగుచున్నది. కావున నీవిషయమును విమర్శించుటకేర్పరుపబడిన ఉపసంఘమువారేమిచేయబోవుచున్నారో తెలుసుకొనుటకు దేశమందనేకులు కుతూహలులై యున్నారు.

విశేషకష్టములేక దేశభాషలను, జాతీయవిద్యలను వృద్ధిచేయుటకు ఆంధ్రవిశ్వవిద్యాలయమువారికవకాశమున్నదనుట స్పష్టము. విద్యాభిమానులు మాత్రము జాగరూకులైయుండి, విద్యాలయమువారు వారి విధులను శ్రద్ధతో నిర్వహించుచున్నారా లేదాయని గనునించుచుండవలెను.

3. పరిశోధన

'పరిశోధన'అను విషయమును గురించి ఇదివరకే కొంత వ్రాసియుంటిని. విశ్వవిద్యాలయముల మూలమున చేకూరవలసిన ఫలములలో 'సత్యము' ఇదియని తెలిసికొనుట ముఖ్యమైనదిగ నున్నది. మన మేవిషయమునుగురించి ఆలోచించినను యథార్థ మిదియని చెప్పుటకు వీలులేదని స్పష్టమగుచున్నది. ప్రతిశాస్త్రమును ఇట్టి స్థితియందే యున్నది. పదార్థ విజ్ఞానశాస్త్రమున తర్కింపబడు అణువు పరమాణువు లోనగువాని తత్త్వమునుగురించి పదిపదిహేను సంవత్సరముల క్రిందట సత్యములని యెంచబడిన అంశము లనేకము లిటీవలి పరిశోధనలవలన సత్యములు కావని ఏర్పడెను. జంతుకోటిలోని ప్రాణము వృక్షకోటిలోని ప్రాణముకంటె విలక్షణమైనదని ఇటీవలివరకు వృక్షశాస్త్రజ్ఞులును, జీవశాస్త్రజ్ఞులును చెప్పుచుండిరి. కాని జగదీశచంద్రబోసుగారి పరిశోధనలవలనపదార్థములన్నిటియందును సమాన లక్షణములుగల ప్రాణమున్నట్లేర్పడెను. ఇరువదిముప్పది సంవత్సరముల క్రిందటివరకు 'ఆర్యులు' ప్రప్రథమమున మధ్యఆసియాలో నుండిరని చరిత్రకారులు చెప్పుచుండిరి. కాని ఇది తప్పనియు, వారినివాసభూమి ఐరోపాఖండమనియు ఇప్పటివారు చెప్పుచున్నారు. ఇట్లే ప్రతిశాస్త్రమందును నూతనములగు అంశముల నేకములు బయల్పడుటయు, అందుమూలమున వస్తుతత్త్వమును మనుష్య తత్త్వమును గురించిన మన అభిప్రాయములు మారుటయు జరుగుచున్నది. ఇట్లు మారిమారి మన అనుభవము అధికము కానుకాను మనకు నిజమైన తత్త్వమేదియో గోచరమగును. విద్యావ్యాసంగమువలనతుదకుకలుగుఫలమిట్టిదే. ఇదియే సత్యాన్వేషణము.

ఇట్టిసత్యాన్వేషణ మెల్లకాలములందు,ఎల్ల దేశములందును విద్యాపీఠముల నలంకరించు పండితులచే చేయబడుచున్నది. విద్యాపీఠము సజీవమా, నిర్జీవమాయని నిర్ణయించుట కిదియే మూలసూత్రము. దీనినిబట్టి చూచిన యెడల మద్రాసువిశ్వవిద్యాలయము నిర్జీవమైనదని స్పష్టమగును. ఆంధ్రవిశ్వవిద్యాలయ మట్లుగాక సజీవముగ నుండి జ్ఞానసముదాయము వృద్ధియగుటలో తోడ్పడి 'సత్య'స్వరూపమును నిర్ణయించుటలో పాల్గొనవలయును ననికదా మనమందరము కోరవలయును. ఈకోరిక సఫలమగుటకు ఇప్పటికేమియు అవకాశమున్నట్లు కనుపించదు. ఏలయనగా దీనికి ద్రవ్యసహాయ మత్యావశ్యకమైయున్నది. సత్యాన్వేషణము చేయుటలో (1) పాండిత్యమును ఉత్సాహమును గల విద్యావంతులును, (2) వారి పరిశోధనలకు వలయు సాధనసామగ్రియు ఉండవలెను. బహుశః ఇట్టిపరిశోధకు లనేకులు ఈక్షణమందు ఆంధ్రదేశమున లేకపోవచ్చును. లేరని తోచినయెడల అట్టివారిని తయారుచేయుటకు విశ్వవిద్యాలయాధికారులుపూనవలయును. విద్యావంతులగువారికి తగిన వేతనములిచ్చి ఇంగ్లండు జర్మని మొదలగు దేశములలోని విశ్వవిద్యాలయములకు వారినిపంపి అక్కడనుండు పరిశోధకాగ్రగణ్యులవద్ద రెండుమూడుసంవత్సరములకాలము పరిశోధనపద్ధతుల నేర్చుకొనివచ్చుటకేర్పాటు చేయవలెను. ఇట్టివారు తిరిగివచ్చినతరువాత వారి పరిశోధనలలో నుపయోగించుసాధనములన్నిటిని వారికొసగవలెను. రసాయనశాస్త్రము ప్రకృతిశాస్త్రము లోనగువానియందు పరిశోధనచేయుటకొరకు కావలసిన యంత్రసాధనముల—(Apparatus)ను, అర్థశాస్త్రము, నీతిశాస్త్ర

ము లోనగువానియందలి పరిశోధకులకు కావలసినగ్రంథ సముదాయమును విశ్వవిద్యాలయమువారు సమకూర్చవలెను.

ఇదంతయు ద్రవ్యసహాయమువలన కావలసిన పనిగాని కేవలము ఉత్సాహమువలన జరుగనేరదు. ఇందుకై లక్షలకొలది ద్రవ్యమావశ్యకము. పూర్వకాలమున మన దేశమందు అమరావతి, నాళంద, నవద్వీపము, తక్షశిల, కాశి మొదలగుపట్టణములలో వేలకొలది విద్యార్థులును, వందలకొలది గురువులును ఏకకాలమం దిట్టివిద్యావ్యాసంగము చేయుచుండిరనియు, అట్టివారికి కావలసిన వసతుల నన్నిటిని దేశమును పరిపాలించుచుండినరాజులును తదితరులగు ధనికులును కల్పించియుండిరనియు, కొన్ని విశ్వవిద్యాలయములకు వందలకొలది గ్రామములు ఇనాములుగ నియ్యబడి యుండెననియు మనము గ్రంథములందుచదివియున్నాము. ఇటీవలికాలములో ఇంతటిగొప్ప విశ్వవిద్యాలయములు మన దేశములో లేకుండినను అచ్చటచ్చట ఘనులగు పండితులుండుటయు, వారు వారి అభిమానశాస్త్రములను వారిదగ్గర చదువుటకువచ్చిన విద్యార్థుల కట్టిప్రతిఫలమును కోరక నేర్పుచుండుటయు, అట్టివారి జీవనార్థమై అగ్రహారములు, ఇనాంభూములు రాజు లిచ్చుటయు మనకు తెలిసియున్నది. కనుక విద్యావ్యాప్తికిని పరిశోధనకును ప్రభువులయొక్కయు ప్రజలయొక్కయు ఔదార్యమే ఆధారము. సామాన్యప్రజలెల్లప్పుడు దరిద్రులైయుండుటచే ఇట్టి ఔదార్యమును ధనికులగు వర్తకులును జమీందారులును చూపవలసియున్నది.

ఇప్పటికాలమున మన దేశములోని తక్కినరాష్ట్రములందు స్థాపింపబడిన విశ్వవిద్యాలయములపట్ల ప్రభుత్వమువారును ధనికులును వారి యౌదార్యమును చూపించియున్నారు. కలకత్తా, ఢక్కా, లక్నోమున్నగు విశ్వవిద్యాలయముల కేటేట అయిదారులక్షలరూపాయలను ప్రభుత్వమువా రిచ్చుచున్నారు. ధనికులగువారు ఇరువది ముప్పదిలక్షలమొత్తమును విరాళముగ నిచ్చియున్నారు. కాని మనకిట్టి యదృష్టము పట్టినదికాదు. ఏటేట ఇంతసొమ్మునిచ్చెదమని ప్రభుత్వమువారు చెప్పియుండలేదు. ఇదియే ఇప్పటి చట్టములోగల గొప్ప లోపము. తామెంతో కష్టపడి ఈ చట్టమునుగావించి ఆంధ్రవిశ్వవిద్యాలయమును స్థాపించినట్లు పాత్రోగారును, వారిస్నేహితులును చెప్పుచుందురు. కాని, వారు కష్టపడి నిర్మించినది ప్రాణములేని శరీరము. దానికి ప్రాణప్రతిష్ఠగావించి శాశ్వతముగ జీవించియుండునట్లు చేయుట అవసరము. దీనిని చేయగలవారు ఇప్పటి మంత్రివర్గమువారును, ఇప్పటిశాసనసభలోనుండు సభ్యులును. ఎన్నికలకాలమందు వారికి వోట్లనిచ్చినవా రందరు విశ్వవిద్యాలయమున కిట్టి సహాయముచేయునట్లు వారిని ప్రేరేపించవలసియున్నది. సాలుకు అయిదు లక్షలరూపాయలైన ప్రభుత్వమువారు విశ్వవిద్యాలయమున కిచ్చినగాని పరిశోధనకు వలయువసతు లేర్పడజాలవు.

4. కొన్ని ఆక్షేపణలు

కాని ఈసందర్భములో కొన్ని ఆక్షేపణలకు సమాధానము చెప్పవలసియున్నది.

(1) విశ్వవిద్యాలయపరీక్షలం దుత్తీర్ణులైన బి. ఏ. లు, ఎం. ఏ. లు, యల్. టీ. లు, లాయర్లు మొదలగు వారిలో అనేకులు నిరుద్యోగులై, వారి కుటుంబములను పోషించుకొనుస్థితిలో లేకున్నారు. కూలిపని చేసుకొని జీవించు సామాన్యజను లీ విషయమున విద్యావంతులకంటె ఎన్నిరెట్లో మంచిస్థితి యందున్నారు. ఇట్లుండ, ఆంధ్రవిశ్వవిద్యాలయ మొకదానినిస్థాపించి, ఏటేట వందలకొలది బి. ఏ.లను యం. ఏ.లను తయారుచేయుట వలన లాభమేమి? అని కొంద రడుగవచ్చును. లాభము లేని పక్షమున అట్టి విశ్వవిద్యాలయములకు విరాళములిచ్చిన ప్రయోజనమేమి? అను శంకయు కలుగవచ్చును.

ఈ ఆక్షేపణలలో [illegible] సత్యమున్నదని చెప్పక తప్పదు. ప్రస్తుతము మన [illegible] విద్యావంతులస్థితి కడుశోచనీయముగ నున్నది. [illegible] సంపాదించిన ఆస్తులను [illegible] వేలకొలది [illegible] యలు ఖర్చుపెట్టి ఎన్నియో కష్టములకుపాలై పరీక్షలయం దుత్తీర్ణులైనవారు [illegible] ముప్పది [illegible] సంపాదించుటకు తగిన యోగ్యతలేనివారై యున్నారు. కాని దీనినిబట్టి విశ్వవిద్యాలయములవలన లాభములేదని



యును, వాటిని పోషించుట ఆవశ్యకముకాదనియును వాదించుట న్యాయముకాదు. బుద్ధివికాసము, మనోనిశ్చయము, యోగ్యత మొదలగు సుగుణములను సంపాదించుటయందు మాత్రమే విద్య ప్రయోజనకారియగును. గాని ధనసంపాదనమందు కాదు. ధనసంపాదనాశక్తిని అది వృద్ధిచేయజాలని కారణముచే అది నిరుపయోగమైనదని మన మనుకొనకూడదు. మనుష్యుని సుఖదుఃఖముల కొకధనము మాత్రమే ఆధారముకాదు. బుద్ధివికాసాదులు కూడ ఆధారములై యున్నవి. ప్రాచీనకాలమందు మన దేశములో ఉన్నతవిద్యను సంపాదించినవారు ధనాభిలాషులై అట్లు చేయలేదు. వారిలో అనేకులు భిక్షాటనముచేసి తమ్మును, తమకుటుంబమును పోషించుకొనుచుండిరి. కావున విద్యయొక్క విలువను రూపాయలతో లేక పైసలమూలమున నిర్ణయించుటకు వీలులేదు. ఇదిగాక, ఇప్పటికాలపు మన విద్యావంతులు గొప్ప వేతనములతో గూడుకొన్న ఉద్యోగముల చేసినకాని తమ పరువుమర్యాదల కాపాడుకొనుటకు వీలుండదను దురభిప్రాయము కలిగియున్నారు. పాశ్చాత్య దేశములందట్లుగాక పట్టపరీక్షలందుత్తీర్ణులైనవారు స్వల్ప ఆదాయములతెచ్చు వ్యవసాయము, వ్యాపారములోనగు వృత్తులలో ప్రవేశించి, ఇట్టి వృత్తులు స్వగౌరవమునకు హానికరములు కావను నిశ్చయముతో సుఖముగ జీవనము చేయుచున్నారు. ఉన్నతవిద్యకు అనుగుణముగ వృత్తు లేవో కొన్నియున్నవనియు, అవితప్ప తక్కినవాటిలో ప్రవేశించుట విద్యావంతులకు మర్యాదకాదనియు అభిప్రాయపడి మన విద్యావంతు లనేకకష్టము లనుభవించుచున్నారు. అట్లుగాక వారు స్వగ్రామములకు వెళ్లి ఇతరులు జీవించు విధమున తాముగూడ జీవించుటకు సిద్ధపడిన యెడల ఈకష్టములన్నియు నదృశ్యములగును. పాఠశాలలు లేని గ్రామములలో పాఠశాలల స్థాపించియు, సహకారోద్యమమునకు సంబంధించిన సంస్థల నెలకొల్పియు, తగిన నాయకులు లేకపోవుటచే క్షీణించుచున్న పరిశ్రమల పునరుద్ధారణచేసియు, విద్యావంతులు సుఖజీవనము చేయుటకవకాశమున్నది. "ఇంతటి గొప్పవిద్యల నభ్యసించి తుదకు ఈలాంటి సామాన్యవృత్తులకు వెళ్లుటయా" అను దురభిమానమును విడనాడవలెను.

ఈ సందర్భమున మరియొకవిషయముకూడ ఆలోచింపదగియున్నది. ఇదివరకు మన దేశమందుండిన మద్రాసువిశ్వవిద్యాలయము లోనగునవి "వృత్తివిద్యలను" విశేషముగ గౌరవించియుండలేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయము వారిట్లుగాక వృత్తులుకల్పించు విద్యలను నేర్పుకళాశాలలను ఎక్కువగ స్థాపింపవచ్చును. వ్యవసాయము, ఇంజనీరింగు (Engineering), లోహపుపనులుచేయుట (Mining and Metallurgy) లోనగు విద్యల నేర్పుటకు మన విశ్వవిద్యాలయ మేర్పాటు గావింపవచ్చును. అట్లు చేసినయెడల పై ఆక్షేపణకంత యవకాశముండదు.

కావున విరాళము లియ్యదలచినవారు ఉన్నతవిద్యవలన లాభములేదని యనుకొనుట పొరబాటు. ఇప్పటి విద్యావిధానములలో లోపములున్నవనివారు తలచినపక్షమున, ఎట్టి విద్యావిధానములు లాభకరములో సూచించుచు, అట్టివానికి తాము విరాళముల నియ్యవచ్చును. మొత్తముమీద, విశ్వవిద్యాలయమును పోషించుట ప్రభుత్వమువారికిని ఉదారులగు ధనవంతులకును విధియని చెప్పకతప్పదు.

(2) ఇప్పటి విశ్వవిద్యాలయముల గురించిన ఆక్షేపణ మరియొకటికలదు. "విశ్వవిద్యాలయములు నేర్పువిద్య ప్రజలందరికి ఉపయోగించునది కాదు. ఉద్యోగములు చేయదలచినట్టివారికిని, ఉన్నతవిద్యను సంపాదింపకోరు స్వల్పసంఖ్యాకులకు మాత్రమే దానివలన లాభము కలుగుచున్నది. ప్రాథమికవిద్యయన్ననో ఇట్లుగాక జనసామాన్యమున కంతకు లాభకరముగనున్నది. కావున వి[illegible] ధనికులును, విద్యను ప్రోత్సహింపదలచిన ప్రభువులును ప్రాథమిక పాఠశాలల స్థాపించుటకు ప్ర[illegible] ఉన్నతవిద్యను పోషించుటకు [illegible]మును పెట్టుట తగదు."

ఈ ఆక్షేపణకూడ [illegible] చుటలేదు. (1) ఉన్నతవిద్యను సంపాదించినవా[illegible]కులు దేశమందుండినగాని ప్రాథమికవిద్యను బోధించుటకు కావలసిన ఉపాధ్యాయులు దొరకజాలరు. పైమెరి పరీక్షలలో కృతార్థులైనవారే పైమరి తరగతుల

లోని బాలుర కుపాధ్యాయులైనయెడల వారు బోధించు వదేమియున్నది; పిల్లలు నేర్చుకొనునది ఏమికలదు? పసిపిల్లలకు బోధించు ఉపాధ్యాయులు సహితము గొప్ప పండితులుగను, శాస్త్రవేత్తలుగను ఉండుట అత్యావశ్యకము. అట్టివారిని తయారుచేయుటకు విశ్వవిద్యాలయము లవసరములు గదా? (2) దేశముయొక్క—అనగా సామాన్యజనులయొక్క—బాగోగులకు చాలవరకు దేశనాయకుల తెలివితేటలును శక్తిసామర్థ్యములును ఆధారములైయున్నవి. ప్రతిదేశమందును కొందరు నాయకులుగను తక్కినవారు వారి ననుసరించి నడుచుకొనువారుగను నుందురుకదా? ఇట్టిస్థితిలో, దేశమును ఉద్ధరించెదమని చెప్పి, పనికి పూనునాయకులు విద్యావంతులై యుండుట అత్యావశ్యకము. విశ్వవిద్యాలయము లట్టినాయకులను తర్ఫీదుచేయునవిగనుక వాటిమూలమున కొందరికి మాత్రమేకాక దేశమునకంతకు లాభము కలుగుచున్నది.

ఇంతకంటె మరియొక గొప్పవిశేషమున్నది. విశ్వవిద్యాలయపండితుల కృషిమూలమున కనిపెట్టబడిన విజ్ఞానమును విద్యార్థులకేకాక జనసామాన్యమునకుకూడ తెలియపరచు నుద్దేశముతో పాశ్చాత్యదేశములందలి విశ్వవిద్యాలయాధికారులు క్రొత్తఏర్పాటు లనేకములు చేయుచున్నారు. దీనికే 'Extension Movement' అనిపేరు. ఇట్టి యుద్యమమును కొనసాగించవలయునని ఆంధ్రవిశ్వవిద్యాలయమువా రిప్పటికే తలపెట్టియున్నారు. ఉపన్యాసకులను పట్టణములకును పల్లెలకునుబంపి సామాన్యులు గ్రహింపదగిన విషయములను వారికిబోధింప నెంచియున్నారు. వ్యవసాయము, వ్యాపారము, ఆరోగ్యము, ప్రభుత్వవిధానము, లోనగువిషయములనుగురించిజనసామాన్యమునకు తెలియవలసిన దెంతోయున్నది. ఈ జ్ఞానమును వారియందు వ్యాపింపజేయుటకు తగినమార్గములను విశ్వవిద్యాలయమువా రాలోచించుచున్నారు. ఇవంతయు సఫలమగుటకుకూడ ద్రవ్యమవసరమై యున్నది. ఇందుకు వలయు ధనసహాయము నెవరైన చేసినయెడల విశ్వవిద్యాలయము మూలమున కొందరికే లాభమున్నదనియు, జనసామాన్యమున కంతకు లాభము లేదనియు చెప్పువారి ఆక్షేపణ కవకాశమే యుండజాలదు.

(3) గురుకుల[illegible] విద్యయే కాదనియు, అందుకు తగినయేర్పాటులను ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు చేసినగాని నిజమైనవిద్య దేశమందు వ్యాపింపజాలదనియు మరికొంద రాక్షేపించుచున్నారు. ఈవిషయమై పైన ఇదివరకే కొంత చెప్పబడియున్నది. కాని, గురుకులపద్ధతి విశ్వవిద్యాలయమందు నెలకొనవలయుననిన విస్తారద్రవ్యము కావలసియున్నది. విద్యార్థులును వారి గురువులును నివసించుటకు తగిన వసతిగృహముల కట్టవలసియున్నది. విద్యార్థులు చెడుమార్గముల బోకుండునట్లు చేయవలయుననిన ఒక్కొకగురువుయొక్క అధీనమందు పదిపదిహేనుగురు శిష్యులకంటె ఎక్కువ యుండకూడదు. ఒకగురువుయొక్క అధీనమందుండు శిష్యులసంఖ్య హెచ్చుకాను కాను వారిలో నొక్కొక్కని లోటుపాటులను తెలిసికొని దానికితగినట్లు ఆతనిని బాగుచేయుటకు ప్రయత్నించుట కష్టతరమగును. ప్రతిశిష్యునియొక్క గుణదోషములు గురువునకు తెలియుట ఆవశ్యకము. అట్టిదిశిష్యులసంఖ్య తక్కువగ నున్నప్పుడే వీలగునుగాని ఇప్పటివలె వందలకొలది శిష్యులొక్కొక గురువుయొక్క అధీనమందుండినయెడల నది కొనసాగ నేరదు. అనగా ఉపాధ్యాయులసంఖ్య ఇప్పటికంటె నెంతో అధికము కావలసియున్నది. ఇదిజరుగుటకు ఉపాధ్యాయుల వేతనములకై ఇప్పటికంటె నధిక ద్రవ్యమును ఖర్చుపెట్టవలసియుండును. వసతిగృహముల కట్టుటకును ఉపాధ్యాయులసంఖ్య హెచ్చుచేయుటకును ద్రవ్యసహాయ మత్యావశ్యకము. ద్రవ్యము నియ్యదలచినవారు గురుకులవాసాభివృద్ధికై తాముద్య[illegible] ధనమును వినియోగపరచవలయునని [illegible] విధించినయెడల ఈ యాక్షేపణకు [illegible]అవకాశముండదు. విశ్వవిద్యాలయముయొక్క [illegible] ధనసహాయ[illegible]మని దీనినిబట్టి స్పష్టమగుచున్నది.

5. పరీక్షాపీఠము [illegible] విద్యాపీఠమ[illegible]

పైన ఉదాహరింపబడిన ఉద్దేశము[illegible] నెరవేరవలసినయెడల ఆంధ్రవిశ్వవిద్యాలయము [illegible] పరీక్షాపీఠముగమాత్ర ముండుటమాని నిజమైన విద్యాపీఠముగ మారవలసియుండును. పరిశోధనకు వలయు సౌకర్యము



లును, గురుకులవాసపద్ధతియు, ప్రాచ్యవిద్యలును, తదితరములైన క్రొత్తవిద్యల వ్యాప్తియు అభివృద్ధిగాంచవలయుననిన ఈమార్పు అత్యావశ్యకము. ఆనర్సు, యం.ఏ. మొదలగు పరీక్షలకు వలయు విద్యలను విశ్వవిద్యాలయము వారిచే స్థాపింపబడిన కళాశాలలో నేర్పవలయునుగాని రాజమహేంద్రవరము, అనంతపురము లోనగు ప్రదేశములం దిప్పుడుండు కలాశాలలలో నేర్పుట లాభకరము కాదని చెప్పుటలోగల సత్యమిదియే. ప్రస్తుతము విశ్వవిద్యాలయము ఆంధ్రదేశములోని కలాశాలలలో చదువు విద్యార్థులను పరీక్షచేయుటకు కావలసిన ఏర్పాటులను మాత్రము చేయుచున్నది. ఇంతకంటె నది చేయుచుండు ఘనకార్య మేదియు లేదు. విద్యల నేర్పు భారమంతయు కలాశాలలు వహించియున్నవి. ఇకముందుకూడ విశ్వవిద్యాలయము పరీక్షాపీఠముగనే యుండవలెనని వాదించినయెడల పరిశోధనాదులు జరుగకపోవుటయే కాక, ప్రభుత్వమువారును, ధనికులును విరాళములనియ్యవలసిన జరూరుండదు. పరీక్షాపీఠమునకు విరాళము లెందుకు? విరాళములమూలమున లభించిన ధనమున కప్పుడు వినియోగ మెట్లు?

కృష్ణాజిల్లా బోర్డువారు విశ్వవిద్యాలయమునకు మూడులక్షల రూపాయలను విరాళముగనిచ్చి వ్యవసాయమునకు సంబంధించిన ఉన్నతవిద్యను నేర్పుటకై ఆద్రవ్యము ఖర్చుపెట్టవలసినదిగ కోరియున్నారు. వారియభిమతము కొనసాగవలయుననిన విశ్వవిద్యాలయమువారు వ్యవసాయకలాశాల నొకదానిని స్థాపించి నడిపించవలయునుగదా? ఇట్లే మరియెవరైన ప్రకృతిశాస్త్రాభివృద్ధికై కొంతసొమ్మునిచ్చినయెడల ఆశాస్త్రమునందు పరిశోధనచేయుటకు వీలగు నట్లొకకలాశాలను స్థాపించి పరిశోధకవిద్వాంసులను నియమించి వారిచే విశ్వవిద్యాలయమువారు పనిచేయింపనియెడల ఆసొమ్ము ఖర్చుపెట్టుట యెట్లు? కావున ప్రకృతిశాస్త్రకలాశాల యొకటి అత్యావశ్యకమగును. ఇట్లే ఏశాస్త్రమునందు పరిశోధన గావించుటకు విరాళములు దొరకునో ఆశాస్త్రముల నన్నిటిని నేర్పుటకు తగినకలాశాలను విశ్వవిద్యాలయమువారు స్థాపించుటకు పూనవలెను. ఇట్టి కలాశాలలను స్థాపించి పనిచేయుచుండినయెడల విశ్వవిద్యాలయము నిజమైన విద్యాపీఠమగును.

ఉన్నతవిద్యలను నేర్పుకలాశాలలు విశ్వవిద్యాలయమువారి అధీనమందుండవలెనని వాదించువారి వాదమే సరియైనయెడల పైజెప్పిన మార్పున కవకాశముండదు. ఉన్నతవిద్యకై ఏటేట అయిదులక్షలరూపాయలు ప్రభుత్వమువారు ఖర్చుపెట్ట నిశ్చయించి, ఆసొమ్మును విశ్వవిద్యాలయమువారి యధీనము గావించినయెడల విశ్వవిద్యాలయమువారికి సొంతకలాశాలలు లేకపోవుటచే వారా మొత్తమును దేశమందుండు తక్కిన కలాశాలలకు పంచిపెట్టి ఆకలాశాలలద్వారా ఉన్నతవిద్య అభివృద్ధియగుటకు తగిన ఏర్పాటుల గావించవలసియుండును. అనగా అప్పుడు విశ్వవిద్యాలయాధికారులు చేయవలసినపని తపాలాధికారులు (Post office) చేయు పనివలె నుండునుగాని విద్యకు సంబంధించినట్టిదిగ నుండదు. దొరతనము వారిచ్చిన ధనమును తమయొద్దనుంచుకొనక ఏదో యొకవిధముగ ఇతరకలాశాలలకు గ్రాంటు (Grants) రూపమున విభజించుట మాత్రమే వారిపనిగ నుండును. విభజనముచేయుట యను ఈస్వల్పకార్యమునకు విశ్వవిద్యాలయమను నొక గొప్పపేరుగల సంస్థను స్థాపించుటయెందుకు? ఆసంస్థవ్యవహారముల నడుపుటకై రెండువేలరూపాయల జీతమునిచ్చి వైసుచాన్సలరు అను నొక యుద్యోగిని నియమించి వారిసహాయమునకై మరికొన్నివేలు ఖర్చుపెట్టి రిజిస్ట్రారు, మేనేజరు మొదలగు ఉద్యోగస్థుల నేర్పరచుటయెందుకు? పరీక్షలచేయుటయు, గ్రాంటుల పంచిపెట్టుటయు అను నీరెండుపనులను మాత్రమే చేయుటకు క్రొత్త విశ్వవిద్యాలయ మొకటి ఆవశ్యకమే లేదు. ఇంతకంటె ఘనకార్య మేదియో మన విశ్వవిద్యాలయము చేయగలదను ఆశతో నిట్టిసంస్థ కావలయునని ప్రజలు [illegible] స్వల్పకార్యమును నిర్వహించుటకు కాదు.

ఉన్నతవిద్యలను నేర్పుకలాశాలలను విశ్వవిద్యాలయమువారే స్థాపించి నడిపించినయెడల విశ్వవిద్యాలయమను పేరు సార్థకమగుటయేకాక ఉన్నతవిద్య ఇప్పటికంటె మంచిస్థితికి రాగలదని చెప్పవచ్చును. సామాన్యవిద్యకును ఉన్నతవిద్యకునుగల ముఖ్యభేదమొకటి గమ



నింపవలసియున్నది. ఉన్నతవిద్య పరిశోధనతో కూడుకొనియుండును. పరిశోధనయం దారితేరిన విద్వాంసులు ఉపాధ్యాయులుగను, పరిశోధనయందభిలాషగల యువకులు విద్యార్థులుగను ఉందురు. ఇట్టి విద్యను నేర్పుటకు ప్రస్తుతము ఆంధ్రదేశములోని కలాశాలలలో దేనియందును తగిన వసతులు లేవు. రాజమహేంద్రవరము అనంతపురములలోనుండు కలాశాలలలో కూడ ఎట్టి సదుపాయములు లేవనియే చెప్పవలెను. ఇట్టి సదుపాయములను కల్పింప దొరతనమువారు పది లక్షల రూపాయలను ఖర్చుపెట్టుటకు సంసిద్ధులైయున్నారని అనుకొందము. అప్పుడాసొమ్మును రాజమహేంద్రవరము అనంతపురములలో సమానముగ ఖర్చుపెట్టవలయునా? లేక ఒకప్రదేశమందధికముగను, మరియొకదాని యందల్పముగను ఖర్చుపెట్టుటమంచిదా? ఒకచోట అధికముగను మరియొకచోట అల్పముగను ఖర్చుపెట్టుటన్యాయమా? ఏఒక్క శాస్త్రమందుగాని పరిశోధన చేయుటకు ఎన్నోలక్షల ద్రవ్యమవసరమైయుండగా, ఉన్నస్వల్ప మొత్తము నీవిధముగ పంచుటవలన లాభముకలదా? ప్రజలు చెల్లించు పన్నులనుండి ఖర్చుపెట్టబడు ఈద్రవ్యమును రాజమహేంద్ర అనంతపురములందు మాత్రమే ఖర్చుపెట్టుట యుక్తమా? కొంతసొమ్ము విశాఖపట్టణములో ఖర్చుపెట్టకూడదా? బెజవాడ కూడ కేంద్రస్థానముగ నుండవలయునను నుద్దేశము కొనసాగిన యెడల అచట గూడ కొంతసొమ్మును ఖర్చుపెట్టవలసియుండును గదా! ఈవిధముగ అన్ని పట్టణములవారిని సంతోషపెట్టుటకు ప్రయత్నించిన యెడల ఏపట్టణమందును ఉన్నతవిద్యకు కావలసిన గొప్ప కలాశాలయొకటి స్థాపితము కానేరదు. కావున ఉన్నతవిద్యకు కావలసిన వసతులును, కలాశాలలును ఆంధ్రదేశమందేదో యొకచోట ఉండుటమంచిదిగాని పలుప్రదేశములందు వెదచల్లుట విద్యావ్యాప్తికి సహాకారికాజాలదు. ఉన్నతవిద్యకై మనము ఖర్చుపెట్టగల సొమ్ము చాలతక్కువ. ఆసొమ్మునంతను ఒకచోట ఖర్చుపెట్టిన యెడల ఎక్కువ ప్రయోజనము పొందుట కవకాశముండును గాని పెక్కుచోట్ల ఖర్చుపెట్టితిమేని ఏలాభమును చేకూరజాలదు. నిష్పక్షపాత బుద్ధితో ఆలోచించినయెడల ఆంధ్రదేశమం దంతట నెక్కడో ఒకచోట ఉన్నతవిద్యల నేర్పు కలాశాలయుండుట లాభకారియనియు. అనేకచోట్ల అట్టికలాశాలలస్థాపించుటకు వలయు ధనమిప్పుడు లేదనియు స్పష్టమగును.

ఒకేచోట అట్టి కలాశాలయుండుటయే యుక్తమని అంగీకరించినయెడల, అది విశ్వవిద్యాలయముయొక్క అధీనమందుండుట మంచిదని ఏర్పడును. అట్లు కానియెడల అనేకనష్టములు కలుగనున్నవి. దొరతనమువారి అధీనమందే అది యుండినయెడల దొరతనమువారికి ఉన్నతవిద్యపై సర్వాధికారముండుటయు, వారి యభిమతముల ననుసరించిన అభిప్రాయముల గలవారలే ఉపాధ్యాయులగుటయు, అట్టి అభిప్రాయములను మాత్రమే విద్యార్థులకు బోధింప నవకాశముండుటయు సంభవించును. విద్యావిషయములందు విశ్వవిద్యాలయమునకు స్వాతంత్ర్యముండుటకు వీలుకలుగజాలదు. దొరతనమువారుగాక మిషనరీలు మొదలగు వారియధీనమందు ఉన్నతవిద్యయున్నను ఇట్టి నష్టములు రాకమానవు. స్వాతంత్ర్యముతో కూడుకొనిన ఉన్నతవిద్య దేశమందు వ్యాపించవలయుననిన, అట్టివిద్యను నేర్పు అధికారము విశ్వవిద్యాలయముయొక్కదానికే యుండవలెను.

కావున దేశాభిమానులును విద్యాభిమానులును ఈవిషయమును చక్కగ నాలోచించి, ఆంధ్రవిశ్వవిద్యాలయమును [illegible] విద్యాలయముగ మార్చుటకును, విద్యాలయములయొక్క ముఖ్యోద్దేశములనది నెరవేర్చుటకు [illegible], అన్నిటికంటె దానియొక్క స్వాతంత్ర్యమును కాపాడి దానిని జాతీయవిద్యాలయముగ పరిణమింప జేయుటకును ప్రయత్నము చేయవలెను. ఈసందర్భమున చెప్పవలసిన విషయములింకను ఎన్నియో యున్నను వ్యాసమిప్పటికే అతిదీర్ఘమగుటచే ఇంతటితో విరమించుచున్నాను.







వ్యాసకర్త

ఊహాప్రపంచము - సాక్షాత్కారము

చింతలపూడి శేషగిరిరావు గారు

ఆంధ్ర వాఙ్మయ సింధుమధ్యంబు నందుఁ
దఱచి తీసిన దొరకు రత్నంబు భాతి
రా జిలుచు నుండెడి పురాణ రాజ మొండు
చదువు చుంటయు మన్మనస్సరసిజంబు
సంతతానంద వాహినిఁ జాలఁ దేలు
చుండె; నర్ధనిమీలితాక్షుండ నగుచుఁ
బరుగు లెత్తితి నూహాప్రపంచ మందు.

అందుఁ గనుఁ గొంటి నొక్క దృశ్యంబు నేను
గంటి ననుకొంటి గన్నులు కలఫలంబు
ప్రథమమునఁ గంటి దుర్గ మారణ్య మందుఁ
గాకి దూఁపుటకును సందు లేక యుండె
గాని తరియింపఁ గల్గి తత్కాననంబుఁ
జేరఁ గల్గితి నారామ సీమనొండు.

సుందర తర తరు సమూహా శోభితంబు
గాఁగఁ గన్పడె నవ్వన భాగ మెల్ల
వల్లులు లతాంతయుతములై యల్లి బిల్లి
గాఁగ నల్లఁగ వలఁ బన్ను కరణిఁ దోఁచె.

పక్షు లవ్యక్త మధుర శబ్దంబు లెంతొ
శ్రావ్యముగఁ జల్పు చును దరుశాఖలందుఁ
బారు చుండుటఁ గననేత్ర పర్వమయ్యె.
కమ్మని రసాల పల్లవ ఖాది యగుచు
సరసముగఁ బాడె బంచమస్థాయి యందుఁ
బ్రేమగీతంబులను వనప్రియ యొకర్తు.

బహుళనవ మంజరీయుత వనము నడుమ
నచ్చటచ్చటఁ దిరుగాడి యచ్చమైన
దివ్య పరిమళ గంధముల్ దెచ్చి తనదు
గంధవహనామమును సార్థకంబు సలుపఁ
గలిఁగెను కుమారపవనుఁ డక్కజము దోఁప.

తరులు ఫలభారమునఁ దమతలలు వంచెఁ
జూపఱకు నమ్రతను నేర్పు చున్న వనఁగ.

వివిధవర్ణ విభాసిత విహగసమితి
రకరకంబులు గలసుమరాజములును
గలిగి యారామ మప్పుడు గానఁబడుచు
నుండె నాఖండలుని ధనుఃఖండ సమితి
చే విరాజి[illegible] భంగి.



అట్టి [illegible]
కనుల పండువు [illegible]; తమ[illegible]
దృష్టి [illegible] యుతంబు
నతి విశాల[illegible]
అందు ఘూ[illegible]నరతి నచ్చటచట
లెల్లగమి చెంగు చెంగున [illegible]
భళిర! తాలుస్రవత్ఫేనపంక్తితోడ.

బహుళరమణీయమైన యాబయలు నడుమఁ
బారుచుండె దొనదొనప్రవాహ మొకటి.

అందు రాయంచలు కడింది యందమొప్ప
నీఁదులాడుట గాంచఁగ మోదమయ్యె.
చేరువనె యచట ప్రవాహతీరమందు
సైకతస్థలి నొక్కెడ సంతసంబు
దనర ముచ్చటాడె నొకరథాంగ యుగము.

ఏటి కావల పర్ణకుటీర మొండు
గలుఁగ నద్దానిఁగాంచెడి కౌతుకమునఁ
దరణిలేకయె యయ్యేటి తరఁగలందు
నీదులాడుచు నద్దరి కేగినాఁడ.

ప్రాంగణమ్మున భిక్షుకుల్ పాత్రలూని
హస్తములుసాచి భిక్షల నడుగుచుండఁ
గడమపడనీక గృహకాంత యిడుచునుండె
నన్నకబళంబు లోపిన యంతవఱకు.

అంతట గృహాధికారి సాయాహ్నమందు
శీఘ్రగతి నొకవేది నాసీనుఁ డగుచు
భక్తియును బ్రహ్మవర్చస్సు బరఁగుచుండ
వ్రాయఁగడఁగెను శ్రీతాళపత్రములను
గంటమునుఁ బూని యెద్దియో గ్రంథమచట.

అంత నొకయంబుజాక్షియు నటకుఁ జేరి
హస్తమందునఁగల వీణె నవల నునిచి
కనుఁగొలఁకులందునను బాష్పకణములురలఁ
దేజమునుదక్కి మిక్కిలి దీనయగుచు
పండితాగ్రేసరుని ముందు నుండియుండి
యొరమోమిడి దుఃఖించు చుండుటయును
గనులఁగట్టినయట్టు సాక్షాత్కరించె.

ఆమెఁగాంచి యకొక్కవిదుండనియె నిట్లు:
"ఏలకడుపుచెఱువుగ నీనేడ్చెదిట్టు
లమ్మ! కడుపుకక్కురితి నిన్నమ్మ నమ్మ!
తిన్నయిలు గుద్దలింతునే కన్నతల్లి!
నమ్ము నామాట యిద్దిసత్యమ్ము సు"మ్మ
టంచునుంటయు నాహస్తమందునఁ గల
గ్రంథమది క్రింద జారఁగఁ గండ్లుతెఱచి
తెలివిఁగాంచితి కలఁ గని తేరు భంగి.



వ్యాసకర్త

అనంత ప్రకృతిలో నానందకల్లోలము

సిరుగూరి జయరావుగారు, బి. యస్. సి.

విరతిలేక నితాంతము విరుతిఁ జేయు
వీచికాడోలికలతోడ వియ్యమంది,
పవనశాబకమజ్ఞాతవాసనలకు
మేలుకొలుపులుపాడంగ మేళవించి,
మైత్రి వైణికతంత్రీ సమానగతుల
నలవరించె; సుహృన్మణీ! అవలకడలి,
యిసుకలివ్వల్ల, బైననాకసముఁ జేఱి,
కఱగిపోయి, యనంత సాంగత్యసౌఖ్య
తన్మయతనొందెడి దల్లినతాసుఖాప్తి
నీవు, నేనును నందులోనే నిలచిపోతి
మింకనాపాట యాపాట నెనసిపోయె;
నింకనామాట యామాట నింకిపోయె—



జన్మభూమి

తురగా వేంకటరామయ్య గారు

౧

వీడిపోవుచునుండెనా-బంధమ్ము
నేడే, పొమ్మనుచుంటివా!
కాలాడదాయె,తల్లీ!-నినువీడ
గలనటే, కల్పవల్లీ!

౨

కన్ను లెఱ్ఱంజేయకే!-నాగుండె
కమలియొరుగై పోవునే!
మరచిపోకే పావనీ!-నీగర్భ
సరసిబుట్టినపూవునే!

3

కంఠమ్ముకంపించెనే!-మనసెల్ల
కరడుగట్టుకపోయెనే!
కఠినశాసనమేటికే?-నాతల్లి
కడుపుతీపేలేదటే!

౪

వేయేండ్లనాడెప్పుడో-యనవేమ
విభుడుగట్టినపేటలా!
వీడిపోవగవచ్చెనా-యీనాడు,
వీడొక్కడే భారమా?

౫

ధన్యులై చన్నారటే!-మాతాత
తండ్రులందరు నిచ్చటే;
నినువీడుటలుగల్గెనా!-నానాడు,
నీచజీవుడనైతినా!

ఏటిలంకలపాటలు-నాకింక
బీటిపొలములనాటలా!
తోటనీడల విందులా,-నెయ్యుల
పీఠానగారాములా!



C.V.R.

౭

పూవులేకోయనీవా!-నీవిభుని
పూజలే చేయనీవా,
పాలుగ్రోలగనీయవా,-గొంతెత్తి
పాడ నానందింపవా!

౮

కలుములిమ్మనికోరనే,-మితిలేని
పొలములిమ్మనివేడనే;
పాడనిమ్మనుచుంటినే,-యానంద
పరవశుడనై యుంటినే?

౯

నేను జేసినపాపమో,-నాతల్లి!
నీకుబుట్టినకోపమో?
కన్నదానవుగావటే,-నన్నింత
కష్టపెట్టగనానటే?

౧౦

మ్రోడులే చివురించునే,-గొంతెత్తి
పాడి విలపించగానే;
కఠినపాషాణమేమో,-నీమనసు
కరగ నాలేదటే!

౧౧

వేణుగానము విందునే,-యానంద
వీణ చేతనుదాల్తునే;
భారతిని నే వింతునే,-నన్నేలు
ప్రభుని బాడుచు బోదునే!

౧౨

నాపాటలం బాడితే,-నీపేరు
నవకంపు గళలందితే,
అప్పుడైనా పిల్వవా!-నాపాలి
యానందమయరూపమా!


౧౩

వెడలిపోవుచునుంటినే,-కన్నీటి
వేడికాలువగట్టెనే!
తల్లి! దీవనలీయవే,-యెపుడు నీ
దర్శనమ్మొనరింతునో!

౧౪

అర్ధచంద్రకళాధరా!-నాతండ్రి!
“యసవేమవర” శ్రీభూ! [యోవ...
యమృతవాక్య-లాసంగుమా-విజ
లందిరా దీవించుమా!

C.V.R.



ఆంధ్ర మహాసామ్రాజ్యము

మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు

ఆంధ్రరాజుల కాలనిర్ణయ సమస్య

ఆంధ్రరాజుల చరిత్రమంతయు పెక్కుసందేహములతో నిండియున్నది. అందొకటి కాలనిర్ణయమును గురించినది. ఆంధ్రరాజుల రాజ్య పరిపాలన కాలము ఇంత వఱకు సంతృప్తికరముగ నిర్ణయింపబడి యుండలేదు. అనేకులు అనేక విధములైన సిద్ధాంతములను జేసి యున్నారు; కాని యవి యన్నియు పునాదిదిట్టములేని కట్టడములవలె కూలిపోవుచువచ్చినవి; కారణమేమన ఆయాసిద్ధాంతముల కాధారభూతములైన ప్రమాణము లంత బలమైనవికాకపోవుటయే. ఆంధ్రసామ్రాజ్యచారిత్రమును వ్రాయుటకు మన కాధారములు చాలకొద్దిగ నుండుటవలన ఊహాలే యెక్కువగజేయవలసివచ్చును. ఒక్కొక్కయూహ, ఒక్కొక్క సిద్ధాంతము ఒక్కొక్క క్రొత్త ప్రమాణము దొరకిన బడిపోవుచువచ్చుచున్నది. అయినను ఉన్నయాధారములతోనే చరిత్రకారు లెప్పటి కప్పుడే యూహాలనల్లి సిద్ధాంతములుచేసి చరిత్రను నిర్మించుచున్నారు. ఆంధ్రరాజుల కాలము నెట్లు నిర్ణయింపవీలు కలుగును; నిర్ణయాధారములేవి; అనువిషయములను జర్చించుటయే యీ వ్యాసము యొక్క యుద్దేశము.



వ్యాసకర్త

పురాణములు—భవిష్యద్రాజకథనము

ఆంధ్రరాజులను గుఱించి మనము సంపూర్ణముగ దెలిసికొనుటకు గల ప్రధానాధారము పురాణములు. మత్స్య, వాయు, విష్ణు, బ్రహ్మాండ, భాగవత పురాణములలో భవిష్యద్రాజకథన మనుపేర ద్వాపరయుగ మంతమైన పిదప కలియుగమున నేయే వంశములు భరత ఖండమును పాలించునో తెలుపబడియున్నది.



నైమిశారణ్య[illegible]శవర్ష [illegible]గ మహ[illegible] ఋషుల[illegible] కలియుగ రాజవృత్తాంతము[illegible] తెలుప[illegible] వేడుకొనిరి. అప్పు డతడు తనకు వ్యాసులవారు చెప్పిన అనాగతవృత్తాంతము ననుసరించి ముందు కలియుగమున రాజ్యముచేయు రాజు

లను గురించి యాఋషీశ్వరులకు దెలిపెను. కలియుగము రాకపూర్వము సూతుడు ఋషీశ్వరులకు దెలిపిన యీ కలియుగ రాజవృత్తాంతమునకే భవిష్యద్రాజకథనమని పేరు.

దానిప్రకారము కలియుగ ప్రారంభమున

(౧) ఐళులు [ఇళాబుధుల సంతతివారు: ఐళుని (పురూరవుని) వంశమువారు: వీరినే పౌరవులందరు];

(౨) ఐక్ష్వాకులు [ఇక్ష్వాకుని సంతతి వారు];

(౩) సౌద్యుమ్నులు [సుద్యుమ్నుని సంతతివారు] పాలింతురు.

పిదప క్షత్రులు (క్షత్త్రియులు?), పారశవులు (బ్రాహ్మణునికిని శూద్రస్త్రీకిని బుట్టిన వారు), శూద్రులు, ఇంక నితరులైన బహిశ్చరులు (విదేశీయులు?)—వీరినుండి నృపులు పుట్టుదురు. అందు అంధ్రులు (ఆంధ్రులు), శకులు, పులిందులు, ఆభీరులు, శబరులు మొదలగువారు మ్లేచ్ఛసంభవులు; పౌరవులు, వీతిహోత్రులు, వైదిశులు (విదిశవంశజులు), కోసలులు, మేకలులు, పౌండ్రులు, గౌనర్దులు, స్వప్సకులు, సునిథర్ములు, శకులు, నీపులు మొదలగువారు మ్లేచ్ఛజాతులవారు.

ఒక్కొక్క వంశమున నెందఱెందఱు రాజులుందురో, వారొక్కొక్కరు ఎన్నెన్ని యేండ్లు పాలింతురో, మొత్తముమీద వారి వంశమెంతకాలము పాలించునో యీవివరములను పైనుడివిన పురాణములలో కొన్ని తెలుపుచున్నవి. ఈవిధములైన వివరములను సంపూర్తిగ దెలుపునవి మత్స్యవాయు పురాణములు.

ఇట్లు పురాణములందు దెలుపబడిన వంశము లేవనగా:

	కలియుగ రాజవంశములు	వంశములలోని	రాజుల సంఖ్య	ఆయా వంశముల వారి పరిపాలన కాలము
౧	పౌరవులు	౨౩		
౨	ఐక్ష్వాకులు	౨౯		
౩	బార్హద్రథులు (బృహద్రథుని సంతతివారు)	౧౬	౭౨౩	సం.
౪	ప్రద్యోతులు	౫	౫౨	,,
౫	శిశునాగులు	౧౨	౩౬౦	,,
౬	నందవంశజులు		౧౦౦	,,
౭	మౌర్యవంశజులు	౧౦	౧౩౭	,,
౮	శుంగవంశజులు	౧౦	౧౧౨	,,
౯	కాణ్వాయనులు (వీరినే శుంగభృత్యులందురు. వీరు బ్రాహ్మణులు)	౪	౪౫	,,
౧౦	ఆంధ్రులు	౩౦	౪౬౦	,,

ఆంధ్రరాజ్యము విచ్ఛిన్నమైన పిదప గర్దభిలులు, మురుండులు, ఆభీరులు, ఆంధ్రభృత్యులు మొదలగు వారు పాలింతురు.

ఈసందర్భమున [illegible] రాజుల పేర్లును, వారొక్కొక్కరు పరిపాలించు కాలమును గూడ [illegible] భవిష్యద్రాజవృత్తాంత[illegible]డిన రాజుల సంఖ్యయు మొత్త[illegible]పరిపాలనము చేసినట్లు తెలు[illegible] కాలమును చా[illegible]కు సరియైనవే [illegible] భారతీయులైన ప్రాచ్య[illegible] పండితులే కాక విదేశీయులగు పండితులుకూడ అభిప్రాయమిచ్చి

యున్నారు. కాని ఆయావంశములందలి రాజులకుఇచ్చిన పరిపాలనకాలము సరియైనది కాదని పలువురి యభిప్రాయము. దీనికి కారణమేమన, ఈ భవిష్యద్రాజకథనమునందలి కొన్ని వంశములలోని రాజుల శాసనములు దొరకినవి. వారి శాసనములందు వారిరాజ్య సంవత్సరసంఖ్య నిచ్చియున్నారు. అనగా వారా శాసనమును తమయొక్క యే 'రాజ్యసంవత్సరము'న చెక్కించిరో యది తెలిపి యున్నారు. శాసనముల ననుసరించి యారాజు లెన్నేండ్లు పాలించిరో తెలిసికొన వీలుకలుగుచున్నది. ఇట్లు శాసనములవలన నొకరాజు ఇన్నేండ్లు పాలించునని తెలియవచ్చుచుండగా ఆరాజే అంత కెక్కువయేండ్లో, అంతకు తక్కువయేండ్లో పాలించినట్లు పురాణములు తెలుపుచున్నవి. ఇట్టి వ్యత్యాసములవలన పురాణములలో ఆయా రాజులకు దెలుపబడిన పరిపాలనకాలము సరియైనది కాదని తజ్జ్ఞుల యభిప్రాయము.

ఈవిధమున నందులపిదప మౌర్యులు, వారిపిదప శుంగులు, వారితరువాత కాణ్వాయనులు, వారితరువాత ఆంధ్రులు పాలించిరనియు, పైనుడివిన వంశము లొక్కొక్కటి మొత్తముమీద నెన్నిసంవత్సరములు పాలించినదియు తెలిసినను ఆంధ్రరాజులకు పూర్వము ఏరాజవంశమునకు గాని, ఏరాజునకుగాని సంబంధించి నిర్ధారణగ చెప్పదగిన ఏదియో యొకకాలము (సంవత్సరము) తెలిసిననే కాని రాజవంశముల యీపురాణపరిగణనమువలన మనకు ప్రయోజనము కలుగదు. అట్టికాలము (సంవత్సరము) ఏదియైన తెలిసికొన వీలు కలుగునేమో చూతము.

హైందవచారిత్రక కాలపరిగణనము

హైందవుల యొక్క చారిత్రకకాలము పెక్కువిధముల పరిగణింపబడుచున్నది. ఈ కాలపరిగణనమును హిందువులు శ్రీకృష్ణనిర్యాణముతో నారంభించెదరు. శ్రీకృష్ణులవారు నిర్యాణము చెందిననాడే కలియుగ మారంభమగుచున్నది. హిందువుల పరిగణనమునకిదియే ప్రారంభము. కలియుగాబ్దములు ౩౧౦౧ గడచినపిదప క్రీస్తుశక మారంభమగుచున్నది: అనగా కలి ౩౧౦౨ వ సంవత్సరము క్రీస్తుశకము మొదటి సంవత్సరమగును. ఇకబౌద్ధులు తమ పరిగణనమును బుద్ధనిర్వాణముతో ప్రారంభించెదరు. బుద్ధనిర్వాణ మెప్పుడన్న విషయమున ఉత్తరాది బౌద్ధులకును, దక్షిణాది బౌద్ధులకును మతభేదములు కలవు; అయినను దక్షిణాపథ బౌద్ధులును, సింహళము, బర్మా, సయాము దేశములందలి బౌద్ధులును గూడ ఏకగ్రీవముగ బుద్ధనిర్వాణము క్రీస్తుశకమునకు ౫౪౪-౫౪౩ సంవత్సరములకు పూర్వము జరిగెనని చెప్పెదరు. పెక్కువదేశములవారు ౫౪౪-౫౪౩ నే బుద్ధనిర్వాణకాలముగ నంగీకరించెదరు గనుక నదియే సరియైనదని చాలమంది యభిప్రాయము. జైనులు తమ చారిత్రక పరిగణనమునకు మహావీరుని నిర్వాణకాలమును విక్రమసంవత్సరమును ఆధారముగ గైకొందురు. విక్రమసంవత్సరము (లేక శకము) క్రీస్తుపూర్వము ౫౮-౫౭ లో ప్రారంభమగుచున్నది. మహావీర నిర్వాణము

నకు దరువాత ౪౭౦ సంవత్సరములు గడచిన పిదప విక్రమశక మారంభమని జైనుల సరస్వతీ గచ్ఛపుగాథలవలన దెలియుచున్నది; అందువలన జైనచారిత్రముల ప్రకారము మహావీరుడు క్రీస్తునకు ౫౨౭-౨౮ సంవత్సరములకు పూర్వము నిర్వాణము నొందెను.

ఈ విధముగనున్న కాలపరిగణనమును జూచి విదేశీయులైన ప్రాచ్యపరిశోధక పండితులు - వారు హిందువులైననేమి, బౌద్ధులైననేమి, జైనులైననేమి-హైందవుల పరిగణనము క్రీస్తుశకమునకు జాలపూర్వమునకు బోవుచున్నదని శంకించి, గాథలవలన దెలియవచ్చు నిర్వాణకాలముల సత్యత్వమును విశ్వసింపనైరి. హైందవచారిత్రమునకు సంబంధించిన కాలపరిగణనము హైందవులు తెలుపునంత పురాతనమైనదిగ గాక క్రీస్తుశకమునకు సమీపమున నుండవలయునను ఉద్దేశముతో వారు పరిశోధనలను ప్రారంభించిరి. ఈపరిశోధనలలో వారికి సహకారియైనది అలెగ్జాండరు దండయాత్ర.

క్రీస్తుశకారంభముననుండిన 'ప్లుటార్కు', క్రీస్తుశకము మొదటిశతాబ్దిలోనుండిన 'క్వింటస్ కర్టియస్ రూఫస్', 'డయడోరస్ సెక్యులస్'లు, క్రీస్తుశకము అయిదవ శతాబ్దినాటి వాడుకాదగు 'జస్టిన్'-వీరందఱు యవనభూపతియైన అలెగ్జాండరును గుఱించియు, అతని హిందూదేశ దండయాత్రను గుఱించియు వ్రాసియున్నారు. అలెగ్జాండరునాడు మగధను నందుఁడు పాలించుచుండెననియు, అతడు బహు దుర్మార్గుడనియు కడునీచుడై ప్రజలను హింసించుచుండెననియు, అప్పుడు చంద్రగుప్తుడు ఆటవికుల సైన్యముతో హిందూదేశమునంతను జయించెననియు, అలెగ్జాండరు నతడు పంజాబులో చూచెననియు, అతడు చనిపోయినపిదప 'సెల్యూకస్ నికేటర్'అను నతడు అలెగ్జాండరు జయించిన పూర్వదేశములనన్నిటిని క్రమక్రమముగా జయించుచు, తుదకు హిందూదేశమునకు వచ్చెననియు, అప్పటికి హిందూదేశములోని యవన రాజప్రతినిధులనుగూడ సంహరించి, పారతంత్ర్యమునుండి తన దేశీయులను విముక్తులంజేసి వారికధిపతియై చంద్రగుప్తుడు రాజ్యమేలుచుండెననియు వారి వ్రాతలవలన దెలియనగును. అలెగ్జాండరు క్రీస్తుకు పూర్వము 3౨3 లో చనిపోయెను. ఈయాధారములను బురస్కరించుకొని, చంద్రగుప్తుడు యవన ప్రతినిధులను సంహరించి సింహాసనమెక్కుట అలెగ్జాండరు మరణానంతరము కాని జరిగియుండదని భావించి, అలెగ్జాండరు క్రీ. పూ. 3౨3 లో చనిపోయెను గనుక చంద్రగుప్తుడు క్రీ. పూ. 3౨౨-3౧౨ లమధ్య సింహాసన మెక్కియుండుననియు, నందుని సంహరించి మగధసింహాసనము నెక్కెనని యవనుల వ్రాతలు తెలుపుటవలన, నీచంద్రగుప్తుడే [illegible] ప్రకారము నందునిసంహరించెను, అనగా నందవంశపురాజుల [illegible] మగధసింహాసనము నెక్కె [illegible] వంశపు చంద్రగుప్తుడగునని యు విదేశీయులైన ప్రాచ్యపరిశోధకపండితులు నిర్ధారణ చేసిరి. ఈసిద్ధాంతము ప్రకారమే హైందవ చరిత్రకారులంద

అను హైందవ చారిత్రకకాల పరిగణనము చేయుచున్నారు. ఇంతవఱకు హిందూదేశ చారిత్రమున కాధారభూతమై, హైందవచారిత్రక కాలపరిగణనమునకు తల్లివేఱుగనున్నది ఈ చంద్రగుప్త పట్టాభిషేకకాలమే. దీనిబట్టి నే బుద్ధనిర్వాణకాలమును, మహావీరనిర్వాణకాలమును క్రీస్తుశకవత్సరముల లెక్కను సిద్ధాంతముచేసిరి. ఇట్లు మౌర్యచంద్రగుప్తుని పట్టాభిషేక వత్సరమును పురస్కరించుకొని బుద్ధ, మహావీర నిర్వాణకాలములను సంస్కరించినను ఈ సంస్కరణములు, ఈ నిర్ణయములు సరియైనవికావని సందేహించుట కేవో చిక్కులు తటస్థించుచునే యున్నవి. ఈపాశ్చాత్యుల నిర్ణయముప్రకారము ఈ నిర్వాణకాలములు జైనబౌద్ధగాథలకు భిన్నముగనుండి క్రీస్తుశక సమీపమునకు వచ్చినవి. అందువలన ఈమహావీర, బౌద్ధనిర్వాణకాలములను గుఱించి దేశీయులు, విదేశీయులునైన పండితులు ఇంకనుపరిశోధనలు చేయుచునే యున్నారు. పరిశోధన లెక్కుడైన కొలది ఒక్కొకరొక సంవత్సరమును నిర్ణయించి యొకనూతన సిద్ధాంతమును జేయుచునే యున్నారు.

నిర్వాణకాలములను గుఱించి యిట్లు భిన్నమతము లున్నట్లే చంద్రగుప్త పట్టాభిషేక కాలమునను భిన్నమతములు కలవు. ఒకరు క్రీ. పూ. 3౧౨ లోనని, మఱియొకరు 3౧౫ లోనని యీ చంద్రగుప్త పట్టాభిషేకకాలము నెవరి యిచ్చవచ్చినట్లు వారు వెనుకకు ముందుకు జరుపజొచ్చిరి. కాని విన్సెంటు స్మిత్తుగారు తమ హిందూదేశచారిత్రమున దెలిపిన ప్రకారము తరువాతి చరిత్రకారులందఱు సాధారణముగా చంద్రగుప్త పట్టాభిషేకకాలమును క్రీస్తుపూర్వము 3౨౨ గనే రూఢిపఱచి గ్రహించుచువచ్చిరి. ఇటీవల కొందఱు తిరిగి జైన, బౌద్ధవాఙ్మయములను, శాసనములను పరిశోధించి, అంతకు పూర్వముకంటె నుత్తమములైన ప్రమాణములవలన హైందవ చారిత్రక పరిగణనమును గొంత సుస్థితికి దీసికొనివచ్చిరి.

ఇట్టి పరిశోధకులలో మున్ముందు పేర్కొనందగిన వారు హిందూదేశీయులైన శ్రీయుత కే. పి. జయస్వాలుగారు. వీరు పురాణములందలి కలియుగరాజవృత్తాంతములను, సింహళద్వీప బౌద్ధ పాలీ వృత్తాంతములను, జైనులసరస్వతీ గచ్ఛపుగాథలను, యవనచారిత్రములను, అశోకుని శిలాశాసనములను పరిశోధించి, పరస్పరము సమన్వయించి బౌద్ధులు,జైనులు తెలుపు బౌద్ధ మహావీర నిర్వాణకాలములు సరియైనవేయని సిద్ధాంతముచేసిరి. ఈసిద్ధాంతమునకు వారికి ముఖ్యముగ దోడ్పడినవి అశోక చక్రవర్తి శిలాశాసనములు. ఆతని పదుమూడవ శిలాశాసనమునందీక్రింది పంక్తులు కలవు.

ఏష చ ముఖ్యముతే విజయే దేవానాం ప్రియస యో ధర్మవిజయో [;] సో చ పున లధో దేవానాం ప్రియస ఇహ చ స[వే]షు చ అంతేషు అషషు పి యోజన శ[తే]షు యత్ర అంతియోకో నామ యోన రాజ పరం చ తేన అంతియోకేన చతురే రాజని తురమయే నామ అంతికిని నామ మకా నామ అలిక సుదరో నామ [;] నిచ చోడ పాండ అవ తాంబపంనియ ఏవమేవ హిదరాజ [.]

"దేవానాం ప్రియునియొక్క యిదియే యీ ధర్మవిజయమే ముఖ్యమైనది. ఇచ్చటను (అనగా నితని సామ్రాజ్యమునందును), (తన సామ్రాజ్యమునకు) అంతమునందుండు వారి మీదను (అనగా దన పొరుగువారిమీదను), అంతేకాక, ఎచ్చట అంతియోక నామకుడైన యవనరాజున్నాడో యచ్చటను, అంతియోకునికి పైని ఎచ్చట నలుగురు రాజులు, తురమయ నామకుడగురాజు, అంతికిని నామధేయుడగురాజు, మాకనామధేయుడగురాజు, అలికసుందరనామకుడగురాజు — (వీరలున్నారో) అచ్చటను, ఇంకను దక్షిణమున తామ్రపర్ణివఱకు ఎచ్చట చోడ, పాండ్యులున్నారో అచ్చటను, ఇట్లే ఎచ్చట హిదరాజు ఉన్నాడో యచ్చటను దేవానాం ప్రియు డీ ధర్మవిజయమును పొందెను' అని దాని భావము. ఇందు అయిదుగురు విదేశీయులగు యవన భూపతులు పేర్కొనబడి యున్నారు.

(౧) అంతియోక యవనరాజు (Antiochus Theos of Asia) క్రీ. పూ. ౨౬౧-౨౪౬.

(౨) తురమాయ (Ptolemy Philadelphus)— క్రీ. పూ. ౨౮౫-౨౪౭.

(3) అంతికిని (Antigonas Gonatus) — క్రీ. పూ. ౨౭౮-౨3౯.

(౪) మాకరాజు (Magas of Syrene)— క్రీ. పూ. ౨౫౮ లో చనిపోయెను.

(౫) అలికసు[ం]దరరాజు (Alexandar of Epirus)— క్రీ. పూ. ౨౭౨-?౨౫౮.

వీరందఱును పాలించుచుండినప్పుడుఅశోకు డాశాసనమును వేయించెను; అనగా నది క్రీ. పూ. ౨౬౧ కి ౨౫౮ కి నడుమ చెక్కించెను. అశోకుని శిలాశాసనములలో నిది కడపటిదని అందఱు నిర్ణయించినారు. దీనికి పూర్వపు శాసనమే (అయిదవది) యొకటి అశోకుని ౧౪ వ పట్టాభిషేక సంవత్సరమును పేర్కొనుచుండుటవలన నిది అశోకుని పదునాలుగవ పట్టాభిషేక సంవత్సరమునకుపూర్వపుది కాజాలదు. ఈరీతినిచర్చించి జయస్వాలుగారు ఆశాసనము క్రీ. పూ. ౨౫౮ నాటిదని నిర్ణయించిరి. ఈనిర్ణయమునుబట్టి అది అశోకుని పదునాలుగవ పట్టాభిషేక సంవత్సర మగును. అనగా అశోకునికి క్రీ. పూ. (౨౫౮ + ౧౪) ౨౭౨ లో పట్టాభిషేకము జరిగెను. అశోకుడు పట్టాభిషేకమునకు నాలుగు సంవత్సరములకు పూర్వమునుండియే సింహాసన మెక్కి పాలించు చుండెననియు, సింహాసనమునకు వచ్చిన నాలుగేండ్లకాతనికి పట్టాభిషేకము జరిగెననియు బౌద్ధులపాలీ వృత్తాంతములు తెలుపుచున్నవి. అందువలన అశోకుని పరిపాలనము క్రీ. పూ. [illegible] నుండి ప్రారంభమగుచున్న[illegible] దీని ననుసరించి చంద్రగుప్తుని రాజ్యాభిషేక[illegible] బుద్ధుని నిర్వాణకాలమును [illegible]నవి. అశోకునితండ్రి బిందుసారుడు, తాతయగు మౌర్యచంద్రగుప్తుడు [illegible] సంవత్సరములు పాలించిరి. అందువలన మౌర్యచంద్రగుప్తుని పరిపాలనము క్రీ. పూ. ౩౨౬-౨౫ లో ప్రారంభమగుచున్నది. అనగా మౌర్య

వంశమున చంద్రగుప్తుడే ప్రథము డగుటచేత మౌర్యవంశ పరిపాలనము క్రీస్తు పూర్వము ౩౨౬-౨౫ లో ఆరంభమని చెప్పవచ్చును. ఈ నిర్ణయముల ననుసరించియే మహావీరుడు క్రీ. పూ. ౫౪౫ లోను, బుద్ధుడు క్రీ. పూ. ౫౪౪ లోను నిర్వాణమునొందినట్లు సిద్ధాంతము చేయబడినది. ఈ నిర్ణయమే యిప్పుడు హైందవచారిత్రక కాలపరిగణమునకు మూలకందము. ఈనిర్ణయ సిద్ధాంతముల నిపుడు పెక్కురామోదించుచున్నారు. ఈ నిర్ణయములలో మనకు గావలసినది మౌర్యవంశ పరిపాల నారంభ కాలము.

మౌర్యాదివంశముల కాలనిర్ణయము

మౌర్యవంశము యొక్క పరిపాలనము క్రీస్తుపూర్వము ౩౨౬-౨౫ లో ఆరంభమయ్యెనని తెలియుటచేత నిప్పుడుపురాణముల వలన నేయేవంశ మెంతెంతకాలము పాలించెనో మనకు దెలియునుగావున ఆంధ్రవంశ పరిపాలన మెప్పుడు ప్రారంభమయ్యెనో మనము తెలిసికొనవచ్చును.

మౌర్యవంశపురాజులు ౧౩౭ సంవత్సరములు పాలించిరని పురాణములు తెలుపుచున్నవి కావున ఆవంశము క్రీస్తు పూర్వము ౧౮౮ లో నంతరించెననియు, పిదప శుంగ వంశజులు మగధ సింహాసనము నలంకరించిరనియు తెలియదగును.

శుంగవంశజులు ౧౧౨ సంవత్సరములు పాలించినట్లు పురాణాధారమువలన దెలియుచుండుటచేత నావంశజులు క్రీస్తుపూర్వము ౧౮౮ మొదలు ౭౬ వఱకు మగధ నేలిరనుట స్పష్టము.

పిదప కాణ్వాయను లనబడు శుంగభృత్యులు రాజ్యమునకు వచ్చిరి. అనగా వీరి పరిపాలనము ౭౬ తో ప్రారంభమగుచున్నది. వీరు నలువదియైదేండ్లు పాలించిరి. అటువెనుక ఆంధ్రులు రాజ్యమునకు వచ్చిరని చెప్పవలసియున్నది. అనగా ఆంధ్రుల పరిపాలనము క్రీస్తుకు పూర్వము (౭౬—౪౫=) ౩౧ లో ప్రారంభమగుచున్నది.

కాని యాంధ్రు లంతకు పూర్వమే పరిపాలనమునకువచ్చిన ట్లూహించుటకు పురాణములవలననే కొంతయవకాశము కలదని కొందఱందురు. ఇట్టివాదము చేయువారు రేప్సన్ దొరగారును, కీర్తిశేషులైన శ్రీరామకృష్ణ గోపాలభండార్కరుగారును. వారికిట్టి యూహ కెడ మిచ్చినది యీక్రిందిశ్లోకము.

"కాణ్వాయనాంస్తతో భృత్యాః
సుశర్మాణః ప్రసహ్య తమ్;
శుంగానాంచైవ యచ్ఛేషం
క్షపిత్వాతు బలీయసః.
శిశుకో ... సజాతీయః
ప్రాప్స్యతీమాం వసుంధరామ్"



... మత్స్యపురాణము.

ఆంధ్రశిశుకుడు సుశర్మను, కాణ్వాయనులను వధించి, శుంగాధికార శేషమును నాశనముచేసి యీభూమి ననుభవించునని దీనిభావము. కాణ్వాయనులలో కట్టకడపటివాడైన సుశర్మతో శేషించిన శుంగాధికారము నశించెనని పురాణములు తెలుపుచుండుటచేత, శుంగు

లును, కాణ్వులును సమకాలికులైననే తప్ప "శేషించిన శుంగాధికారము" అనుటమెట్లు సంగతమగునని భండార్కరుగారు మొదలగు వారు వాదించుచున్నారు. అందువలన, కొంత కాలము క్రి(తము మహారాష్ట్ర)మును పాలించిన పేష్వాలవలెనే కాణ్వాయనులును శుంగవంశపు రాజులయధికారమంతయు దామే గ్రహించి పేరునకు మాత్రము వారిని రాజులనుజేసి తామే పాలించిరి. పేష్వాలకువలెనే వారును బ్రాహ్మణులు. బ్రాహ్మణులకు రాజ్యముచేయుట కధికారము లేకపోవుట యీ యూహకు బలమిచ్చుచున్నదని వారు చెప్పి, యందువలన కాణ్వాయనులును, శుంగులును సమకాలీనులనిరి. కాని

భవిష్యతి సుత స్తస్య దేవభూమిః సమా దశ,
దశైతే శుంగరాజానో భోక్ష్యంతీమాం వసుంధరామ్
శతం పూర్ణం దశ ద్వేచ తతః కణ్వాన్ గమిష్యతి;

(శుంగవంశజులలోని కడపటి వాడగు) దేవభూమి పదిసంవత్సరములు పాలించును. ఈ శుంగవంశపు రాజులు పదిమందియు నీభూమిని ౧౧౨ సంవత్సరములు అనుభవింతురు. పిదప నది వారినుండి కాణ్వులకు బోవునని యర్థము. 'ఇట్లు స్పష్టముగ పురాణములు శుంగుల పిదప కాణ్వులు పాలింతురని చెప్పుచున్నవి. అదియునుగాక, మంత్రియైన వసుదేవుని ప్రోత్సాహమున దేవభూతి (దేవభూమి)యొక్క దాసీపుత్రి రాణివేషముతో వచ్చి మోహోన్మత్తుడై యుండగా శుంగుని జంపెనని బాణుని హర్షచరిత్రమున గలదు.' అను నీప్రమాణముల మీద విన్సెంటుస్మిత్తుగారు భండార్కరు, శేషనులవాదము సరియైనదికాదని నిరాకరించుచున్నారు. భండార్కరు ప్రభృతుల వాదమునకు దోడ్పడునది మఱియొక శ్లోకము కలదు. అదియేదన:

అమాత్యో వసుదేవస్తు
బాల్యాద్ వ్యసనినం నృపమ్;
దేవభూమి మథోత్సాద్య
శౌంగస్తు భవితా నృపః
భవిష్యతి సమా రాజా
నవ కాణ్వాయనో ద్విజః.

—మత్స్యపురాణము.

పాఠాంతరము:

దేవభూమిం తథోత్పాట్య
శుంగేషు భవితా నృపః."—

—వాయుపురాణము.

బాల్యముచేత వ్యసనియైయున్న దేవభూమిని అమాత్యుడైన వసుదేవుడు బలాత్కారమున వెడలగొట్టి తాను (మత్స్యపురాణప్రకారము) శౌంగరాజగును; (లేదా వాయుపురాణము ప్రకారము శుంగులలో రాజగును). ఆకాణ్వాయనుడు తొమ్మిది సంవత్సరములు పాలించును అని యీశ్లోకమున కర్థము. శుంగులు, కాణ్వులు సమకాలీనులనుటకీశ్లోకములే బలిష్ఠములైన ప్రమాణములుగ నున్నవి. అంతేకాక కాణ్వులు బ్రాహ్మణులు గనుక వారికి రాజ్యాధికారము లేదు. అందువలన వారు రాజ్యముచేయలేదు అనుట హేతువాదమునకు [illegible]ంతబలమే. కాని కాణ్వాయనులవలెనే శుంగులును బ్రాహ్మణులనియే తెలియుచున్నది. అందువలన నా హేతువు నిలువజాలనిది.



మహామహోపాధ్యాయ హరప్రసాద శాస్త్రిగారు శుంగులుకూడ బ్రాహ్మణులేయని చెప్పుచున్నారు. లాట్యాయనశ్రౌతసూత్రములలో నొకసూత్రము సందర్భమున శుంగుల యభిప్రాయ ముదాహరింపబడినది. ఆసందర్భమున వ్యాఖ్యాత శుంగులు ఆచార్యులనియు, అందును వారు సామవేదాచార్యులనియు చెప్పియున్నాడు. భరద్వాజసగోత్రులైన శుంగులకును, విశ్వామిత్రగోత్రు లగు కతవంశజుల స్త్రీకిని జనియించినవారు చెప్పు ప్రవరయొకటికలదు. అందు భరద్వాజ విశ్వామిత్రగోత్రజుల ఋషులు కలరు. దీనినిబట్టి శుంగులు బ్రాహ్మణులనియు, సామవేదులనియు నిస్సంశయముగ నుడువదగును. తన రాజ్యమునందంతట యజ్ఞయాగాదులను నిషేధించిన అశోకచక్రవర్తి రాజధానిలోనే శుంగులలో ప్రథముడైన పుష్యమిత్రు డశ్వమేధయాగము నెట్లుచేసెనన్న ప్రశ్నకు 'శుంగులుబ్రాహ్మణులు, అందు సామవేదు లని చెప్పిననే తగిన సమాధానము దొరకగల'దని హరప్రసాదశాస్త్రిగారు నుడువుచున్నారు. పుష్యమిత్రుడు బౌద్ధమతమునకు వైరియనియు, బౌద్ధులను పెక్కుమంది నాతడు చంపించెననియు బౌద్ధగాథలు కలవు. శుంగులు బ్రాహ్మణులను దానధర్మాదికములచేత సత్కరించి బ్రాహ్మణవిద్యను బ్రోత్సహించిరనుటకు తార్కాణములు కలవు. ఈకారణములచేతకూడ శుంగులు బ్రాహ్మణులే యని హరప్రసాదశాస్త్రిగారు వాదించుచున్నారు. ఇదియే నిజమని యంగీకరించుచో బ్రాహ్మణులైన శుంగులే పరిపాలనము నెఱపినపుడు కాణ్వాయను లేల నెఱపియుండరాదు? అందువలన శుంగులు, వారి పిదప కాణ్వాయనులు, వారి పిదప ఆంధ్రులు పాలించిరని చెప్పవచ్చును.

కాణ్వులు బ్రాహ్మణులు గావున రాజ్యముచేయలే దనునది యెట్లున్నను పురాణములందలి శ్లోకముల యాధారమున వాదమునకు భండార్కరుగారు చెప్పునదియే సరియైనదని యంగీకరింతము. అ ట్లంగీకరించుటకుకూడ మనకు వేఱొకయాధారము లేకపోలేదు.

పురాణములు ఒకవంశముపిదప మఱియొక వంశము పాలించెనని చెప్పుచున్నను వాటిలో గొన్నివంశములైన ఒకదాని కొకటి సమకాలికములైనవి యుండకపోవు. ఇట్టి యభిప్రాయమున కెడ మిచ్చుచున్నది ప్రద్యుమ్నసూరి విరచితమైన 'ప్రభావకచరిత'మను జైన గ్రంథము. దీనివలన మురుండులు, శకులు, గర్దభిలులు, ఆంధ్రులు మొదలగువారొకేకాలమున బాలించినట్లు అనగా నివియన్నియు సమకాలీనవంశము లైనట్లు తెలియవచ్చుచున్నది. పురాణములలో నీవంశము లన్నియు దెలుపబడినవి కాని యీ క్రమమిట్లు లేదు. మొదట ఆంధ్రులు, అంధ్రులపిదప ఆభీరులు, వారిపిదప గర్దభిలులు, వారిపిదప శకులు ఇట్లు పాలించిరని కలదు. ఇప్పుడు ప్రభావకచరిత ప్రమాణమున పురాణములలో దెలుపబడిన వంశములలో గొన్ని సమకాలీనములైనవియు నుండవచ్చునని పండితులలో నొక యభిప్రాయము కలుగుచున్నది. అందువలన మనముకూడ దీనినే

విశ్వసించి శుంగకాణ్వాయన వంశములు రెండును సమకాలీనములే యందము.

అట్లయినచో నాంధ్ర వంశపరిపాలన మెప్పటినుండి ప్రారంభమగును? శుంగులును, కాణ్వులును సమకాలికులనుచున్నాము కావున శుంగుల యనంతరమే అనగా క్రీస్తుపూర్వము (౧౮౪—౧౧౨=) ౭౬ లోనే యారంభమగును. ఆంధ్రవంశము క్రీస్తుపూర్వము ౭౬ నుండి పాలించుచునన్న విషయము సరియైన దగునా? ఇక మనకీసమస్యా పరిష్కారమునకు వాఙ్మయమునుండి తోడ్పాటు రాదు. అందువలన నింకమనము వాఙ్మయేతరములైన శాసనాదికములను శోధింపవలసియుండును. అట్లయిన ఆంధ్ర రాజు లెచ్చటివారో, వారి శాసనములేవైన కలవేమో పరిశీలించి వాటిమూలమున మన మిప్పుడు తేల్చుకొనిన ఆంధ్ర పరిపాలనారంభ సంవత్సరము సరియైనదో కాదో, లేక దాని నింకను ముందునకో, వెనుకకో జరుపవలెనో చూతము.

ఆంధ్రవిష్ణువు: ఆంధ్రుల యాదిమ నివాసస్థలము

ఆంధ్రులు చాల ప్రాచీన కాలమునుండి కృష్ణాగోదావరీనదులమధ్య నివాసము చేయుచుండిరనియు, వారికి కృష్ణానదీతీరమున నుండిన శ్రీకాకుళము మొదట రాజధానిగనుండెననియు, అచ్చట సుచంద్రుడను వాని కుమారుడగు ఆంధ్రవిష్ణువు నిశుంభుడను రాక్షసునితో బోరాడి తుద కాతనిని సంహరించి యాంధ్ర రాజ్యమును స్థాపించి రాజ్యము చేసెననియు నొకగాథ కలదు. ఈగాథ యెంతవఱకు సత్యమైనదో మనకు దెలియదు. కాని శ్రీకాకులములో శ్రీవల్లభుని యాలయము కలదు. అందు అనేకశాసనములు కలవు. అవి యన్నియు నిప్పుడు గవర్నమెంటువారిచే బ్రకటితమైనవి. ఏవిధమునను శాసనములు ఈగాథకు సహాకారులగుట లేదు. క్రీస్తుశకము పండ్రెండవ శతాబ్దినుండి యీయాలయమున శాసనములు కానవచ్చుచున్నవి. క్రీస్తుశకము పదునొకండవ శతాబ్దాంతమునుండి ధనదప్రోలు (చందవోలు, రేపల్లెతాలూకా) రాజధానిగ తెలుగుదేశమును బాలించిన వెలనాటి చోళరాజుల పరిపాలనములో ఈ శ్రీకాకొలను శ్రీవల్లభునికి ప్రసిద్ధి వచ్చినది. శాసనములందీదేవుడు శ్రీకాకులేశ్వరుడనియు, శ్రీకాకొలని శ్రీవల్లభుడనియు బేర్కొనబడి యున్నాడు. కాకతీయుల పరిపాలనము అంతమగువఱకు గానవచ్చు నీ దేవాలయపు శాసనములలో నీ దేవునిపేరు శ్రీకాకొలని శ్రీవల్లభుడనియే యున్నది. ఆ దేవుడు శ్రీకాకొలని ఆంధ్ర శ్రీవల్లభుడని కాని, ఆంధ్రవిష్ణువని కాని, తెలుగు రాయడని కాని పేర్కొనబడి యుండలేదు. ఈ దేవాలయములోని మంటపస్తంభముల మీది శాసనములలో [illegible] దేవరకు చేయబడిన దానములను [illegible]వి కొన్ని కలవు. [illegible] తరువాత [illegible]బడిన [illegible] కట్టుట[illegible] క్రాంజ ([illegible]) నరేంద్ర[illegible]యము [illegible]టికి శిథిల[illegible] దీసికొనివచ్చి [illegible]మంటప నిర్మాణము[illegible] యోగించి యుండు[illegible] లేనిచో శ్రీకాకులమున క్రాంజ నరేంద్రేశ్వరుని దాన

శాసనములుండుట సంభవము కాదు. క్రౌంజ నరేంద్రేశ్వరుని దానశాసనములుకూడ క్రీస్తుశకము పండ్రెండవ శతాబ్దినుండి కానవచ్చుచున్నవి. అట్టి శాసనములలో మిక్కిలి పూర్వపుది క్రీ. శ. ౧౧౫౫ నాటిది: చాల తరువాతిది క్రీ. శ. ౧౧౭౨ నాటిది. అందువలన ఆనరేంద్రేశ్వరాలయము క్రీ.శ. ౧౧౭౨ తరువాత శిథిలమైయుండగా నాయాలయములోని స్తంభములను తెచ్చి ౧౧౭౨ తరువాత కట్టబడిన దనదగు శ్రీకాకులేశ్వరాలయ మంటపముయొక్క నిర్మాణమున కుపయోగించి యుందురు. వేంగిచాళుక్య భూపతియైన నరేంద్ర మృగరాజవిజయాదిత్యుడు తనపేర నూటొక్క శివాలయములను బ్రతిష్ఠించెనని మనకు శాసనములవలన దెలియవచ్చుచుండుటచేత నీక్రౌంజ నరేంద్రేశ్వరాలయప్రతిష్ఠ యతనిదే యై యుండవచ్చును.

ఇది యటుండ నిండు. శ్రీకాకొలని శ్రీవల్లభునియాలయములోని శాసనములలో తెలుగురాయ డనుపేరు మొదట గజపతుల నాడు కానవచ్చుచున్నది. కపిలేశ్వరగజపతి (క్రీ. శ. ౧౪౩౪-౧౪౬౪) యొక్క శాసనమున తెలుగురాయ డనుపేరు చూపట్టును. ఈ శాసనమువలన దెలియవచ్చు ధర్మము తెలుగురాయనికి జేయబడినదే.

నరేంద్రేశ్వరుని బేర్కొను కొన్ని శాసనము లచటనుండుటచేత శ్రీకాకొలని దేవునికి రాయడనియు, తెలుగు దేశమున నుండుటచేత తెలుగురాయుడనియు వ్యాప్తికలిగె నేమో? తెలుగున రాయడనుపేర బరగు నరేంద్రేశ్వరునికి తెలుగు అను పదము జేర్పబడినట్లే శ్రీవల్లభునికి ఆంధ్రయను పదమును జేర్పబడి తుదకు శ్రీకాకొలని శ్రీవల్లభుడు - ఆంధ్రవిష్ణువన బరగియుండును. శ్రీకాకొలని శ్రీవల్లభునికి తెలుగురాయడనియు, ఆంధ్రవిష్ణువనియు నెట్లు పేరువచ్చెనో నిశ్చయముగ దెలుపుట కష్టసాధ్యమే. కాని, యీపేర్లు గజపతులపరిపాలనకు పూర్వము, లేదా రెడ్లపరిపాలనకు పూర్వములేవనుట నిశ్చయము. ఇందులకు శాసనములే ప్రమాణము. శాసనములందు శ్రీకాకులేశ్వరునికి,

> "గోపాంగనానేత్రశరచ్ఛశాంకం
> యోగీంద్రహృత్పద్మ సహేందుభానుం
> శ్రీవల్లభం దైత్య గజౌఘసింహం
> శ్రీకాకులేశం శరణం ప్రపద్యే."

అని భక్తులు ప్రణతు లర్పించియున్నారు. శ్రీకాకులేశు డాంధ్ర విష్ణువేయై యతడు నిశుంభుని జంపిన విషయమే నిజముగా పురాణోక్తమగునేని ఆదేవునికి నిశుంభవైరియనియో, నిశుంభమర్దనుడనియో కొన్ని విశేషణము లుండకపోవు. ఆంధ్రవల్లభుడైనయెడల ఆంధ్రులు అట్లాపేరితో నతని బేర్కొనకపోరు. ఈశ్లోకములోని దైత్యగజౌఘసింహ [illegible] పదము శ్రీవల్లభుడైన విష్ణువునకు సాధారణ నామమే. అంతేకాక మంచన కవి నంద[illegible] గుండ మంత్రిని వర్ణించుచు నతడు,



> "పాటించి [illegible]కులేశ్వరు తిరునాళ్లలో
> నర్థుల కెల్ల నర్థమిచ్చు"

ననియు,

> "నలువుగఁ గాకుళేశు తిరునాళ్ల లో పలగండమంత్రి ని,
> ర్మలమతి బిట్టునేగముగ మాడలఁ రత్నచయంబుఁ జల్లు"

నని యు పొగడియున్నాడు. ఇందును శ్రీకాకొలని దేవుడు శాసనములందువలెనే కాకుళేశ్వరుడనియే పేర్కొనబడెను కాని తెలుగురాయడని పేర్కొనబడలేదు. ఈకారణములవలన శ్రీకాకొలని దేవునికి శ్రీవల్లభుడు, కాకుళేశ్వరుడనియే అసలు పేరులనియు, ఆంధ్రత్వాభిమానము హెచ్చిన పిదపనే యతనికి ఆంధ్రవిష్ణువు, తెలుగురాయడు ననుపేర్లును, నిశుంభవధ మొదలగు విశేషములతోడ స్థలమాహాత్మ్యమును వచ్చెననియు నాయభిప్రాయము. ఈగాథను మొట్టమొదట ఇంగ్లీషు గ్రంథములోని కెక్కించినది క్యాంబెల్ గారు. వారు ఆంగ్లేయుల యుపయోగార్థము ఒక తెలుగు వ్యాకరణము వ్రాసిరి. ఆ గ్రంథపీఠికలో వారు దీనినిపొందుపఱిచిరి. వారి గ్రంథము నాధారము చేసికొని బర్జెస్ మొదలగు పాశ్చాత్య పరిశోధకపండితులు దానిని లోకమున ప్రవర్తింపజేసిరి. ఆవిధమున నీగాథ గ్రంథములలో నల్లుకొనియెను. అందువలన సుచంద్రునికొడు కాంధ్రవిష్ణువనికాని, యతడు నిశుంభుని జంపెననికాని, ఆతడే యాంధ్రరాజ్యమును కృష్ణానదీతీరమున సంస్థాపించె ననికాని, శ్రీకాకుళము ఆంధ్రులకు రాజధానియనికాని విశ్వసింపజాలము.

ఇక ఆంధ్రుల యాదిమనివాసము కృష్ణాగోదావరీనదుల మధ్యనగునా యన్నవిషయమును గుఱించి యోచింతము. ఆంధ్రులు ఆర్యాశ్రమోపాంతముల నుండిరని ఐతరేయ బ్రాహ్మణము నుడువుచున్నది. హరివంశమువలన కరూశరాజగు చాణూరాంధ్రుని కృష్ణుడు వధించెనని తెలియుచుండుటచేత ఆంధ్రులు కరూశదేశమున నుండినట్లు ఊహింపనగును. మత్స్య వాయుపురాణములీయూహను బలపఱుచుచున్నవి. వానివలన ఆంధ్రులు మధ్యదేశవాసులని తెలియుచున్నది. మధ్యదేశమేది?

"హిమవద్వింధ్యయోర్మధ్యం యత్ప్రాగ్వినాశనాదపి
ప్రత్యగేవ ప్రయాగాచ్చ మధ్యదేశః ప్రకీర్తితః."

అనగా ఉత్తరమున హిమాలయపర్వతములకును, దక్షిణమున వింధ్యపర్వతములకును, తూర్పున ప్రయాగ (అలహాబాదు)కును, పశ్చిమమున వినాశనము (అనగా సరస్వతీనది యంతర్వాహినియై, యంతర్హితమైన చోటు)నకును మధ్యగల ప్రదేశము 'మధ్యదేశము' అని మనుస్మృతివలన దెలియుచున్నది. ఆంధ్రులీమధ్యదేశమున నుండిరని పురాణములు తెలుపుచున్నవి.

రామాయణ మహాభారతములలో ఆంధ్రులు పేర్కొనంబడియున్నారు కాని వారినివాసము 'ఫలాని'చోట నని స్పష్టముగా తెలియరాదు. అయినను మహాభారతము భీష్మపర్వమున సంజయునిచే వర్ణింపబడిన భరతవర్షమునందలి దేశములను బట్టిచూడగా ఆంధ్రులు దక్షిణమున నుండిన ద్రవిడ [illegible] మ్లేచ్ఛజాతులవారి [illegible] చోటుకాక ఔత్తరాహులగు ఆర్యజా[illegible] పర్వతప్రాంతము[illegible] నున్న[illegible] తెలుపబడినది. దీని ననుసరించి [illegible] పూర్వకస్థలము కిరుప్ర[illegible] దేశము [illegible] హింపనగును.



ఇక బౌద్ధజాతకకథల ననుసరించి చూచినను ఈవిషయమే స్పష్టపడుచున్నది. ఆ బౌద్ధ

జాతక కథలప్రకారము తెలివాహానది (తెలినది) ఆంధ్రదేశమునకు పశ్చిమ సరిహద్దుగ నేర్పడియుండెనని శ్రీ జయస్వాలుగారు తెలుపుచున్నారు. ఈప్రకారము చూచినను, క్రీస్తుశకము పండ్రెండవ శతాబ్దినాటి చేదిదేశాధిపతియగు జాజల్లదేవుని శాసనముల ననుసరించి చూచినను ఈ తెలినదికితూర్పున నున్న ఒరిస్సాలోని బౌద్, దస్పల్లాసంస్థానములు ఆంధ్రదేశములోని వగుచున్నవి. ఈతెలినది విశాఖపట్టణ మండలమునకు పశ్చిమమున నున్న పర్వతపంక్తులలోబుట్టి ఈశాన్యమూలగా ఒరిస్సాలోని పశ్చిమసంస్థానముల గుండ ప్రవహించి మహానదిలో గలియుచున్నది. తరువాత క్రీస్తు శకము ౬-వ శతాబ్ధిలోని వరాహమిహిరునినాడుకూడ ఆంధ్రులు ఆర్యావర్తమునకు ఆగ్నేయ మూలనుండిరి. ఈప్రదేశము బౌద్ధజాతక కథలవలన దెలియవచ్చిన ప్రదేశమునకు సరిపోవును.

తరువాత మౌఖరభూపతుల శాసనముల ననుసరించి చూచినను ఆంధ్రులు మగధకు సమీపముననే దానికి దక్షిణమున నుండిరని యూహింప నవకాశము కలుగుచున్నది. మౌఖరులు హర్షశిలాదిత్యుని నాటివారు; క్రీస్తుశకము ఆఱవశతాబ్ది కడపటను, ఏడవ శతాబ్ది ప్రారంభమునను మగధదేశప్రాంతము నేలిరి. వారిలో ఆదిత్యవర్మ కుమారుడైన ఈశానవర్మ మూడువిధములుగ మదోదకము స్రవించు వేలకొలదిగనున్న ఏనుగులుగల ఆంధ్రాధిపతిని జయించెనని యొక శాసనము తెలుపుచున్నది. అదియును గాక మౌఖర భూపతి కోడిపోయి ఆంధ్రభూపతి వింధ్యపర్వత గుహాలలోనికి పారిపోయెనని మఱియొక శాసనమువలన దెలియుచున్నది. నేను చూచినంత వఱకు ప్లైనీవ్రాతలలోను, మౌఖరభూపతుల శాసనములలోను మాత్రమే ఆంధ్రులకు గొప్ప గజసైన్య మున్నట్లు పేర్కొనబడినది. ప్రాచీనకాలమునుండియు కళింగాటవులు గజములకు ప్రసిద్ధిబడసినవి. ఆంధ్రులకు కూడ గొప్ప గజసైన్యము కలదనియు, మౌఖరులు వారిని జయించిరనియు చెప్పబడుటవలన వారి రాజ్యము వింధ్యపర్వతములకు, కళింగాటవులకు నడుమను, మగధకు దక్షిణమునను ఉండిన ట్లూహించుట యుక్తము.

అటు తరువాత క్రీ.శ. ౭-వ శతాబ్దిలో వచ్చినయు వాన్‌చాంగ్ కూడ దక్షిణ కోసలమునకు దిగువభాగము నాంధ్రదేశమని చెప్పి, దానికిరాజధానియైన 'పింగ్-కి-లో'ను పేర్కొనియున్నాడు. శ్రీయుతులు భావరాజు వేంకట కృష్ణారావుగారు దీనిని వేంగిగా గుర్తించియున్నారు. అది సరియైనదిగనే కన్పట్టును. బౌద్ధజాతక కథల ప్రకారమును, యువాన్ చాంగ్ వర్ణనల [illegible]ను, వరాహ మిహిరుని [illegible]శము ప్రకారమును [illegible] వేళ దక్షిణకో[illegible]ంత యాంధ్రదేశముగా [illegible]! ఇది యెట్లున్న[illegible] కోసలమునకు దక్షిణప్రాంత మంతయు [illegible]ంధ్రదేశమనుటకు [illegible] ప్రమాణము కలదు. [illegible] సర్వ[illegible]లో క్రీస్తుశకము [illegible] శతాబ్దులలో నాగవంశపురాజులు వేసిన తెలుగుశాస

నములే కన్పట్టుచున్నవి. ఏడవశతాబ్దిలోని వాడగు దండిమహాకవి తన దశకుమార చరిత్రమున ఆంధ్రనగరమును వర్ణించుచు, నదియొక్క గొప్పసరస్సున కనతిదూరముననే కలదని చెప్పియున్నాడు. ఈవర్ణనము కొల్లేటికి సరిపోవును. అట్లయినచో అంధ్ర (ఆంధ్ర) నగరము వేంగియై యుండవచ్చును. దండి మహాకవి వేంగిచాళుక్య విష్ణువర్ధన, మొదటి జయసింహులకు సమకాలికుడు. అప్పుడు చాళుక్యులకు వేంగీనగరమే రాజధానిగా నుండెను. అందువలన వేంగియే అంధ్రనగరమనుట సమంజసముగ నుండకపోదు. ఈవిధమైన పరిశోధనవలన దేలిన విషయమిది: ఆంధ్రులు ఉత్తరాదినుండి దక్షిణమునకు వచ్చినవారు. వారు చాలకాలము తెలివాహానదీప్రాంతముల నుండి పిదప కృష్ణాగోదావరీ మధ్య ప్రదేశములకు వచ్చిరి. క్రీస్తుశకమునకు పూర్వము నను, క్రీస్తుశకారంభముననుదక్షిణకోసలము నుండి కృష్ణానదివఱకు వ్యాపించియుందురు. అందువలన వారు వ్యాపించిన యీప్రదేశములలో వారిశాసనములకై చూతము. ఆంధ్ర రాజుల పేరులేవో ముందుమనకు తెలియవలెను.

ఆంధ్రరాజులు

పురాణములలో నీ యాంధ్రరాజులు ౪౬౦ సంవత్సరములు పాలింతురని చెప్పబడి యుండుటయేకాక ఆవంశములోని రాజుల పేర్లను వారు పాలించుకాలమును గూడ దెలిపియున్నట్లు మన మెఱుగుదుము. ఇట్టి కలియుగ రాజవంశముల పట్టికల నిచ్చు పురాణములన్నిటిలో మత్స్యపురాణమే యుత్తమమైనది. ఈపురాణము నందలి రాజవంశపు పట్టికలు ఇతరపురాణములలోని పట్టికలకంటె సమగ్రమైనవి. ఈపురాణములందలి కలియుగ రాజవంశములను గుఱించి వర్ణించుభాగములను విడదీసి వేలువేలు పురాణముల యొక్క వేలువేలు ప్రతులను రమారమి ౧౬౦ వఱకు సంశోధించి పాఠాంతరములతోగూడ పర్గిటరు

ఆంధ్రరాజుల పట్టిక

౧	శిశుకుడు	23
౨	కృష్ణుడు	10
౩	శ్రీశాతకర్ణి	10
౪	పూర్ణోత్సంగుడు	18
౫	స్కంధస్తంభి	18
౬	శాతకర్ణి	56
౭	లంబోదరుడు	18
౮	ఆపీలకుడు	12
౯	మేఘస్వాతి	18
౧౦	స్వాతి	18
౧౧	స్కంధస్వాతి	7
౧౨	మృగేంద్ర స్వాతికర్ణుడు	3
౧౩	కుంతలస్వాతికర్ణుడు	8
౧౪	స్వాతివర్ణుడు	1
౧౫	పులోమావి	36
౧౬	అరిష్టకర్ణుడు	25
౧౭	హాలుడు	5
౧౮	మంతలకుడు	[illegible]
౧౯	పురీంద్రసేనుడు	21
౨౦	సుందర శాతకర్ణి	1
౨౧	చకోర శాతకర్ణి	½
౨౨	శివస్వాతి	28
౨౩	గౌతమీపుత్రుడు	21
౨౪	పులోమావి	28
౨౫	శివశ్రీ పులోమావి	7
౨౬	శివస్కంధ శాతకర్ణి	3
౨౭	యజ్ఞశ్రీ శాతకర్ణి	29
౨౮	విజయుడు	6
౨౯	చండశ్రీ శాతకర్ణి	10
౩౦	పులోమావి	7



గారను విదేశీయపండితులు ఒక చక్కని ప్రతిని ముద్రించియున్నారు. వారు మత్స్య పురాణప్రతియే యీపట్టికలనిచ్చు పురాణ ప్రతులన్నిటిలో శ్రేష్ఠమైనదనియు, సమగ్రమైనదనియు దెలుపుచున్నారు. దానిప్రకారము పైపట్టికలోని ఆంధ్రరాజులు వారిపరిపాలన సంవత్సరములతో గూడ దెలియవచ్చుచున్నారు. ఈ పైపట్టికలోని మొదటిపేరు విష్ణుపురాణమున శిప్రకుడనియు, వాయు బ్రహ్మాండపురాణముల సింధుకుడనియు వేఱు వేఱువిధములగలదు. అంతేకాక ఒక్కపురాణ ప్రతిలోనే యీపేరు వేఱువేఱువిధములుగ పేర్కొనబడియున్నది. అదియునుగాక (౨౮) పులోమావికిని (౨౯) శివశ్రీపులోమావికి నడుమ వాయుపురాణ ప్రతియొకటి శాతకర్ణి యొకని బేర్కొని యతడు ౨౯ సంవత్సరములు పాలించెనని చెప్పుచున్నది. ఏ యితర పురాణము నితనిని పేర్కొనకపోవుటవలన నాపేరీపట్టికలోనుండి తొలగింపబడినది. (౮) ఆపీలకుడు వేఱువేఱు పురాణములలోనేకాక ఒకే పురాణముయొక్క ప్రతులలోనే వేఱు వేఱువిధముల పేర్కొనబడియున్నాడు. ఆపీతకుడు, అర్యాంతకుడు, ఆపీలవుడు, ఆపీస్తవుడు, దాపిలకుడు, దివిలుడు,సివిలకుడు, వివిలకుడు- ఈ మొదలగునవి ఆతని నామముయొక్క రూపాంతరము లనేకములుకలవు. ఇక నొకటి రెండుపేర్లకుకూడ నిట్టి రూపాంతరములున్నను మనలనంతగ బాధింపవు. ఈవిధమున దెలియవచ్చిన ఆంధ్రరాజుల శాసనములు ఆంధ్రదేశమునగాని, మఱియెచ్చటగాని కానవచ్చునేమో చూతము:

(సశేషము)

అంచ

మిన్నికంటి గురునాథకవి గారు


వ్యాసకర్త

ఉరుగాంభీర్యము పోయె, హంస[illegible]!
వ్యూహం[illegible]
బరివేష్టించిరి జా[illegible] కొలఁకు నా
వా[illegible]
త్వర మిం దుండకపొమ్ము, [illegible]
బ[illegible] పంకాను లేపావల
పరసస్ఫూర్తిని [illegible] బదముల
బై [illegible]తలోన్



ఉ. పాలును నీరు వేఱుపఱుపంగల; వుప్పరవీది దవ్వులం
గాలు గదల్పఁబోక యరుగంగల; వున్నతహా పదంబునుం

జాల గడించె మీకొలముసామి ; యదే మటుతమ్మికొండపై
వ్రాలెద ? లెంతయున్నఁ గులపద్ధతి మారదొ రాజహంసమా ?

శా. ఐనం దా నొకరాజహంస యగుఁగా; కాకాశగంగా సువ
ర్ణానూనాంబుజనాళఖాదియగుఁగా ; కారాధ్యమేధావియుం
గాని; మైన సమస్తభూతగణహృత్కౌతూహలాపాదియౌ
పానీయంబిడు నాఘనుం గన సహింపం డేమిసౌజన్యమో ?

ఉ. కమ్మనినీటివెల్లువ దగం దొలఁగించి, మృణాళనాళదా
నమ్మున నాఁకలిం గెడపి, నవ్యజలేజములన్ శ్రమమ్ము వోఁ
జిమ్మి బహూపకారములు సేయఁగదమ్మ సరోవరమ్ము ; దా
నెమ్మెయి వృద్ధిఁబొందుట సహింప వదేమొకో, రాజహంసమా !


ఉ. ఎవ్వరు మీరు ? హంసముల ; మెందునివాసము ? మిన్నువాక ; నం
దెవ్విధిఁ గర్వులేదుగద ? యీశ్వరు సత్కృప ; పంట లెవ్వియో ?
మవ్వపుఁ బైఁడిదామరలు మాకు సమృద్ధము ; నత్తగుల్లలో ?
యవ్వియెఱుంగ ; మన్న నహహా యని గొల్లున నవ్వె గొంగలుల్.

శా. ఏమే హంసలమంచు నబ్బకము లిం దేతెంచి వాక్రుచ్చె, మా
యీమూఢుల్ నిజమంచు నమ్మి, ఱెక మీ రేతేర వచ్చెం బక
స్తోమం బందురు తారతమ్యముల నిచ్చోఁ జూడరో హంసలా
రా ; మీస్వేచ్ఛగ నొండుచోటి కరుగుండా ! యీనిమేషంబునన్

మ. స్వకులాయంబుల వీడకుండు బలిపుష్టస్వాంగముల్ గొన్ని
క్షికులంబుల్ కుపితోగ్రకౌశికనఖక్షీణాహతిం బ
శకలం బౌటకు సిద్ధమైనను మృణాళగ్రాస వరి
శకునుల్ గొన్ని త్యజించుఁ గర్దమను లేశం గంగాంబువుల్.

ఉ. వెళ్లఁగఁ బుచ్చెఁ బ్రాయమును వేడ్కఁ బ్రఫుల్లసరోరుహ
వేల్లితగంధబంధురపవిత్రవిశుద్ధమనస్సరస్సున
దొల్లి మరాళ ; మిప్పు డతిదుర్భరనిస్వనభేకభీకర
ద్వల్లవపల్వలాంబులఁ గటా ! యెటు కాలము వెళ్లఁబుచ్చునో ?

"అడవి పువ్వులు"




శాంతినికేతనము

జనవరి 1927-జూన్

గూడా కృష్ణమూర్తి గారు

స్థాపనము

ప్రశాంతమై, తరుశాఖావృతమై కవులకు, చిత్రకారులకు సహస్రరీతుల నుపయోగపడు ప్రకృతి సౌందర్యము కల్గి, సార్థక నామమున బరగుచున్న దీ శాంతినికేతనము. ఆశ్రమమంతయు బారులుతీరిన వృక్షములతోను, లతలతోను నిండియుండి, విద్యార్థులకేమి, అధ్యాపకులకేమి, యానందము కల్గింపకమానదు. ఆశ్రమావరణాంతర మంతయు బహిరంగస్థలమే కాని ఆ నిర్మలాకాశము, అచ్చటచ్చట అనతిదూరముననే




మహర్షి ప్రార్థనాస్థలము(చలువరాతికట్టడము)-సాంతింతాలా-శాంతినికేతనము

యున్న చిన్నచిన్న పల్లెలు, మిట్టపల్లములుగను మైదానములుగను ఉన్న భూభాగములును, అమాయకులును, నవనాగరికతాస్పర్శ యించుకంతయు లేనివారును నగు "సంతాలు" చేయుపనులును, ఆశ్రమావరణకు కొంచెము దగ్గరనే నిర్మింపబడిన "గురుపల్లె" లనెడి యుపాధ్యాయుల కుటీరములును, స్వాతంత్ర్యమనుభవించుచు, మానవుల మాయకు గురియగుచు గగనమున సంచరించు విహంగములును నిజముగ నెంతమనోహరములు! ఇప్పుడీసుందరతరమగు ప్రదేశము పూర్వ మొకయెడారిగ నుండి, దొంగలకును, టోపిడిగాండ్రకును ఆకరమై, చుట్టుప్రక్కల నివసించుజనుల కతిభయంకరమైయుండెను. అట్టిప్రదేశము నేడుచాలమార్పులజెంది, ప్రాక్పశ్చిమఖండములకు జ్ఞానవిజ్ఞానముల వెదచల్లుచు, మహాపండితులకు, చరిత్రకారులకు, చిత్రకారులకు, గాయకులకు తావొసంగుచున్నది.

ప్రాక్పశ్చిమభూగోళములు రెండును అనేకమారులు చుట్టివచ్చిన వంగకవిశేఖరుడగు రవీంద్రనాథఠాకూరుగారిచే స్థాపింపబడి నానాదేశ సారస్వతవిజ్ఞానములకు తావొసంగుచు, భరతఖండముయొక్క విశేషవిజ్ఞానము నేమి, ప్రాగ్దేశముల విజ్ఞానముల నేమి వెదచల్లుట కవకాశమిచ్చి, నేటివరకుకూడ ఆకవిశేఖరునియాధిపత్యము క్రిందనే దినదినాభివృద్ధిని జెందుచున్నది. ఈప్రదేశమున నొక నదిగాని, కొలనుగాని [illegible] [illegible] ప్రపంచమంతటితో అంతరించిన [illegible] యను భ్రమ పుట్టుచుండును. ఈ ప్రదేశముకన్న సుందరతరములగు ప్రదేశము లనేకములున్నవి. కాని [illegible] కారణమున్నది.

వంగకవిపుంగవుని జనకుడగు [illegible] దేవేంద్రనాథ ఠాకూరుగారు, తమ దేశాటన సమయమున, ఒకానొకదినమున ఈస్థలమునుండి పోవుచు, ఇచ్చటి




ఉత్తరాయణమున రవీంద్రుని నివాసస్థలము, శాంతినికేతనము

శాంతివలననేమి, ప్రస్తుతపట్టణముల యొక్క గడబిడగాని, రస్తాగాని లేక శాంతముగనుండి నిజముగ ఈ నిర్జనప్రదేశము సౌందర్యముగ నుండుటవలననేమి, ఆనాడిచ్చట విడిసియుండెను. ఆకాలమునాటికి వృక్షములుగాని లతలుగాని ఒక్కటియును లేవు. కాని రెండుమూడు పెద్ద పెద్దవృక్షములు మాత్రము గుబురుగనొక్కచోటనుండి, చల్లగ నుండుటచే మహర్షి డేరాలతో ఆ వృక్షములక్రింద కొద్దిరోజులు మకాము చేసియుండెను. ఈ స్థల మిప్పటికి కూడ బహురమ్యముగనే యున్నది. నేటికికూడ ఆవృక్షములుయథాస్థానమున యథారీతిని పెరుగుచున్నవి. ఇచ్చట దేవేంద్రనాథఠాకూరుగారు ప్రతిదినము ప్రార్థనలసల్పుచుండెడివారు. అట్టితరి ఒకదినమున ఒకమహాజ్యోతి యీస్థానమున ఆయనలో ప్రవేశించినటు లామహర్షికి గోచరమయ్యెను. ఈ స్థలమే ఆయనయాత్మకు శాంతినొసంగినది. అనంతర మిచ్చటనుండి మరియొకస్థలమునకేగుట కాయన యిచ్చగించియుండలేదు. ఈస్థలముననే, ఆ మూడువృక్షములక్రింద మహర్షి జపమాచరించుకొను స్థలముననే, చలువరాతితో నిర్మింపబడిన యొకచిహ్నమున్నది. అందుపై నిట్లు లిఖింపబడియున్నది:

తిని ఆతడు

అమార్ ప్రాణేర్ ఆరామ్ నాయొక్క ప్రాణారామము
మనేర్ ఆనంద్ మనస్సుయొక్క ఆనందము
ఆత్మార్ శాన్తి. ఆత్మయొక్క శాంతి.

అనంతరము మహర్షి యిచ్చట నొకచక్కనిభవనమును నిర్మించెను. నాటినుండి యీప్రదేశము శాంతికాకరమైనది గాన శాంతినికేతన మని చెప్పవచ్చును. ఇంకను ఈమందిరమునను, ద్వారమునను పెక్కువ్రాతలు గలవు. అందు మాంసాహార మద్యపాననిషేధములు ముఖ్యములైనవి. అప్పుడే తా నొక ప్రార్థనామందిరమును నిర్మించెను. అయ్యది యతిరమ్యముగ వివిధవర్ణములుగల గాజుతో గట్టబడి లోపల నొకచక్కనిహాలు చలువరాతితో నిర్మింపబడెను. అందెచ్చటను యెట్టివిగ్రహముగాని, మరియేచిహ్నముగాని లేక, యేకేశ్వరోపాసనను బోధించుచు, ప్రార్థనకు చక్కగ నుండి, భక్తిపూర్ణహృదయులకు శాంతి నొసంగుచున్నది. ఈమందిరమున నేటికికూడ మహాపురుషులయొక్కగాని మహాత్ములయొక్కగాని ఆత్మలకు ప్రార్థనలు జరిగి శాంతి నొసంగుచుండునని చెప్పకతీరదు. అదిగాక యిచ్చట సెలవుదినముల ప్రతిబుధవారమును ప్రార్థనలు జరుగుచుండును. ఇందు రవీంద్రుడు స్వయముగ పాల్గొనుచుండును. ప్రథమమున బాలికలందరు కలిసి యేకకంఠముతో చక్కగ బాడినయనంతరము ఆయన యావేశముతో ప్రార్థనసల్పుచుండును. ఆయన లేనితరి మరియొక [illegible] ప్రార్థనామందిర మానాటిమహర్షి [illegible] అనంతరము రవీంద్రుడు జనకుని యొద్ద [illegible] తననలువదియవయేట, అనగా 1901 వ సంవత్సరమున, [illegible] స్థాపించెను. ఇయ్యది ప్రారంభించిన [illegible] దినదినాభివృద్ధి చెందుచుండెను. దీనికి [illegible] యంబని మొదట నామంబిడిరి. [illegible] ప్రారంభింపబడినది. [illegible] ముఖ్యోపాధ్యాయుడు. అనంతరము మొన్న మొన్నటివరకుకూడ [illegible] పాఠములు చెప్పుచునే యుండెను. అప్పుడు ఉపాధ్యాయులు విద్యార్థులందరుగూడ ఆయనపాఠమువినుటకు పోవు

చుండిరి. కాని యిప్పుడియ్యది నానాదేశములకు వ్యాపించి, కీర్తిగాంచి, యెల్లజాతులకు జాతి మతభేదములులేక మహర్షి నీతివాక్యముల ననుసరించియే నడుపబడుచున్నది. ప్రస్తుతము విశ్వభారతియనబడు ప్రపంచాభివృద్ధికి, మానవకోటిసంఘీభావమునకు తోడ్పడుచున్నది.



సాలవృక్షములబారు, శాంతినికేతనము

ఆదర్శములు:—

ప్రపంచమునం దెచ్చటను కవులు సాధారణముగ ఇట్టివిద్యాలయములు స్థాపించుట చాల అరుదు. కాని జగద్విఖ్యాతకవిశేఖరు డిట్టివిద్యాలయము స్థాపించుటకు కారణమేమి? యని యెల్లరకును తోపకమానదు. కాని రవీంద్రుడు ఒక్కకవియేకాదు: వేదాంతి. మానవధర్మముల తా తెలిసికొని అయ్యవి కార్యరంగమున నడుపుటకు ప్రయత్నించుచును. మహాదేశాభిమాని. పుట్టిననాటనుండియు ఒకవిధమగు ప్రత్యేకత్వముకల్గిన వ్యక్తి. ఆయన సామాన్యవిద్యార్థులవలె గాని, తనసోదరులవలె గాని మామూలుపాఠశాలకు పోయి విద్యనభ్యసింపలేదు. ప్రత్యేకముగ జనకునియాజ్ఞకు లోబడి అభ్యసించెను. తనకిచ్చిన విషయమును మానవకోటియొక్కచర్యతో సరిపెట్టి చూచుచుండును. ఈయననుగూర్చి యీయన గ్రంథములు చదివినవారికి విశదము కాగలదు. నానాదేశాటనము చేసియుండుటచే బాగుగ అనుభవము సంపాదించియుండెను. మహాదేశాభిమాని యగుటచే ప్రస్తుతమున్న విద్యావిధానముయొక్క బలహీనతను గుర్తించెను; తన యితరదేశములయనుభవముతో సరిపోల్చి చూచెను. భారతదేశదుస్థితికి వగచెను.


భారతభూమికౌన్నత్యమునకు తగినపుత్రు లగుట లేవని తలంచెను. కాని అతడు నిరాశజెందినపురుషుడు కాడు. భారతదేశపునరుద్ధరణము అవశ్యముగ జరుగవలయును ప్రస్తుతప్రపంచమున ఇతరదేశములవలెనే భారతభూమికికూడ అత్యుత్తమమగు సందేశమున్నది. భారతచరిత్రనుగాని, వాఙ్మయమునుగాని తెలిసికొనుటకుతగిన యవకాశములుకూడ నిజముగ లేవు. అదియుగాక, భారతీయులుగూడ ఈవిషయములలో శ్రద్ధవహించువారుగాని, పాల్గొనువారుగాని, గౌరవించువారుగాని యెక్కుడుగ లేకున్నారు. ఈవిషయము లన్నిటిని సులభముగ నెరింగించుటకు అవకాశ ముండవలెను. భారతీయులు తమ్ము తామే తెలిసికొనలేదు. కాన ప్రస్తుతము తన్ను తా నెరింగి యభివృద్ధి జెందుటయే కాక, యితరమానవకోటికి తనసందేశమును దెల్పుచు, వారల తనకడకు నిజవిజ్ఞానస్వీకారమున కాకర్షించి, యితరు లావిషయములు బాగుగ నెరుంగుట కవకాశము కల్పింపవలెను. ఇందుల కంతర్జాతీయవిశ్వవిద్యాలయ మవసరము. పశ్చిమభూమిని పాశ్చాత్యులు వారి విజ్ఞానమునంతను ఒక్కగ [illegible] వారి వి[illegible] నెరింగించి యభివృద్ధి[illegible]. అటులే పూర్వార్ధగోళమున కూడ [illegible] మానవకోటి నెరింగించినగాని [illegible] విజ్ఞానాభివృద్ధి కా[illegible]. ఇట్టిపని [illegible]



[illegible] పూర్వార్ధగోళదేశము లన్నియును, అందు ఆసియాయెక్కువగను, పాల్గొనవలయును. అరుబ్బ[illegible]యు, సెమైటు, చైనా, జపాను, మంగోలియా ప్రజలయొక్కయు ఐకమత్యము అత్యవసరము. ఇచ్చట నశించినప్పటికి భార

తదేశమునుండియే టిబెటు, చీనా, జపానుదేశములకు ప్రాకి, అచ్చటనే భారతసారస్వతవిజ్ఞానమతములుగూడ నివసించియున్నవి. అందుచే ఈవేర్వేరుజాతులు, దేశములు, విజ్ఞానములు కలిసినగాని పూర్తియైన ప్రాగ్దేశవిజ్ఞానము గానేరదు. కాన అట్టియవకాశ మీ విశ్వభారతియం దుండవలెను. అప్పుడు ప్రాక్పశ్చిమదేశములనుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇచ్చటకు ప్రాగ్దేశవిజ్ఞానము గ్రోలుటకువిచ్చేసి,వారలవిజ్ఞానసంపద మనకు తెలియజేయగలరు. అప్పుడు సోదరత్వమున కెక్కుడు అవకాశ మున్నది. కాని యింతవరకు భారతదేశమున, పశ్చిమదేశపుచర్య చూచినచో, విద్యయనునది శూన్యంబైనది; అనగా నిజమగు విద్వాంసు డనుటకు ఒక్కడు సర్వజ్ఞుడైన యాతడు లేకున్నాడు. అది గాక, యిప్పుడు చాల విజ్ఞాన వంతుల మనబడువారు చక్కని పెద్దపెద్ద భవనములలో, బాగుగ తెల్లనివెల్లచిలికినగదులలో, హద్దుమీరనిబుద్ధిబలము నుపయోగించి,తమతమవ్యవహారములకై సంకుచితవిద్యాపద్ధతులలో తయారై, యం.ఏ.,బి.ఏ. మొదలగు బిరుదములనుగాంచినంతనే విజ్ఞానవంతు లనుట, విద్యావంతు లనుట లజ్జాకరము. ఇట్టివారు చక్కగ రాజభక్తిపరాయణులై గుమాస్తాలుగను, ప్లీడరులుగను, పోలీసుఉద్యోగులుగను బాగుగ తయారగుచున్నారు. ఇయ్యది విద్య కానేరదు. అట్టివిద్య మన విద్యార్థుల బుఱ్ఱలలోని కెటులో యెక్కించుట ధర్మముగాదు. విద్యార్థికి స్వభావసిద్ధముగ నుండిన యూహాప్రపంచమును జంపి, బెదిరించి, భయపెట్టి,యెట్టులు సంగతులబోధనచేయవలయునో అట్టిపద్ధతులు తెలియక,ఆవిద్యార్థి మేధనుధ్వంసముచేయుట ధర్మముగాదు.ప్రస్తుతము మనము విజ్ఞానవంతులమనుటకుగాని, పండితవర్యులమనుటకుగాని ప్రయత్నములు జరుగకపోవుటయేకాక, యేవో తప్పనిసరిగ కొన్నిపరీక్షలయం దుత్తీర్ణులమగుటయు, అందునను ఆంగ్లభాష యందున్న వాటికి ప్రాముఖ్యము నిచ్చుచుండుటయు, సాధారణవర్తకవ్యాపారమువలె నైయున్నది. ఇట్టికట్టుబాటుల మన మతిక్రమింపవలయును. ఈవిధముగ విద్యనభ్యసించునప్పుడు ఉపాధ్యాయుని విద్యార్థి యొకవ్యాఘ్రమువలెను, ఉపాధ్యాయుడువిద్యార్థి నొక మేకపిల్లవలెనుజూచుచు, అవసరమైనప్పుడు నాల్గు మొత్తి, యాతని కేవో నాల్గు ముక్కలుచెప్పితి నని ఉపాధ్యాయుడు సంతసించునే కాని, ఆతని నాశనము చేయుచుంటినని మాత్రము తలంపడు.

విద్యార్థులకును ఉపాధ్యాయులకును మధ్య పరస్పరప్రేమానురాగములు లేనిదే, విద్యావిషయములబ్బక, ఆధ్యాత్మికాభివృద్ధి లేక, కాగితమే దేవుడనియు, పుస్తకమే తనకు పరమావధియనియునెంచి, విద్యార్థిప్రకృతి నే మరచిపోవును. కానఇట్టివిద్య యిహలోకమునకుగాని పరలోకమునకుగాని యెట్టియుపయోగము లేక, విద్యార్థిని జెరచి, స్వభావముచే నాతడు జ్ఞానమునొందు నవకాశమును నశింపజేసి, సంకుచితమార్గమున బడద్రోయును. ఇట్టివిధానమంతయు మారితీరవలయునని రవీంద్రుడు తలంచెను. కొందరాంగ్లభాషలోపండితులైనప్పటికి



బాలుర బహిరంగతరగతి, శాంతినికేతనము

కొన్నికొన్ని విషయములు బాగుగపఠించుట కా[illegible]ండిత్యము చాలదు. ఇదియే [illegible]ముగనున్నది. ఇట్టివానికి మన మెడమీయరాదు. పాశ్చాత్యదేశములనుండియే మనకు విజ్ఞానము లభించునని యెంచుట చాలఅసమంజ

సము. ఇయ్యది నిజముగ కాంతిమంతుడగు భాను డిచ్చట వెలుగొందుచుండ, నాతని గుర్తింపలేక, యెచ్చట నుండియో బాగుగ వెలుతురునిచ్చు సూర్యు డుదయించు నని యెంచి, అంధకారమున బడికొట్టుకొనుచున్నది. కాన ఇప్పుడైనను మనము జాగరూకులమై యుండవల యును. ప్రస్తుతవిద్యాలయములవలెగాక భారత విజ్ఞాన మునకును భాషలకును, గాన చిత్రకళలకును ముఖ్యముగ స్థానమొసంగి, యభివృద్ధిపరుపవలెను. అంతకునుముఖ్యముగు విషయ మింకొకటి గలదు. ఈవిద్యార్థిదశయందే స్వభా వసిద్ధముగ నభివృద్ధిచెందుటకును, విద్యగూడ నిర్బంధ మంత లేకుండగనే యభ్యసించుటకును, ఆధ్యాత్మికాభి వృద్ధిజెందుటకును తగినయవకాశమీయవలయును. విద్యా ర్థులు గ్రంథపఠనముకన్న ప్రకృతి సంపర్కమునచే నిపుణులు కాగలరు. అట్టియభివృద్ధికి వారలకు సంపూ ర్ణస్వాతంత్ర్యమొసంగి, మొక్కను పెంచునట్లే పెంచ వలయును. అందు బాలుడైయుండునప్పటినుండి యతి జాగరూకతతో పెంచుట మరింతయవసరము.

ఇవియే ముఖ్యముగ విద్యార్థులకు ఆవశ్యకముగ సమకూర్పదగినమార్పులు. ఈపైవిషయములమీద నాధా రపడియే యీవిద్యాలయము నెలకొల్పబడినది. ఇందు రవీంద్రుని యాదర్శములనుబట్టి నడుపబడుటచే యెల్లర కును మరింతస్వీకారయోగ్యము. ఈవిద్యాలయమునకం తకును విశ్వభారతియని పేరు. ఇందు శాంతినికేతనము, శ్రీనికేతనమని రెండు భాగములు. ఈరెండింటిలోను శాంతినికేతనమే ముఖ్యమైనది. శ్రీనికేతనము శాంతి నికేతనమున కొకమైలుదూరమునందు నిర్మింపబడి, చేతి పనులు మొదలగు వానియందు శ్రద్ధగలిగియున్నది. ప్రస్తుత మిచ్చట జీవితమెట్లు లుండునో, యెట్లువిద్యా విషయము లుండునో చూడవలయును.


ఆశ్రమజీవితము:—

ఈవిద్యాలయమున మున్ముందు జూడదగినది యిచ్చటి జీవితమే. అందునను పసిబాలుర జీవితము మరిం తయుత్సాహపూరితముగ నుండును. పదియేండ్లలోపు బాలు రందరు నిర్భీతిగ, బెంగయనునది లేక, తల్లితం డ్రుల విడిచి, యిచ్చట చదువుకొనుటకు దేశముయొక్క నానాభాగములనుండి వచ్చుచుందురు. ఇచ్చట బాలురం దరకు సంపూర్ణస్వాతంత్ర్యమే. ఈ బాలురందరు ఒక ఉపాధ్యాయుని యాజమాన్యముక్రింద నొకప్రత్యేక గృహమునందు నివసింతురు. ఇంకను వీరలుగాక మెట్రి క్యులేషనువరకు చదువుకొనువిద్యార్థులు గలరు. వీరలు కూడ ఒక్కొకయుపాధ్యాయుని యాధిపత్యముక్రింద ఒక్కొక్కకుటీరమందు నివసింతురు. అనంతరము కాలే జితరగతులలో చదువుకొను పెద్దవిద్యార్థులుగలరు వీరు సంపూర్ణస్వతంత్రులు. వీరందరుగాక బాలికలన్నితరగతుల లోను గలరు. వారలకు ప్రత్యేకగృహమున్నది. ఇచ్చట పాఠములుచెప్పుటకుప్రత్యేకముగపక్కనిభవనములుగాని గదులుగాని (Lecture Halls) లేవు. ఆశ్రమమందు ఒకవైపునుండి మరియొకవైపువరకు ఇరుప్రక్కల [illegible] బాటలు అతి మనోహరముగ గాన్పించును. ఇవి [illegible] బారులు దీరిన మామిడిచెట్లు [illegible] నిజ ముగ [illegible] వృక్షము ఒక [illegible] [illegible] చెప్పవలయును. [illegible] ఏడు గంటలు మొదలు పదకొండు గంట లవరకును మధ్యాహ్నము రెండు [illegible] వరకును ఒక్కొ క్కవృక్షముక్రింద చతురాసనములు పరచుకొని కూర్చుసియున్న



ఆదికుటీరము (విద్యాభవన విద్యార్థులవసతి), శాంతినికేతనము

తరగతులు కానుపించును. ఉపాధ్యాయులును, విద్యార్థులును వారివారిచతురాసనములు వెంట దీసికొని పోవుచుందురు. బాలురు, ఒకతరి ఉపాధ్యాయులరాక ఆలస్యమైనచో, చెట్టుకొమ్మపైకూర్చుని పఠించుటయు గలదు. ఇచ్చట నొకవిషయము జెప్పవలయును. విద్యార్థులు, విద్యార్థినులు గూడ నొకేతరగతియందు, విద్యార్థి కెట్టిహక్కులున్నవో అట్టిహక్కులనే విద్యార్థినిగూడ యనుభవించుచు, పఠించుచుండును. ఇట్టిది ఘోషాపద్ధతి మిక్కుటముగనున్న బెంగాలునందు జరుగుట చాలచక్కనిపని; కాని యిందువిద్యార్థినులు చాలవరకు సంఘ



శాంతినికేతనమందలి ఆంధ్రవిద్యార్థులు.


సంస్కర్తృలు, బ్రాహ్మసామాజికలనియే చెప్పవచ్చును. క్రమక్రమముగ ఇతరస్త్రీలు, తల్లితండ్రులుగూడ నిట్టి సంఘసంస్కరణకు పూనుకొని, స్త్రీవిద్యకు తోడ్పడవలెను. విద్యార్థులందరు వారివారిపనుల స్వయముగనే నెరవేర్చుకొనుచుందురు.

అన్నిటికన్న ముఖ్యమగువిషయ మేమన, ఇచ్చటికి దేశముయొక్క నానాభాగములనుండి విద్యార్థులు వచ్చి, సోదరభావమున మెలంగుచు, వారివారి భావములను, ఆయాప్రాంతముల ఆచారవ్యవహారములనుగూర్చి చర్చించుచు, అనేకవిషయములు పుస్తకములలో లేనివి బాగుగ తెలుసుకొందురు. ప్రాంతాభిమానము ఇందు బాగుగ ప్రకటితమగును. అదిగాక బాలురు ఇతరప్రాంతముల నుండి వచ్చినచో వారువచ్చిన వారముపదిదినములలో బాగుగ బెంగాలీకూడా మాటలాడగల్గుదురు. ఇందు మాతృభాషను మరచుటకు కూడ ఎక్కువ యవకాశమున్నది. ఇచ్చట మొత్తము విద్యార్థులందరికి ప్రత్యేకముగ అధికారులచే నడపబడు వసతిగృహ మొకటి ఉన్నప్పటికి, అచ్చటి భోజనము అందరకు రుచిగా నుండకపోవుటచే ఆయా ప్రాంతమునుండి వంటవారిని తెచ్చుకొని, ప్రత్యేకముగ వేర్వేరువసతిగృహములు పెట్టుకొందురు. ఇప్పుడు గుజరాతీలు, ఆంధ్ర తమిళ మలయాళీలు రెండు వేర్వేరు వసతిగృహముల జరుపుచున్నారు. చిన్నచిన్నబాలురు ఆడువారివసతిగృహమున భుజింతురు. అనంతరము విద్యాలయావరణయందే ఒకఆసుపత్రి యుండుటచే చాలఅనుకూలముగ నున్నది. ఏమాత్రపు నలతగ నుండినను త్వరలో అస్వస్థతబోయి మాన్పుకొందురు.

[సశేషము]







ఉపలాలనము

మునిమాణిక్యం నరసింహారావుగారు, బి. ఏ.

[సాహితీ సమితి]

కమలాయ తాక్షుండు కళ్యాణ మూర్తి
కోరి నిన్వరియించి కొంపోవ దలచి
ఆకాశనది దాటి అద్రులు దాటి
చెల్లి, నీ సన్నిధి చేరు కొన్నాడు.

నీవె జీవితమని నెరనమ్మినాడు
నిరతమ్ము ధ్యానించు నిన్నె దేవతగ
నీనామ జపమునే నిరతమ్ముచేయు.

విరహ హాలాహల విషము కంఠమున
బిగబట్టి నీమీది ప్రేమచే నతడు
బహుళ కష్టంబులు భరియించి నాడు!
విమల చరిత్రుని విఖ్యాత యశుని
ఏటికో నీవాశ్రయింప కున్నావు!
ఎవరని యెంతువో యేమి తలంతొ,
మహనీయు డాతడు మానధనుండు.
ఆశ్చర్య కరముగ నాతనినెట్లొ
పడవేసి కొంటివి పాదాలమీద!

ఎంతపాషాణమో హృదయంబునీది!
పుట్టినింటను గల్గు బుద్ధిపోదాయె
విషము నీతోబుట్టువేకాదె లక్ష్మి!

మంజులరోచిస్సు మధురరూపంబు
ఉండబో వెల్లప్పు డుండ బోవమ్మ
కోమలోజ్జ్వలమైన కుసుమ రాజంబు
మండు టెండలలోన మాడి పోకున్న?

నీకొఱకాతండు నిరతంబు హృదయ
భేదకంబుగ చేయు రోదనం బకట!

ఆలసించితివేని ఆతండు చెల్లి,
శరణంబు చొచ్చును మరణగృహంబు!

విమల సిద్ధాన్నంబు విరజిమ్మ బోకు
జీవితామృతమును చిమ్మబోకమ్మ,
కాలయాపన యేల? కాఠిన్యముడిగి
కమలనేత్రునకింక కబురంపుమమ్మ,
రమణీయ మూర్తి నిన్ [illegible]గా నెంచ
కాఠిన్య మేటికి [illegible]
దైవతంబుగ [illegible] తలచినా డతడు
సామా[illegible] చరియింపలేదు
చల్లని [illegible] సామ్రా[illegible]
ప్రయ[illegible]





మహమ్మదు నీతివాక్యములు

శ్రీమతి గుడిసేవ నాగమణిదేవి గారు

ఎవనిహృదయమున దయయుండదో వానిపై ఈశ్వరుడు దయవహింపడు. ప్రాణులెల్లరు భగవంతుని పరివారమై యున్నారు. ఏమానవుడు మానవకోటి కంతకును సుఖము గూర్చుటకై ఎక్కువకృషి చేయునో వాడే భగవంతునికి ప్రియతముడైన సేవకుడును, శ్రేష్ఠమైన భక్తుడును అయియుండును.

ఎవడు జ్ఞానదీపమును ప్రజ్వలింపజేయునో వానికి మృత్యువు లేదు.

ముసల్మానుల దృష్టిలో జ్ఞానవాంఛభగవత్ప్రేరణ, జ్ఞానభిక్ష ఈశ్వరుని ఆదేశమునై యున్నవి.

ఏమానవుడు జ్ఞానమార్గమవలంబించునో వానికి ఈశ్వరుడే స్వర్గమార్గమునుజూపించును.

జ్ఞానుల నోటినుండి వెలువడిన మాట శహీదుల (మతమునకై ప్రాణమిచ్చినవారి) రక్తముకన్న పవిత్రమగు వస్తువు.

ఎవడు జ్ఞానోపార్జనముకొరకు ఇంటినుండి బయటకు వెడలునో వాడు స్వర్గమునకుబోవు బాటసారి యని యెఱుంగవలయును.

స్త్రీలుగాని, పురుషులుగాని ముసల్మానులెల్లరకు విద్యానర్చచేయుటముఖ్యకర్తవ్యమై యున్నది.

అన్నివిధముల విద్య నార్జింపవలెను. విద్యమూలముననే న్యాయాన్యాయముల విచక్షణ యేర్పడును. అదియే స్వర్గమార్గమును సుగమము చేయుచున్నది. విద్యయే నిర్జన ప్రదేశమందును, మరుభూములందును మిత్రుని వలె నుపకరించుచున్నది. విద్య సుఖమునకు మూలమును, దుఃఖమున కౌషధము నై యున్నది. విద్య బంధుసమాజమున అలంకారముగను,శత్రువ్యూహమున కవచముగనునుండును.

జ్ఞానోపార్జనము చేసినవానికి ఎల్లెడలను కల్యాణమగును. ఎల్లరు వానిని గౌరవింతురు. జ్ఞాని దరిద్రుడైనను ఈ లోకమున రాజాధిరాజుల సాంగత్య లాభమును, పరలోకమున అనంతమగు ఆనందమును పొందును.

ఉపాసన విశ్వాసము గలవారికి లాభకారియై యున్నది.



ఏకాంతమున భగవంతుని [illegible]రణ చేయుము. [illegible] లభించును. మఱియు [illegible] మనశ్శాంతి కలుగును.

ఎట్టి ఉపా[illegible] సార్థకము కాదో అట్టి ఉపాసన నీశ్వరుడు పరిగ్రహింపడు.

ఏమానవుడు ఉపాసనతో తన దుష్ప్రవర్తనమును తొలగించుకొనడో వాడు చేతిలో

కాగడాయున్నను మార్గము మరచిపోవును. ఇట్టి ఉపాసనచే ఎవరికిని పుణ్యవృద్ధి కాజాలదు. ప్రతిదినము ఈశ్వరునకును, వాని పతితాత్మకును మధ్యవ్యవధాన మేర్పడును.

శ్రేష్ఠదానమే ఉన్నత హృదయమునకు నిదర్శనమై యున్నది. దానివలన హృదయము ఉత్సాహితమగును. దుఃఖితమైన హృదయమునకు దానివలన అమృతవర్షమున బలె కల్యాణమగును.

ఎవడు కష్టార్జితముచే జీవించుచు బీదలను త్రిప్పివేయక దానముచేయునో అట్టివాని దానమే శ్రేష్ఠమైనదానము.

కోపమును జూపుటకు అవకాశమున్నను ఎవడు దానిని అణచుకొనునో భగవంతుడు వానికి పారితోషిక మిచ్చును.

మనుష్యుని సులభముగ క్రిందపడవేసినవాడు బలవంతుడు కాడు. ఎవడు కోపమును అణచుకొనునో వాడే నిజమైన బలవంతుడు.

ఈశ్వరస్మరణచేయుచు నెవడు కోపమును అణచుకొనునో వానితో సమానుడగు భాగ్యవంతు డెవడును లేడు.

ఒకవేశ్య బావిదగ్గరనుండి ఎచ్చటకో వెళ్లుచు దప్పికచే బాధపడు నొక కుక్కను చూచెను. దప్పిక అధికముగా నుండినట్లు కుక్క తెలియజేసెను. వేశ్యయొద్ద నీరునింపుటకు ఏపాత్రయు లేకుండెను. కాబట్టి ఆమె తనపైబట్టను నీటివరకు పోనిచ్చి ముంచి కుక్కకు దప్పిక తీర్చెను. ఈపనిచే ఆమె జీవితమందలి కళంకమంతయు తొలగిపోయెను.

ఇతరులకు కష్టము నిచ్చుటకొరకు ఎవరు పరుల సాహాయ్యము కోరుదురో వారితో మనకు పనిలేదు. తనజాతి అన్యాయ యుద్ధము చేయుటనుజూచి ఎవరు తనజాతిపక్షముననే చేరుదురో వారితోడను మనకు పనిలేదు. అధర్మయుద్ధమున ప్రాణమర్పించినవారిని మహమ్మదు తనపక్షమున చేర్చుకొనడు.

మీరు మాకు లేనిపోని గౌరవము నీయవద్దు. మేము భగవంతుని సేవకులము. మమ్ములను భగవంతుని సేవకుల మనియు దూతల మనియునే పిలువుడు.

తర్జనీమధ్యమాంగుళులయందు ఏప్రకారము వ్యత్యాసము లేదో స్వర్గరాజ్యమందు ఆవిధముగనే మలినవస్త్రధారిణు లగు విధవలకును, సన్మానితులగు వ్యక్తులకును భేదము లేదు. ఒకనాడు పరమసుందరులుగ నుండిన వారు విధవలెట్లైరి? వారే తుదకు విధవలయి తమసుఖము, స్వాతంత్ర్యము, సౌందర్యమును తుచ్ఛముగానెంచి కేవలము సంతానపాలనమునకై పరిశ్రమచేసి తమదేహమును త్యాగము చేసిరి.



ఐశ్వర్యభా[illegible]ను బుజ[illegible]యు వాడు దు[illegible] స్వర్గసోపానము[illegible] పడినచో మరల లేచుట దుస్తరము.

బిచ్చమెత్తుకొ[illegible] ఇంటి[illegible] తిరుగుచుం[illegible] ఎక్కువ కాలము పట్టదు.

మర్యాదకు [illegible]ములు: మొదటిది: అద్వితీయుడగు పరమేశ్వరుని అస్తిత్వము

ను స్వీకరించి వానికి ఎట్టికష్టము కలిగించకుండుట. రెండవది: ఇతరులదౌర్బల్యమును జూచి వారిని అధార్మికులని నిందింపకుండుట. మూడవది: ఇతరుల దుష్కార్యములబట్టి వారిని సంఘమునుండి బహిష్కరింపకుండుట.

వ్యభిచారియు, మద్యపాయియు, స్వార్థపరుడును, దాసుడును, విశ్వాసఘాతకుడును నగువాడు ఎప్పుడును ఆస్తికుడు కాజాలడు.

బ్రహ్మపరాయణుడును, పరలోకవిశ్వాసియు నగువాడు మంచిమంచి విషయములపై నాలోచన చేయుచుండవలయును. అది చేతకానిచో మౌనముగనుండుట మంచిది.

ఆత్మజయమునకై యుద్ధమొనర్చుటకు సిద్ధపడువాడే ప్రపంచములో నుత్తముడగు వీరుడు.

సంవత్సరమంతయు నామకీర్తనము చేయుటకంటె ఒకజాము ధ్యానములో మగ్నముగా నుండుట శ్రేయస్కరము.

భూతదయ గలవానిపై ఈశ్వరు డెప్పుడును ప్రసన్నుడైయుండును. మంచివారిపై గాని, చెడ్డవారిపై గాని దయచూపుటలో లుబ్ధత్వము పనికిరాదు. దుర్జనునిపై గూడ మంచిగ ప్రవర్తించుటయే మానవునికి ముఖ్యమగు తరణోపాయము.

ఏయింటియందు అనాథశిశువు ఆశ్రయము నొందునో అదే శ్రేష్ఠమైన ముసల్మానుని ఇల్లు. అనాథల నాదరింపని గృహము ముసల్మానులదే అయ్యును అది మతాంతరులయు, నాస్తికులయు గృహముకంటె నీచమైనది.

సదాచారము మహాపురుషులకు పిత్రార్జితమగు సొత్తు. పుత్రునికి సదాచారమును నేర్పిన తండ్రియే తనకొడుకునకు మంచి సంపత్తి నప్పగించి పోయినవాడుగ నెన్నబడును.

నిరాటంకముగ స్వర్గమునకు వెళ్లగోరువాడు తన తల్లిదండ్రులను సంతోషపెట్ట వలయును.

తమకు అపకారముచేసినను తల్లిదండ్రులకు సేవచేయుట సంతానమునకు పరమ ధర్మము.


తండ్రిసంతోషించినచో భగవంతుడును సంతోషించును. తండ్రిసంతోషింపనిచో సమిధలచే అగ్నివలె భగవంతుని రోషము మండిపోవును.

మనుష్యుడు చనిపోయిన పిమ్మట వాని దోషములను ఉగ్గడింపరాదు.

నేను పరమజ్యోతిని దర్శించితిని. ఆజ్యోతియందే నా నివాసము.

[హిందీనుండి అనువాదము.]







స్మృతినైరాశ్యము

సూరి గుచ్చి కృష్ణమూర్తి గారు


వ్యాసకర్త

నాఁటి సాయాహ్నసమయమునం దదేమొ
యేమితోఁచక యుద్విగ్నహృదయుఁడనయి
వెనుకసంగతు లన్నియు మనసులోన
సంస్మరించుచు నాశ్చర్యచకితుఁడనయి
యరుగుచుంటిని దారి నేసరయకుండ
నవ్వుకొంటిని నాదుజన్మకును నేనె
విస్మయము నందినాను నావిషయములకె
ఏడ్చితిని గొంతునెత్తి నాకృత్యములకె
ఔనటంచును దలయూఁచినాను నేనె
ఏపదముపట్టి చేరితి నీవిశాల
రమ్యనిశ్శబ్దశాద్వలరాజభూమి
కనుచు నద్భుతమందుచు నాత్మయందె
తెలివినందితి నొక్కింత తడవు కపుడు
మఱఁగిపోలేదు భానుబింబమ్ము నింక
సాంధ్యరోచిస్సులైనను జాఱలేదు
ప్రకృతిసహజరూపమ్మును వదలివైచి
శాంతిఁ దాల్చిన దీప్రదేశ మ్మటంచు.

తలఁచి నిర్మక్షికమును శాద్వలపరీత
ధరణిమీఁదను నాదువస్త్రమ్ముఁబఱచి
మేనువాల్చితిఁ జదువ నేమియును లేమి
వెలవెలంబాఱు తెల్లమబ్బులను జూచి
యేడకివి మందగతితోడ నేఁగుచున్న
వో యెఱుంగఁగలరె యిల నొక్కరైన
మొన్న మాయింటిలోని యాఁబోతు మిగుల
మదముచేఁ దనపాలకు మాటవినక
యిష్టముగ గంతులెన్నియో యేసి యేసి
తుదకు నాప్రక్క సూతిలో బెదరిపడియె
అని స్మరించుచుఁ గన్నుల నట్టెమూసి
నానో లేదో కన్పడె నొకనవ్యమూర్తి
శాంతమూర్తి మందస్మితశాలి యెదుట,
దక్షిణకరమ్ము మామకపక్షమందు
నునిచి గంభీరవాక్యములను [illegible],
యువక నైరాశ్యసాధాలనూరకే సృ
జించి, [illegible],
ప్రకృతి విషము జీవనము నిష్ఫలము సుమ్ము!







శ్రీమతి రుక్మాబాయి గారు

శ్రీమతి రుక్మాబాయి మదనపల్లె చెంత నున్న గంగనాయకను హళ్లియం దొక నియోగి బ్రాహ్మణ కుటుంబమున జనించినది. నాలవ ఫారమువరకు ఆంగ్లవిద్య నభ్యసించినది. జననము మొదలు మంచి ఆరోగ్యమును, దేహదార్ఢ్యమును గలిగి యుండి యనుదినమును శరీరసాధన చేయుచు బలమును సంపాదించుకొనినది. ఈమె కిపుడు ౨౨ ఏండ్లు వయస్సు. పది యేండ్లకు పూర్వ మొక సర్కసు కంపెనీలో చేరి వ్యాయామ ప్రదర్శనములను గావింప నీమె మొదలిడినది. తరువాత ఛత్రి సర్కసు, పరశురామ రావు సర్కసు కంపెనీలలో కొంతకొంత కాలముండి యిపుడు జాక్ కార్సను సర్కసులో వ్యాయామప్రదర్శనములు గావించుచున్నట. మొన్న ఫిబ్రవరిలో చెన్నపురమున ఫోర్డు మోటారుకారును ఆపి తన యద్భుత శరీరబలమును ప్రకటించి ఆంధ్ర లోకమునకు వన్నె దెచ్చినది. ఈమె యిట్లు చేయుట కిదియే ప్రారంభము.



ఈమె అవివాహిత; మితభాషిణి; సామాన్యస్త్రీవలె గాన్పించును. ఈమె నింటికడ చూచినపు డీమె యిట్టి యసాధారణ బలము కలదని తెలియరాదు. ఇంటి పనులన్నియు నీమె తానే చేసికొనుచుండును. ఈమె యిప్పుడు ననుదినము, శరీర సాధనమును, ప్రాణాయామమును జేయుచుండును. తన కిట్టి యసాధారణ బలము లభించుటకు ప్రాణాయామమే ముఖ్యమని యీమె విశ్వాసము.

ఇదివర కాంధ్రులలో ప్రొఫెసరు కోడి రామమూర్తిగారు మాత్రమే యిట్టి సామర్థ్యమును గలిగి కీర్తి చెందియున్నారు. ఇపుడు రుక్మాబాయియు నట్టి కీర్తికి స్థానమయ్యెను. స్త్రీలలోగూడ నిట్టివారు బయలుదేరుట యాంధ్రదేశాభ్యుదయ సూచకముగదా!



కలగూరగంప

1. ఎచ్చరిక

[౧౯౨౭ వ సంవత్సరము ఫిబ్రవరి నెల మాడర్న్ రివ్యూ పత్రికయందు ఆపత్రికసంపాదకుడు వ్రాసిన యైదవ లేఖనుండి.]

* * *

యూరపుఖండమున నేను సంచారముచేసిన ప్రతిదేశమునను, పట్టణమునను, అచ్చటివారుజను లనేకులు వీరు బహిరంగప్రదేశములను, భవనములను పరిశుభ్రముగనుంచుటకుమిగుల శ్రద్ధనుదీసికొందురు. మనదేశమున దేహము పరిశుభ్రముగ నుండుటకొఱకు పలుమారు నీటమునుగుచుందుము కాని వారివలె మనచుట్టుపట్టులను సయితము శుభ్రముగ నుంచుకొన జాలకున్నాము.

* * *

౧౮౫౦ వ సంవత్సరమున లండను నగరమున నున్న బ్రిటీషు మ్యూజియము లైబ్రరి యూరపుఖండము నందలి యితరముల లైబ్రరీలలో గొప్పదిగా నుండినది. ఇపుడు దీనికన్న ప్యారిసు నగరమునందలి నేషనల్ లైబ్రరి పెద్దదిగానున్నది. బ్రిటీషుమ్యూజియము లైబ్రరియందున్న విదేశగ్రంథములు ప్రపంచమున మరి యే లైబ్రరియందును లేవు. ౧౯౨౩ వ సంవత్సరమున నిందు నలువదిలక్షల గ్రంథములుండినవి. ఇపుడింకను ఎక్కువగ నున్నవి. ౧౯౦౦ వ సంవత్సరము మొదలు ప్రతి సంవత్సరమును పత్రికలు ౩౫౦,౦౦౦, గాక అన్ని వైపులనుండి వచ్చు గ్రంథములు సరాసరి ముప్పదివేలు లైబ్రరియందుచేరుచున్నవి. మఱియొక లెక్కనుబట్టి ౫౦,౦౦౦ చేరుచున్నట్లు తెలియవచ్చుచున్నది. లైబ్రరియందలి పుస్తకములున్న బీరువాల వెడలుపును గొలిచి మొత్తము చేసిన నేబది మైళ్ళ పొడవగును.

* * *

లైబ్రరి కేటలాగు నూఱుసంపుటములు. ఇరువదివేల సంపుటములు—నిఘంటువులు, విజ్ఞానసర్వస్వము మొదలయిన కోశములు—పాఠకులు స్వేచ్ఛగ నుపయోగించుకొనుటకుచుట్టును బీరువాలయందు గలవు. సరాసరి ప్రతిదినము ౮౦౦ పాఠకులు వచ్చి చదువుకొనుచుందురు.

పఠనమందిరములోనికి పోవుటకు నాయొద్ద టిక్కట్టు లేకుండెను. కావున లోపలికి పోవక ద్వారముకడనే యుంటిని. వాకిటికావలివారిలో నొకడు నాకులోపల ఒకచోటనుండియింకొకచోటికిజరిపి తీసికొనిపోవుట కనుకూలముగ నుండునట్లు చేసియుంచిన బీరువాల నమర్చిన పద్ధతిని జూపించెను. అతనికందులకై కొంతలంచమును నీయవలసివచ్చెను. యూరపుఖండము గ్రేటుబిటనుతో గలిసి క్రైస్తవ ప్రపంచమున ముఖ్యభాగమగు నట్లే లంచముల ప్రపంచమునను ముఖ్యభాగమని చెప్పుట ఉచితముగ నుండును. ఏలయన ప్రతిచోటను లంచముల నొసగుట విధిగనుండెను.

* * *

బ్రిటిషుమ్యూజియములో భారతీయ ప్రాచీనశిల్పసంగ్రహముచాలతక్కువగ నున్నది. ఇదియు మన యదృష్టమే యనవలెను. మన దేశముయొక్క చారిత్రము మొదలయిన విషయములను [illegible] తెలిసికొనుటకు గూడ విదేశముల [illegible] నావశ్యకత య[illegible] నంత మేలుకదా! అం[illegible] చో మేడమెట్లగోడపై అ[illegible]వతీ స్తూపశిల్ప [illegible] యుండెను. దానిక్రింద [illegible] నొక ఇండియా మంత్రి[illegible] దార్యముతో నొసగినట్లు వ్రాసియున్న [illegible] గాంచినప్పుడే నాకు 'పారుగిత్తు [illegible] అన్న [illegible] మెత జ్ఞాపకమునకు వచ్చినది. బలముకలవానిదే కదా అధికారము!

ఈమ్యూజియము, ఇట్టి యితర మ్యూజియములు ప్రేక్షకులకు మానవనాగరకతయొక్క గొప్పదనమును,

మార్పును, ప్రాచీనతను గూర్చి తెలుపుచు, వారికి గల సంకుచితమైన జాతీయదురభిమానమును పోగొట్టవలసినవి. కాని ఈమ్యూజియము బ్రిటిషువారిని అహంకారదూరులుగను, విశాలహృదయము గలవారుగను చేయుటకేమాత్రము తోడ్పడినదో తెలియకున్నది. మఱియు నిక్కడగల విస్తారవస్తుసంగ్రహ మంతయు కొంతవఱకు దోపిడిని, కొల్లను చాటుచున్నదని వారు గ్రహింపగలిగిరా యనువిషయమును దెలియకున్నది. సంగ్రహమెట్లు కావించినను బ్రిటిషువారియొక్క బుద్ధివికాసమునకేకాక నైతికవికాసమునకు నివి తోడ్పడుగాక!

దీని వలన మనము దెలిసికొనవలసిన విషయములు పెక్కులు గలవు. భారతదేశమునకు సంబంధించిన ప్రాచీనవిషయములను దెలిసికొనుటకు మనము తగినంత శ్రద్ధను గైకొనకున్నాము. ఐరోపియనులు ప్రపంచమంతటికిని సంబంధించిన విషయములను దెలిసికొనుటకై ఆతురపడుచుందురు. వారిలో ననేకులు తమ జాతీయవిజ్ఞానము, నాగరకత, చరిత్ర మొదలయినవానినే కాక విదేశీయులకు సంబంధించిన యెల్లవిషయములను బాగుగా దెలిసికొనివానికి గొప్ప ప్రామాణికులుగ నున్నారు. కాని భారతీయులలో భారతదేశమును గూర్చిన విషయములకైన ప్రామాణికులుగ గైకొనదగినవారు మనలో నెందరున్నారు? ఇట్టిస్థితిలో విదేశమునకు సంబంధించిన ఏయొక్కవిషయమునకైన ప్రామాణికులుగ గైకొనదగినవారు మనలో నొక్కరైన నుండుటెట్లు పొసగును?

* * *

నేను ఇండియా కార్యాలయమును (India Office) చూచితిని. భారతదేశమును బ్రిటిషువారు కేవలము స్వలాభము కొఱకే పరిపాలించుచున్నను, ఈకార్యాలయనిర్మాణమున కయిన వ్యయమునంతను భారతదేశమే యిచ్చుకొన్నది. కార్యాలయోద్యోగుల వేతనములు, మొదలగు వానికగు వ్యయము నొసంగుచు దాని నిప్పుడును పోషించుచున్నది. కావున నిట్టి కార్యాలయవర్ణనమున నాకు ఉత్సాహము గాని, ఆనందముగాని, కలుగ లేదు.

2. భారతదేశమునందలి ఆదిమ(కొండ)జాతులు

[౧౯౨౭ వ సంవత్సరపు ఫిబ్రవరి 'మాడరన్ రివ్యూ' పత్రికలో శ్రీ ఏ. వి. ఠాకరు అనువారు వ్రాసినవ్యాసమునుండి]

౧౯౨౧ వ సంవత్సరపు జనాభాలెక్కల ననుసరించి భారతదేశమున భిన్నభిన్నప్రాంతములగల ఆదిమ (కొండ) జాతులసంఖ్యలు.

గోండులు	౨౯,౦౨,౫౯౨
సంతాలు	౨౨,౬౫,౨౮౨
భిల్లులు	౧౭,౯౫,౮౦౮
కురుంబులు	౮,౫౫,౨౭౯
ఓరోనులు	౭,౬౫,౬౮౦
బంజరులు	౬,౫౧,౯౨౭
కాండులు	౬,౧౬,౮౨౪
ముండాలు	౫,౯౩,౮౩౯
సవరలు	౪,౭౫,౮౬౮
'హో'లు	౪,౪౦,౧౭౪
నాగులు	౨,౨౦,౬౧౯
కచారీలు	౨,౦౭,౨౬౬

వీరిసంఖ్య ౧౬౦ లక్షలు. భారతదేశపు జనసంఖ్యలో వీరు ఇరువదవవంతు ఉన్నారు. వీరు అడవులయందును, కొండలయందును, కోనలయందును, నాగరక ప్రపంచముతో సంబంధము లేక యేకాంతముగ నివాసము చేయుచుందురు. చెట్లను,గట్లను, నదులను మూఢభక్తితో పూజించుచుందురు. వీనియందొక అమానుష్యమగు శక్తిగలదనియు, అది తమకు రోగములను, నాశమును గలిగించుననియు వీరి విశ్వాసము. వీరు మిగుల పిరికివారు; సామాన్యముగా పిరికివారు; వీరికి ఇతర మనుష్యులను చూచిన భయము కలుగును. వీరికి వ్యవసాయము, పరిశ్రమ, వర్తకవ్యాపారములు మొదలయినవి తెలియవు. కావున వీరికి జీవితముగడుపుట కష్టము. ఆహారము దొరకనిచో పొట్టకూటికొఱకై కోర్వలేక దొంగతనము, దోపిడి మొదలయిన నేరములు చేయుచుందురు. ఇందువలన వీరికి 'దొంగజాతులు' (Criminal tribes) అని పేరు పెట్టి ప్రభుత్వమువారు వీరినిర్బంధమునకై యొకప్రత్యేకశాసనమును చేసినారు.



అడవులలో తమంత నుత్పత్తియగువస్తువులనుసైతము వీరు పయోగించుకొనగూడదను నిబంధనలుగలవు. ఈనిబంధనలను గోరంత మీఱినను వీరుకొండంత దండనమునకు పాలగుచున్నారు. కొన్నిచోట్ల రైతులు ధాన్యము, రొక్కము అప్పుఇచ్చి, తక్కువకూలికి వీరిచే వ్యవసాయ పుపనులు చేయించుకొనుచున్నారు. ధనవంతులు వీరికి సొమ్ము నప్పుఇచ్చి ఎక్కువవడ్డిని పుచ్చుకొనుచున్నారు. మఱికొందఱు కల్లుసారాయిని వీరికి విక్రయించి యల్పావశిష్టమగు ద్రవ్యమును దోచుకొనుచున్నారు. ఇదియంతయు వీరిహీనదశకు గారణమగుచున్నది.

క్రైస్తవమత ప్రచారకులుకొందఱు వీరిని తమ మతములోనికి జేర్చుకొనుచున్నారు. అస్సాములోనిఖాసీలు, లూషాయీలు అను రెండుజాతులవారు పూర్తిగా క్రైస్తవుల యిపోయినారు. వారి పాలసువర్యైన నిపుడు కానరాదు. ఇట్టివారు విద్యావంతులై అనేకవిధముల నితరులగు కొండజాతులవారికన్న మంచి స్థితియందున్నారు. కాని ఉత్తమములగు భిన్నభిన్న జాతులకు, మతములకు స్థానమయినభారతభూమియందీయాదిమజాతులు విదేశీయమతప్రచారకుల మృగయావ్యాపారమునకు లక్ష్యమయి నానాటికి క్షీణించిపోవుచుండుట మిగులవిచారకరము.

*   *   *

రాష్ట్రీయశాసనసభలు వీరిమంచి సెబ్బరలనుగుఱించి విచారించిచేయుప్రయత్నము అత్యల్పము. బర్మా-ఒరిస్సాశాసనసభయందుమాత్రము ఇరువురుప్రతినిధులకు స్థానముకలదు. (౧౬౦ లక్షలు జనసంఖ్యగల యీజాతులకుభారతదేశమునకంతటికి నీయొక్కశాసనసభయందుమాత్రమే ఇద్దఱుప్రతినిధులున్నంత నేమిలాభముగలుగును?)

వారుమనసోదరులు; మనభారతమాత తొలుచూలుబిడ్డలు; ఆధునికనవనాగరకతాప్రపంచముచే పీడితులైనవారు. మనమువారిస్థితిగతులను ఆరసి వారినభివృద్ధిలోనికి దెచ్చుటకు పాటుపడవలసినభారము మనపై గలదు.

ఈపనికయి అఖిలభారతసంఘమొకటి ఏర్పడవలయును; కొండజాతులవారి యభివృద్ధి నాకాంక్షించువారా సంఘమున సభ్యులుగ నుండవలెను. ౧౬౦ లక్షలు జనసంఖ్యగల యీజాతులు ఇతరభారతీయులతో సమానమగు స్థితినిపొందునట్లు లాసభ్యులు తగినప్రయత్నములను చేయవలెను.

జనసంఖ్య ఎంతయధికముగగల దేశమైనను ౧౬౦ లక్షలపరిమితిగలిగి తనయందు నివసించుచున్న జనులయభివృద్ధిపట్ల నిర్లక్ష్యభావమును వహించియుండుట యెంతయు ననుచితము. భారతదేశమున నన్నిప్రాంతములనుగల యెల్లజాతులసంపూర్ణతయే భవిష్యద్భారత ప్రజాప్రభుత్వమునకు నిక్కమైన గట్టిపునాది.

3. భారతదేశము-చీనాదేశము

[ఫిబ్రవరి 'మాడర్న్ రివ్యూ' సంపాదకీయ వ్యాఖ్యానమునుండి]

"భారత, చీనాదేశములు రెండును నానాజాతిసమితియందు సభ్యత్వమును బడసియున్నవి. ఈరెండుదేశములకును బరస్పరము పోరాటములు లేవు. ఈరెండుదేశములకు ఆదినుండి ఐహికాధ్యాత్మిక విషయములయందు ఎడతెగని సంబంధముగలదని రవీంద్రుని 'చీనాదేశయాత్ర' తెలుపుచున్నది. మఱియు చీనాదేశముకావించుచున్న స్వాతంత్ర్యప్రయత్నములపట్ల భారతదేశము సానుభూతిగలిగియున్నది. ఐనప్పటికిని చీనాదేశముపై సేనలను బంపుట భారతదేశమునకుతప్పని సరియైనది.

స్వార్థపరమగు విదేశప్రభుత్వమునాజ్ఞకుబద్ధురాలై భారతదేశమాతను చీనాపై కత్తికట్టుటకు తనపుత్రులనుబంపవలసివచ్చుటకన్న నెక్కువ విచారకమయినవిషయము వేఱొండులేదు. భారతదేశము[illegible] సేనలనుబంపువిషయమును ప[illegible] శాసనసభల[illegible]చిన యుపపాదన[illegible] ప్రభుత్వము త్రోసి[illegible]నది. ఇట్లు ప్ర[illegible]తినిధులకు[illegible] నొక్కుటయే[illegible] యమున ప్రజలకుగల య[illegible] విశదముచేయుచున్నది. ఇ[illegible]కే ప్ర[illegible]సించుచ[illegible]కసభలు [illegible] కాని విదేశప్రభుత్వము[illegible]ని లెక్కగొనదు. ఈ[illegible] భారతీయుల యనుమతి[illegible]దేశ[illegible] బరిపాలించుట లేదని ప్రపంచమునకు [illegible]న్నది. ప్రభుత్వ నియమములనుగాని, ఇతరములగు చట్టములనుగాని అనుస



రించి యిట్టివిషయములయందు ప్రజాప్రతినిధులతో నాలోచించుట ప్రభుత్వమున కవశ్యము కాకపోవచ్చును కాని భారతీయులనుతమనైతికధర్మమునకు, మనఃప్రవృత్తికి విరుద్ధముగ ప్రవర్తించుట కెంతమాత్రమును బద్ధులను జేయజాలదు.

భారతశాసనసభయందు ప్రసంగించుచు రాజప్రతినిధిగారు "(చీనాదేశమున) ఒడంబడిక రేవుపట్టణముల యందు బ్రిటిషువారివలెనే పలువురు భారతీయులుగల వర్తకసంఘముయొక్క ధనప్రాణములపై నిటీవలదాడివెడలబడె" నని చెప్పిరి. చీనారేవుపట్టణములందును భారతీయులుకూడ ననేకులున్నారనియు, వారికిని, వారియాస్తికిని ముప్పువాటిల్లినదనియు, ఆముప్పును దప్పింపనచటకు సేనలుపోవుచున్నవనియుకదా దీనిభావము! దక్షిణాఫ్రికాయందు బోయరులు భారతీయులను బాధించుచుండ వారిని రక్షించుటకయియే బ్రిటిషువారు బోయరు యుద్ధమును జేసిరికాబోలును! మొన్నటి అయిరోపామహాసంగ్రామానంతరము జర్మను తూర్పుఆఫ్రికాదేశమునుభారతీయులుసంపాదించిరని వారికి బ్రిటిషు పరిపాలనము ననుగ్రహించిమన్నించు టావశ్యకముగదలచి బ్రిటను ఆదేశమును తనపాలుచేసికొని నదికాబోలును! పదపడి దక్షిణాఫ్రికా, కెనియాలలో భారతీయులు పడిన పాట్లు అందరును నెరిగినవియే.

రాజప్రతినిధిగారు భారత శాసనసభయందు చీనాదేశపు ఒడంబడిక రేవుపట్టణములందున్న భారతీయులసంఖ్యనుగాని, వారికిని, వారియాస్తికిని నిక్కముగ గలిగిన ముప్పునుగాని, విదేశముల నివసించుచున్న భారతీయుల రక్షణార్థము ప్రత్యేకముగ నెన్నడైన సేనలను పంపినట్లు బ్రిటిషు చరిత్రమున గలదనికాని చెప్పకపోవుట ముఖ్యముగ గమనింపవలసినవిషయము. రాజప్రతినిధిగారిక్కడ నేమిచెప్పినను ఇంగ్లండున మాత్రము దీని సత్యము వెల్లడియైనది.

టివ్టనులో సొలిసిటర్ జనరలు కావించిన ప్రసంగమున "షాంఘైకు పోవుచున్న సైన్యము అచ్చోటు విడిచివచ్చుటకు వీలులేనిస్థితియందున్న పదునాఱువేల బ్రిటిషు స్త్రీలను, శిశువులను చేతనయినంతవరకును కాపాడుటకై పోవుచున్న" దనిరి.

మఱియు డివానుపటాలములలో నుండి చీనాకు పోవుచున్న యొక పటాలము నెదుర ఫిలిప్ చెట్వుడ్ అను సేనాధిపతి కావించిన యుపన్యాసమున "మీరు పోవునది విలాసార్థముకాదు. ప్రస్తుతమక్కడ యుద్ధముజరుగు పరిస్థితిలేదు. మనము నివారింపగలిగినచో ముందును జరుగదు. ఒడంబడికవలన మనకు లభించినసొత్తులను, అచ్చటనున్న బ్రిటిషువారిని, కాపాడుటకు పోవుచున్నారు. * * *" అనిచెప్పిరి.

* * *

దాస్యబద్ధమైనదగుటచే భారతదేశము మిత్రదేశమగు చీనాతో బోరుటకు సేనలను బంపవలసి వచ్చినది."

భారతదేశము ఇట్టిదాస్యము తొలగి, స్వాతంత్ర్యమునుబడసి ప్రాచీనౌన్నత్యముతో వెలయుటెన్నటికో!

4. భారతదేశము- మోటారుకారులు


'[ఇండియన్ అండ్ ఈస్టర్న్ మోటార్సు' (Indian and Eastern motors) అను పత్రికనుండి.]

"౧౯౨౪, ౧౯౨౫, ౧౯౨౬ సంవత్సరముల యందు ఏప్రిల్ ౧ వ తేదిమొదలు అక్టోబరు ౩౧ వ తేదివఱకు ఏడునెలలకాలమున క్రమముగ ౧, ౨౧, ౧౦౮౫౫—౧, ౩౦, ౧౯, ౮౮౦—౧,౫౭, ౩౬, ౪౯౫ రూపాయలు విలువగల మోటారుకారులు భారత దేశమున దిగుమతియైనవి. అమెరికాసంయుక్తరాష్ట్రములు కనడా, బెల్జియము, ఫ్రాన్సు, ఇటలీ, స్కాట్లండు మొదలయినదేశములు వానిని దిగుమతిచేసినవి. వానిలో బెంగాలు ౩౦, బొంబాయి ౨౯, సింధు ౧౫, చెన్నపురి ౧౫, బర్మా ౧౦ వంతులను కొనినవి. ఈ యైదేండ్లలో నేవరుసగా ౪౧, ౪౪౦, ౪౬, ౪౪, ౧౦౦౭—౬,౦౭,౭౧౩ రూపాయలువిలువగల మోటారుసైకిళ్లు కూడదిగుమతియైనవి."

భారతదేశము విదేశపరిశ్రమాభివృద్ధికై తనసంపదనిట్లు కోలుపోవుచున్నది. తన యుపయోగమునకు గావలసిన మోటారుకారులను సైకిళ్లను తానే నిర్మించుకొని తన సంపదను, తనపరిశ్రమను పెంపొందించుకొని వినియోగించుకొను భాగ్యమును బడయుటెన్నడో!

5. హెర్ విల్‌హెలమ్ మార్కు్స

వీరుకొలోనులో ౧౮౬౩ జనవరి ౧౩ వ తేది నాడు జననమొందిరి. పరిపాలనశాఖ (సివిల్ సర్వీసు) లోని రాజకీయశాఖలోచేరి న్యాయాధిపతి అయిరి. ౧౮౯౯ వ సంవత్సరమున 'ప్రష్యన్ డయట్'అను జర్మనీ దేశపు సంస్థానములసభలో సభ్యుడుగ వీరు ఎన్నుకొనబడిరి. ౧౯౧౦ వ సంవత్సరమున వీరు 'జర్మను రీచ్‌స్టాగ్'



అనబడు ప్రజాప్రతినిధి సభలోచేరి నాయకులలో ప్రాముఖ్యమునగడించిరి. తరువాత ౧౯౨౧ వ సంవత్సరమున 'సెంటరుపార్టి' అను నొకపక్షమునకు అధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. ౧౯౨౩ వ సం. నవంబరునెల ౩౦ వ తేదిన స్ట్రీసుమెనుగారి స్థానమున రీచ్‌స్టాగులో ఛాన్సలరుగా నియమింపబడిరి. ౧౯౨౪ సంవత్సరము ఫిబ్రవరిలో ప్రష్యా మంత్రివర్గమున కధ్యక్షులయి కొంతకాలముండిరి. ౧౯౨౬ సం. జనవరిలో వీరు న్యాయశాఖామంత్రిఅయిరి.

---

6. హెర్ గస్టవ్ స్ట్రీసెమను

ఈజర్మను రాజతంత్రజ్ఞుడు ౧౮౭౮ సం. మేనెల ౧౦-వ తేదినాడు బెర్లినునగరమున జననమందెను. బెర్లినులీప్‌జిగ్ నగరములయందు అర్థశాస్త్రమును నభ్యసించెను. తరువాత నొక పారిశ్రామికసంఘమున కధికారియయ్యెను. ౧౯౦౩ వ సంవత్సరమున డ్రెస్డనులోని మండల పారిశ్రామిక సంఘమునకు కార్యదర్శి అయ్యెను. తరువాత పెక్కుమండల పారిశ్రామికసంఘములయందు పనిచేసి శాక్జనురాష్ట్రీయ పారిశ్రామికసంఘము నొకదాని నేర్పాటుచేసి శాక్జనుయొక్క రాజకీయార్థికరంగమునం దీసంఘముల కుత్తమస్థానమును గడించెను.

ఈతని యద్భుతనిర్మాణకౌశల్యముచే బెర్లినులోని పారిశ్రామికసంఘముల ప్రధానకార్యస్థానమున నితనికి ఎక్కువ పలుకుబడిగలిగెను. శాక్జనురాష్ట్రీయపారిశ్రామికసంఘపద్ధతుల ననుసరించి వుర్టంబర్గు, సైలీషియా, థురింజియా రాష్ట్రములలో రాష్ట్రీయసంఘములు పెక్కుస్థాపింపబడినవి. అందును స్ట్రీసుమనుగారే ముఖ్యులుగనుండిరి. తరువాత జర్మను-కనేడియన్ అండ్ జర్మను-ఆస్ట్రియన్ హంగేరియను ఆర్థికసంఘమును స్థాపించి దానికతడే యధ్యక్షుడయ్యెను. బెర్లినులోని 'జర్మనుబల్గేరియన్' సమితికి ఉపాధ్యక్షుడయ్యెను. తదనంతరము జర్మనుయుద్ధనౌకాసంఘనిర్మాణమునగూడ పెక్కుడుగపాల్గొనెను.

౧౯౧౩ వ సంవత్సరమున హాంబర్గ్-అమెరికా లైనుకు జనరల్ మేనేజరగు బాలెను అను నాతడు, స్ట్రీసుమను కలిసి 'జర్మను అమెరికను ఆర్థికసంఘము' ను స్థాపించిరి. ౧౯౦౭ వ సంవత్సరమున స్ట్రీసుమను 'రీచ్‌స్టాగు' అను జర్మను ప్రజాప్రతినిధిసభయందు నేషనల్ లిబరల్ పార్టి పక్షమున సభ్యుడుగ నెన్నుకొనబడెను. అందును ఈతడు గొప్ప గౌరవమును బడసెను. మొన్నటిఐరోపాయుద్ధ[illegible] ప్రజాతీయవాదియై జర్మనుఛాన్సలరు బెత్ మనుహాల్వెగుగారి [illegible] కారణ[illegible] రము జర్మను ప్రజాపక్షమును స్థాపించి, దానికి అధ్యక్షుడయ్యెను. తరువాత నేషనలు లిబరలుపార్టికిని అధ్యక్షుడయ్యెను.

[illegible] తీవ్రముగనున్న [illegible] జర్మను రాజ్యాంగ[illegible] సంపూర్ణముగ మార్పు[illegible] ఆవశ్యకమని [illegible] ప్రకటించి యీతడు పేరుకాంచెను. [illegible] మంత్రివర్గము నశించి

జర్మని కేవలము హీనదశయందున్నపుడతడు 'రీచ్‌స్టాగు'న కధ్యక్షుడయ్యెను. అందు జర్మనిలో అన్ని పక్షముల ప్రతినిధులు చేరియుండిరి. 'రుర్' పోరాటము నతడపుడంతము నొందించెను. శాక్షను, తురింజియా రాష్ట్రములవారు ప్రారంభించిన బోల్షివిజము నతడు 'రీచిస్టాగు' పద్ధతుల ననుసరించి నిరోధింపవలసినవాడయ్యెను. ఆకారణ



హెర్ గస్టవ్ స్ట్రీస్ మాను

మున రీచ్‌స్టాగునందలి సాంఘికస్వాతంత్ర్యవాదు లీతనిని బహిష్కరించిరి. కావున రెండుమాసములకు తరువాత నీత డింకొక మంత్రివర్గమును (కేబినెటును) స్థాపించెను. అది ౧౯౨౩ వ సంవత్సరము నవంబరు తుదివరకు నుండెను.

తరువాత నేర్పడినమార్క్సు కేబినెటులో నీతడు విదేశాంగమంత్రియయ్యెను. అందు విదేశరాజ్యాంగవిషయములయం దీతడు ఎక్కువ చొరవగలిగియుండెను. 'డాసుప్లాను'ను జర్మని అంగీకరించునట్లు చేయుటకును ౧౯౨౪ వ సం. ఆగస్టులో లండనునగరమహాసభ జరుగుటకును ఇతడు ముఖ్యకారణము. మార్క్సు కేబినెటు అధ్యక్షతను మానుకొనిన తర్వాత నీతడు మరల కేబినెటు నేర్పాటుచేయుట కిచ్చగింపక జర్మను జాతీయపక్షమును ప్రభుత్వముతో జేర్చుటకు తన శక్తినంతను వినియోగించెను. ఈతడు లూథరు మంత్రివర్గములు రెంటియందును విదేశాంగమంత్రిగనే యుండెను. ౧౯౨౫ సం. ఫిబ్రవరిలో 'ఎంటెంటి' (మిత్రమండలి)కి యాదాస్తును (మెమోరాండమును) పంపెను. ఈకారణమున నీతడొక్క జర్మనికే కాక ప్రపంచమంతటికిని కౌతుకస్థానమయ్యెను. లోకార్నో మహాసభయందు దీనికి జయము లభించెను. అంతట ౧౯౨౫ వ సం. డిసంబరు ౧వ తేదిన 'లోకార్నో ఒడంబడిక', లండనునగరమున తీర్మానమయ్యెను.

తీవ్రముగ ద్వేషించు శత్రువులను, [illegible] పూర్వకముగ మెచ్చుకొనుమిత్రులనుగలిగి, పక్ష[illegible] యాతడు [illegible]నమతమును సాగించు[illegible] 'రురు' మండలమును, [illegible] [illegible]లాండు మం[illegible] [illegible]ధి కా[illegible]మున [illegible]టు చే[illegible], కరెన్సీ [illegible] జర్మనికి ప్రపంచమందలి ఇతరదేశములతో రాజకీయవిషయములయందు [illegible] సంబంధము[illegible] గదుర్చుటచేతను ఈతడింత ఖ్యాతిని గాంచినాడు. ఇతడు గొప్పవక్త; రాజతంత్రప్రవీణుడు; మంచిబుద్ధి కౌశలతగలవాడు.



7. శ్రద్ధానందస్వామి హత్య

['ఇస్లామిక్ వరల్డు' (Islamic world) అను పత్రిక ఇట్లు వ్రాయుచున్నది.]

"ఇట్టి దారుణహత్యలు ఇస్లాముమతమునకు కేవలము విరుద్ధములు. ఇట్టివి మతాభివృద్ధి కేవిధముననను ఉపకరింపవు. ఈహత్య సంఘప్రోద్బలమున జరిగెనని కొందఱు తలచుచున్నారు. ఇది కడుశోచనీయము. ఇస్లాముమతము ఇట్టి ఘాతుకకృత్యములతో సంబంధమెన్నడును గలిగించుకొనదనియు, కేవలము ప్రపంచశాంతికిని, ఐకమత్యమునకును నిరంతరముపాటుపడుచుండు ననియు సోదరహైందవమహాశయుల విశ్వసింపగోరుచున్నాము. అట్లుకాక విరుద్ధాభిప్రాయ మెవరేని గలిగియున్న నది కేవలము పొరపాటని తలంచెదము."

---

8. వార్తాపత్రికల విపరీతస్వభావము

['సాటర్ డే రివ్యూ'(Saturday Review) ఇట్లు వ్రాయుచున్నది.]

వార్తాపత్రికాప్రపంచమున సంపాదకవర్గముపట్ల గౌరవము క్రమముగ క్షీణించి వ్యాపారముపట్ల నధికమగుచున్నది. కానిపత్రికను సంపాదించునది సంపాదకవర్గము. అపత్రికనే పత్రికాధిపతి యమ్ముకొనుచున్నాడు. సంపాదకులు పత్రికలను తృప్తికరముగ సంపాదింపకున్న అమ్మకము సన్నగిల్లును. అంతె ప్రకటనలు సున్నయగును; తోడనే పత్రికాధిపతి ఆదాయము లేమిని ఖిన్నుడగును. కావున పత్రికాభివృద్ధికి ప్రకటనములకన్న వార్తాసంగ్రహణప్రకటన సునిపుణముగు సంపాదకవర్గమే మిగుల ముఖ్యమైనది.

ఈనాడు పత్రికలు ఆడంబరముచే నపారముగ లాభమును బడయుచున్నవి. కాని యట్టిలాభమున సముచితభాగమునైనను మనఃపూర్వకముగ దమయభివృద్ధికై పాటుపడుచుండు సంపాదకవర్గమునకు దయతో ప్రసాదించి ప్రోత్సహింప దొరకొనమి యెంతయు విచారకరము.

---

9. చరఖా మనోరోగమునకు మందు!

['మాధురీ'(హిందీ)పత్రిక మాఘమాస సంచికనుండి]

పదిమందియు వెఱ్ఱివాడనినను గాంధిమహాత్ముడు చరఖా వలన స్వరాజ్యము వచ్చునని చెప్పుచునే యున్నాడు. చరఖా మనదేశములోని పనిలేని పేదవాండ్ర ఆర్థికసమస్య సాధించు ననుటయందు సందియ మేమియు నుండరాదు. చరఖా తిరుగుటవలన పేదవాండ్రెడలు గప్పుకొనుట కేమోటుగుడ్డయో చవుకగ దొరకును. మానసికరోగము పోగొట్టుశక్తికూడ చరఖాకుకలదని యీనడుమ అమెరికానుండివచ్చిన ఒక స్త్రీరత్నము చెప్పినది. మహాత్ముడు వెఱ్ఱివాడని యెంచు వెఱ్ఱివారి వెఱ్ఱికూడ చరఖాత్రిప్పినచో తొలగవచ్చును. 'ఆనా బర్గర్ హామ్స్లోయన్' అను ఈ అమెరికాస్త్రీరత్నము విద్యావతి; చేతిపనులు, శిల్పములు నామెకు మిక్కిలి యిష్టము; ఇందామె చాల ప్రఖ్యాతిగాంచినది. ఒక పత్రికాప్రతినిధి కొన్నిప్రశ్నలడుగ నామె యిట్లుత్తరమిచ్చెను:—"ప్రస్తుతము భారతీయవిద్యాశాలలయందుపయోగించు విద్యాపద్ధతి విద్యార్థుల మనోవృత్తులకు వలసినంతవికాసము గలుగనిచ్చుటలేదు. చేతిపనులందును, శిల్పములందును విద్యార్థులెక్కువశిక్ష నొందవలెను....... వడుకుటయు నేయుటయు ఆరోగ్యస్థితినిగూడ బాగుపఱుచును. అమెరికాలోని యనేకులు ప్రసిద్ధులగు డాక్టరులు పరిశీలించి చరఖాత్రిప్పుటకు మానసికరోగములపై మంచిప్రభావమున్నదని గ్రహించినారు."

చాలమంది మన [illegible] లకు కొక ప్రవృత్తికలదు: [illegible] యెవ్వరో పాశ్చాత్యు[illegible] గుణగణనము చేసిననేకా[illegible] తాము గ్రహింప[illegible] మనం [illegible] యాశింపను[illegible]

10. మధుసూదన [illegible]

[[illegible] 'భారత' నుండి]

(హరిలీలా[illegible] ఈశ్వరచంద్ర' పండితుడు వ్రాసిన యుపోద్ఘాతమును బురస్క-

రించుకొని శ్రీ ప్రహ్లాద సి. దివాంజిగారు 'Annals of the Bhandarker-Institute' అను పత్రిక గత సంచికయందు ఈచరిత్ర లేశమును వ్రాసిరి. ఈశ్వరచంద్ర పండితుఁడు తూర్పుబంగాళము నందలి యొక ప్రాచీన బ్రాహ్మణకుటుంబమునలభించిన 'వైదికవాదమీమాంస' యను తాళపత్ర గ్రంథమునుండి దానిని సంగ్రహించెను.)

"కనోజినుండి తరలివచ్చి 'నాడియా'లో నివాస మేర్పరుచుకొన్న రామమిత్రుని సంతతివాఁడగు పురందరాచార్యుఁడు తనతండ్రి మరణానంతరము వంగదేశ రాజగు మాధవపాశుని యాహ్వానమున నాతని రాజధానికి వచ్చెను. రాజధానికిఁ జెంతనున్న 'కోటలిపద' (Kotalipada) మను నుపనగరమునకుఁ జేరిన ఉసాసుజ (Usasuja) యను చిన్నపల్లెటూరియం దొక సుందరమందిరమును గట్టుకొని 'పురందర వాటిక'యని దానికిఁ బేరిడి అతఁడందు నివసించుచుండెను. మఱియు నాయూర 'శ్రీదక్షిణామూర్తి కాళికాదేవి'కి ఆలయమును నిర్మించెను. ఆమందిర దేవాలయము లీనాఁటికిని గలవఁట. పురందరాచార్యునికి శ్రీనాథ యాదవానంద, మధుసూదన, వాగీశులను పుత్రులు నలువురు పుట్టిరి. వారిలోఁ గడగొట్టు చిన్ననాఁడే చెల్లుకొనెను. కడమముగ్గురు శ్రీనాథచూడామణి, యాదవానందన్యాయాచార్య, మధుసూదనసరస్వతు లను పేరుల వెలసిరి.

ఒకనాఁడు పురందరాచార్యుఁడు యాదవ మధుసూదనులను వెంటఁగొని మాధవపాశుని యాస్థానమునకుఁ బోయెను. అచ్చట మధుసూదనుని యద్భుత పాండిత్య ప్రకర్షను బ్రకటింపఁజేసి తనగృహసమీపమునఁ దనకుఁ గొంతభూమి నిమ్మని రాజును కోరెను. రాజు మధుసూదనుని సామర్థ్యమునకు మెచ్చుకొన్నను భూమినిచ్చుట కిష్టపడఁ డయ్యెను. భగ్నాశుఁడై మధుసూదనుఁడు తండ్రికన్న నతికుపితుఁడై, తోడనే పశ్చాత్తాపమును జెంది సన్న్యసింపఁ దండ్రి యనుమతి వేఁడెను. తండ్రి యనుమతించెను. అతఁడంత 'త్రిదండి' సన్న్యాసియై కాశికిఁబోయెను.

ఇతని కాశీప్రయాణమునుగూర్చినగాథ యిట్లొకటిగలదు: "మధుసూదనుఁడు కాశికిఁ బోవుచుండెను. త్రోవలో 'యశోహరము'చెంత నొకనది దరుల కెగఁదన్ని ప్రవహించుచు దాఁటనశక్యముగనుండెను. అతఁడు నదియొద్దనా రాత్రియాఁగి వరుణదేవునిఁ బ్రార్థించెను. అపుడు స్వప్నమున "మార్గనిరోధకముండదు" దనుదివ్యవాణి యాతనికి వినిపించెను. మేల్కొనినతోడనే ప్రవాహము తగ్గియుండుటను గాంచి యాతఁడు నదిని కాలినడకతో దాఁటిపోయెను. నాఁటినుండి యానదియాతని పేరనే వెలసినది."

అతఁడు కాశికిఁబోయి 'విశ్వేశ్వరసరస్వతి'యను వారియొద్ద బ్రహ్మవిద్య నభ్యసించెను. అచిరకాలముననే పండితలోకమాతని నిశ్చలతపోనిష్ఠను,యోగాభ్యాసక్రమమును మెచ్చుకొని యాతనిని గౌరవించినది. మధుసూదనుఁ డచ్చటనే వేదాంతశాస్త్రమున 'నద్వైతసిద్ధి' యను గ్రంథమును రచియించెను. ఇది యాతని గ్రంథములలో నెల్ల నుత్కృష్టమైనది. ఈతఁడు పదునాఱవ శతాబ్ది ఉత్తరార్థమునను పదునేడవ శతాబ్దిపూర్వార్ధమునను జీవితుఁడై యుండెను. తులసీదాసితని సమకాలికుఁడు. అతఁడును గాశియందే నివసించియుండెను. పరస్పరము మైత్రిగలిగినపిదపఁ దా రచియించిన 'రామచరిత మానసము'ను దులసీదాసు మధుసూదనసరస్వతికిఁ జూపెనఁట.

మధుసూదనుని గుఱించి వేఱొక గాథ యిట్లు కలదు: "అక్బరుపాదుషా ఇతని నిరుపమానపాండిత్యమునుగూర్చి విని, తన యాస్థాన విద్వాంసులతోఁ బ్రసంగింప నాహ్వానించెనఁట. మధుసూదనుఁ డంగీకరించి యక్కడకుఁబోయి, వారితోఁ బ్రసంగించి, తన యద్భుతప్రతిభను,సంపూర్ణపాండిత్యమును వెల్లడించెను. అచ్చటిపండితు లచ్చెరువంది యాతనిని [illegible]గొనియాడిరి."

మధుసూదనుఁడు తన కడపటిదినములలో దన నివాసమును హరిద్వారమునకు మార్చుకొని, యచ్చట ౧౦౭ సంవత్సరముల వయస్సున సిద్ధిఁజెందెను.

11. రెండు పూర్వపు బంగారు నాణెములు

[నెల్లూరు జిల్లా కందుకూరు తాలూకా సోమదేవపల్లిలో క్రొత్తగా దొరకినవని రెండు ప్రాచీన సువర్ణ నాణకములను

శ్రీయుతులు గొల్లపూడి సీతారామశాస్త్రి గారు శ్రీయుతులు చల్లా శేషగిరిరావు పంతులుగారి కీయగా వారువాటిని పరిశోధనార్థము నా కొసగిరి. ఆ రెండు నాణెముల యొక్క ప్రతిమలు నిందు జూపబడినవి.]

౧




నాణెముయొక్క అసలు పరిమాణము (size)




నాణెముయొక్క పరిమాణము పెద్దదిచేసి చూపబడినది.

వాటిలో నొకనాణెము (చూ. పై చిత్రము) పలుచగనుండి గుండ్రనగ నున్నది. దానికి

బొమ్మవైపు:—వరాహప్రతిమ కలదు.

రెండవవైపు:—కుడివైపునకు తిరిగినసింహాకృతినిబోలిన ప్రతిమ ఎడమవైపునకు తోక; పైనిఅర్ధచంద్రాకృతిగల గీటు- ఇవి కలవు.

తూకము:—ఈ నాణెము ఆఱువడ్లగింజలయెత్తు తూగుచున్నది. గురివెందగింజలతో తూచిన అయిదు గురివెందగింజల యెత్తు తూగుచున్నది.

అయిదు గురివెందగింజలయెత్తు తూగబంగారు నాణెమొకటి మనగణితశాస్త్రములందు తెలుపబడినది. మహావీరాచార్యు డను సుప్రసిద్ధగణితశాస్త్రజ్ఞుడు తన గణితసారసంగ్రహమున 'సువర్ణపరిభాష' నిట్లు తెలిపియున్నాడు:

> చతుర్భి ర్గండకై ర్గుంజా
> గుంజాః పంచపణో౽చ్యతే
> ధరణం ధరణే కర్షః
> పలం కర్షచతుష్టయమ్."

అనగా,

౪ గండకములు	= ౧ గుంజ (గురివెంద గింజ)
౫ గుంజలు	= ౧ పణము
౮ పణములు	= ౧ ధరణము
౨ ధరణములు	= ౧ కర్షము
౪ కర్షములు	= ౧ పలము అని

మనకు దొరకిన ఒకటవసంఖ్య గుర్తుగల పలుచని బంగారునాణెము సరిగా అయిదుగురివెందగింజలుతూగుచుండుటచే అది పణము అనవచ్చును. బంగారుపణముల వలెనే వెండి, రాగి పణములు నుండును. సాధారణముగ బంగారుపణములు అయిదు లేక ఆఱు వడ్లగింజలయెత్తు తూగును. దాక్షిణాత్యుల 'సువర్ణపరిభాష' ప్రకారము 'కళంజు' అను బంగారునాణెములోని పదియవ వంతు నాణెమునకు పణమని పేరని ఈ క్రింది మానమునుబట్టి తెలియుచున్నది.

౧ ధాన్యపు గింజ	= ౧ వీసతూకము
౪ ధాన్యపుగింజలు	= ౧ కున్ని (లేక రతి)
౨ కున్నులు(లేక రతులు)	= ౧ మంజాడి
౨ మంజాడులు	= ౧ పణతూకము
౧౦ పణతూకములు	= ౧ కలంజు.



బంగారు[illegible]

ఇప్పటి రాగినాణెములలో [illegible]డివలెను, వెండి నాణెములలో [illegible] బంగారు నాణెముల [illegible] (Unit)గ [illegible]ను. అంతకు తక్కువ రకము బంగారునాణెము లుండెడివి [illegible].

దక్షిణహిందూదేశము నేలిన ప్రతిరాజవంశము వారు-చోళులు, పాండ్యులు, కేరళులు, కలచుర్యులు,


చాళుక్యులు, చాళుక్యచోళులు (అనగా ద్రవిడదేశము ననే రాజధానిని గల్పించుకొని ప్రధానముగ చోళదేశము నేలిన రాజరాజనరేంద్రుని కొడుకగు కులోత్తుంగ చోడుని వంశమువారు)వీరు వారన నేల,ఎల్లరు—నిట్టిపణములను వాడియున్నారు. కాని ఆయా రాజవంశముల లాంఛనముల ననుసరించి బొమ్మవైపుగల ప్రతిమ మారుచుండును. చోళులకు వ్యాఘ్రమును, పాండ్యులకు మత్స్యము, చాళుక్యులకు వరాహము—ఈరీతిని వారి లాంఛనము లుండుటచేత ఈపణములు అను నాణెములమీద కూడ బొమ్మవైపు భాగమున వాటి ప్రతిమలు కనబడును. ఇట్టి ప్రతిమలనుబట్టి పణములలో వేలువేలు రకము లేర్పడుచున్నవి. ఈపణము లిప్పుడు వాడుకలో లేక పోయినను ఇప్పటికి నివి దక్షిణహిందూదేశమున చాల చోట్ల దొరకుచుండును. దాని ననుసరించియే యివి పూర్వకాలమున విస్తారము చలామణీలో నుండెడివని చెప్పవచ్చును.

మనకు దొరకిన పణముమీది ప్రతిమవరాహము. చాళుక్యులకును, చాళుక్యచోళులకునుగూడ వరాహమే లాంఛనమగుటచేతను, ఆరెండువంశములవారు నెల్లూరు మండలమును పాలించియుండుటచేతను మనకుదొరకినపణము చాళుక్యులదనికాని, చాళుక్యచోళులదని కాని భావింపవలసి యుండును.

'దుర్గి వరహా'


మనకు దొరకిన రెండవబంగారునాణెము మొదటి నాణెమునకు భిన్నమైనది. ఇది గుండ్రనైన చిన్న చింత గింజవలె బొద్దు తేరియున్నది. దీనిని ఎవరో నగక్రింద నమర్చుకొని యుండవచ్చును బొమ్మవైపుగాక రెండవ ప్రక్క టంకమువేసి అతికించి బంగారుతో కొంతవఱకు మూసి యున్నది. అతికించిన భాగమున బాగుగ పరికింపగా లోపలనంది నాగరిఅక్షరములు కనిపించినవి. పిదప అక్షరములనుజదువవలయునను ఉద్దేశముతో టంకముతో నతికించిన భాగమునుఆకురాతితో కోయించితిని. కోయింపకపూర్వము నేనీనాణెమునుతూచియుండలేదు. కోయించినపిదప నాణెముయొక్క స్వరూపమును దెలుపునదియే యీప్రక్క ప్రతిమ.


౨





నాణెముయొక్క
అసలు పరిమాణము (size)





నాణెముయొక్క పరిమాణము
పెద్దదిచేసి చూపబడినది.

బొమ్మవైపుభాగమున పీఠముమీద కూర్చుండిన దుర్గాదేవి ప్రతిమకలదు. దుర్గాదేవి తన కుడికాలిని బాగుగ ముడిచి పీఠముపై నాన్చి ఎడమకాలిని ముడిచి కొంచెము కోణాకారమున నిలువుగా నుంచి కూర్చున్నది. కుడిచేతినించుకముడిచి అభయహస్తాకృతి నుంచినది. ఎడమచేతిని ఎడమ మోకాలిమీదుగ దానికాన్చి క్రిందికి వాల్చినది. దేవి శిరస్సున కిటునటు ఏవియో గుర్తులు కలవు కాని మొత్తముమీద ప్రతిమయంతయు బాగుగ అరిగిపోవుటచేత ఆకృతి తెలియని చెప్పుటకు వీలగుట లేదు.



రెండవవైపున ఈనాణెమునకు అడ్డముగ మూడు పంక్తుల వ్రాతకలదు. పైనడుమనగడులు ... క్రిందను, పైనను ప్రతిపంక్తికి అడ్డుగీటులు గీసి, అందక్షరములు వ్రాయబడినవి. ... అతికించి యీనాణెమును నగ... మొదటి పంక్తిఅక్షరములు కానవచ్చుటలేదు. కాని క్రిందిగీటు మాత్రము కనబడుచున్నది. మూడవపంక్తిలోని అక్షరములు దిగువభాగము పోయినను అవి గుర్తింపవీలుగ నున్నవి. రెండవ పంక్తిలోని అక్షరములు బాగుగ

కాన్పించుచున్నవి. మొత్తముమీద మూడు పంక్తులలోని వ్రాతను ఈక్రిందిరీతిని జదువవచ్చును:—

౧-వ పంక్తి: [ప్రతా*]

౨-వ పంక్తి: పకృష్ణ

౩-వ పంక్తి: [రాయ].

దీనివలన నీనాణెము కృష్ణదేవరాయల దని తేలినది. ఇది కృష్ణదేవరాయలదని తెలియుటచేత మొదటి పంక్తి యూహించి వ్రాయబడినది. అక్షరములున్న వైపు మాసియున్న భాగమును శోధించినపిదప తూకము వేయగా నిది ౪౮ ధాన్యపు గింజలయెత్తు తూగెను. దీనితూక మింతకంటె నెక్కు వయుండుననుటకు సందియము లేదు.

సాధారణముగ దక్షిణహిందూదేశపువరాహనాణెములు (వరహాలు) ౫౨ ధాన్యపుగింజలు తూగును. మననాణెము ౪౮ ధాన్యపుగింజలు తూగినది. అందువలన మిగిలిన ౪ధాన్యపుగింజల యెత్తు తూకము అరుగుదలచేతగాని కోతచేతగాని తగ్గినదని భావించునెడల— ఈభావనసరియైనదే కావునను–మన దివరాహ1 నాణెమని చెప్పవచ్చును. కృష్ణదేవరాయలకాలమున రెండు విధములైన వరాహనాణెములు చలామణీలో నుండినట్లు రాయల నాణెములనుబట్టి తెలియవచ్చుచున్నది. అవియేవనగా (౧) వేంకటేశ్వర వరాహనాణెములు (వేంకటేశ్వర వరహాలు); (౨) దుర్గి వరాహనాణెములు (దుర్గివరహాలు). అందువలన మనకు దొరకినది కృష్ణదేవరాయల 'దుర్గి(దుర్గా ప్రతిమ గల) వరహా' అనుటకు సందియము లేదు.

సాధారణముగ బంగారుపణము 'వరహా' లో పదియవవంతు తూకము గల నాణెము. అందువలన మనకుదొరకిన రెండునాణెములలో

(౧) చాళుక్యుల బంగారు పణము, (క్రీస్తుశకము పండ్రెండవ శతాబ్దికి పూర్వపుది)

(౨) ప్రతాపకృష్ణదేవరాయల 'దుర్గి వరహా' (క్రీస్తుశకము పదునాఱవ శతాబ్ది ప్రథమభాగమునాటిది) అని తేలుచున్నది.

మ. సో. శర్మ.

---

12. నూటయిరువదియేండ్లు వయసుగల చిలుక

ఈచిలుక కర్నలు, డబ్ల్యూ. బి. పెర్రిన్ అనువారికడనున్నది. దీనితలమీద కొంతభాగము బట్టకట్టిపోయినది. దీనివయసు నూటయిరువదియేండ్లకన్న నధికముగానుండునని విశ్వసించుచున్నారు. ౧౮౬౨ సంవత్సరమున నిది కొల్లాపురపుమహారాజావారికడ నుండెను.



1. చాళుక్యులు తమవరాహలాంఛనమును తమవంశపు బంగారునాణెములమీద ముద్రించి వ్రాడుకకి దెచ్చుటచేత ఆనాణెములకు అదిమొదలు వరాహనాణెములు(వాడుకలో వరహాలు) అను పేరు వచ్చెను. కాలక్రమమున దక్షిణహిందూదేశమునందలి పెద్దబంగారునాణెములకు—ఆనాణెములమీద బొమ్మ లేవియున్నను — వరహాలనియే వాడుకవచ్చెను. వేంకటేశ్వరప్రతిమగలవి వేంకటేశ్వరవరహాలు: దుర్గప్రతిమగలవి దుర్గివరహాలు: ఇట్లే తెలియునది.

13. చీనాదేశపు ప్రాచీనచిత్రలిపి

[మాధురీ(హిందీ) పత్రికలోని వ్యాసము ననుసరించి వ్రాసినది.]

ఏదేశపు వాస్తవేతిహాసము నెఱుంగుటకైన ఆ దేశపుభాష నధ్యయనముచేయుట యావశ్యకము. సాహిత్యముపలనఁగాక సరియగు నితిహాసము లభింపఁజాలదు. దేశవాసుల మానసికసాహిత్యికావస్థల జ్ఞానము ఇతిహాసమున కొక ముఖ్యాంగము. చీనాదేశపుఁ బ్రాచీనసాహిత్యమందలి కొన్ని మనోహరములగు శబ్దములఁ గూర్చియిటఁ గొంత వ్రాయుచున్నాను. దీనినిబట్టి వారినాగరకత కొంత తెలిసికొనవచ్చును. వారిభాష చాలకఠినమైనదయ్యు చక్కనిది. స్మరణశక్తిబాగున్నవారీభాష నెఱుంగుట కష్టముగాదు. ఈభాషలో నాయాశబ్దముల కాయాచిత్తరువు లున్నవి. ఆచిత్తరువులవలనే భావములు వ్యక్తమగును. కావుననేదీనిని చిత్రలిపియందురు.

ఈభాషలో 'మనుష్యుఁడు' అనుటకు మొదటి చిత్రము వ్యవహరింపఁబడును. ఇందు రెండురేఖలుమాత్రమున్నవి. ఇవి మనుష్యునికాళ్లకుప్రతి. దీనివలనఁ దెలియవచ్చెడిదేమన, చీనావాసులు మెదడుయొక్కయు చేతులయొక్కయు ప్రయోజనప్రాధాన్యముల బాగుగ గుఱుతింపలేదు. ఇంకను పూర్వపుసాహిత్యమునందు 'మనుష్య' శబ్దమునకు చిత్రము మిక్కిలి సరళమై, మనుష్యస్వరూపమునకే అచ్చుగనుండెడిది. (Israelits) ఇస్రేలిట్సు ఎఱ్ఱసముద్రమును దాటుట కేదుశతాబ్దముల పూర్వమువఱకు నెం. 2 చిత్రము వ్రాయుచుండెడివారు. అనంతరము నెం. 1 చిత్రమే వ్రాయమొదలిడిరి.

ఇంచుమించు ప్రతిశబ్దమునకు నొకచిత్ర మున్నను, ఒకశబ్దమునందనేకశబ్దసమావేశము కల్గును. అట్టిశబ్దములకొఱకనేక చిత్రములు కూర్పవలయును. 'గొప్ప' అనుమాటవ్రాయుటకు నెం. 3 చిత్ర ముపయోగింతురు. 'మనుష్య'చిత్రము వ్రాసి నడుమనుండి యొకగీత గీసిన, సృష్టియందన్నిటికన్నఁ బ్రబలతరవస్తువు మనుష్యుఁడే యని యభిప్రాయము. మానవజాతికంటె గొప్పది స్వర్గీయసత్త్వమొకటియున్నదనియు, మానవుఁడొక సర్వశక్తిమంతమగు సత్త్వమునకధీనుఁడనియు జనుల కొక నమ్మికయుఁ గలదు. కనుక 'గొప్ప' నెత్తిపై నొక అడ్డుగీత గీసినచో మనుష్యునిగొప్పతనముతగ్గి, స్వర్గమును దెలుపునొక చిత్ర మేర్పడును (నెం 4).

'మనుష్యు'ని కింకొకరూప మున్నది కానియది కొన్నితావులందే ప్రయోగింపఁబడును. ఇతరశబ్దములతోఁ గలిపి వ్రాయునపుడు నెం. 5 మాదిరిగ వ్రాయవలెను. ఈదిగువఁగల యుదాహరణ [illegible] తెలుపఁదును. శాలముదున్ని [illegible] లనుకృషకులందు [illegible] గూడ నిట్టి [illegible] దీని ననుసరించి [illegible] 'కృషక' శబ్ద [illegible] డినది. 'శాలము' యొక్కచిత్తరువు కెడమప్రక్క 'మనుష్య' [illegible] శబ్దమయినది. (నెం. 6). [illegible] చిత్రమునకు [illegible] యనభవము [illegible] కట్టి [illegible] భాష యుండెడి [illegible] సూచితమగును: 'శాల [illegible] 'ముఖము' (నెం. 7) [illegible] మనుష్యుని వ్రాయుటచే 'సుఖ'చిత్ర మేర్పడును (నెం. 8). ఇది



చీనాదేశపు కృషకులత్యుధాత్తమగుదశను బాగుగఁ బ్రకాశిత మొనర్చును. లక్షలకొలఁది పాటుపడుకృషకుల పొలములు వరదలవలన జలప్లావితములై నశించుచుండిన దుర్భరస్థితిలో, నెవనిసేద్యము సురక్షితమై ధాన్యభరిత మగుపొలము చెడిపోకయుండెనో వానిని సుఖవంతునిగా నెంచుట స్వాభావికమును ఉచితమునుగదా!

ఇఁక దండనపద్ధతినిజూతము. చీనాలో, పూర్వము, ఖైదీమెడలో మిక్కిలిబరువై చతుర్భుజాకారము గల కఱ్ఱబేడీ ఒకటితగిలించి, పట్టణమంతటను ద్రిప్పెడు వారు. దీనినిబట్టి, ఖైదీచిత్రము వ్రాయుట సుకరము. ఒక చతుర్భుజము నడుమ 'మనుష్య' చిత్రము వ్రాయుటచే 'ఖైదీ' అగును (నెం. 9).

'సూర్య'శబ్దము రెండు విధములుగా వ్రాసెడు వారు. చాలకాలమునకు పూర్వము ఒకసున్నచుట్టి యందొకచుక్క పెట్టినచో 'సూర్యుఁ'డనియర్థము(నెం.10). కాని సున్నకంటె చతుర్భుజము వ్రాయుట సులువు; కావున వంకరగీతలకుమారుతిన్ననిగీతలువచ్చి, 'సూర్యుఁడు' నెం. 11 వలె వ్రాయసాగిరి. సూర్యునితరువాతవృక్షముకావలసివచ్చి దానికై సూర్యునిక్రింద నొక యడ్డగీత వ్రాసిరి(నెం. 12). 'ప్రకాశ'చిత్రము చిత్రముగ నుండును. మొదట సూర్యుని వ్రాసినారు; అతని ప్రకాశము చాలినదికాదు; 'చంద్రుని' జోడించినారు. అప్పుడు 'ప్రకాశ' మేర్పడినది (నెం.13). ఈశబ్దములలోఁ బ్రతి రేఖకు నేదోయర్థ ముండును. 'ద్వార'శబ్దములో ప్రవేశ మార్గము స్పష్టముగ తెలియును (నెం. 14). వారికిని చోరభయముండెనుగాఁబోలు, రెండుద్వారములకునడుమ నొకగీతగీసి తాళము ఏర్పఱుచుకొనిరి (నెం. 15). ద్వారముమధ్య ముఖము వ్రాయఁగా 'బిచ్చము' ఏర్పడెను (నెం. 16).

చీనాదేశమున స్త్రీల దశ చాల శోచనీయము. పురుషులన్నిటను ప్రభువులుగను, స్త్రీలు నీచముగను పరిగణింపఁబడెడువారు. ఈప్రాచీన చిత్రలిపిలో 'స్త్రీ' శబ్దము 'సందేహము' 'ధూర్తత' యను రెండు శబ్దముల కూడికవలన నేర్పడినది (నెం. 17). సౌశీల్యము, సౌజన్యము స్త్రీలసొత్తని సభ్యజాతులెల్లభావింప చీనావారొప్పుకొనరైరి. స్త్రీశబ్దము రెండుమార్లువ్రాసిన 'జగడము' ఏర్పడును (నెం. 18). పలువురు స్త్రీలు కూడిన చోట గడబడ తప్పదని నమ్మి 'గడబడ' యనుటకు మూఁడు స్త్రీచిత్రములువ్రాసిరి (నెం. 19).


'కప్పు'క్రింద 'పంది'నివ్రాసినచో వారి'గృహ' శబ్ద మేర్పడును. స్వాభిమానమేమైపోయెనో తెలియదు, ఇంత యుత్కృష్ట గృహనిర్మాణము చేసికొనుటకు. వారి వివాహశబ్దము చూడుఁడు: 'కప్పు', 'పంది', 'స్త్రీ'— ఈమూటివలన వారి 'వివాహ' మయినది (నెం. 21). స్త్రీలేమి యపరాధమొనర్చిరో, యీ లిపి సృష్టించిన వారికి! పవిత్రమగువివాహసందర్భమున స్త్రీకిని,పందికిని ముడిపెట్టినారు. స్త్రీలకంటె పురుషులుశ్రేష్ఠు లనవలెనఁట! పాపము, స్త్రీలకు జ్ఞానసంపాదనమునకు వీలును, సంఘములో గౌరవమును లేవు; ఏమిచేయుదురు?

ఒకవిశేషము. ఒకస్త్రీకి కర్మముచాలక ఆఁడుబిడ్డపుట్టినచో నామెపాట్లు చెప్పఁదరము కాదు. ఆఁడుబిడ్డతండ్రి యనిపించుకొనుట చీనాయువకునకు శిరచ్ఛేదమే. ఏపుణ్యమువనో ఆమెకు మగవాఁడు కలిగెనా, ఆమె సత్కారమునకు మేరలేదు. కనుక 'స్త్రీ' 'పుత్రు' శబ్దములఁగూర్చి 'మంచి'యనుశబ్దము నేర్పఱచిరి(నెం.22). దానిలో నెంతచరిత్ర మున్నది.

కాని, 'శాంతి'శబ్దముమాత్రము స్త్రీలకు మంచి కానుకయే. ఇతరశబ్దములలో నేమినిందించినను, ఇందు మాత్రముమంచిసత్కారమున్నది. 'కప్పు', 'స్త్రీ'— ఈ రెండుకలిసి 'శాంతి' శబ్దమేర్పడినది. ఏ యింట స్త్రీ వసించునో యది శాంతినిలయమని భావము. (కానిపలువురుండఁగూడదు; గడబడయగును).

దీనినిబట్టి చీనావారిపూర్వచరిత్రకొంత తెలియును. కాని వారు నేఁడు [illegible] వచ్చిరి. సాహిత్యముగూడ [illegible] ఈయౌన్నత్య [illegible] చిత్ర లిపిని మఱచి [illegible] ఈ పాశ్చాత్యానుకరణ [illegible] పూర్వ పురు [illegible] వారు సదా [illegible]మండవలెను.

'God had made of one blood all nations to dwell upon earth' అని యాంగ్లేయులు గ్రహించుట [illegible] చీనాదేశపు దార్శనికుఁడొక్కఁడు 'Tien Hsia Yi Jia' (లోకమునఁ బ్రాణుల కన్నిటికి జాతియొక్కటే) యని ప్రకటించి యుండెననుమాట వారు మఱవరాదు.



మధుపము

రాజా మంత్రిప్రెగడ భుజంగరావు గారు

సరసులఁ జేరి భంగముల సంగతినొందని వారి తావులం
దిరుగుఁడు; నొవ్వనీయని గతిం దదధీనమధూపహారముం
గరమనురక్తిఁ జేకొనుఁడు; నావలె నోజనులార! యంచునీ
వఱచిన నాలకింపరుగదా! మధుపంబ! వివేకహీనులై.

చ. ఎటుగడియింతువో? మధువు నెట్టులు గ్రోలుదొ? యెట్లు సంతతిం
గటకట నొందకుండఁ గడఁకన్ భరియింతువొ? కూర్చువారికీ
వెటు సకలంబొసంగెదవొ? యెట్లు చరింతువొ నీచరిత్ర వి
స్ఫుటముగఁ బెట్టఁ బుట్టుననుచొప్పను జూపెదు నోమధువ్రతా!

చ. ముదమునఁ దేనెనిచ్చు మృదుపుష్పములం గసుగందనీను; న
న్నదయతఁ ద్రోలునట్టి మనుజాళి నడంతును గుట్టికుట్టి; మీ
రిదిపరికించి వర్తిలుట యెంతయు మేలన నీవు, మానవుల్
మదిఁ దలపోయరా తెరఁగుమాటల నోమధుపావతంసమా!

మ. ఋతులభ్యంబగు వస్తుజాలమును మీ యిండ్లన్నెరిన్నించి సం
తతిఁ బోషించుచు జీవయాత్ర గడుశస్తప్రక్రియం జేయుఁ డం
చితమార్గం బిది, లేనిదానికొఱకు ఆసింపంగ మే... మధు
వ్రతమార్గం బిది యందు వీవు మధుపం...



చీనాదేశపు జాతీయోద్యమము

జయంతి వెంకట కిరీటిరావు గారు


చీనాదేశ వ్యవహారము లిపుడు ప్రపంచమునం దెల్లరదృష్టి నాకర్షించుచున్నవి. ప్రపంచ రాష్ట్రముల రాజకీయజ్ఞులందరు మరుక్షణమునందు చీనాయం దేమి జరుగునో యని అత్యాతురతతో వీక్షించుచున్నారు. చీనాదేశమునందు విజృంభించుచున్న మహాసంగ్రామ సంఘటనములపై నొక్కచైనీయుల భాగ్యభోగ్యములే ఆధారపడియుండలేదు; ప్రపంచ వ్యవహారముల భావి ప్రవృత్తి యంతయు ఆధారపడియున్నది. ప్రపంచమునందు బలవంతములగు అమెరికా, ఐరోపా, జపాను, దేశములన్నియు ఈవిషయమును గమనించినవి. పట్టపురాణికి పుత్త్రజననమగునా, పుత్త్రికా జననమగునా యని ఆతురతతో వేచియుండు వారసులవలె, ప్రస్తుతము ప్రపంచమున నాయకత్వము వహించిన నాయక రాష్ట్రములు, చీనాయందు జరుగుచున్న ప్రాక్పశ్చిమవిజ్ఞానసంఘట్టనముల సమయమున కాలగర్భమునుండి యేమియుద్భవించునాయని ఆతురతతో జూచుచున్నవి. చీనాయందు విజృంభించుచున్న అంతస్సంగ్రామము లాకాలదేవతయొక్క ప్రసవవేదనలు. తత్ఫలితముగ ప్రాగ్విజ్ఞాన పునఃస్థాపనాచార్యు డుదయింపవలెను. లేనియెడల? లేనియెడల ఏమగునో చెప్పజాలము. కాని ప్రపంచ చారిత్రము 'లేనియెడల?' యను ప్రశ్నకు తావిచ్చుట లేదు. కడచిన యిరువదేండ్లనుండియు చీనాచారిత్రమును గమనించినవారు చీనాజాతీయోద్యమము విదేశీయ నిరంకుశ దాస్యమును తిరుగద్రోసి ప్రాగ్దేశములవిజ్ఞాన భాస్కరుని స్వచ్ఛకాంతులతో ప్రకాశింపజేయుట కెట్లుయత్నించుచున్నదియును, ఇంతవర కెటులు విజయ పరంపరలు చూరగొనుచున్నదియును, ఇక ముందుగూడ విజయమందు చిహ్నము లెటులగుపడుచున్నదియును గమనింపగలరు.

1911 సం.నకు పూర్వము చీనాదేశమును 'మంచూ' యను రాజకుటుంబమువారు పరిపాలించుచుండిరి. ఆసంవత్సరముననే ప్రజాస్వామిక ప్రభుత్వ మేర్పడెను. పాలకుల అశ్రద్ధచేతను, ప్రజలలో నానాటికి పెరుగుచున్న స్వాతంత్ర్యేచ్ఛచేతను, ప్రక్కనున్న జపాను రషియా నోడించి చీనాయువకులకు ధైర్యపాఠముల బోధించుటచేతను, ప్రజలలో ఏకవ్యక్తిపరిపాలన తొలగించి ప్రజాస్వామిక ప్రభుత్వమును స్థాపించవలెనను కోర్కె ప్రబలియుండెను. పెక్కండ్రు సేనానాయకులు సైన్యములగూడ దీసికొని ఒకరినొకరు మించయత్నించుచున్నారు. అనేక వత్సరములనుండి స్థాపితమైయున్న రాజ్యమును పడగొట్టి నూతనాధికారమును స్థాపించులోపున దేశములో అరాచకము ప్రబలుట యొకవింతగాదు. దీనికి తోడుగ వర్తకవ్యాపారములకై వచ్చిన పాశ్చాత్యజాతులు తమలోతమకుగల యీర్ష్యచేత స్వాధికారమును పెరపొందించుకొనుటకో లేక యితరుల యధికారము వృద్ధి పొందకుండ జూచుటకో చీనాయొక్క అంతఃకలహములందు పాల్గొనుచు అచ్చటిపరిస్థితుల మరింత కలవరపెట్టుచున్నవి. విదేశములవలన గలుగు నిరంతర ప్రతిబంధములచే దేశీయులలో జాతీయభావము పెంపొందుచున్నది.

ప్రజాస్వామిక ప్రభుత్వము-అంతఃకలహములు



1908 సం.రం చీనా [illegible] చనిపోయెను. రాజవంశమువారు జాతీయవాదుల కాళ్లు [illegible] వశపరచుకొన [illegible] కాని దక్షిణమున డా. [illegible] సేనుగారి ఆధిపత్యముక్రింద తీవ్రమగు జాతీయ[illegible] మొకటి యేర్పడి నిరంకుశ ప్రభుత్వమును తొలగించుటకు బ్రహ్మాండముగ కృషి చే[illegible] వారి ప్రో[illegible] హము వదు[illegible] 1911 సం. హాం[illegible]రమున గొప్పతిరుగుబాటు [illegible]గెను. అప్పటిరాజు [illegible] లేక పారిపోయెను. వివిధ రాష్ట్ర ప్రతినిధులచే [illegible] రాష్ట్రమునకు ముఖ్యపట్టణమగు పెకింగును వశపరచుకొని ప్రజా



తూర్పు చీనాదేశపు నూతనపటము

స్వామిక ప్రభుత్వమును ప్రకటించి డా॥ సనుయటు సేనుగారిని అధ్యక్షునిగ నెన్నుకొనిరి. వివిధరాష్ట్ర ప్రాతినిధ్యముగల పార్లమెంటుసభ, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధానమంత్రిగల రాజ్యాంగవిధానము ఏర్పరుప బడెను.

డా॥ సనుయటు సేనుగారు అధ్యక్షపదవిని వేరొకరి కప్పగించి తాను రాజకీయములనుండి విరమింప దలచెను. ఆతని తరువాత నధ్యక్షులుగవచ్చినవారు అధికారమంతయు తామే స్వీకరించి రాజులుగ నేలయత్నించుచుండిరి. ఇదిగాంచి డా॥ సేనుగారు కేంద్రప్రభుత్వమును బలపరచి నిజమగు ప్రజాస్వామిక ప్రభుత్వముగ జేయ యత్నించెను. కాని ఉత్తరదేశములో బహునాయకత్వము ప్రబలియున్నది. ప్రభుత్వాధికారమునందున్నవారి పరిపాలనాపద్ధతులు జాతీయానుకూలముగ లేవు. అంతఃకలహములకు అంతులేకుండెను. సేనాధిపతులు ఒకరిపై నొకరు దండెత్తిపోయి బలముగలవారిదే రాజ్యముగ నెవరికిచిక్కినచోట్ల వారు రాష్ట్రాధిపత్యమును వహించుచుండిరి. నాటినుండి నేటివరకును ఉత్తరచీనాదేశము ఇటులే యున్నది. అందుచే సనుయెటు సేనుగారు కాంటనునందు వేరొక ప్రభుత్వమును స్థాపించిరి (1907). ప్రక్కనున్న రెండురాష్ట్రములందు చేరెను. ఈమూడును గలసి సక్రమమగు జాతీయవిధానానుసారముగ డా॥ సేనుగారిచే పరిపాలింపబడుచుండెను. కాంటను ప్రభుత్వమే న్యాయమగు చీనాప్రభుత్వమని ప్రకటించి దేశమంతయు కాంటను పరిపాలన క్రిందచేర్చుట కాతడు యత్నించెను. ఉత్తరదిక్కులకు దండెత్తిపోయి క్రమేణ యెక్కువభాగమును తన రాష్ట్రముక్రింద చేర్చుకొనుచుండెను. జాతీయవాదులు దేశాభిమానులందరు ఈపక్షమునందు జేరుచుండిరి.

పెకింగు, కాంటను ప్రభుత్వములు రెంటికిని ధనాభావమువలన యిక్కట్టు సంభవించెను. పెకింగు ప్రభుత్వాధికారమునందున్న టుయాన్‌చిజీగారు ఆర్థికపరిపాలన ముఖ్యాంశములనుగూర్చి చర్చింప పెకింగు నగరమున వివిధరాష్ట్రనాయకులసభ సమావేశపరచెను. దేశమునందు నిరంతరాంతఃకలహములు అణగి, క్షుద్రకాలము శాంతిప్రబలి, వివిధనాయకులకు సఖ్యముపడిరి. చీనాస్వాతంత్ర్యసౌధ నిర్మాణమున కవకాశముండునేమో యనెడి ఆశలు వొడమునసరికి మరల గొప్పవిపత్తు సంభవించెను. ఉత్కృష్టదేశాభిమానియు, ప్రజాస్వామిక ప్రభుత్వసంస్థాపకుడును, అమిత మేధాశక్తిసంపన్నుడును నగు డా॥ సనుయటు సేనుగారు ఆసభకుబోయి రోగపీడితులై మరణించిరి (1925 మార్చి).

కాంటను ప్రభుత్వమునకు ఆదినుండియు విదేశీయులన్న సరిపడదు. విదేశీయ బహిష్కారమునుగూర్చి తీవ్రముగ ప్రచారము చేయుచుండును. ఉత్తరదేశ సేనాధిపతుల కీదీక్షలేదు. పెకింగు ప్రభుత్వమునకు తగినబలములేదు. సేనుగారి మరణానంతరముగూడ కాంటను ప్రభుత్వమువారు వారియుద్దేశ్యముల నెరవేర్చుచుండిరి, విదేశీయుల నిరంకుశనిర్బంధములనుండి తొలగిపోవ నిరంతర కృషి సలుపుచుండిరి. దేశహితముకన్న స్వార్థపరత్వమునెక్కువ పాటించు ఉత్తరదేశపు సేనానాయకులు ఇట్టి కాంటను ప్రభుత్వమును అణచివేయ జూచుచున్నారు. అట్లని కలసి ఒక్కమారుగ పైబడుటకు వారిలో వారికి సఖ్యము లేదు. కాంటనుకు గల కట్టుదిట్టములు, ప్రాబల్యము వారిలో నెవ్వరికి లేదు.

సేనాధిపతులు; నాయకులు

1926 వ సంవత్సరమున ఉత్తరదేశములందు సేనానాయకులు అంతఃస్సంగ్రామమునందు పాల్గొనుచున్నవారు పెక్కండ్రుగలరు. అందు ముఖ్యముగ గమనింపదగ్గవారు, కొన్ని భాగముల నాక్రమించుకొని యున్నవారు, నలుగురుగలరు.



(1) చాంగ్ ... యాంగ్ ... గారి ... యాయీశాన్యదిక్కునందలి నాయకుడు. పలువురు ప్రాంతీయులు వీరిక్రింద ... ఇతరసేనాధిపతులకన్న ... వీరు ఒకమూలనుండి కాంటనుపైకి దాడివెడలుచున్నారు.

(2) ఫెంగుయు శియాంగు గారు — పశ్చిమోత్తర భాగమునందలి నాయకుడు. క్యూమను చెన్ గారు వీరిక్రింద సేనాధిపతి. వీరు జాతీయవాదులు. విదేశీయులన్న సరిపడదు. కాంటను ... ప్రభుత్వ ... ప్రతిపక్షాభిప్రాయము ... వ్యాపింప జేయుటయందు ఉత్తరమున మిక్కిలి పాటుబడుచున్నారు.

(3) ఊపెఫునేనాని— వీరు మధ్యభాగమునందు ఎక్కువఅధికారము గలిగియున్నారు. ఆధునిక సైనిక విద్యలందు ఆరితేరినవారు. వీరికి దేశాభిమాన మెక్కువ



జనరలు ఫెంగు యుసియాంగు

గలదు. ధనసహాయము లేదు. చాంగ్ టోస్లినుగారిని మూడుసారు లోడించిరి.

(4) సెక్ చాంగుఫాంగుగారు— యాంగ్సీలోయను, షాక్ టాంగును ఆక్రమించుకొనిరి. ఆవైపునుండి కాంటను పైకి దాడివెడలుచుండిరి.

(5) దక్షిణచీనాయందు కాంటనుప్రభుత్వ మధికారము గలిగియున్నది. డా. సేనుగారి మరణానంతరము వారిభార్యయు కుమారుడు నాయకత్వమువహించి యున్నారు. చియాంగుకాయషేకుగారు వీరికి సేనాధిపతిగను, యూజీనుచెనుగారు విదేశాంగమంత్రిగను నుండి సర్వవ్యాపారముల నడిపించుచున్నారు. చెనుగారు స్వా



మార్షలు చాంగ్ టోస్లిను

తంత్ర్యప్రియులు; ధీరులు; రాజనీతి నిపుణులు; ధర్మగుణముగలవారును. వీరు హాంకోవరకు నాక్రమించుకొని బ్రిటిషువారి స్వాధీనమందుండిన యానగరమునుండి క్రిందటి నెలలోనే ఆంగ్లేయుల వెడలగొట్టిరి. ఆంగ్లేయ ప్రతినిధియగు ఓమల్లెగారు సంధిచేసికొని హాంకో పరిపాలన పూర్తిగ వారికొప్పగింపక తప్పినది కాదు.



జనరలు యాంగుసేనుగారు

వీరిసేనలు బ్రిటిషునౌకాదళమును ఎదుర్చుటచేతనే ప్రస్తుతము చీనాయందు యుద్ధసన్నాహములు జరుగుచున్నవి.

చీనాలో పరరాజ్య విభాగములు

చీనాదేశము వర్తకప్రాముఖ్యముగల దేశము. ఆదేశమునందు వర్తకము చేయవచ్చిన విదేశీయజాతులు రేవుస్థలముల నాక్రమించుకొనినవి. ఎవరి సైన్యములనువారు తెచ్చియుంచుకొనిరి. 40 రేవుస్థలములు విదేశీయుల స్వాధీనమునందున్నవి. షాంగై, హాంకాంగు మున్నగునవి ముఖ్యపట్టణములు. షాంగైయందుమాత్రమే 30,000మంది విదేశీయులు గలరు. సుంకముల విధించునధికారము 18 విదేశీయప్రభుత్వముల చేతులందున్నది. విదేశీయుల నౌకాదళములు చీనాతీరములందు పహరా యిచ్చుచుండును.



మార్షలు ఊపెఫూ

సుమారు [illegible] ఇంగ్లాండు, అమెరికా, ఫ్రాంసు, ఇటలీ, జపాను, రషియా మున్నగు జాతులవారు చీనాలో కొన్నికొన్ని ప్రాంతముల వశపఱ

చుకొని ఎవరిమట్టుకువారు ఇష్టము వచ్చినరీతి పరిపాలించుటచే దేశీయుల హక్కుల కాటంకము గలిగెను. ఆయాచోట్లనుండు విదేశీయులు చీనా న్యాయశాసనములకు బద్ధులైయుండ నవసరములేదు. వర్తకపు ఖాసాలు తామే యుంచుకొనుట, రైళ్లు, తంతివార్తలు మున్నగునవి వశపరచుకొని తమ ఇష్టమువచ్చిన ట్లుపయోగించుట మున్నగు అధికారముల చలాయించుచుండిరి. మిలిటరీవారి దౌర్జన్యములు సామాన్య కృతములుగ నుండెను. చీనాయందు బ్రిటీషువారి ప్రవర్తనగూర్చి ప్రొఫెసరు ఎఫ్. ఎ. షెపర్డుగారు ఇట్లు వ్రాసి యున్నారు: "హాంకాంగును బలాత్కారముగ లాగికొంటిమి. బ్రిటిషు శతఘ్నిగోళములచే బెదరించి చీనానౌకాలయముల ప్రవేశించితిమి. చీనాయందు నివసించుచు నీ చీనా శాసనములను న్యాయస్థానములను ధిక్కరించి స్వేచ్ఛాప్రవర్తనకు గడంగితిమి. చైనాసముద్రతీరములందు నదులలోను మన యుద్ధనౌకలను పహరాత్రిప్పుచు అనేక సంవత్సరములుగ నిరంతరమును చీనాదేశీయుల ఆత్మగౌరవముల కాలమట్టుచుండుట విషాదకరమగు కాలవైపరీత్యముగాక వేరేమనదగును. ఈచర్యలవలన చీనాజాతీయౌన్నత్యమునకు ఇంతవరకు మనమే (బ్రిటిషువారు) ప్రబల శత్రువులుగ నున్నాము." ఇట్టిపరిస్థితులను చీనా యువజనులు భరింపజాలకున్నారు. అందుచేతనే విద్యార్థుల సమ్మెకట్టులు విదేశీయబహిష్కారములు మున్నగునవి తరచు జరుగుచున్నవి.

ఐరోపాయుద్ధము-చీనాకు ప్రతిఫలము

ఐరోపాసంగ్రామప్రారంభ సమయమున చీనాలోని షాంటాంగు రాష్ట్రమునందు జర్మనీవారికిగల వర్తకసౌకర్యములకు, రేవుస్థలములకు ఇంగ్లాండు ఈర్ష్య జెందియుండెను. జపానునకు తన పరిశ్రమలకై చీనా ముడివస్తువులు కావలసియున్నవి. అందుచే పాశ్చాత్య ప్రభుత్వములు యుద్ధములో నిమగ్నమై యున్నపుడు జపాను చీనాలో జొరబడి పీఠమువేసి కూర్చుండ దలచెను. షాంటాంగునందలి జర్మనీరేవుస్థలముల నాక్రమించెను. అంతేకాక, దురాశగల్గి చీనాకు నష్టము వచ్చినను తనకే యెల్లసౌకర్యములుండునట్టి హిరణ్యాక్షువరము లనదగు 21 కోర్కెలను పెకింగు ప్రభుత్వమును కోరియుండెను. చీనాదేశీయులకు జపానునెడల అసహ్యము పుట్టెను. చీనాదేశీయుల యభిప్రాయము లటుండ, షాంటాంగునందల యిటీవలిజర్మనీవారివిగనుండిన రేవుస్థానములను జపానుస్వాధీనమునందే యుండునటులు చేయుటకు శాంతిసభయందు తోడ్పడెదమని వాగ్దాన మొనర్చుచు ఇంగ్లాండు, రషియా, ఫ్రాంసు, ఇటలీప్రభుత్వములవారు రహస్యపుటేర్పాటుల జేసికొనిరి (1917).

విదేశీయుల ఒత్తిడిచే బాధపడుచున్నను పెకింగు ప్రభుత్వమువారు 1917 సం. యుద్ధమునందు మిత్రమండలివారికి తోడ్పడిరి. సేనల పంపజాలకున్నను సేవకులను పంపిరి. తమ తీరమునకు వచ్చినజర్మనునౌకలబట్టియిచ్చిరి; కాని యుద్ధానంతరము సంధిసమావేశమునందు చీనా ప్రతినిధులు కోరిన న్యాయమగు హక్కులనైనను మిత్రమండలివారొసంగజాలకుండిరి. 1917 రహస్యపుటేర్పాటుల ప్రతిబంధకమువలన యిప్పుడు జపానునుండితప్పించి షాంటాంగునందలి రేవుస్థానములను చీనాకొప్పగింపజాలకుండిరి. వాషింగుటను సంధిషరతుల ప్రకారము అందు పాల్గొనిన తొమ్మిదిప్రభుత్వములుగూడ చీనావారి స్వాతంత్ర్యాభిలాషను పోషించుటకును, తామెవ్వరు చీనాదేశపరిపాలన విషయమునందు జోక్యము కలుగజేసికొనకుండుటకును తమదేశీయుల సంరక్షణార్థము మాత్రము కొలదిగ సేనలనుంచుటకును, అట్టి సంరక్షణ చీనాప్రభుత్వమువల్లనే చేకూరునను నమ్మకముతో చినవెంటనే సేనలతీసివేయుటకును అంగీకరించి యుండిరి (1922). కాని చీనాలోని పరరాజ్యస్థానములందు యథారీతిచర్యలు జరుగుచునే యున్నవి.

[...]కార యత్నములు

వాషింగుటను షరతుల ననుసరించుచు పరరాజ్యములన్నియు చీనాయెడలఅనుకూలముగనుండిన [...]చీనాలో తమకుగల పలుకుబడి నంతను నుపయోగించి యెవరిబలమును [...] అభివృద్ధి చేసి[...]టకును, [...]యమును తమవైపు త్రిప్పుకొనుటకును, మిషనరీలద్వారా[...]ను, విద్యాసంస్థలద్వారా[...] చుండిరి. ఇట్లు చేయుటలో రషియా సోవియటు ప్రభుత్వమువారి సేవ చీనాజాతీయవాదులకు సహాయకరముగ నున్నది. రషి

యూవారు తమ ప్రత్యేకహక్కులను వదలుకొనిరి. తమకు సహజమగు సాంఘికదృష్టితో జూచి చీనాదేశము ధనాతిశయము; సామ్రాజ్యకాంక్షగల విదేశీయులచే పీల్చి పిప్పి చేయబడుచున్నదని తలంచి యీ ఉపద్రవమునుండి తప్పించుటకై 1924 సంవత్సరమున సంధిచేసుకొనెను. అంతకు మునుదే కాంటనీసు ఉద్బోధనలవలనను విదేశీయులయెడ ద్వేషభావము ప్రబలియుండెను.

1925 సం. షాంగేలో నొక జపాను మిల్లునందు గొప్పసమ్మెకట్టు జరిగెను. విదేశ సైనికులు కొందరు విద్యార్థులను కాల్చి చంపిరి. అందుపై యిరువదిసంవత్సరములకు పూర్వమెన్నడు లేనంతటి యాందోళన బయలుదేరెను. అన్ని ముఖ్యనగరములలోను విదేశీయుల బహిష్కారము, సమ్మెకట్టుట మున్నగుసాధనలు జరుగుచుండెను. దీనిఫలితముగ కాంటను ప్రభుత్వమువారు బ్రిటీషువారి స్థానమగు హాంకో నాక్రమించిరి; ఓమల్లె ఒడంబడిక నెట్లు సంపాదించిరో పైన పేర్కొనబడినది. విద్యార్థుల నాయకత్వముక్రింద జాతీయోద్యమము బయలుదేరెను. అసందర్భపు సంధిషరతులతొలగింపవలెననియు సుంకముల వసూలు జేసికొను స్వాతంత్ర్య మొసంగవలెననియు వారు పట్టుపట్టిరి. పశ్చిమోత్తరదిక్కు నాయకుడగు ఫెంగుసేనానిగూడ అనేకవిధముల జాతీయోద్యమమునకు తోడ్పడుచున్నాడు.

చీనాకు భారతసేనల నంపుట

ఈయాందోళనవలన బ్రిటను జపానుదేశముల వర్తకమునకు చాలనష్టము కలిగెను. చీనావారికి వారిపైన ద్వేషము మెండు. బ్రిటీషువారు తమహక్కులను, ప్రజలను కాపాడుకొనుటకై ఇంగ్లాండునుండియు, ఇండియా నుండియు అధికసేనల నంపుటకు నిశ్చయించి కొన్ని సేనల నంపిరి. ఆశియావాసులును, తమవలెనే స్వాతంత్ర్య సాధనకై పాటుబడుచున్నవారును అగు చీనావారిపై తమ సేనలబంపరాదని భారతీయులు నిరసించియుండిరి. ఉద్రేకపూరితములగు చీనాసేనలవలన అచ్చటనున్న తెల్లవారికెప్పుడేమివిపత్తు సంభవించునో దానిని సంరక్షించుకొనుటకై యీసేన లంపబడుచున్నవిగాని అచ్చట యుద్ధములేదనియు, ముందుగ తామేమియు దౌర్జన్యమునకు గడంగమనియు బ్రిటీషువారు ప్రకటించుచున్నారు. అమెరికా జపాను ప్రభుత్వములకుగూడ నిట్టికారణములేయుండుటచే తనుసేనల నంపిరి. వెరసి అందరి సేనలు షాంఘే మున్నగు రేవుస్థలములందు విడిసియున్నవి. ఎప్పుడేమి సంభవించునో తెలియదు. అమెరికా జపాను ఇంగ్లాండులలో యెవరిబలమధికమయినను యితరులకు ముప్పే.

కాని యుద్ధముజరుగకుండ స్వాతంత్ర్యమును బడయవలెనన్నచో చీనావారు అంతఃకలహములు మరచిపోవలెను. ఉత్తరముననున్న జాతీయపక్షమువారును, కాంటను ప్రభుత్వమువారునుగలసి యితర నాయకులనోడించియో, ఒప్పించియో బలవత్తరమగు కేంద్రప్రభుత్వమును స్థాపించవలెను. అప్పుడుగాని విదేశీయులు ప్రత్యేక సౌకర్యముల వదలి సౌమ్యమార్గముల ననుసరింపరు. కాని అట్లు జరుగునా?





కుంకుమభరణి

ఏభాషలోని సారస్వతమునకైనా, అది ఎట్టి ఔన్నత్యమునకు వచ్చియున్నా, దానిలో ఎట్టి ఉద్గ్రంథములున్నా ఎట్టి స్వతంత్ర రచనలు వెలువడుతూ ఉన్నా, భాషాంతరీకరణములు అనవసరములైన స్థితికి ఆ సారస్వతము వచ్చిందని చెప్పశక్యము కాదు. మంచి వన్నెకువచ్చిన ఆంగ్లసారస్వతములోనికి కూడా ఇతర సారస్వతములనుంచి గ్రంథములనేకములు ప్రతీయేటా అనువాదములవుతూఉన్నవి. అట్టి సందర్భములో మన ఆంధ్రవాఙ్మయమునకు అనువాదములు ఎంత ఆవశ్యకములో వేరే చెప్పనక్కరలేదు. స్వతంత్రములైన ఉద్గ్రంథములు బయలువెడలకుండా ఉన్నప్పుడు, ఇతర సారస్వతముల పరిచయము మరీ ఎక్కువగా ఆవశ్యకము. అట్టి గ్రంథాలను స్వతంత్రముగా రచించాలనే కుతూహలము పుట్టుటకే కాకుండా, రచనానియమములు, కల్పనారుచులు, భావనావిధులు, భావములవర్ణనలు ఈ మొదలైన కవితాధర్మముల బోధనకు సాధనములుగా కూడా అన్యభాషాశిరోమణిగ్రంథములు ఉపచరిస్తూఉంటవి. స్వతంత్రకల్పనకు ఇంకా సాహసము చాలని భావికవులకు కల్పనాశిక్షను కలుగజేయడానికి అనువాదములు ఎంతో ఉపయుక్తములు. ఆంధ్రసారస్వతచరిత్రలో పునఃసృష్టియుగమైన ఇప్పుడు అనువాదములు తీవ్రముగా వెలువడుతూ ఉన్నవి.

శ్రీ శివశంకరశాస్త్రిగారు అనువాదముచేయ ప్రయత్నించుటకు ఇందులో ఏ హేతువు పురికొల్పిందో నేను నిశ్చయించి చెప్పలేను. వారు స్వతంత్ర రచనాప్రియులని ఆంధ్రలోకమునకు తెలిసేయుంటుంది. వారి హృదయేశ్వరి, వారిసఖి అందుకు తార్కాణము. అయినా గద్యగ్రంథమునకు ఇదే మొదటి ప్రయత్నము కాబోలు! వారున్నూ, చాలామంది యువక కవులవలెనే బెంగాళీ గ్రంథము నొకదానిని తెలిగించుటలో ప్రత్యేక కారణమేమైనా ఉన్నదా అని తర్కిస్తే, దేశభాషలలోకెల్ల బెంగాళీభాషకు ప్రస్తుతము ఎక్కువగౌరవము ఉన్నదన్న మాట స్ఫురిస్తున్నది. కాని ఆంగ్లవాఙ్మయముకంటె దేశీయకథలు భాషాంతరీకరణమునకు ఎక్కువ సుకరములు. మాటలలోను, భావములవర్ణనలలోను పాశ్చాత్య సంప్రదాయములు అనువాదకులకూ, చదువరులకూ కూడా చాలా క్లేశకరములు.

బెంగాళీ సారస్వతములో పేరువడసిన కవులు ఎందరో ఉన్నారన్న సంగతి ఈ కుంకుమభరణివల్ల తెలుస్తున్నది. ప్రభాతకుమార్ ముఖర్జీ, రవీంద్రుడు, బంకిమ్ వంటి ప్రఖ్యాతపురుషుడుకాకున్నా, ఇతని గ్రంథములకు కూడా ఆ దేశములో ఆమోదము ఉన్నది. సిందూర్ పహుర్ అన్న నవలను కుంకుమభరణి అన్న పేరున తర్జుమా చేశారు. కథ అంత ప్రౌఢమైనది కాకపోయినా అనురంజకముగా ఉంటుంది. కల్పనలో ఏమీ ఎక్కువ [illegible] వ్యక్తము కాకున్నా కథనము మాత్రము చాలా సరళముగా ఉంటుంది. అశ్లీలము, [illegible] గ్యము కాని ఏమిన్నీ భావములలోను [illegible] లేదు. [illegible] వుగా, తిన్నగా [illegible] చదువరులకు ఎట్టి ఆయాసము కలుగనీయకుండా, ఆరంభించినది మొదలు పూర్తి అయ్యేవరకూ ఒక్కతీరుగా చదివే వారిని ఆకర్షిస్తూ ఉంటుందని చెప్పవచ్చును. కథానాయకుడు నవనాగరికుడైన బెంగాళీ వకీలు. చదివిన చదువు

వల్లనో, చేసిన సహవాసము వల్లనో కాని అతని అలవాటులు, అతని రుచులు, అతని నడవడి అంతా పాశ్చాత్యులను అనుకరిస్తూ ఉంటవి. క్లబ్బులు, హోటేళ్లు, సినిమాలు, ఆటలు, పాటలు మొదలైన ఆధునికపట్టణవాసప్రవృత్తులు అతనికి చాలా మనోరంజకములు. వేషము, భోజనాదులు, పానము, మొదలైన చిన్నచిన్న సంగతులలో అతని జోగు వ్యక్తమవుతూ ఉంటుంది. అయినప్పటికీ ఘోషాలో ఉన్న వకుళమీద ప్రేమ నిర్మలమై గభీరమై ఉండేది. ఆదరము, గౌరవము, అనురాగము, సహజప్రీతి చూపిస్తూ, ఆమెను ఆకర్షించేడు. ఆమెకు ఏవిధమైన నొప్పి కలుగకూడ దనిన్నీ, ఆమె ధర్మపత్నీపదవికి ఏవిధమైన లోపము రాకూడ దనిన్నీ ప్రయత్నించేవాడు. ఇట్టి దంపతుల ప్రీతివ్యాపారాలను కవి అంత ఎక్కువగా చూపకున్నా, విజయుని సరళత్వమును మాత్రము స్పష్టముగా సూచించేడు. అట్టి విజయుడు జబ్బలపూరు భాటసారులబంగాళాలో ఒక క్రైస్తవయువతిని చూసినప్పుడు కొంచెము చలించినా, ఏమీనీతికి లోపము రాకుండా ఉండేటట్లు ప్రవర్తించాడు. ఆమె భర్తతో కలిసి అక్కడ ఉంటూ ఉన్నది; పాశ్చాత్యుల ఆచారములను అనుసరించి అందరూ వ్యవహరించే వారగుటచేత, ఆమెతో ఒంటరిగా కలిసిమెలిసి తిరగగలిగినాడు. ప్రథమసమావేశమునుండీ ఆమెకు భర్తవల్ల ఏలాటి సౌఖ్యము లేకున్నదని గ్రహించాడు; తన సాంగత్యములో ఆమె వదనము వికసిస్తూ ఉన్నట్లుకూడా పోల్చేడు. తాగుబోతుతనమువల్ల ఆమెభర్త ఉద్యోగాన్ని పోగొట్టుకొని, పరారై పోయినప్పుడు, సుసీకి తాను తప్ప మరెవరూ దిక్కులేకుండుటచేత, వారిద్దరూ కలిసి తిరగక తప్పిందికాదు. అట్టి సంపర్కములో వారికాయములు కూడా సన్నిహితములగుటచేత పూర్వము హృదయాలను ఆకర్షించిన గౌరవము వృద్ధికివచ్చింది. సుసీని కలకత్తాకు తీసికొనివచ్చి, హోటేలులో ఉంచి ఆమె సదుపాయములకొరకు శ్రద్ధతీసుకొంటూ ఉన్నప్పుడుకూడా వారి మనస్సులలో పొంగుతూ ఉన్న అనురాగమును వాచా వ్యక్తపరచుకోకుండా నిరోధించుకొని ప్రవర్తించుచుండుటచేత; వారి అన్యోన్యప్రీతి దృఢమవుతూ ఉండేది. మొదటినుండిన్నీ విజయుడు తనకూ సుసీకిగల సంబంధము వకుళకు తెలియజేస్తూ ఉండేవాడు. వకుళహృదయాన్ని అంతగా విప్పి కవి వర్ణించకపోయినా, ఆమె సౌజన్యత చాలా సరళమైనదని తెలియజేశాడు. ఏదో కొంచము వికలతపొందినా, వకుళ ఎప్పుడూ భర్తసౌఖ్యమునకు విఘాతముచేసి తాను సుఖపడాలని అనుకొనలేదు. భర్తసౌఖ్యముతో తన సౌఖ్యము మిళితమైయున్నదని సూక్ష్మముగా గ్రహించింది. సుసీతో వివాహమునకు అతనిని పురికొల్పింది. ఎంతమంది బంధువులు ఆమెకు హితముచెప్పినా వినక, సుసీ వివాహమునకు అసూయ చూపకుండా, ఆమెకు ఒక కంకణమునుభరణి ప్రసాదించి తనసవతిగా ఆమెను చేసింది. వకుళహృదయగాంభీర్యము ఆశ్చర్యజనకము. ఆమె చూపిన త్యాగము, ఆత్యాగము ద్వారా పూర్ణసౌఖ్యసంధానము లోకానికిని దర్శనప్రాయమని చెప్పవచ్చును. వకుళచరిత్రే ఈనవల యొక్క గొప్ప అంతా. సుసీహిందువుగా మారింది; ఘోషా స్వీకరించింది. కాని ఆమె ప్రేమతత్వము వకుళహృదయతత్వము ముందర దివిటీముందర దీపమువంటిదే. ప్రేమ ఎంత గంభీరమైనా, బాహ్యవిలాసములుకూడా ఉంటేనే కాని సామాన్యపురుషుని పూర్ణానందమునకు సాధనము కాదనిన్నీ అప్రయత్నకసౌందర్యముకంటె ప్రీతిపూర్వకచేష్టలు ఎక్కువగ ఆకర్షిస్తవనిన్నీ కథలో వ్యక్తమవుతుంది. కాని సుసీమాత్రము వకుళయొక్క ప్రేమ అపారమైనదనిన్నీ, అనంతమైనదనిన్నీ గ్రహించి, నిర్మాత్సర్యప్రేమ హిందూస్త్రీలదే అని చెప్పుతూ పాశ్చాత్యనాగరకతాగర్వభంగము సూచించింది. ఈవిధాన కవి తన స్వదేశాభిమానమును సంపాదించుట ఎంత శ్లాఘనీయమో చదువరులు [illegible]చవలెను.



ఈకథలో ఉన్న ఈసహజసరళతకు [illegible] తత్వమునకు, అనువాదకులు దీనిని భాషాంతరీకరించినారని చెప్పవచ్చును. అనువాదము [illegible]భాషలో ఉన్నది. శివశంకరశాస్త్రిగారు [illegible] వ్యావహారిక భాషాభిమానులు [illegible] ఆమోదమును వ్యక్తపరుప లేదు. ఆభావను [illegible]చక పోయియుందురా, [illegible] తీర్చలేని [illegible]చేసియుందురు. హాస్యములలోను, [illegible]కరణములలోను, భావోద్రేకవర్ణనలలోను, వ్యావహారిక భాష ఎట్లు సరళముగా

ఉంటుందో, ఎట్లు చక్కగా, మృదువుగా వంగుతూ అనుకూలిస్తుందో గ్రంథము చదివేవారికి సులభముగా తెలుస్తుంది. కాని భాషాంతరీకరణములో లోపములు ఉన్నవి. బెంగాలీవారికి హిందీ తెలియడముచేత, మాతృకలో వికారముగా ఉండని హిందీని తెనుగులో కూడా కలుపుట చక్కగా ఉండలేదు. బెంగాలీలు హిందీని కలిపి మాట్లాడుతారు. ఆలాగే మధ్య మధ్య ఇంగ్లీషుమాటలు కూడా తెలుగులో సరిపడలేదు. బెంగాలీమాటలలోగల శ్లేష తెలుగుమాటలలో రానప్పుడు, దానిని వదులుకోక తప్పదు. అనువాదకులు వ్యావహారిక బెంగాలీ బాగా తెలియకపోవుటచేత కొన్ని తప్పులు చేయడము సంభవించింది. తెలుగుప్రయోగాలలో కూడా కొన్ని వింతలుగా ఉన్నవి. అవి ఒకవేళ మాండలీకాలేమో! వీటి నన్నిటినీ రెండోకూర్పులో దిద్దవచ్చును. మొత్తముమీద అనువాదము బాగుందని అంగీకరించగలము.

పారనంది జగన్నాథస్వామి

గ్రంథపరిచయము

శ్రీచక్రవర్తి నెపోలియన్ బోనపార్టిగారి జీవితము (వచనము)

అనువాదకుడు: శ్రీయుతకసనరాజు నరసింగరావుగారు ప్లీడరు, కావలి, నెల్లూరుజిల్లా

ఈగ్రంథము 'అబ్బాటు' గారు ఆంగ్లమున రచియించిన నెపోలియనుజీవితము (Abbot's Life of Napolean)న కాంధ్రానువాదము. డిమ్మీసైజు ౨౭౦ పేజీలలో ౨౨ అధ్యాయములుగల గ్రంథైకదేశముమాత్రమే యిపుడు వెలువడినది. ఫ్రాన్సుదేశపుచక్రవర్తియు, బలపరాక్రమశాలియు, రణనీతికుశలుండునునగు 'నెపోలియను' చరిత్రము సమగ్రముగ విపులముగ నింతవఱకు నాంధ్ర వాఙ్మయమున లేకుండెను. ఆకొఱంతనుదీర్చ శ్రీనరసింగరావుగారు పూనుకొను టెంతయుఁ బ్రశంసార్హము. ఇట్టి వీరశిఖామణులచరిత్రము లందఱును దెలిసికొని ఆత్మోపయోగమునకుఁ దెచ్చుకొను టావశ్యకము. కావున నచిరకాలముననే గ్రంథకర్తగారు శేషభాగమును అనువదించి ప్రకటించి యాంధ్రలోకమునకొసఁగి తత్కృతజ్ఞతకుఁ బాత్రులగుదురుగాక!

* * *

చిత్రకథామంజరి (రెండవభాగము)

గ్రంథకర్త; శ్రీయుత రాయసము వేంకటశివుడుగారు. యమ్. ఏ., అధ్యక్షులు, శ్రీవెంకటగిరి మహారాజాగారి కళాశాల, నెల్లూరు. క్రౌనుసైజు. ౧౯౩ పేజీలు. వెల రు. ౦-౧౨-౦.

భారతి, ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక, కృష్ణాపత్రిక మొదలయినపత్రికలయందుఁ బ్రకటితములైన కథలే యిపుడీ గ్రంథరూపమునుదాల్చినవి. ఇందుఁ బదునొకండుకథ లున్నవి. ఆంధ్రలోకమునకుఁ బరిచితపూర్వములైన యీకథలనుగూర్చి విశేషించిచెప్పు టనావశ్యకము. పుస్తకము గ్రంథకర్తగారియొద్దనే దొరకును.

* * *

భీష్మ—అయిదంకములనాటకము

ఆంధ్రగ్రంథరత్నాకరమునందలి ఆఱవరత్నమిది. శ్రీజంధ్యాల శివన్నశాస్త్రిగారు దీనిని శ్రీయుత ద్విజేంద్రలాలురాయిగారు వంగభాషను రచియించిన యీపేరుగలనాటకమునుండి ఆంధ్రీకరించిరి. దీనినివెనుక వీరు కృష్ణాపత్రికయందుఁ బ్రకటింపఁజేసిరట. డిమ్మీసైజు; పే. ౨౭౦. వెల: చందాదార్లకు రు. ౨-౦-౦ ఇతరులకు ౨-౮-౦

విలాసము: ఆంధ్రగ్రంథరత్నాకరము, గుడివాడ.

* * *

క్షాత్రకాలపు [illegible] (వచనము)

గ్రంథక[illegible] మాడపాటి హనుమం[illegible]గారు. ఇది 'కృ[illegible]' [illegible] గ్రంథము. ఇదిచారిత్రకగ్రంథము. 'రావుబహద్దరు చింతామణిరావు వైద్యా, యం. ఏ., యల్. యల్. బి. గారు వ్రాసిన[illegible]మగు "[illegible]" అను ఆంగ్లగ్రంథములోని [illegible] అని గ్రంథక[illegible] పీఠికయందు వ్రాసినారు. క్రౌనుసైజు. పే. [illegible]. వెల. [illegible] రు ౧-౦-౦ ఇతరులకు రు ౧-౮-౦. విలాసము: [illegible]రామ నర్సయ్యగుప్త, సూర్యాపేట, నైజాము.

గ్రంథస్వీకారము

౧. తులసీరామాయణము (నిర్వచనము)

అయోధ్యాకాండము, ప్రథమభాగము. వేగుంజుక్క గ్రంథమాలయందీగ్రంథ మిరువదిరెండవది. గ్రంథకర్త భాగవతుల నృసింహశర్మగారు. డిమ్మిసైజు పే. ౧౨౧. వెల: రు.౧-౮-౦ వేగుంజుక్క గ్రంథమాల, పూడిపెద్దివారివీధి, బరంపురం, గంజాంజిల్లా.

౨. ఆంధ్రగీర్వాణశఠకోపసహస్రము పూర్వార్థము

శ్రీశఠకోపసూరి విరచిత మగు తిరువాయ్‌మొళ్లి అను ద్రావిడప్రబంధమున కిది అనువాదము. సంస్కృత శ్లోకములు, తెలుఁగుపద్యములు. అనువాదకులు: శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు, విజయనగరము మహారాజావారి సంస్కృతపండితులు విజయనగరము. డిమ్మిసైజు; పే. ౨౭౨ కాగితపుబైండు. వెల రు. ౨-౦-౦ గ్రంథకర్తయొద్ద నీగ్రంథముదొరకును.

౩. (శ్రీ) వైఖానసమంత్రప్రశ్న — దైవికప్రశ్న చతుష్టయ మూలము.

శ్రీవైఖానసగ్రంథమాలయందలి పదునాల్గవపుస్తకము. సంపాదకుఁడు, శ్రీ. డి. రంగాచార్యులుగారు, ఈగావారిపాళెము. డిమ్మిసైజు. పే.౧౧౭. రు ౧-౧౨-౦

౪. విమానార్చనకల్పః—మరీచిప్రోక్తః (సంస్కృతము)

శ్రీవైఖానస గ్రంథమాలయందు పదునైదవపుస్తకము. సంపాదకుడు: శ్రీమాన్ భిషగ్వర డి. రంగాచార్యులుగారు, ఈగావారిపాళెము. డిమ్మిసైజు. పే.౫౩౫ వెల: రు. ౫-౦-౦

పత్రికాస్వీకారము


పత్రికలు


పుష్పమాల (తెలుగు)	సంపుటము	౧	సంచిక	౨
ఆంధ్రభారతి	,,	౧	,,	౧౧
సుజాత	,,	౧	,,	౨
సఖి	,,	౧	,,	౩
సెట్టిబలిజ	,,	౨	,,	౫
ఆర్యకథానిధి	,,	౧	,,	౧౦
రంగభూమి (కన్నడము)		౨	,,	౩

విషాదము

ఉమర్ ఆలీషా కవిగారు

నా విషాద కథావిధానంబుఁ జెప్ప
లేను, వ్రాయఁగా లేను, నాతో నెయీ
హోగ్ని చల్లారవలయుఁ గాష్ఠానుషంగ [మ
మైనధూమంబు శిఖ లీనమైనపగిది.
నావిషాద కథావిధానంబు నాక
హోష్ణ బాష్పావృతాక్షు లీ యుర్విరాలి
వ్రాయుచున్నవి నా రుధిరంబుచేత
సాంధ్యరాగాలవ[illegible] నుడువు.
పద్ము చేర్బడలైన నాహృదయసీమ
గ్రక్కుచున్నది నెత్తు రాగమ్ముచేత
ప్రేతభూతములే[illegible] ద్రావుచు ప్రేమగీతి
పాడుచున్నవి [illegible] సుధను
గురియుచున్నవి నా కింక మరణమేది.





సాభిప్రాయవిశేషములు

లోకమంతయును మార్పులను బొందుచున్నది. ఐరోపా మహాసంగ్రామ ఫలము లోకమును పీడించుచున్నను యూరపు రాజ్యములు మామూలు మార్గమును బట్టుచున్నవి. యూరపురాజ్యము లాయుధముల నెప్పటివలె నారాధించుచు ప్రపంచ శాంతికి భంగమును గలుగజేయుచున్నవి. జర్మనీరాజ్యమున కేర్పడిన ఆయుధనియమ మితరరాజ్యములకు గలుగలేదు. గ్రేటుబ్రిటను, ఫ్రాంసు, ఇటలీ మొదలగురాజ్యములు సంగ్రామ బీభత్సమును లోకమునందంతటను పూర్వము వలెనే చేయుచున్నవి. ఫ్రాంసు, మొరాకో సంగ్రామమును జయప్రదము చేసి స్వాతంత్ర్యమును బడయుటకు పాటుబడిన ఒకచిన్నజాతిని పారతంత్ర్యమునందు బంధించినది. ఇటలీ,ఫాసిట్ మిషను స్వదేశమునందును విదేశములందును మానవస్వాతంత్ర్యసంహారమునకు పూనుకొనుచున్నది. గ్రేటుబ్రిటను స్వీయసామ్రాజ్య ప్రయోజనములకు, స్వాతంత్ర్యసంరంభములకు శత్రుత్వమును బూనుచున్నది. భరతవర్షమునందు ప్రజా స్వాతంత్ర్యసంరంభమునందు బ్రిటీషురాజ్య నీతిజ్ఞులు అవలంబించుచున్న రాజనీతి బ్రిటీషురాజ్యాధికారులు అవలంబించుచున్న నిర్బంధరాజనీతిని విశదముచేయుచున్నది. హిందూదేశమునువింటర్టనుప్రభువు సందర్శించినను,పాత్రిక్కు_లారెన్సు సందర్శించిననుఫలముమాత్రము సమానముగ నున్నది. వింటర్టనుప్రభువువంగదేశనిర్బంధితులవిమోచనము వారిక్షమార్పణపత్రములమీద నాధారపడియున్నదని పార్లమెంటునందు వ్యక్తము చేసినవిధము దేశావ్యాప్తమైన పరదాస్య పాశబంధముల ప్రభావమును విశదముచేయుచున్నది. లేబరుపక్షమునకు చెందిన లారెన్సుగారు ఇరువదేండ్లలో స్వరాజ్యమును స్థాపింపవలయునని చేసినప్రసంగము సానుభూతిని తెలుపుచున్నను ఫలము సమానముగ నున్నది. సామ్రాజ్య శాసనసభయందును, వంగరాష్ట్ర శాసనసభయందును నిర్బంధితులవిమోచనము నామోదించుచు తీర్మానములు అంగీకృతములైనవి. ప్రజలయందు నిరంకుశ ప్రభుత్వ ప్రసంగములు నిర్బంధితుల విమోచనము పట్లను అడియా[illegible]గించినవి. [illegible] వింటర్టనుప్రభువు, [illegible]ను ప్రభువు, లిటను ప్రభువు మామూలు[illegible]ట నేపాడిరి. [illegible] ప్రజా హృదయ[illegible]మును దహింపజేయుచున్న గాఢసంతాపమును శాంతింపజేయుటకు ప్రయత్నము చేయలేదు. బ్రిటీషుప్రభుత్వము అవలంబించుచున్న నిరంకుశ సంగ[illegible]శాసనము [illegible]ల భక్తివిశ్వాసములను శిథిలము చేయుచున్నది. బ్రిటీషుప్రభుత్వాధికారులకు దండనోపాయ



ము మీదగల విశ్వాసము సామదాన సాధనములమీద లేదని నిత్యవ్యవహారములు విశదము చేయుచున్నవి. బ్రిటీషుప్రభుత్వము భరతవర్షమునందు అవలంబించుచున్న రాజతంత్రమునే శ్వేతేతర జాతులపట్లను లోకమునందంతటను అవలంబించుచు ధర్మస్వాతంత్ర్యప్రియుల విశ్వాసమును గోల్పోవుచున్నది.

* * * *

చీనా సంరంభము

చీనా దేశముస్వాతంత్ర్యమునుబడసిఆత్మవికాసము పొందుటకు చేయుచున్న ప్రయత్నములు ధర్మపరాయణుల ప్రశంసలకు పాత్రమగుచున్నను సామ్రాజ్యప్రియుల దండనమునకు గురియగుచున్నవి. ప్రస్తుతము చీనాదేశమునందు కాంటన్ ప్రాంతమునందు జరుగుచున్న దండయాత్ర బ్రిటీషుప్రభుత్వ లక్ష్యమునకు నిదర్శనముగ నున్నది. చీనాదేశమునందు పరరాజ్యములు వందలకొలది స్వాతంత్ర్య సంస్థానములను స్థాపించినవి. ఆ సంస్థానముల యధికారమును నిరోధించుటకు చీనాప్రభుత్వము చేయుచున్న ప్రయత్నము లన్నియును నిరర్థకము లగుచున్నవి. చీనాయందలి స్వాతంత్ర్య సంరంభమును నిరోధించుచున్న పరరాజ్యములందు గ్రేటుబిటను ప్రముఖముగ నున్నది. గ్రేటుబ్రిటను చూపుచున్న ప్రతిఘటనము, వారిహక్కులను కాపాడుకొనుటకు ప్రయోజనకరమైనను చీనాప్రజల సానుభూతి లేక స్వత్వసంరక్షణము దుస్తర మగుచున్నది. చీనాప్రజలు బ్రిటీషువ్యాపార బహిష్కారమును సంపూర్ణముగ జేయుచు బ్రిటీషుప్రభుత్వముపట్ల గల ద్వేషభావమును విశదము చేయుచున్నారు. చీనాజాతీయ సైనికులు బలవంతముగను బ్రిటీషు అధికారమునుండి కాంటను ప్రదేశమునుతీసికొనుట బ్రిటీషుప్రభుత్వముయొక్క కోపోద్రేకములకు కారణమైనను చీనాజాతీయుల వ్యవహారమును బ్రిటీషు అధికారులు చీనాప్రజలదృష్టితో చూచుట కార్య విధానమునకు ప్రయోజనకరము. చీనాదేశము పరదౌర్జన్యములతోడను, అంతర్విభేదములతోడను దుఃఖవేదన ననుభవించుచున్నపుడు బ్రిటీషుప్రభుత్వాధికారులు సానుభూతినిచూపుట ప్రయోజనకరము గాని- దండయాత్రనుపూనుట చీనాకును, బ్రిటీషుప్రభుత్వమునకును ప్రయోజనకరము కాదు. చీనాయందు పరివ్యాప్తంబగుచున్న స్వాతంత్ర్యసంరంభమును ప్రతిఘటించుటకు బ్రిటీషుసైన్యములను ప్రయోగించుట సహజమైనను, భారతసైన్యములను ప్రయోగించుట అనుచితముగ నున్నది. భారతప్రభుత్వము సామ్రాజ్యశాసనసభతో సంప్రతింపుచేయకనే భారతసైనికులను చీనాదేశమునకుపంపి ప్రజల తీవ్రఖండనములకు పాత్ర[illegible] స్వదేశవ్యవహారములందు [illegible] విదేశవ్యవహారములందు గాని ప్ర[illegible] భారతీయులకు [illegible]గ జేయుచున్నను భారతీయులకు [illegible] సహాయసమితియందు [illegible]నది. చీనాయుద్ధమునందు బ్రిటీషుప్రభుత్వమునకు దక్షిణాఫ్రికా, కెనడా, ఆస్ట్రేలియా మొదలగు వలసరాజ్యములు సహాయము



చేయుటకు బూనుకొనియుండలేదు. నిస్సహాయస్థితియందున్న భరతవర్షమునకు మాత్రమే యుద్ధమునందు నిర్బంధముగ పాల్గొనవలసిన యవసరము గలిగినది. భారతీయులు తాము పారతంత్ర్యమును అనుభవించుటయే కాక ఇతరుల పారతంత్ర్యస్థితికి తోడ్పడుట వారి అవమానమునకు కారణంబగుచున్నది. చీనాప్రజలు వారి మతాచార్యులైన బుద్ధదేవునకు జన్మస్థానమైన భరతవర్షమునకు గౌరవముచూపుటకు బదులు అవమానముచూపుటకు కారకులు బ్రిటీషుప్రభుత్వాధికారులని గ్రహించిన చీనాసంగ్రామములన్నియును వెల్లడి చేయుచున్నవి. భగవత్కటాక్షమువలన ఓమల్లీ చేనుగార్లకు జరిగిన ఒడంబడిక బ్రిటీషు ప్రభుత్వముయొక్క చీనా దండయాత్రను నిరుపద్రవముగ నంత మొందించునని నమ్ముచుచున్నాము. బ్రిటీషుదండయాత్రకు జపాను, అమెరికా, ఫ్రాంసు మొదలగు రాజ్యములుచూపిన ప్రాతికూల్యమును నీఫలసిద్ధికి తోడ్పడగలదు. చీనాప్రస్థానము విశదముచేయుచున్న పశుబల ప్రదర్శనము పాశ్చాత్యరాజ్యము లవలంబించుచున్న రాజనీతిని విశదము చేయుచున్నది.

* * * *

ఆయుధధారణ పరిమాణము

అమెరికా రాజ్యాధికారి కూలిడ్జిగారు యుద్ధనావల నిర్మాణమును పరిమితము చేయుటకు నానారాజ్యముల సభను సమావేశము చేయుటకు చేసిన ప్రయత్నములు విఫలమగుచున్న విధమును వివిధరాజ్యముల ప్రత్యుత్తరములు విశదము చేయుచున్నవి. యుద్ధనావల నిర్మాణమును పరిమితము చేయుటకు ఇటలీ, ఫ్రాంసు, జపాను నిరాకరించినవి. గ్రేటుబ్రిటను తటస్థభావమును పూనినను తుదకు సమావేశమునకు అంగీకరించినట్లు వార్తలు తెలుపుచున్నవి. దీనియందలి గూఢార్థమును నిర్ణయించుటకు సామాన్యులకు సాధ్యముకాదు. అమెరికాకును, గ్రేటుబ్రిటనునకును నడుచుచున్న రహస్యాలోచనలు కొంతవఱకు బ్రిటీషు అంగీకారమునకు సాధనములై యుండునని యూహింపదగియున్నది. బ్రిటీషు సామ్రాజ్యాంతర్గతములైన రాజ్యముల సమావేశము బ్రిటీషు అమెరికా రాజ్యముల సంయోగమునకు కారణములను స్ఫురింపజేయుచున్నది. అమెరికాకును గ్రేటుబ్రిటనునకును పరస్పర రక్షణమునకును, సంగ్రామమునకును ఒడంబడికలు జరుగుచున్నవని వదంతులు వ్యాపించుచున్నవి. ఆంగ్లభాషను మాటలాడెడిజాతులన్నియును నొక సమితిగ నేర్పడి, వారి స్వత్వములను గాపాడవలయునని హియరస్టుగారు వ్రాయుచున్న వ్యాసములు ప్రపంచదృష్టి నాకర్షించుచున్నవి. ఆసమితియందు పారతంత్ర్యము ననుభవించుచున్న భరతవర్షస్థితి దుర్భరముగ నుండగలదని శ్రీమతి బెజంటమ్మగారు శ్రీనివాసశాస్త్రిగారు, సాయర్ల్యాండుగారు మొదలగువారు తెలియజేయుచున్నారు. భరతవర్షము ౩౩ కోట్ల ప్రజలతోడను సహజసంపదలతోడను, ప్రాచీనవిజ్ఞానముతోడను, పంచభూతములతోడను లోక కల్యాణమునకు దోడ్పడగల విధమును



గాంధీమహాత్ముని శాంతిసందేశము విశదము చేయుచున్నది. జాత్యభిమానమును, సామ్రాజ్యాభిమానమును పరమార్థముగ నున్న బ్రిటీషు రాజ్యాధికారులకు భరతవర్ష ప్రయోజనములు తలకెక్కుట యసంభవముగ నున్నది.

జర్మనురాజ్యము నానాజాతి సమితియందు చేరుట ఆయుధనియమమునకును, శాంతిస్థాపనమునకును శుభసూచకముగనున్నది. జినీవాయందు శ్రీసుమను గారి యధ్యక్షత క్రింద ఈమాసమునందు గూడనున్న నానాజాతి సమితి, భారత సామ్రాజ్య శాసనసభల వలె కేవలము విమర్శనాధికారమునే కాక కార్యనిర్ణయాధికారమును సయితము గలిగియుండుటకు సాధనముల నన్వేషించుటవలననె విల్సను మహాశయుడు ప్రతిపాదించిన సిద్ధాంతములను సార్థకముచేయుట కవకాశములు గలుగగలవు. పెద్దరాజ్యములు విచ్చలవిడిగ ప్రవర్తించుటయును, బలములేని రాజ్యములను నిర్బంధించుటయును సమితిప్రయోజనములను నిరర్థకము చేయుచున్నవి. చీనాసమస్యను నానాజాతిసమితి వశముచేయుట వలన గ్రేటుబ్రిటను ప్రతిష్ఠయును,సమితిప్రతిష్ఠయును వర్ధిల్లియుండును. నానాజాతిసమితి పరపీడనమునకు గాక పరసౌభాగ్యమునకు వినియోగపడనంతవరకును సమితి ప్రయోజనములు లోకకల్యాణమునకు నిరర్థకములుగ నుండగలవు.

* * * *

దక్షిణాఫ్రికా యొడంబడిక

దక్షిణాఫ్రికాయందు తెల్లవారు నల్లవారిని నిర్బంధించుటకును, వెడలగొట్టుటకును చేయుచున్న ప్రయత్నములు శ్వేతజాతుల స్వార్థపరత్వమును విశదము చేయుచున్నవి. ఆఫ్రికా ప్రజలు స్వదేశమున మంచి ప్రదేశములందు నివసించుటకు వీలులేక మన్య ప్రదేశములందు నిర్బంధముతో నివసించుచున్నారు. బంగారపుగనులు, వజ్రపుగనులు, లోహపుగనులు, సుక్షేత్రములు తెల్లవారికి ఈనాములు; నల్లవారు దాస్యవృత్తికి మాత్రము తగియున్నారు. శ్వేతేతరులైన భారతీయులకును నల్లవారికి పట్టినదుర్గతియే పట్టినది. ఆఫ్రికాయందు చిరకాలమునుండియును నివసించుచున్న భారతీయులను నిర్బంధముగ వెడలగొట్టుటకు తెల్లవారుచేయుచున్న నిర్బంధములు శ్వేతేతరజాతుల దుర్భరస్థితిని తెలుపుచున్నవి. ఆఫ్రికాప్రభుత్వమునకును, భారత ప్రభుత్వమునకును జరిగినయొడంబడిక సద్భావములతో నిండియున్నను కార్యసాధనమునకు నిరర్థకమని విమర్శనము విశదముచేయుచున్నది. ఆఫ్రికాయందు నివసించుచున్న భారతీయులసంఖ్య స్వల్పముగనున్నది. చిరకాలమునుండియును నివసించుచున్న భారతీయులకు పౌరత్వస్వత్వములను నొసంగుట ధర్మమని రాజనీతిశాస్త్రములు స్థాపించుచున్నవి. ఆఫ్రికా ప్రభుత్వము భారతీయులను సామదానోపాయముల మూలమునను వెడలగొట్టుటకు బూనుచున్న యుత్సాహము వారికి సౌకర్యములను గలుగజేయుటయందు గన్పడకున్నది. భారతీయులను వెడలగొట్టుటయందు ప్రభుత్వమువారిదివరకవలంబించుచున్న నిర్బంధవిధానమునకును, సామదానవిధానమునకును



మాటలయందు భేదమున్నను ఫలమునందు భేదముగనుపడదు. ప్రభుత్వమునుండి ధనము గ్రహించి వెడలిపోయిన భారతీయులు తిరిగి ధనమునిచ్చి ఆఫ్రికాయందు ప్రవేశించుట దుస్తరము. భారతీయులను స్వదేశముల కేకాక వలసరాజ్యములకుకూడా పంపుటకు చేసిన ఏర్పాట్లు కేవలము అన్యాయముగనున్నవి. ఆఫ్రికాయందు శేషించి నిలిచియున్న భారతీయులను తెల్లఆఫ్రికా ప్రజలనువలె చేయుట అసాధ్యమని కాలము విశదము చేయగలదు. ఈనియమము లన్నియును భారతీయుల శుభస్థితికి ప్రతిబంధకము లైనను భారతీయరాయబారులకు వారి నిస్సహాయస్థితి యందు అంగీకరించుట అవసరమైనది. భారతీయుల నిస్సహాయస్థితిని బాగుగ నెరిగిన ఆండ్రూసుగారును, గాంధిమహాత్ముడును దక్షిణాఫ్రికాయొడంబడికకు స్వాగతము జెప్పుట సహజముగ నున్నది. ఈస్వల్పమైన ప్రయోజనములనైనను సమకూర్చుటకు తెల్లవా రంగీకరింపని విధమును ఆఫ్రికాయందు బయలుదేరుచున్న ప్రతికూలవ్యాఖ్యానములు విశదము చేయుచున్నవి. భారత ప్రభుత్వము సామ్రాజ్యశాసనసభయందును, రాజ్యసభయందును విషయవిమర్శనమును చేయకయే ఒడంబడిక నంగీకరించుట భారతీయుల దైన్యస్థితిని వేయినోళ్లను చాటుచున్నది. శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారును, ఇతర నాయకులును వారియసమ్మతిని తెలుపుట కంటెను చేయగల కార్యము కనుపడదు. దక్షిణాఫ్రికా సమస్యపట్లను చూపిన నిర్లక్ష్యభావమే భారత ప్రభుత్వమునందలి సకల రాజ్యాంగసంస్థ లందును ప్రత్యక్షమగుచున్నది.

*   *   *   *

సామ్రాజ్య శాసనసభలు

మాంటుఫర్డుసంస్కరణములు శాసనసభలను చర్చా సభలుగ చేసిన విధమును సభావ్యవహారములు విశదము చేయుచున్నవి. ఆర్థికసభ్యుడు నిర్ణయించిన విధానమును ఖండించుటకును, తగ్గించుటకును సభలకు అధికారము కలదు. క్రొత్తవిషయములకు సంబంధించిన విధమును నిర్ణయించుటకుఅధికారము లేదు. ఈయధికారము వలెనే ఇతరాధికారములును పూజ్యములని శాసనసభా వ్యవహారములు విస్పష్టము చేయుచున్నవి. సామ్రాజ్యశాసనసభయందు నిర్బంధితులవిమోచనమును గోరుచు చేసినప్రతిపాదనము గెలుపొందినది. ఆప్రతిపాదనమును ఆచరణమునందు పెట్టగల శక్తి శాసనసభయందు లేనపుడు జయాపజయములు సమానఫలమును గలుగజేయుచున్నవి. సామ్రాజ్యశాసనసభయందు ఇనుపదారులవిషయమై చేసినతీర్మానములును ఈ అర్థమునే ప్రతిపాదించుచున్నవి. భారత ప్రభుత్వమునకు [illegible] వ్యయనిర్ణయములయం[illegible] నాలుగుసార్లు [illegible]జయము కలిగినది. [illegible] భారతీయుల నియమించుటయం[illegible]లుసా[illegible]నుల కొనుట[illegible]ందును [illegible] ప్రయాణీకులకు [illegible] రయిలుపని [illegible] చూపుచున్న [illegible]దరణము నకును ప్రభుత్వ[illegible]భావము కలిగి



నను ప్రజాప్రతినిధులు నిస్సహాయులైయున్న విధమును వ్యవహారములు విశదము చేయుచున్నవి. భారత ప్రభుత్వాదాయ వ్యయము నవలోకించునపుడును నీదుర్దశయే కనబడుచున్నది. వర్తమానసంవత్సరమునందు 13,025 లక్షల ఆదాయమును, 12,715 లక్షల వ్యయము కలుగునని సర్ బేసిల్ బ్లాకెట్ గారు నిర్ణయించుచున్నారు. నికరాదాయము వర్తమాన సంవత్సమునందు 310 లక్షలు తేలునని బ్లాకెట్ గారు నిర్ణయించుచున్నారు. ఈయాదాయము రాష్ట్రీయకప్పములను తగ్గించుటకు వినియోగింపబడుచున్నది. నిలువను ప్రజలు చెల్లించవలసిన పన్నులను తగ్గించుటకు బదులు సంపన్నులు చెల్లించవలసిన పన్నులను తగ్గించుటకు వినియోగించుట అన్యాయముగ నున్నది. ఉప్పుపన్నును, పోస్టురేట్లను తగ్గించుటకు బదులు మోటారుబండ్ల సుంకములనుతగ్గించుట సంపన్నుల ప్రయోజనములను సమకూర్చుచున్నదిగాని నిరుపేదల ప్రయోజనములనుసమకూర్చుటలేదు. మోటారుబండికి 3000 రూప్యములను వ్యయము చేయగలవారు మరి మూడువందల వ్యయము చేయగలరు. వ్యయభారమునందు 5,555 లక్షల సైన్యవ్యయము దుర్భరమయిన వ్యయమని ఆర్థికపత్రము విశదము చేయుచున్నది. రాగల సంవత్సరమునందు 12,896 లక్షలుఆదాయము 12,532 లక్షలు వ్యయము మదింపువేయబడి 364 లక్షలు నికరాదాయము ఏర్పడుచున్నది. రాగలసంవత్సరమునందు 5,592 లక్షలు సైన్యవ్యయము నిర్ణయింపబడినది. వర్తమాన సంవత్సరముకంటె రాగల సంవత్సరమునందు 37 లక్షల సైన్యవ్యయము అధికమగుచున్నది. దేశాదాయమునందు సగముభాగము సైన్యవ్యయములకు వినియోగపడుచున్నపుడు దేశము యొక్క శుభస్థితి దుస్తరమని ఆర్థికపండితులందఱును అంగీకరించుచున్నారు. బ్లాకెట్ గారి బడ్జెటు లెక్కలన్నియును 18 పెన్నీల మారకమును బట్టి నిర్ణయింపబడినవి. రూపాయిమారకపురేటు 16 పెన్నీలకు మార్చుటవలన 364 లక్షల ఆదాయము అంతరించుటయే కాక 162 లక్షలు లోటు రాగలదని బ్లాకెట్ గారు బెదిరించుట సామ్రాజ్యసభయొక్క దైన్యస్థితికి నిదర్శనముగ నున్నది. బ్లాకెట్ గారు వేసిన కప్పముల మెర భేదాభిప్రాయములను గలిగించి స్వరాజ్యపక్షమును శిథిలముచేయుట సహజమని దేశవ్యవహారములు విశదముచేయుచున్నవి. 16 పెన్నీల మారకపురేటు బ్రిటీషు వ్యాపారమునకువలె భారతీయ వర్తకులకు కర్షకులకు లాభకారి కాదని చిరకాలానుభవము విశదము చేసినది. భారతీయనాయకులు, వాణిజ్య సంఘములు 16 పెన్నీల మారక[illegible]మునకు లాభకారియని [illegible]చున్నను బ్లాకెట్గారును, వారివర్గము[illegible] 18 పెన్నీల మారకమునకు పట్టుపట్టుట భారతప్రభుత్వము బ్రిటీషు ప్రయోజనములను[illegible] కే[illegible]డిన విధమును విశదము చేయుచున్నది. ఉక్కు సంరక్షణశాసనమునందు బ్రిటీషు ఉక్కు పరిశ్రమకు గలిగిన సంరక్షణమును ఈదుర్దశనే వెల్లడిచేయుచున్నది. సామ్రాజ్య శాసనసభ

యందు గల భిన్నపక్షములును నిరంకుశ ప్రభుత్వపోషణమునకు వినియోగ పడుచున్నవి. కాంగ్రెసుపక్షము, జాతీయపక్షము, స్వతంత్రపక్షము సంయోగములేక నిరంకుశ ప్రభుత్వమును పోషించుటకు వినియోగపడుచున్న విధమును ఉక్కురక్షణ శాసనచర్చయందు జిన్నాగారు చూపిన పక్షపాతము విశదము చేయుచున్నది. శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారు, నెహ్రూపండితుడు మొదలగు నాయకులు ప్రచురించుచున్న నిర్దేశములును భేదాభిప్రాయములను విశదము చేయుచున్నవి. సాంఘిక విషయములను బహిష్కరించుటయందు గలిగిన భిన్నాభిప్రాయములు పక్షముల దౌర్బల్యమును విశదము చేయుచున్నవి. రాజ్యాంగములందువలె సాంఘిక విషయములందును శాసనసభ్యులను బడిపిల్లలనువలె శాసించుట సంయోగమునకు సాధనముగాక విలయమునకు సాధనంబగుచున్నది. శాసనసభ్యులు స్థాయిసంఘములందు జేరుటకు అనుమతి నొసంగినపుడు సాంఘికవిషయముల కేల యనుమతి నియ్యగూడదో తెలియకున్నది. గాంధీమహాత్ముడు 1920 సంవత్సరమునందు ఆరంభించిన నిరాకరణోద్యమము శాసనసభాప్రవేశము నంగీకరించినపుడే పరిసమాప్తి నొందినది. శాసనసభ్యులు బ్రిటీషు ప్రభుత్వమును పోషించుటకు ప్రమాణమునుచేయుచు ప్రభుత్వసంహారమునకు పూనుకొనుట యసందర్భముగ నుండగలదు. పారతంత్ర్యస్థితియందున్న రాజ్యాంగములందు స్వాతంత్ర్యప్రియులు పాశబద్ధులైనిస్సహాయస్థితియం దుండెడివిధమును సామ్రాజ్యశాసనసభావ్యవహారములు బోధించుచున్నవి. మోక్షణోపాయము భారతప్రజలవలనను రాగలదుగాని ఇర్విను ప్రభువు దెలిపినటులు బ్రిటీషు పార్లమెంటు వలన రాజాలదు.

* * * *

రాష్ట్రీయసభలు

స్వరాజ్యపక్షము శాసనసభాప్రవేశమును ద్వంద్వప్రభుత్వ సంహారమును జేయుటకు కోరినది. చిత్తరంజనదాసుగారు గత సమావేశమున వంగరాష్ట్రమునందు ద్వంద్వప్రభుత్వమును నిర్మూలము చేయుటకు పూనుకొనిరి. వంగరాష్ట్రమునందు మంత్రులు లేకపోయినను నిరంకుశప్రభుత్వము యెప్పటివలె సాగినది. వర్తమాన సమయమునందు ఇదియును సాధ్యముగాకున్నది. వంగరాష్ట్రమునందు గజనవిచక్రవర్తిగార్లు మంత్రిపదవులను స్వీకరించి ద్వంద్వప్రభుత్వమును నడుపుచున్నారు. బొంబయి, మధ్యరాష్ట్రములు, పంజాబు, చెన్నరాష్ట్రము మొదలగు రాష్ట్రములందును ద్వంద్వప్రభుత్వములకేనసాగుచున్నవి. చెన్నరాష్ట్రమునందు స్వరాజ్యపక్షము ప్రబలమైన పక్షముగానున్నను ద్వంద్వప్రభుత్వమును నిర్మూలము [illegible] మంత్రిపదవులను స్వీకరించుటకు [illegible] కరున్నది. స్వరాజ్యపక్షము [illegible] మంత్రిపదవులను స్వీకరించి ద్వంద్వప్రభుత్వ[illegible]మును నిర్వహించుచున్నది. జస్టిసుపక్షము స్వతంత్రపక్షమునకన్నను [illegible] మంత్రిపదవులను స్వీకరించుటకు గోరుచున్నను విశ్వా



సము గోలుపోయి స్వీకరింప జాలకున్నది. కాంగ్రెసు పక్షము ప్రబలపక్షముగ నున్నను గౌహతీ కాంగ్రెసు తీర్మానమును సార్థకము చేయుటకు గాని, స్వతంత్ర పక్షమును నిర్గమింపజేయుటకుగాని పూనుకొన జాలకున్నది. కాంగ్రెసుసభ్యులు కర్తవ్యమును కనుగొనజాలక సంశయాత్ములై తర్కవితర్కములకు లోనగుచున్నారు. కాంగ్రెసు సభ్యులు నియోజకవర్గమునకుచేసిన ప్రతిజ్ఞను పాలించుటకు మంత్రిపదవులను స్వీకరింపకుండుట యుక్తముగనున్నను గౌహతీతీర్మానము నాచరింపకుండుట దురభిప్రాయములకు కారణంబగుచున్నది. ఉత్తరహిందూస్థానము నందును, వంగరాష్ట్రమునందును హిందూ మహమ్మదీయవిభేదములు గలుగజేసిన దుర్దశనే చెన్నరాష్ట్రమునందు బ్రాహ్మణబ్రాహ్మణేతరపక్షములు గలుగజేసినవి. చెన్నరాష్ట్రము నందు జస్టిసుపక్షము కొంతవఱకు నిలిచియున్నను బ్రాహ్మణపక్షము కాని, బ్రాహ్మణేతర పక్షము కాని వ్యవహారములందు గనుపడవు. బ్రాహ్మణేతరపక్షమునందు భేదాభిప్రాయములు ప్రబలియున్నవిధమును ఎన్నికలయందు కాంగ్రెసుపక్షమునకు గలిగినవిజయము విశదము చేయుచున్నది. కాంగ్రెసు పక్షము నందు బ్రాహ్మణేతర సభ్యులే అధికముగ నుండుటవలనను, బ్రాహ్మణబ్రాహ్మణేతర పక్షములు స్వరాజ్యపక్షమునందు లేవని విశదమగుచున్నది. బ్రాహ్మణేతరపక్ష దురభిమానమే జస్టిసుపక్ష పరాజయమునకు దోడ్పడినది. చెన్నరాష్ట్రమునందు స్వరాజ్యపక్షము నిర్ణయింప వలసియున్న సమస్య ద్వంద్వప్రభుత్వ సంహారమో, జస్టిసుపక్ష నిర్గమనమో యను సంశయము సభ్యులను, నియోజకవర్గమును బాధించుచున్నది. నియోజకవర్గమునకు జస్టిసు పక్షముమీదగల యనాదరణము నెన్నికల ఫలము విశదము చేసినది. ఎన్నికలయందు ఓడిపోయిన జస్టిసుపక్షము మంత్రిపదవులను స్వీకరింపకుండుట నియోజకవర్గము సహింపదని విశ్వసింపదగియున్నది. ఇపుడు చెన్నరాష్ట్ర శాసనసభయందలి పక్షములందు జరుగుచున్న యాందోళనము సభాప్రయోజనములకు నిరర్థకముగ నున్నది. పోషణములేని స్వతంత్రపక్షము కార్యాచరణమునకు బూనుకొనుటకు సంశయమును బూనుచున్నది. స్వతంత్రపక్షమును పడద్రోయుటకు జస్టిసుపక్షమునకును, కాంగ్రెసు పక్షమునకును కోరికయున్నను వీరిసంకల్పములకు కారణములు వేరువేరయి సంయోగము సాధ్యము గాకున్నది. ఆంధ్రరాష్ట్రసమావేశము మంత్రివర్గమును పడద్రోయవలయునని శాసనసభ్యులను నిర్దేశించినది. తమిళ, కేరళ, కర్ణాటక రాష్ట్ర సంఘములు శాసనసభ్యులకు నిర్దేశములను పంపియుండలేదు. శాసనసభయందుగల నానా రాష్ట్రముల కాంగ్రెసు సభ్యులును [illegible] చేయుట [illegible]యోజనకరము. కాని [illegible] తోచినటుల వారు ప్రవర్తించుట ప్రయోజనకరముగాదు. చెన్నరాష్ట్ర పరిస్థితులను బాగుగ గ్రహించి రాష్ట్రసంఘములును, కాంగ్రెసు స్థాయిసంఘమును సభ్యులకు వ్యవహారక్రమమును నిర్దేశించు[illegible] సభ్యులయొ



క్కయు, నియోజకవర్గము యొక్కయు మనోరథములకు తగినరీతిని కర్తవ్యమును నిర్ణయించుట యుక్తముగ నుండగలదు.

చెన్నరాష్ట్ర శాసనసభయొక్క గతించిన రెండు సమావేశములును నిస్సారముగ నున్నవి. ఏపక్షమును తనపక్షబలమును విశదము చేయుటకు ప్రయత్నము చేయలేదు. స్వతంత్రపక్షమంత్రులు వారి సంచారసమయములందు చేసిన ప్రసంగములును, సూచించిన కార్యవిధానములును స్వాతంత్ర్యవిధానమును ప్రకటించుచున్నను కార్యాచరణమునందు నిరుపయోగములుగ నున్నవి. శ్రీయుత రంగనాథం మొదలియారుగారు రాజమహేంద్రవరమునందు స్వరాజ్యపక్షము నిర్వహింపవలసిన కార్యవిధానమును విశదము చేసిరి. సిద్ధాంతమునందు వారి సంభావన లన్నియును బాగుగ నున్నను కార్యాచరణమునందు దుస్తరమని రాజ్యాంగ సహకారవిధానము విశదము చేయుచున్నది. జాతీయ విద్యాలయములకు ప్రోత్సాహము చేయుటకుగాని, స్థానికసంస్థలు చేసినవాని కమోదించుటకుగాని మంత్రులకు అధికారము లేదు. ఈ యధికారము మంత్రులు పడయగలిగిన దేశమునకు కొంతేయు పక్తి గలిగియుండును. రంగనాథ మొదలియారుగారు గృహపరిశ్రమల నుద్ధరించుటకు నిర్ణయించిన విచారణసంఘమువలన గలుగగల ప్రయోజనము కాలము నిర్ణయింపగలదు. డాక్టరు సుబ్బరాయనుగారును, రంగనాథ మొదలియారుగారును రాటము,మగ్గము పేరులకు జప్తిసు మంత్రివర్గ

మువలె బెదరక ఖద్దరునకు ప్రోత్సాహమొసంగుటకంగీకరించుట స్వాతంత్ర్యపక్షప్రయోజనమును చాటుచున్నది.

చెన్నరాష్ట్రాదాయము రాగల సంవత్సరమునందు 1654 లక్షలనియును, వ్యయము 1724 లక్షలనియునులోటు 69 లక్షలనియును ఆర్థికసభ్యుడు విశదము చేసెను. కేంద్రప్రభుత్వము రద్దుచేయనున్న రాష్ట్రకప్పము 116 లక్షలు తొలగిపోయినప్పుడు లోటుపోయి 47 లక్షలు నికరాదాయము తేలుచున్నది. మోయరుగారు చెన్నరాష్ట్రప్రజలీ లాభమును గోల్పోవజనదని సభ్యులను హెచ్చరించిరి. బ్లాకటుగారి హెచ్చరిక మోయరుగారి నోటనుండి ప్రతిబింబించుచున్నది. మారకపు రేటును 18 పెన్నీలకు నిర్ణయించునపుడు ప్రజలకు గలుగుచున్న యపారమైన నష్టమును గమనించునపుడు రాష్ట్రములకు గలుగనున్న స్వల్పప్రయోజనములు గమనార్హములు గావని సభ్యులు గ్రహింతురుగాక! ప్రభుత్వాదాయమునందు మద్యపానాయ మంతరాయము లేక వృద్ధిని [illegible] వ్యయశాఖలందైనను విద్యకును పరిశ్రమలకును [illegible]గ పడెడి ద్రవ్యము [illegible]. ప్రభుత్వాదాయమునందు [illegible] ప్రధానముగనున్న [illegible] జేయబడుచున్న [illegible]యుతుల క్షేమమునకు గావలసిన వై[illegible]యము, పరపతి, బాటలు, [illegible] మొదలగువానికి జేయబడుచున్న వ్యయము స్వల్పముగ నున్నది. డాక్టరు మల్లయ్యగారు, మునిస్వామి



నాయుడుగారు, కాళేశ్వరరావుగారు, పానుగల్లు రాజాగారు మొదలగువారు తెలిపినటులు గ్రామసీమలకు సదుపాయములను గల్పింపక పెద్దయుద్యమములకు ద్రవ్యమును వ్యయము చేయుట యనుచితముగ నున్నది.

* * * *

ఆంధ్ర రాష్ట్రము

చెన్నరాష్ట్రమునం దంతర్గతమైన ఆంధ్ర రాష్ట్రము ప్రభుత్వ విధానమునందు స్వయం వ్యక్తిత్వములేక వికాసశూన్యముగనున్నది. కృష్ణాగోదావరి డెల్టాభూములు విశేషాదాయమును సమకూర్చుచున్నను డెల్టాప్రజలకు సౌకర్యములకుగాను వ్యయమగుచున్న ద్రవ్యమత్యల్పముగ నున్నది. నూరేండ్ల బ్రిటీషు ప్రభుత్వానంతరమైనను కృష్ణాగోదావరీ నదులకు వంతెనలను కట్టకుండుట ప్రభుత్వవిధానమునం దాంధ్రరాష్ట్రము పట్లగల నిరాదరణమును విశదముచేయుచున్నది. దక్షిణప్రదేశమునందుగల మెట్టూరు పైకారా కావేరీ డెల్టా నిర్మాణముల మీాద ప్రభుత్వమునకు గల యాదరణము ఉత్తరప్రాంతములందలి నిర్మాణములమీాదను ప్రసరింప కున్నది. వర్తమాన సంవత్సర వ్యయమునందు మెట్టూరుపైకారా నిర్మాణములకు లక్షలు వ్యయము చేయబడుచున్నను ఉత్తరప్రాంతములకుచేయబడుచున్న వ్యయ మత్యల్పముగ నున్నది. కోటిరెడ్డిగారు దక్షిణజిల్లాలకు పట్టిన యదృష్టము ఉత్తరజిల్లాలకు పట్టలేదని శాసనసభయందు దెలిపినభావము యథార్థస్థితిని దెలుపుచున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయము స్థాపితమైనను మందిరాదులకునువిద్యాలయములకును నవసరమైన ద్రవ్యసహాయము దుర్లభము గనున్నది. ప్రత్యేకాంధ్రరాష్ట్రమేర్పడనంతవరకును ఆంధ్రులవికాసమున కవసరమైన ప్రతిపత్తిగలుగదని చిరకాలవ్యవహారానుభవము విశదముచేయుచున్నది. శ్రీయుత వేమవరపురామదాసుపంతులుగారు రాజ్యసభయందు ప్రతిపాదించిన యాంధ్రరాష్ట్ర నిర్మాణతీర్మానముఓడిపోయినను చర్చవలన అవసరమైనప్రయోజనము గలిగినది. భాషాప్రయుక్తరాష్ట్రవిభాగమునకు ప్రభుత్వపుసానుభూతిగలదని హెయిగుగారు విశదము చేసిరి. సామ్రాజ్యశాసనసభయందు చర్చింపబడిన ఉత్కలరాష్ట్ర నిర్మాణతీర్మానమును భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణావసరమును విశదము చేయుచున్నది. ఈ తీర్మానములు చెన్నరాష్ట్రశాసనసభయందు ఆంధ్రరాష్ట్రతీర్మానమంగీకృతము గావలసిన యవసరమును విశదముచేసినవి. వర్తమానసమావేశములం దాంధ్రరాష్ట్రతీర్మానము చెన్నరాష్ట్రశాసనసభయం దామోదింపబడుట కాంధ్రప్రతినిధులు తగిన ప్రయత్నములను జేయుదురని నమ్ముచున్నాము. ప్రభుత్వవిధానమున నాంధ్ర వ్యక్తిత్వమునకవకాశములు లేకపోయినను కాంగ్రెసువిధానము గలుగజేసిన స్వాతంత్ర్య మాంధ్ర వ్యక్తిత్వమునకు దోడ్పడుచున్నది. సహాయనిరాకరణోద్యమ మాంధ్రుల వ్యక్తిత్వమును దేశమునందంతటను ప్రతిష్ఠించినది. ఆంధ్రరాష్ట్రనామము [illegible] ఉదారాశయములను వ్యక్తముచేయుటకు వినియోగ



పడుచున్నది. భాషాప్రయుక్తరాష్ట్రవిభాగముల ప్రయోజనమును కాంగ్రెసునందుగల ఆంధ్ర విభాగము విశదముచేసినది. కళాకావ్యములందును, నిత్యవ్యవహారములందును ఆంధ్ర వ్యక్తిత్వము సువ్యక్తమగుచున్నది.

* * * *

ఆంధ్రశిల్పము

చెన్నరాష్ట్రశిల్పప్రదర్శనము శిల్పమునందాంధ్రవ్యక్తిత్వమును విశదముచేయుచున్నది. ప్రాచ్యశిల్పశాఖయందు వంగీయశిల్పనామము ప్రతిష్ఠితమైనను వంగీయశిల్పుల చిత్రపటములు స్వల్పముగనున్నవి. ఆశాఖయందలి చిత్రములందు మొదటిబహుమానమును చుగతైగారు నడసినను ఆంధ్రచిత్రపటములు ప్రముఖములుగ నున్నవి. ఆశాఖయందు ప్రదర్శింపబడిన చిత్రపటములందు ఆంధ్రశిల్పుల చిత్తరువులు చాలగలవు. ఆ చిత్తరువులాంధ్రశిల్ప వ్యక్తిత్వమును సమర్థించుచున్నవి. కీర్తిశేషులైన దామెర్ల రామారావుగారు శిల్ప నిర్మాణములందు వ్యక్తపుచేసినవ్యక్తిత్వ మాంధ్రశిల్పములయందు గోచరంబగుచున్నది. ఆంధ్రులరచన లజంతావైఖరి నవలంబించుచు వ్యక్తిత్వమును విశదముచేయుచున్నవి. సంభావన యందును, రూపకల్పన యందును, అంగవిన్యాసమునందును, రంగుల యందును ఆంధ్రచిత్రరచనలు వ్యక్తిత్వమును వెల్లడిచేయుచున్నవి. చెన్నపురి ప్రదర్శనమునందు సుబ్బారావుగారి 'రాధామనోహరమూర్తి,' వెంకటరత్నముగారి 'గోపీమోహనుడు,' బుచ్చి కృష్ణమ్మగారి 'నటరాజ' బహుమానములను బడసినవి. కౌతా ఆనందమోహన్‌శాస్త్రిగారి 'సిద్ధార్థుడు, మీరాబాయి అక్బరు తన్‌సేను చిత్రము,' చామకూరి సత్యనారాయణగారి 'గౌతమబుద్ధుడు, రాధాస్వప్నము,' వెంకటసుబ్బారావుగారి 'నాగరాజు,' బాపిరాజుగారి 'వేణీభంగము,' రామమోహన్‌శాస్త్రిగారి 'వసంతము,' సత్యవాణిగారి 'నదీసన్నిధి, కృష్ణాబాయిగారి 'నీలవర్ణుడు' మొదలగు చిత్రపటములు శిల్పమునందు ప్రవర్ధమానంబగుచున్న ఆంధ్రుల అభినివేశమును విశదముచేయుచున్నవి. అచిరకాలముననే స్వయంసహాయసాధనమునను వృద్ధినిపొందుచున్న శిల్పవికాసముఆంధ్రుల సహజమైనయభినివేశమును విశదముచేయుచున్నది. ఆంధ్రుల శిల్పవికాసము నం దభిమానముగల మహాజనులందఱును జాతీయవిద్యాసంస్థాపనలందు శిల్పరచనలకు ప్రోత్సాహము నొసంగి ఆంధ్రాభ్యుదయమునకు దోడ్పడుట ధర్మముగనున్నది.

* * * *

సాహిత్యము

శిల్పమునందువలెనుసాహిత్యరచనలయందును, విద్యావిధానమునందును ఆంధ్రులు ప్రకటించుచున్నవ్యక్తిత్వము వారియాత్మావలంబన ధర్మమును విశదముచేయుచున్నది. ఆంధ్రహృదయము నావరించిన మాతృభాషాభిమానముచే జాతీయవిద్యాలయములు, సభలు, గ్రంథములు, పత్రికలు విశదము చేయుచున్నవి. జాతీయ విద్యాలయములయందు విద్యాభ్యాసము మాతృభాషాముఖమున జరుగుచున్నది. జాతీయవిద్యాలయముల యందు బాలురు,

బాలికలు సాహిత్యమునందును, సంగీతమునందును పొందుచున్న యభినివేశము ఆంధ్రహృదయవికాసమును విశదము చేయుచున్నది. తెనాలి, నెల్లూరు, గుంటూరు, బందరు మొదలగు పట్టణములందు గల జాతీయ విద్యాలయములు జాతీయ విద్యాప్రయోజనమును విశదము చేయుచున్నవి. విద్యాలయములవలెను సాహిత్యరచనలును దేశావృతమైన ప్రబోధమును వ్యక్తము చేయుచున్నవి. దేశవ్యాప్తములైన నవలలు, నాటకములు, భావగీతములు, జీవితములు, పరిశోధనలు ప్రజాహృదయమునందు పల్లవించుచున్న నవజీవితాశయములను వ్యక్తము చేయుచున్నవి. సాహిత్యమువలె నాటకరంగములును ప్రజాహృదయమునందు నవభావోదయమును సూచించుచున్నవి. సర్వతోముఖమైన ఆంధ్రహృదయవికాసమునకు సాధనములైన లక్షణములు గోచరంబగుచున్నను సాధనసామగ్రిని సమకూర్చి మహాప్రయోజనమును సాధించుటకవకాశములు చాలకున్నవి. ప్రభుత్వాదరణములేని ప్రయత్నములు ఫలప్రదములగుట దుస్తరమైనను స్వయం సహాయసాధనమువలన ఆంధ్రప్రపంచమునకు గలుగుచున్న ఫలము సర్వత్ర ప్రత్యక్షమగుచున్నది. ఈఫలము దేశావసరములకు వినియోగపడుటకు కవులు, గాయకులు, శిల్పులు, నటులు, పరిశోధకులు వారి సాహిత్యకళాభినివేశమును కేంద్రీకరించి దేశాభ్యుదయమునకు సాధనమైన సంస్థాపనలను నిర్మించుట కామితార్థములను బడయుటకు సాధనముగ నుండగలదు. శ్రీమంతులు, విద్యావంతులు, పండితులు యథాశక్తిని వారికి గల యవకాశములను ఆంధ్రాభ్యుదయమునకు సమర్పించి ధన్యవాదములకు పాత్రులగుదురు గాత! ఆంధ్రహృదయావృతమైన యాంధ్రాభ్యుదయమునకు భారతియును ఉడుతభక్తి చందమునను సేవను జేయుచున్నది. భారతిచేయుచున్న సేవావిధానము లోపములతో నిండియుండినను సేవాభిలాష గాఢముగ నున్నది. పత్రికా నిర్వాహకులు దోషములను గ్రహించి సంస్కరించుటకు సిద్ధముగ నున్నారు. స్వప్రయోజనపరాయణు లారోపించెడి నిందలు నిరర్థకములై స్వకార్యవిఘాతమునకు వలెను స్వకార్యసిద్ధికి సాధనములుగాకున్నవి. తప్పులనెన్నుట సులభము గాని తన తప్పులను గనుగొనుట దుర్లభము. విమర్శకులు సాదరభావముతో విమర్శనలకు బూనుకొని భారతిచేయుచున్న సేవను సార్థకము చేయుదురు గాక! మాఘసంచికయందు గల వ్యాసములందు భాషాపరిశోధనకు సంబంధించిన పరవస్తు వెంకటరామానుజస్వామి గారి వ్యాసమును, ఆంధ్రచరిత్రమునకు సంబంధించిన మల్లంపల్లి సోమశేఖరశర్మగారి ఆంధ్రమహాసా[illegible] వెంకటరంగయ్య గారి ఆంధ్ర[illegible]విద్యాలయమును, [illegible] గారి స్వర్గము[illegible]కవిలాపమును, వెంకట[illegible] సూర్యప్రకాశరావుగారి నూతన కవిత్వపద్ధతులు మొదలగు వ్యాసములందు పండితులు విమర్శనలను బడసి ఆంధ్రాభ్యుదయమునకు సాధనములుగ [illegible] భారతిని పోషించుచున్న మహాజనులకు కృతజ్ఞతాంజలుల నర్పించుచు [illegible]పోషణను వేడుచున్నాము.